ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం,  డిసెంబరు 22, 2015,

ఇరవై అయిదవ సమావేశం,   సంపుటం–1, నంబరు–5,

**TUESDAY, THE 22ND  DAY OF  DECEMBER, 2015,**

**TWENTY FIFTH SESSION, VOLUME - 1, NO.5**

*****

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**మంగళవారం, డిసెంబరు 22, 2015.**

## అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

---


(1) సభా కార్యక్రమం –వాయిదా తీర్మానాలు

(2) ప్రశ్నోత్తరాలు

(3) ప్రకటనలు

(4) ప్రత్యేక ప్రస్తావనలు

(5) అర్జీ సమర్పణ

(6) ప్రకటన

(7) సభా సమక్షంలో ఉంచే పత్రాలు

(8) ప్రభుత్వ బిల్లులు

(9) నీరు –ప్రగతి పై జలవనరుల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ప్రకటన


----

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## మంగళవారం,22వ తేదీ, డిసెంబరు, 2015

----

**( సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది )**

**(గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )**

----

**( సభ సమావేశమవగానే ప్రతిపక్ష సభ్యులు తమ వాయిదా తీర్మానాలను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు. )**

**(1 ) సభా కార్యక్రమం –వాయిదా తీర్మానాలు :**

MR. CHAIRMAN: Today, I have received Three Adjournment Motion Notices.

1) The First Adjournment Motion given notice of by Sri C. Ramachandraiah, with regard to the large scale irregularities committed by M/s. Agri Gold Limited, has been disallowed.

2) The Second Adjournment Motion given notice of by Sri Boddu Nageswara Rao and Sri Ramu Surya Rao with regard to the agitation of the unemployed youth for filling of vacancies in various departments in the State, has been disallowed.

3) The Third and the last Adjournment Motion given notice of by Sri P.J. Chandra Sekhara Rao, with regard to the problems being faced by the Telugu People pertaining to Telugu Language in Tamil Nadu, has also been disallowed.

శ్రీ బి.చెంగల్‌రాయుడు (శాసనసభ నియోజకవర్గం): సార్. . . .

మిస్టర్ ఛైర్మన్: మీరు ఇవ్వలేదండీ. ఎందుకు ఊరకే మాట్లాడుతున్నారు.

SRI B. CHANGAL RAYUDU: I am strengthening the hands of the Members.

మిస్టర్ ఛైర్మన్: ఆ సభ్యులది వాయిదా తీర్మానం ఉంది కాబట్టి మాట్లాడతారు. మీరెందుకు మాట్లాడతారు.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణా, గుంటూరు): అధ్యక్షా. . .

మిస్టర్ ఛైర్మన్: మీరిచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించాను. నేను వద్దన్నా మీరు మాట్లాడుతున్నారు. నేను షరా మామూలంటాను. ప్రతిపక్షనాయకులగారికే ఇబ్బంది అవుతుంది.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు: సార్, ఆంధ్రప్రదేశ్‌లో డిగ్రీ, ఆ పైన విద్యార్హతలు ఉన్నవారు సుమారు 15లక్షల మంది ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో 1,42,000 పైగా ఉద్యోగ ఖాళీలున్నాయి. వాటిని భర్తీచేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఒకటిన్నర

సంవత్సరాల నుంచి నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. అయితే గత అయిదు సంవత్సరాలుగా ఉద్యోగ నియామకాలు జరగడంలేదని తెలిసిన గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా నియామకాలకు సంబంధించిన గరిష్ఠ వయోపరిమితిని 40 సంవత్సరాలకు పెంచారు. కానీ, గత రెండు సంవత్సరాలుగా భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు వయోపరిమితి దాటిపోయి ఉద్యోగావకాశాలను కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలోనే నిరుద్యోగుల కోరిక ప్రకారం ఏ.పి.పి.ఎస్.సిని పునర్వ్యవస్థీకరించారు. కనుక గ్రూప్-1, గ్రూప్-2, అధ్యాపకులు తదితర ఖళీలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్‌లు ఇవ్వాలని మీద్వారా ట్రెజరీ బెంచ్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ముఖ్యమంత్రిగారు ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగులకు నెలకు రూ. 2 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం అర్హులైనవారికి వెంటనే నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కోరుతున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఎస్.సి, ఎస్.టి, బి.సి స్టడీ సర్కిల్స్‌ను బలోపేతంచేస్తే చాలామందికి ఉపయోగముండే అవకాశముంటుంది. కనీసం వీటన్నింటిని రికార్డు చేసి అయినా ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరుతున్నాను. నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి కూడా వస్తున్నందున వారి వెతలు పట్టించుకోవాలని సభద్వారా ట్రెజరీ బెంచెస్‌కు విజ్ఞప్తి చేస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్: వన్‌సైడ్ వెర్షన్.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): సార్, ఇది లఘు చర్చలో అనుమతించలేదు. కనీసం ఇప్పుడు చర్చకైనా అనుమతించండి.

శ్రీ సి.రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం): సార్, అగ్రిగోల్డ్‌పైన నేను వాయిదా తీర్మానాన్నిచ్చాను.

MR CHAIRMAN: That is disallowed.

శ్రీ సి.రామచంద్రయ్య: ఏ రకమైన వాయిదాతీర్మానాలను స్వీకరిస్తారో చెప్తే అటువంటివే ఇస్తాము.

మిస్టర్ ఛైర్మన్: రాజ్యసభ నుంచి వచ్చినవాళ్ళు మీకు నిబంధనలు బాగా తెలుసు.

శ్రీ సి.రామచంద్రయ్య: సార్, 32 లక్షలమంది డిపాజిటర్స్, ఆరు లక్షలమంది ఏజెంట్స్ ఉన్నారు. 90మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. రాష్ట్రంలో ఎకనామిక్ టెర్రరిజం వచ్చేసింది. ప్రభుత్వం మానీటరింగ్, రెగ్యులేషన్ పూర్తిగా దెబ్బతినిపోయింది. నిన్న కూడా దీనిపైన చర్చ జరిగింది. ముఖ్యమంత్రిగారేమో నేను అన్నీ చేస్తున్నానన్నారు. కానీ అగ్రిగోల్డ్‌వారు ఇప్పుడేమో ఆస్తులు అమ్ముతున్నారు. ఇటీవల తిరుపతిలోని వెంకటాద్రి హోటల్‌ను అమ్మగా, నిన్న ప్రకాశం జిల్లాలో బయోమాస్ ప్లాంట్ అమ్మకానికి పెట్టారు. అగ్రిగోల్డ్ సంస్థవారు వారికి అటాచ్ అయిన ఆస్తులన్నింటినీ అమ్ముతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరముంది. దానిపైన చర్చ చేయాలంటే మీరు దానిని తిరస్కరిస్తున్నారు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: ఈ అంశంపై హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఒక నెలలోపు నివేదిక ఇవ్వమంది. అసలు దీనిపై వేగవంతమైన దర్యాప్తు జరగనే లేదు.

SRI C.RAMACHANDRAIAH: The Hon'ble High Court has also passed the sweeping remarks against the Government. విచారణాధికారి ఏం పనిచేస్తున్నారని హైకోర్టు నివేదిక ఇవ్వమని కూడా చెప్పింది. విచారణాధికారిని తీసివెయ్యాలనే పరిస్థితి వస్తోంది. ఇది చాలా సీరియస్ అంశం. మీరు కూడా సీరియస్‌గా తీసుకోవాలి. ఎక్కువ ప్రజాసంబంధమైన విషయాలు మీ దృష్టికి తీసుకువచ్చినప్పుడు ప్రభుత్వానికి మీరు కూడా చెప్పాల్సిన అవసరముంది. ప్రభుత్వం సమాధానమివ్వమంటే ఇవ్వదు. వారికి అనుకూలమైన విధానంతో వారు ప్రవర్తిస్తారు. అందులో మనం కూడా కలిసిపోతే ఎలా సార్. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న వ్యవసాయ కూలీలు కూడా బాధితులయ్యారు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: ఆత్మహత్యలు చేసుకున్నవాళ్ళు 90 మంది కంటే ఎక్కువే ఉంటారు. అగ్రిగోల్డ్ డిపాజిట్‌దారులంతా మానసిక రోగులుగా తయారయ్యారు.

శ్రీ సి.రామచంద్రయ్య: ఆ పాపాలనంతా ఎందుకు టాలరేట్ చేస్తాము.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, తమిళనాడు రాష్ట్రంలో తెలుగు మాతృభాషగా కలిగిన ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు తీవ్రమైన భాషా వివక్షతకు, నష్టాలకు, కష్టాలకు గురవుతూ దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో మన రాష్ట్రంలో తెలుగునే పేరులో ఇరికించుకుని అధికారం చేస్తున్న ప్రభుత్వ స్పందన తెలియజేయాలి. అలాగే తెలుగు భాషకి, తెలుగు ప్రజలకి ఉన్నటువంటి హక్కుల గురించి కేంద్ర ప్రభుత్వంతో, తమిళనాడు ప్రభుత్వంతో చర్చించాల్సిన అవసరముంది. తమిళనాడు రాష్ట్రంలో తెలుగు మాధ్యమంలో చదువుకుంటున్న విద్యార్థులు తెలుగులో పరీక్షలు రాసే అవకాశాన్ని కోల్పోతున్నారు.

అధ్యక్షా, ఈ సందర్భంగా మీ నాయకత్వంలో ఇతర రాష్ట్రాలలో తెలుగు అమలు గురించి ఒక పెద్ద పర్యటన చేసి ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. తమిళనాడులోని ఆందోళనలలో మీరు కూడా స్వయంగా భాగస్వాములయ్యారు. అదేవిధంగా ఈ నెల 23వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఆందోళనలు చేస్తున్న సందర్భంగా తెలుగు ప్రజలకు, తమిళనాడులో ఉన్నటువంటి తెలుగు విద్యార్థులకు, తెలుగు మాధ్యమంలో చదువుకున్నటువంటి లక్షలాది మందికి మనం ఊరట కల్పించే విధంగా దీనిమీద చర్చించాలి.

ఉ. 10.10

ఈ అంశం మీద చర్చించి, మైనారిటీ భాషల యొక్క హక్కులను రక్షించే చట్టాన్ని తమిళనాడులోని తెలుగు ప్రజల యొక్క ప్రయోజనాల కోసంగా అమలు చేయించేదానికి ఈసభ నుండి మనం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి అఖిలపక్షంతో కేంద్రంతో, తమిళనాడు ప్రభుత్వంతో తెలుగు ప్రజలయొక్క ప్రయోజనాలను కాపాడే దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారి పార్టీ పేరు తెలుగుదేశం పార్టీ అని పెట్టుకుని, ప్రక్కరాష్ట్రంలో తెలుగు భాషమీద జరుగుతున్న అన్యాయం మీద మాట వరుసకు జోక్యం చేసుకుంటే ఎలా? కనీసం పేరుకయినా

సార్థకత ఉండాలి కదా? హరిశ్చంద్రుడని పేరు పెట్టుకుంటే సరిపోతుందా? దయచేసి దీనిమీద ప్రభుత్వం స్పందిచాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, తమిళనాడు ప్రభుత్వం ఈ మధ్య కాలంలో ఒక జీ.వో విడుదల చేసింది. దాని ప్రకారం 10వ తరగతి విద్యార్థులంతా తప్పనిసరిగా పరీక్షలు అన్నీ తమిళంలోనే రాయాలి, ఎట్టి పరిస్థితులలో దానిని అమలు చేయాలని జీ.వో విడుదల చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే అక్కడ ఉన్న తమిళ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. తమిళనాడు విద్యాశాఖా మంత్రిగారితో సమావేశం ఏర్పాటు చేశాము. గవర్నర్‌గారు, మరియు ముఖ్యమంత్రి గారు కూడా తమిళనాడు ప్రభుత్వంకు లేఖలు రాయడం జరిగింది. కోర్టుకు వెళితే ఈ సంవత్సరంకు అమలు చేయకూడదని స్టే ఇవ్వడం జరిగింది. కొంతవరకూ మనకు రిలీఫ్ దొరికింది. దీనిమీద మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తీవ్రంగా స్పందిస్తోంది. తమిళనాడులో ఉండే తెలుగువారికి ఏ మాత్రం అన్యాయం జరగకుండా చూసే బాధ్యతను ఈ తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుంది.

ఛైర్మన్ : ఈ జీ.వో ఎప్పుడు విడుదల చేశారు ?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, 2006వ సంవత్సరంలో జీ.వో విడుదల చేయడం జరిగింది. కానీ అమలు చేయలేదు. ఆ డిపార్టుమెంట్‌లోని అధికారులు తప్పుదారి పట్టించి అమలు జరుగుతోంది అని చెప్పి పరీక్షలు పెట్టమని చెప్పారు, మేము అమలు కావడం లేదని నిరూపించాము. అందువల్ల తాత్కాలికంగా అక్కడి తెలుగువారికి ఊరట లభించింది. దానిమీద తదుపరి చర్యలు కూడా తీసుకుంటాము.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు : ప్రభుత్వం వారు కేంద్రంతో సంప్రదించి చేయాలి, కేంద్రంలో కూడా మీరే అధికారంలో ఉన్నారు, మైనారిటీ భాషలకు సంబంధించిన హక్కులు ఉన్నాయి, త్రిభాషా సూత్రం ఉన్నది, వీటిని ముందుకు తీసుకువచ్చి తమిళనాడు ప్రభుత్వం మీద పాజిటివ్‌గా దీనిని ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. దీనిమీద ఏం చర్యలు తీసుకుంటారో చెప్పాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, తమిళనాడులో దాదాపు 40లక్షల మంది తెలుగువారు ఉన్నారు. వారుకూడా ఉద్యమాలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకువస్తాము, మేము స్వయంగా తమిళనాడు ముఖ్యమంత్రి గారిని కలిసి తెలుగు ప్రజలకు న్యాయం చేస్తాము.

ఛైర్మన్ : తమిళనాడు గవర్నర్ గారిని కూడా కలిసి ఈ సమస్య గురించి మీరు కూడా చర్చించారు కదా. పర్స్యూ చేయండి. Now, I will take up Question Hour.

**(2 ) ప్రశ్నోత్తరాలు :**

**టి.టి.డిచే యాత్రికులకు సౌకర్యాలు**

ప్రశ్న నెం. 8666 (41)

సర్వ శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్, రెడ్డి సత్యనారాయణ, వట్టికూటి వీర వెంకన్న చౌదరి, ఎం.ఎల్.సి.లు.

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తిరుమల తిరుపతి దేవస్థానం యాత్రికులకు అందిస్తున్న సదుపాయాల వివరాలు ఏమిటి ?

ఆ) ప్రాజెక్టు వారీగా చేసిన వ్యయం వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాల రావు):

అ) తిరుమల తిరుపతి దేవస్థానాలు యాత్రికులకు దిగువ సదుపాయాలను అందిస్తున్నాయి.

1. రవాణా
2. వసతి
3. తలనీలాలు తీయడం
4. దర్శనం
5. లడ్డు ప్రసాదం
6. త్రాగునీరు
7. అన్న ప్రసాదం
8. వైద్య సదుపాయం

ఆ) ప్రాజెక్టు వారీగా టిటిడి చేసిన వ్యయం వివరాలను దిగువ ఇవ్వడమైనది.

| వరుస సంఖ్య | ప్రాజెక్టు పేరు | | మొత్తం (రూ.కోట్లలో) |
|---|---|---|---|
| 1. | అన్నమాచార్య ప్రాజెక్టు | – | 7.01 |
| 2. | దశ సాహిత్య ప్రాజెక్టు | – | 1.40 |
| 3. | ఎస్‌వి రికార్డింగ్ ప్రాజెక్టు | – | 1.00 |
| 4. | ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు | – | 0.71 |
| 5. | పురాణ ఇతిహాస ప్రాజెక్టు | – | 0.50 |
| 6. | నలయిర దివ్య ప్రబంధ పథకం | – | 1.21 |
| 7. | వేటూరి ప్రభాకర శాస్త్రి వాంజ్మయ ప్రాజెక్టు | – | 0.50 |
| 8. | హెచ్‌డిపిపి ద్వారా ధార్మిక్ వార్యకలాపాలు | – | 16.50 |
| 9. | ఈ క్రింది వాటి ద్వారా వేదాల ప్రచారం | | |
| | (ఎ)ఎస్.వి. వేద విశ్వవిద్యాలయం | – | 8.0 |
| | (బి)ఎస్.వి.ఉన్నత వేద అధ్యయనాల సంస్థ | – | 23.43 |
| 10. | ఎస్.వి అన్న ప్రసాద ట్రస్టు | – | 71.16 |

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ (స్థానిక సంస్థలు, కృష్ణా): అధ్యక్షా, ప్రాజెక్టుల వారీగా చేసిన వ్యయం గురించి అడిగితే చెప్పారు, కానీ ఇది ఏ సంవత్సరం చేశారు, లేక ఎన్ని సంవత్సరాలకు అనే వివరాలు ఇవ్వలేదు. వసతి, దర్శనం విషయంలో భక్తులకు చాలా అన్యాయం జరుగుతోంది. మన వి.ఐ.పిలకు ప్రొటోకాల్ ఉండడం వలన పెద్దగా సమస్య కనపడడం లేదు. సాధారణమైన భక్తులు శని, ఆదివారాలలో వెళ్లారంటే నరకం కనపడుతోంది. దేవుడిని బదులు నరకాన్ని చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వైకుంఠ ఏకాదశి లాంటి పర్వదినాలలో ఈ సమస్య మరీ తీవ్రంగా ఉంటున్నది. భక్తులు పార్కులలో, రోడ్లమీద పడుకోవాల్సి వస్తోంది. కొన్ని సార్లు రూమ్‌లు ఖాళీగా ఉన్నా కూడా రూమ్‌లు ఇవ్వడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. దేవుడి మీద నమ్మకంతో భక్తులు వస్తున్నారు. వాళ్లకు కనీసం వసతి కల్పించాల్సిన అవసరం ఉంది. గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో వసతికి ఏం ఖర్చుపెడుతున్నామో వివరించలేదు. వసతి అనేది టి.టి.డి వారు క్రైటీరియాగా తీసుకోవడం లేదా. వచ్చేవారు భార్యాబిడ్డలతో వస్తారు. బాగా యాత్రికులు వచ్చినప్పుడు టెంపరరీగా హట్స్, షామీనాలు ఏర్పాటు చేయాలి. చలికాలంలో బయటపడుకుని ఉండడం నేను చూశాను. వర్షాకాలంలో వర్షానికి తడుస్తూ పడుకుంటున్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించాలి. దేవుడంటే బాగా నమ్మకం ఉంది. దేవుడి ముందు అందరూ సమానం అంటారు, వి.ఐ.పిలు బంగళాలలో ఉండి, సామాన్యులను అలా బయట ఉంచితే ఎలా? ఇన్ని వేలకోట్ల ఆదాయం సామాన్య ప్రజల కానుకల రూపంలో వస్తోంది. అదేవిధంగా దర్శనం విషయంలో వి.ఐ.పి బ్రేక్ దర్శనం సమయంలో, వి.వి.ఐ.పిలు వస్తే సామాన్య ప్రజల దర్శనం ఆపేయకుండా ఆ టైమ్‌ని తగ్గిస్తే సాధారణ భక్తులు దర్శనం చేసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ రెండు అంశాల మీద ఆలోచించాల్సిందిగా కోరుతూ, అదేవిధంగా ఎస్.వి. వేద విశ్వవిద్యాలయం మీద రూ.8కోట్లు, ఎస్.వి.ఉన్నత వేద అధ్యయనాల సంస్థ మీద రూ.23.43కోట్లు ఖర్చుపెట్టినట్లు చెప్పారు. వేద అధ్యయనాలు మా చిన్నప్పుడు చూశాము. అన్ని వేదాలలోనే ఉన్నాయని చెప్పారు. అంత ముఖ్యమైన అంశం మీద జరుగుతున్న కార్యకలాపాలు సామాన్యుడికి ఏ మాత్రం అందుబాటులో తెలిసే విధంగా కనపడడం లేదు. ఏ మాత్రం ఉపయోగం గాని, మంచి జరిగినట్లుగాని సామాన్య మానవుడికి అందేవిధంగా వేదవిషయాలను గురించి మంత్రిగారిని, టి.టి.డి వారిని ఆలోచించాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రెడ్డప్ప రెడ్డి (నామినేటెడ్) : వెహికల్ ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. 2003వ సంవత్సరంలో కూడా రోప్‌వే ఫైనల్ చేశారు. But, it is very serious issue. మొన్న కొండ మీదకు వెళితే చూశాం, సామాన్య భక్తులు.. they are all affected. రోప్ వే ని ఏమైనా రివైవ్ చేస్తారా? Rope way to Tirumala is to reduce the pollution, vehicle traffic and all these things.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం (స్థానిక సంస్థలు, తూర్పుగోదావరి జిల్లా): అధ్యక్షా, ఇది అత్యంత పవిత్రమైన సున్నితమైన అంశం. ఒకరోజు అంతా ఈ తిరుమల తిరుపతి దేవస్థానం మీద చర్చ జరిగినా సమయం సరిపోదనేది నా వ్యక్తిగతమైన అభిప్రాయం. అంబేద్కర్ గారి గురించి చర్చ జరిపాము, ఇది అంతకన్నా సున్నితమైన ఆంధ్రప్రదేశ్‌లో అందరి మనోభావాలకు సంబంధించినది. చాలా ముఖ్యమైన విషయం. మేము ప్రత్యక్షంగా అనుభవిస్తున్నాము. ఈ సభలోని డెప్యూటీ ఛైర్మన్ గారు నిన్న తిరుపతి వెళ్లారు. అక్కడ ఏం జరిగిందో ఆయన్ని అడిగి తెలుసుకోండి. సామాన్య భక్తులు మాత్రమే ఇబ్బంది పడుతున్నారని సోదరులు చెబుతున్నారు, కానీ అది తప్పు.

అధ్యక్షా, సామాన్య ప్రజలకే కాదు, ప్రజాప్రతినిధులకు కూడా తీవ్రమైన అవమానం జరుగుతోంది.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం గారూ, డెప్యూటీ ఛైర్మన్‌గారికి అవమానమని చెప్పారు, నిన్న నా దగ్గరకి కొంతమంది వచ్చి రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ అంశాన్ని ప్రస్తుతం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నారు. సార్, (దేవాదాయ శాఖామంత్రిని ఉద్దేశించి మాట్లాడుతూ,) మీరు ఆ అంశాలకు సంబంధించి రిఫర్ చేశారు కావున I don't want to hide the complaint received from the Deputy Chairman, A.P. Legislative Council. ఆయనకు accommodation allotment మూడు గంటలు ఆలశ్యమయింది. అందుకు సంబంధించిన ఫిర్యాదులను మీకు పంపిస్తున్నాను, పరిశీలించండి. Don't make it an issue. Take it up at your level and dispose of the complaint.

SRI PYDIKONDALA MANIKYALA RAO: Okay Sir.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం : సార్, ఒక్క నిముషం. వారికే కాదు, మాకు కూడా ప్రత్యక్షంగా కొన్ని అనుభవాలు జరిగాయి. ఒక రూమ్ ఇమ్మంటే...

మిస్టర్ ఛైర్మన్ : ఒకరేమో దేవుడి ముందు అందరూ సమానమేనని అంటారు, మరొకరు ప్రోటోకాల్ పాటించమని అంటారు.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం : అవసరం లేదు సార్, ప్రోటోకాల్ తీసేయమనండి. ప్రోటోకాల్ తీసేస్తే మాకు ఏమీ అభ్యంతరం లేదు. కానీ, ప్రోటోకాల్ ఉందని చెపుతుంటే, తిరుపతి వెళ్ళినప్పుడు అక్కడ మాకు ప్రశాంత వాతావరణం దొరుకుతుందనుకుంటే, అవమానాలు ఎదురవుతున్నాయి. ఒక ప్రజాప్రతినిధి వద్దకు సామాన్యులు తిరుపతి వెంకన్న దర్శం కొరకు లెటర్లు ఇవ్వమని వస్తారు. కానీ, సామాన్యులకు అక్కడ అవమానాలు జరుగుతున్నాయి. ఇవన్నీ వాస్తవాలు. కాబట్టి, ఈ అంశాలపై ప్రభుత్వం ఒక సమగ్రమైన చర్చ జరిపి, డైరెక్షన్ ఇవ్వాలి. మా లెటర్లు తీసేసినా ఫర్వాలేదు, మా దగ్గరకి ఎవరూ రారు. కానీ, లెటర్లు ఇచ్చిన తరువాత వాటి అమలు సక్రమంగా జరగడం లేదు. దయచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, దీని మీద ఏదైనా చర్యలు తీసుకోవాలి. మేము అడిగిన ప్రశ్నలకు మంత్రిగారు సమాధానం చెప్పడమే కాదు, వీటి మీద చర్యలు చేపట్టే అవకాశం ఉందా లేదా అని గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. వట్టికూటి వీర వెంకన్న చౌదరి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఇది ఒక ప్రాధాన్యత గల ప్రశ్న. పెద్దల సభలో మనం వ్యక్తం చేసిన అభిప్రాయాలే కాకుండా, యాత్రికులు, సామాన్య ప్రజల యొక్క అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ యాత్రికులు తిరుమల తిరుపతి దేవస్థానంలో దొరికే సౌకర్యాల పట్ల వారు ఏ రకంగా ఫీల్ అవుతున్నారు, వారికుండే అసౌకర్యాలపైన మీద ఏ రకంగా ఫీల్ అవుతున్నారనే దానిపైన తిరుమల తిరుపతి దేవస్థానం వీటిపైన సర్వేలాంటిది కానీ, లేదా వారి యొక్క అభిప్రాయాలను తీసుకోవడం కానీ, మరేరకంగానైనా తగిన చర్యలు తీసుకుంటారా? దేవస్థానానికి దర్శనం కోసం వచ్చిన భక్తుల

ద్వారా చాలా మంది అభిప్రాయాలను విశ్లేషిస్తే, మనకు వారు అనేక రకాల అసౌకర్యాలను అనుభవిస్తున్న విషయాలు వెల్లడి చేస్తారు. ఆ సమస్యల పరిష్కారం కోసం మనం ఏం చర్యలు తీసుకోవాలనే దానిపైన ప్రజాప్రతినిధులతో మనం ఒక ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు నిర్ణయాలు తీసుకోవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (స్థానిక సంస్థలు, చిత్తూరు): అధ్యక్షా, హిందువులు చాలా పవిత్రంగా దేవాలయాలకు వెళుతున్నారు. అందుకు దేవస్థానం వారు వారి సౌకర్యార్థం ఏవిధమైన ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన కొన్ని స్కీములు పెడితే బావుంటుంది. అందుకోసం భక్తులు దేవాలయాలలో ఇతర కట్టడాలకు సంబంధించి హుండీలు పెడితే, వాటికోసం భక్తులు డబ్బులు ఇచ్చినట్లయితే, ఆ డబ్బులు సద్వినియోగమవుతాయి. అంతేగాకుండా, దేవాలయాలలోని పూజార్లకు కూడా ట్రైనింగ్ ఇచ్చి, వారి జీతాలు పెంచడం వలన కూడా మంచి ఫలితాలు వస్తాయి. అటువంటి వాటిపైన ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నదో తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు (నామినేటెడ్): అధ్యక్షా, గతంలో టిటిడిలో సభ్యునిగా పనిచేసిన అనుభవంతో తమ దృష్టికి కొన్ని విషయాలను తీసుకువస్తున్నాను. అధ్యక్షా, నిజంగా తిరుపతిలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు యాత్రికులు బయట ఉండడమనేది వాస్తవం. చాలా కాలం నుంచి మేము చూస్తున్నాం. కాబట్టి, దానికి శాశ్వత నిర్మాణాలకు కోట్ల రూపాయలను ఖర్చు పెట్టే బదులు, Kirby sheds వేసి, అందులో లాకర్లు పెట్టడం వలన రష్ ఎక్కువగా ఉన్నప్పుడు భక్తులు అందులో ఉండడానికి అవకాశం ఉంటుందనే సూచనను తమ ద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా, గతంలో హిందూపరిషత్ ద్వారా గ్రామాలలో భక్తి భావాలను పెంపొందించడానికి 2004వ సంవత్సరం వరకు గీతా మందిరాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేసేది. అప్పట్లోనే టిటిడి సుమారు రూ.1,50,000 లను మంజూరు చేస్తే, దానికి 10 శాతం గ్రామస్తుల భాగస్వామ్యంతో మందిరాలను పూర్తిచేసేవారు. కానీ, 2004వ సంవత్సరం తరువాత ఆ స్కీమును తీసేశారు. తమ ద్వారా విజ్ఞప్తి చేసేదేమిటంటే, అవి హరిజన వాడలు, గిరిజన వాడలలో ఎక్కడైతే దేవాలయాలు లేకుండా ఉంటాయో, అటువంటి ప్రాంతాలలో ఈ మందిరాల నిర్మాణాన్ని చేపడితే బావుంటుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి సూచిస్తున్నాను. ప్రస్తుత అంచనాల ప్రకారం అందుకయ్యే ఖర్చులు దాదాపు 10 శాతం మేరకు ధన సహాయం చేయడానికి కూడా ఆ ప్రాంతాల గ్రామస్థులు సిద్ధంగానే ఉంటారు. కాబట్టి, ప్రజలలో ఆ రకమైన భక్తిభావాన్ని పెంపొందింపచేసి, అటువంటి గీతామందిర నిర్మాణ కార్యక్రమాలను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, చాలాకాలం నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఉన్నప్పుడు కూడా వచ్చాయి.

శ్రీ సి. రామచంద్రయ్య : వచ్చాయి సార్. అందుకనే చెప్పేదేమిటంటే, తిరుమల కొండపైన సుమారు 35,000 మంది భక్తులకు మించి వారికి అకామడేషన్ ఇచ్చే పరిస్థితి లేదు. ఎందుకంటే, అందుకు చాలా రకాల సమస్యలు ఉంటాయి. నీటి సమస్య, పర్యావరణం మొదలైన రకరకాల సమస్యలు ఉంటాయి. ఇందుకు కేంద్ర ప్రభుత్వం వారు కూడా అనేక సందర్భాలలో అభ్యంతరాలు వ్యక్తం చేశారు. నా అబ్జక్షన్స్ ఏమిటంటే, విఐపిలకు ఒక కౌంటరును ఏర్పాటు చేసినట్లయితే, విఐపిలు ఎప్పుడెప్పుడు వెళతారో ముందుగానే సమాచారం ఉంటుంది కాబట్టి, వారికి అనుకూలంగా ముందుగానే అక్కడ ఏర్పాట్లు చేస్తే ఎవరికీ ఇబ్బంది ఉండదు. గతంలో ఇటువంటివి ఉండడం వలన విఐపిలకు చాలా అనుకూలంగా ఉండేది. ఇప్పుడు అవి సక్రమంగా పనిచేయడం లేదు. మరొక అంశం ఏమిటంటే – ఇది కేవలం మనదానికి సంబంధించే వస్తుంది. టిటిడి ఆస్తి బంగారం కాదు, నగలు, నగదు కాదు. ఉన్న ఆస్తి కేవలం ఆయన మీద ఉన్న నమ్మకం. ఆ నమ్మకంతోనే ప్రజలందరూ అక్కడకి వెళతారు. ఆ నమ్మకం ప్రజలలో తగ్గకుండా చూడవలసిన బాధ్యత మనపైన ఉంది. అందువలన నా సజెషన్ ఏమిటంటే, ఈ అంశంపైన ఇంట్రెస్ట్ ఉన్న ఐదు, ఆరుగురు లేక ఎనిమిది మంది వ్యక్తులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి, బయట ఉన్న మీడియా వరకు వెళ్ళకుండా, అన్ని అంశాలపైన కూలంకషంగా చర్చించి, తగిన నిర్ణయాలు తీసుకున్నట్లయితే బావుంటుంది. ఆ సమావేశంలో అక్కడి అధికారులను కూడా పిలిచి మాట్లాడితే, వారి అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వాటిని ఎంతవరకు అమలు చేయగలుగుతారో విచారించి, తగిన నిర్ణయాలు తీసుకుంటే అందరికీ మేలు జరుగుతుంది. ఉద్యోగులకు ఉన్న నిజమైన ఇబ్బందులు ఏమిటో కమిటీలో వారు వెల్లడిస్తారు. అసలు విఐపిలను తీసివేయమంటే, విఐపిలు లేకుండా నడపలేమని కొంతమంది అన్నారు. ఇటువంటి కంప్లైన్స్ కూడా వారి వద్ద ఉన్నాయి. కాబట్టి, అటువంటి అంశాలన్నింటిని వారు వివరిస్తారు. దానిని ఏ విధంగా చేయాలో అందుకు తగ్గ సజెషన్స్ ఇచ్చినట్లయితే సమస్యలు పరిష్కారమవడానికి అవకాశం ఉంది. అంతేగానీ, మనం సభలో విపరీతంగా ప్రశ్నలు వేయడం వలన వాటిపైన ఉండే నమ్మకం సడలిపోతుంది. దయచేసి దానిపైన ఉండే నమ్మకాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేయవద్దని మనవిచేసుకుంటున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడు: అధ్యక్షా, టిటిడిలో విఐపిలకు సంబంధించిన లెటర్లను కొండపైనే ఇస్తే, అక్కడి అధికారులు అక్కడే వెరిఫై చేసి పాసులు ఇస్తామని చెపుతున్నారు. అదే కౌంటర్లను తిరుపతిలో పెట్టగలిగితే, ఉండేవాళ్ళందరూ క్రిందే ఉండి, వారికి సమయం ఇచ్చినప్పుడు పైకి వెళ్ళి దర్శనం చేసుకోగలుగుతారు. అలాగే, మధ్యాహ్నం 12.00 గంటలలోపు జేఈఓ కార్యాలయానికి విఐపి పాసుల నిమిత్తం లెటర్లుకానీ, మనం ఇచ్చే లెటర్లు కానీ ఇవ్వాలని అంటున్నారు. అందులో భాగంగానే విఐపిల లెటర్ల కొరకు టిటిడి అడ్మినిస్ట్రేషన్‌లోనే ఒక చిన్న కౌంటర్‌ను ఏర్పాటు చేస్తే బావుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : నిన్ననేమో అసలు విఐపి దర్శనాలు వద్దని చెప్పారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : సార్, ఈ రోజుకి కూడా నేను అదే స్టాండ్‌పైన ఉన్నాను. దానినే మీరు కొనసాగిస్తే, తిరుమలలో కాకుండా, ఇక్కడే పెడితే, ఇక్కడే పాసులు తీసుకుని, వాటి ప్రకారం దర్శనానికి వెళతారు. మరొక అంశం ఏమిటంటే, వేదపాఠశాలకు సంబంధించి గౌరవ

సభ్యులు శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ గారు చెప్పారు. అధ్యక్షా, దేవతలను నియంత్రించేవి వేదాలు. తిరుమలలో ఉన్న వేదపాఠశాలలో వేదఘోష వలన దేవతలను కంట్రోల్ చేయవచ్చు. అటువంటి వేద ఘోషకు ఎంత సొమ్ము ఖర్చు పెట్టినా తప్పు లేదు. దాదాపు 12 సంవత్సరముల పాటు నాలుగు వేదాలను అధ్యయనం చేస్తారు. ఈ వేదపాఠశాల విషయంలో...

మిస్టర్ ఛైర్మన్ : మీరు వేదాలకు సంబంధించి కాకుండా, ముందు సప్లిమెంటరీ వెయ్యండి సార్. మీ పాండిత్యం అంతా....

శ్రీ బి. చెంగల్ రాయుడు: సార్, మీరే పెద్ద పండితులు. నేను కాదనుకోండి. మీరే మేధావులనుకోండి, మమ్మల్ని కాదనుకోండి. ఈ హౌజ్‌లో ఎందుకు సార్, ఈ మాదిరి చెపుతారు. నాలుగు మంచి మాటలు దేవుడి గురించి మాట్లాడ్డానికి లేదా సార్. విజయవాడ రాజధానిలో అల్లర్లు జరుగుతుంటే, దాని గురించి మాట్లాడితే, మనకు రాజధాని యొక్క విలువ పోతుందని, మాట్లాడవద్దని అంటారు. పవిత్రమైన తిరుమల కొండమీద మనము ఎందుకు సార్, ఇంతమందిమి మాట్లాడుకుంటున్నాము.

ఉ.10.30

శ్రీ బి.చెంగల్ రాయుడుః ఇక్కడ జరుగుతున్నదేమంటే, ఫర్దర్ కన్‌స్ట్రక్షన్ చేయాలంటే తిరుమల హిల్స్ సాలగ్రామ్ మీద నిర్మాణం చేయబడ్డాయి. జియాగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు కూడా కన్‌ఫర్మ్ చేశారు. ఫర్దర్ కన్‌స్ట్రక్షన్‌కు పోకుండా ఉండే పరిస్థితిని చేయవలసిందిగా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. It is being built on Salagram only. ఇది నేను చెప్పింది కాదు. రామానుజాచార్యుల వారు తన పుస్తకాల్లో ప్రకటించిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు (నామినేటెడ్)ః అధ్యక్షా, ముఖద్వారం దాటిన తరువాత కెమెరాలు బ్యాన్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రతి వ్యక్తీ దర్శనం చేసుకుని బయటకు వచ్చిన వెంటనే ఫోటోలు తీసుకుని, పేపర్‌లో వేయడం అంత అవసరమా? అంత అవసరం లేదు. కాబట్టి, వెంటనే దాన్ని నిషేధించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది కాబట్టి, దాన్ని పరిశీలించండి.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా..

మిస్టర్ ఛైర్మన్ః శ్రీనివాసరెడ్డి గారూ.. మినిస్టర్ గారు చెబుతారులెండి. మీరు కూర్చోండి.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః అందరిలాగా ఉపోద్ఘాతం ఇవ్వము. మంచిమాటే చెబుతాము. మీరు అలౌ చేయండి.

మిస్టర్ ఛైర్మన్ః మీరెప్పుడూ మంచి మాటలే చెబుతారులెండి. ఇక్కడ అందరూ మంచి మాటలు చెప్పడానికే వచ్చారు. చెడు మాటలు ఎవరు చెబుతారండీ? ఎవరికీ ఇష్టముండదు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః కానీ, అక్కడ సిబ్బంది కొరత ఎంతగా ఉందంటే..

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం: మీరు మంచి మాటలు చెబుతామంటే చెప్పండి గానీ, అందరిలాగా అనంటే ఇక్కడ అందరూ చెడ్డమాటలు చెబుతున్నారా? మమ్మల్ని అవమానించేటటువంటి హక్కు మీకు లేదు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: ఎక్కువ ఉపోద్ఘాతంలోకి పోను అని అంటున్నాను. పదేళ్లకు ముందున్న పరిస్థితిని చెబుతున్నాను. ఆ రోజుల్లో 16,000 ఉద్యోగాలు ఉండేవి. ఈ రోజు వాటిల్లోనే 6000 ఖాళీలు పెడితే ఆ సిబ్బంది మీకు ఏర్పాట్లు ఎలా చేస్తారు? రిక్రూట్‌మెంట్ చేస్తామని ఛైర్మన్ గారు ప్రకటిస్తారు, ప్రభుత్వం చేస్తామంటుంది గానీ ఆలస్యం చేస్తున్నారు. ఆ రిక్రూట్‌మెంట్ విషయాన్ని కూడా మంత్రి గారు తేల్చాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.మాణిక్యాలరావు: అధ్యక్షా, పెద్దలు శ్రీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ గారు అకామడేషన్ గురించి ప్రధానంగా మాట్లాడటం జరిగింది. అకామడేషన్ విషయంలో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఫ్రీ చౌల్ట్రీస్‌ని మెయింటెయిన్ చేస్తోంది. దానితోపాటుగా ఫ్రీ లాకర్స్ ఫెసిలిటీ కూడా ఉంది. అలా 50 రూపాయలతో సుమారుగా 6 సత్రాలున్నాయి. మొత్తం 7400 రూములు అందుబాటులో ఉన్నాయి. అలాగే, విశేషమైన కార్యక్రమాలు జరిగినప్పుడు .. నిన్న వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని ప్రత్యేకంగా టెంపరరీ షెల్టర్లు కూడా అక్కడ టిటిడి వారు నిర్మించడం జరిగింది. సాధారణంగా భక్తులు అత్యధిక సంఖ్యలో వచ్చే అన్ని రోజుల్లో కూడా సాధారణ భక్తుల విషయంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటోంది. నిన్న జరిగిన వైకుంఠ ఏకాదశి సందర్భంగా కొంతమంది వి.ఐ.పి.లు ఇబ్బంది పడిన మాట వాస్తవం. ఎట్లాగంటే స్వయంగా వి.ఐ.పి.రావాలనే నిబంధన ఒకటి పెట్టడం, అలాగే సామాన్య భక్తులకు ఎక్కువ వసతులు కల్పించడం జరిగింది. నిన్న మీడియాలో మనం చూసినట్లయితే సామాన్య భక్తులు పదే పదే చాలా హ్యాపీగా ఫీలయ్యారు. అందరూ కూడా మూడు నుండి నాలుగు గంటల లోపే దర్శనం చేసుకుని బయటకు వచ్చిన పరిస్థితి ఉంది. అయితే, డిప్యూటీ ఛైర్మన్ గారికి ఎదురైన సంఘటన గానీ, కొంతమంది పెద్దలకు జరిగిన సంఘటన గానీ మా దృష్టికి రావడం జరిగింది. గతంలో రామచంద్రయ్య గారు దేవాదాయ శాఖ మంత్రిగా ఉండగా, ఇక్కడ ఒక కౌంటర్‌ని ఏర్పాటు చేసి, వీరు వెళ్లే పరిస్థితుల్లో ఇక్కడ నుండి లెటర్ తీసుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు. ఆయన కౌంటర్ గురించి చెప్పాక నేను ఎంక్వైరీ చేశాను. ఆ మనిషైతే ఉన్నారు. నేను నిన్న మీరు చెప్పాక ఎంక్వైరీ చేశాను. ఇక్కడ కౌంటరుంది. దాన్ని నిరంతరం పనిచేసే విధంగా, అందరికీ అందుబాటులో ఉండే విధంగా చూస్తాము. ఆ కౌంటర్ ఉందని నాకు ఇన్ఫర్మేషన్ చెప్పడం జరిగింది. దాన్ని యాక్టివేట్ చేసే దిశగా ప్రయత్నం చేస్తాము. ఆ విషయాన్ని తప్పనిసరిగా అందరికీ ఇంటిమేట్ చేసి, ఆ కౌంటర్‌ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విఐపిలు ఇబ్బందిపడని పరిస్థితిని కల్పించవలసిన అవసరముంది.

అలాగే, పెద్దలు కొంతమంది సూచించారు. అసలు విఐపి స్వయంగా వెళ్లడం తప్పితే, అసలు విఐపి లెటర్ అనవసరం అని కొంతమంది అన్నారు. పెద్దలు సూచించిన విధంగా విఐపి అని లేకపోతే కొంత ఇబ్బందని కొందరు పెద్దలు చెబుతున్నారు. కనుక, కొంతమంది పెద్దలతో కూర్చుని ఒక కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా అఫీషియల్స్, మనం కూడా కూర్చుని అతి త్వరలోనే దీని విషయంలో ఒక నిర్ణయం తీసుకుందాము.

అలాగే ఈ వేద పాఠశాలలో వేదాధ్యయనం విషయంలో అటు రాష్ట్రంలోనూ, ఇటు దేశంలోనూ కొన్ని నిర్దేశించిన దేవాలయాల్లో అన్నిచోట్ల వేద పారాయణదారులను పెట్టడం ద్వారా టిటిడి వారికి జీతాలిచ్చి, అన్నిచోట్ల వేదఘోష ఉండే ఒక ప్రక్రియ ఇక్కడ నుండి జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా, బయట కూడా వివిధ దేవాలయాల్లో ఈ వ్యవస్థ ఉంది. టిటిడి నుండే వారికి పేమెంట్ ఇచ్చే ప్రక్రియ ఉంది. అట్లాగే, వేద పారాయణ విషయంలో ఇంకా బాగుంటే మంచిదని సభ్యులు శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ గారు చెప్పిన సూచనని కూడా పరిశీలించి, ఆయనతో కూడా మాట్లాడి ఇంకా మెరుగైన వ్యవస్థను ఎలా తీసుకురావచ్చో ఆయనతో కూడా చర్చించి తప్పనిసరిగా ఆలోచిద్దాము.

అలాగే, సభ్యులు శ్రీ ఆర్. రెడ్డప్పరెడ్డి గారు మాట్లాడుతూ రోప్‌వే గురించి చెప్పడం జరిగింది. దీని విషయంలో గతంలో ఏం జరిగిందో నాకైతే ఐడియా లేదు. గతంలో ఎందుకు ఆ ప్రపోజల్ వచ్చింది, దేనివల్ల ఆగింది, దానివల్ల ఉపయోగం ఎంతనేది తప్పనిసరిగా డిస్కస్ చేసి దాని మీద కూడా చర్యలు తీసుకుంటాము.

అలాగే, సభ్యులు శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ ఈ ప్రోటోకాల్ విషయంలో ఆయన చెప్పినట్లుగా ఇబ్బంది ఉంది. కాబట్టి, ఇక్కడ కౌంటర్‌ని ఏర్పాటు చేసుకుంటే ఆ సమస్యని మనం అధిగమించవచ్చు. విఐపిల మనోభావాలు దెబ్బతినకుండా చూడవలసిన అవసరం ఉంది. దీనితోబాటు భగవంతుడి మీద భక్తితో అక్కడికి వచ్చే సామాన్య భక్తుల మనోభావాలకు భంగం కలగని రీతిలో తిరుమల తిరుపతి దేవస్థానం గానీ, ఏ దేవాలయమైనా పనిచేయవలసిన అవసరం ఉంది.

అలాగే సభ్యులు శ్రీ వి.వి.వి.చౌదరి గారు మాట్లాడుతూ అసలు అక్కడ దర్శనాల విషయంలో గానీ, అక్కడ జరిగే పౌరసేవల విషయంలో గానీ ఏదైనా ఫీడ్‌బ్యాక్ ఉందా అని అడిగారు. అక్కడ విజిలెన్స్ విభాగం ఉంది. ఇదేగాకుండా వారానికి ఒకసారి call your E.O. అనే ఒక కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు చెప్పే సూచనలను దృష్టిలో ఉంచుకుని, వాటికి అక్కడికక్కడే సమాధానం చెప్పడం, అలాగే వారు చెప్పే సమస్యల్ని పరిష్కరించే దిశగా ఇ.ఓ. చర్యలు తీసుకుంటున్నారు. చాలావరకు ప్రజలకు, భక్తులకు సంబంధించి అక్కడ వచ్చే సమస్యలను పరిష్కరించడానికి ఒక మంచి వారధిగా ఆ కార్యక్రమం పనిచేస్తోంది. ఇదేగాకుండా టిటిడి నుండి వెళ్లే సప్తగిరి పత్రిక ఏదైతే ఉందో, ఈ పత్రిక ద్వారా సమస్యలను ఉత్తరం రూపేణా రాసే అవకాశం ఉంది. అలాగే కంప్లెయింట్ సెల్ ఒకటి ఉంది. ఈ సెల్ ద్వారా వచ్చే సజెషన్స్ మరియు కంప్లెయింట్స్‌ని  పరిష్కరించే పరిస్థితి అక్కడ ఉంది. ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తెలుసుకునే వ్యవస్థ టిటిడికి ఉంది.

అలాగే, సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఏరియాల్లో పెద్ద ఎత్తున దేవాలయాలు నిర్మించి ఒక మంచి ఆధ్యాత్మిక, ధార్మిక వాతావరణాన్ని తీసుకురావాలని అన్నారు. దీని మీద కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వాళ్లకు అర్చకత్వ శిక్షణనివ్వడం, ఆ శిక్షణ పొందిన వ్యక్తులు ఎవరైతే ఉంటారో, వాళ్లు ఏ కాలనీకి, ఏ గూడేనికి చెంది ఉంటే అక్కడ ఒక దేవాలయం నిర్మాణానికి పూనుకోవడం జరిగింది. దానికి గాను గతంలో రూ.5 లక్షలు ఉంటే, పెరిగిన ఖర్చులను దృష్టిలో

ఉంచుకుని రూ.8 లక్షల ఖర్చుతో దేవాలయం నిర్మించి, ఆ అర్చకుడికి నామినల్ వేతనం ధూప దీప నైవేద్యం పథకం క్రింద ఇవ్వాలనే ఒక నిర్ణయాన్ని కూడా తీసుకోవడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ ఏరియాల్లో దేవాలయాలు నిర్మించాలన్న ఒక నిర్ణయాన్ని కూడా అటు దేవాదాయ శాఖ, ఇటు టిటిడి కూడా టేకప్ చేయడం జరిగింది. అతి త్వరలోనే వీటికి సంబంధించిన విధివిధానాలను రూపకల్పన చేసి నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది.

అలాగే, పుల్లారావు గారు మాట్లాడుతూ బిగ్‌షెడ్స్, లాకర్స్ విషయం చెప్పారు. ఇప్పటికే కొన్ని చోట్ల ఆ షెడ్స్, లాకర్స్ ఉన్నాయి. దానితోబాటుగా టెంపరరీ అకామడేషన్‌ని కూడా ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం ద్వారా..

డా.కామినేని శ్రీనివాస్ః పుల్లారావు గారు కాదు సార్.. గౌనివారి శ్రీనివాసులు గారు ..

శ్రీ పి.మాణిక్యాలరావుః సారీ.. పుల్లారావు గారు కాదు, శ్రీనివాసులు గారు. టెంపరరీ అకామడేషన్ అన్నిచోట్ల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. ఇంకా ఎక్కడైనా గమనించిన విషయాలను రాజేంద్రప్రసాద్ గారు గాని, మిగిలిన వ్యక్తులు గాని నా దృష్టికి తెచ్చారు గనుక, సాధారణ భక్తులు ఎక్కడా ఇబ్బందిపడని రీతిలో ఏ రకమైన ఏర్పాట్లు చేయగలమో చూస్తాము. పర్మినెంట్ కన్‌స్ట్రక్షన్ కష్టం కనుక, కనీసం టెంపరరీ షెడ్లు వేయడం ద్వారా వారికి సౌకర్యాలు కల్పించాలని చక్కటి సూచనలు మాజీ దేవాదాయ శాఖా మంత్రిగారైన సభ్యులు శ్రీ సి.రామచంద్రయ్య గారు సూచించారు. ఏదైతే ఈ లెజిస్లేచర్ సెక్రటేరియట్‌లో ఉన్న కౌంటర్‌ని యాక్టివేట్ చేయడం గానీ, ఒక కమిటీని వేయడం ద్వారా కొంత డిస్కషన్ జరిగితే మంచిదనే ఉద్దేశంతో తప్పనిసరిగా ఈ విషయంలో చర్యలు తీసుకుందాము.

అలాగే, సభ్యులు శ్రీ బి. చెంగల్ రాయుడు గారు చెప్పినట్లు పైన 12 గంటల పాటు కౌంటర్ కంటే, తిరుపతిలో పెడితే కొంత ఉపయోగకరం అనేది ఆయన సూచన. తప్పనిసరిగా క్రింద కౌంటర్ పెట్టి కొండ పైకి వెళ్లేలోపు అది వర్కవుట్ చేయడానికి కూడా అవకాశముంటుంది. 2 నుండి 3 గంటల పాటు ఈ జర్నీ టైం కలిసి వస్తుంది గనుక, ఈ లోపు వాళ్లకు అకామడేషన్ ఫైనలైజ్ చేయడానికి అవకాశముంటుంది గనుక, దీన్ని తప్పనిసరిగా పరిశీలిస్తాము.

అలాగే సభ్యులు శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు గారు మాట్లాడుతా కెమెరాలు సింహద్వారం దగ్గర అలౌ చేయకూడదని చెప్పారు. దాని మీద నాకు సరిగ్గా అవగాహన లేదు. తప్పనిసరిగా ఎక్కడ దాకా అలౌ చేస్తున్నారు, ఎక్కడ చేస్తే బాగుంటుందనేది కూడా పెద్దలతో మాట్లాడి ఒక నిర్ణయం తీసుకుంటాము.

ఉ.10.40

అధ్యక్షా, సిబ్బంది విషయంలో చాలా ఖాళీలున్నాయని శ్రీనివాసులు రెడ్డి గారు అన్నారు. తప్పనిసరిగా అక్కడ అవసరమైన సిబ్బందిని అవుట్‌సోర్సింగ్‌లో నియమించుకొని పని చేయిస్తున్నాం. ఈరోజు తిరుమల దేవాలయానికి వచ్చే ఆదాయం ఏదైతే ఉందో శాశ్వతంగా పరిగణలోకి తీసుకొని పర్మినెంట్ సిబ్బందిని నియమించడమనేది చాలా కష్టమైన విషయం. ఏ

విషయంలోనైనా భక్తులకు సౌకర్యాలు కల్పించాలి. దానికి తగిన ఏర్పాట్లు చేయాలి. దానికి తగిన ఏర్పాట్లు చేయడానికి టిటిడి అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తోంది.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా...

మిస్టర్ ఛైర్మన్ : శ్రీనివాసులు రెడ్డి గారూ.. దయచేసి కూర్చొండి.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు : అధ్యక్షా, రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ.. మీరు చెప్పిన బడ్జెట్ ఎప్పటిది అని కూడా అడగడం జరిగింది. 2014-15 వ సంవత్సరానికి సంబంధించి ఖర్చు పెట్టిన వివరాలను గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది. పెద్దలు శ్రీనివాసుల రెడ్డి గారు చెప్పిన దానిని తప్పకుండ పరిశీలించి అవకాశాన్ని, అవసరాన్ని బట్టి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, సేవలు సంతృప్తికరంగా ఉండాలంటే పర్మినెంట్ సిబ్బంది ఉండాలి కదా.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): కమ్యునిస్టు వాళ్లకు ఎందుకు ఉద్యోగాల సంగతి?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): ఉద్యోగులు ఎవరూ లేకుండే ఉండే విధంగా ఒక రాజ్యాన్ని మీరు తీసుకురండి.

(అంతరాయం)

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, మా ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వం.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ఆ మాట చెప్పండి.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వమైతే ఉద్యోగాలు ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీనివాసులు రెడ్డి గారు మీరు సీనియర్ మెంబర్. దయచేసి కూర్చొండి. ఏమి మాట్లాడుతున్నారు. ఆయన (రాజేంద్రప్రసాద్ గారిని ఉద్దేశించి) మంత్రి గారా? సమాధానం చెప్పడానికి. Why are you crying? దయచేసి, అందరూ కూర్చోండి.

శ్రీ బొడ్డు నాగేశ్వర రావు : సర్, వాళ్లని కూడా కంట్రోల్ చేయండి.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, నిన్న నేను తిరుమలకు దైవ దర్శనం కోసం వెళ్లాను. మూడు రోజుల క్రితమే మా ఆఫీసు నుండి ఎంతమంది

మెంబర్స్ వస్తున్నారు, ఎంత అకామిడేషన్ కావాలనే విషయమై కమ్యునికేషన్ పంపించాము. అక్కడ నుండి వాళ్లు చెప్పింది ఏమిటంటే... సెపరేట్ ఎంక్లోజర్ ఒకటి పెట్టారు. మినిస్టర్లు కాని, ప్రొటోకాల్ ఉన్న ప్రతి అధికారి ఎవరైనా సరే స్వయంగా వచ్చిన వారికే ఇస్తామని చెప్పారు. దాని ప్రకారమే నేను పోయిన తరువాత 3 గంటలపాటు నన్ను అక్కడ కూర్చోబెట్టి నా తరువాత వచ్చిన అధికారులకు, మిగతా వారికి అలాట్ చేశారు కాని, నాకు మాత్రం 3 గంటల తరువాత ఇచ్చారు. They made me to wait for three hours, which I feel is a very serious breach of privilege. They have to be answerable for this. ఒక డెప్యూటీ ఛైర్మన్, లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఇవ్వవలసిన ప్రొటోకాల్ ఏమిటి అనే దానిని ప్రక్కన బెట్టి ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లకు ఇస్తున్నారు. యస్.పిలకు ఇస్తున్నారు, డియస్‌పిలకు ఇస్తున్నారు. నాకు ఆలాట్ చేసిన స్లిప్‌ను తీసి అక్కడ కాకుండా మరోక చోట అలాట్ చేశామంటారు. ఏమంటే.. ఎవరో కలెక్టర్ రావడంతో వాళ్లకు ఇచ్చామన్నారు. లేదంటే ఒక డియస్‌పి వస్తే వాళ్లకు ఇచ్చామంటారు. Where are we? What is our Protocol? What are they doing? They need to come and give personal explanation for this. The House has to take it as a serious matter. ఈ విధంగా జరగడమన్నది నా ఒక్కరికే కాదు. నేను ఎంతోమంది సభ్యులను అడిగాను. ప్రతి ఒక్కరికి అదే పరిస్థితి. ప్రొటోకాల్‌ను ప్రొటోకాల్ పద్దతిలో పాటించకుండా వాళ్లు కూర్చొని మనకు whims and fancies ప్రకారం వాళ్లకు నచ్చిన వాళ్లకు వాళ్లు ఇచ్చుకుంటూ పోతే ఈ ప్రొటోకాల్ ఎందుకు? Yes, we all have respect towards TTD administration. కాని, అక్కడ కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. How can they take the protocol for a ride? దీని మీద మీరు ఒక రూలింగ్ ఇవ్వాలని, మంత్రి గారు దీని మీద ఒక సీరియస్ యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఇచ్చిన రెప్రజెంటేషన్ ఏదైతే ఉందో దానిని I have passed on to the concerned Minister.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Sir, it is a breach of privilege. I am not accepting. It is a serious breach of privilege. It has to be dealt in a proper form. నేను కూడా రచ్చచేసి ఉండేవాడిని. I could have gone to the press. But I wanted to do it in a proper way. వాళ్లు టిటిడి అయినంత మాత్రానా, వాళ్లు బాగా చేస్తున్నంత మాత్రానా ప్రొటోకాల్ ప్రకారం ఇవ్వాలి కదా. మేము ఏమి undue అడగడం లేదు. మా ప్రొటోకాల్ ఏమి చేశారు? దాని ప్రకారం ఎందుకు నిర్వరించడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : దీని మీద సభలో చర్చ ఎక్కువ అవసరం లేదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఇది సీరియస్ అంశం.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, చర్చ అవసరం లేదంటారేమిటి? I am telling about our privileges.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, దానిని సీరియస్‌గా తీసుకోండి.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: If you say we don't have privileges and we should not stick on to that, we leave it.

శ్రీ ఆర్. రెడ్డపరెడ్డి ః అధ్యక్షా, రెండు గంటలు క్యూలో నిలబడితే అయ్యే దర్శనానికి అక్కడ మూడు గంటలు కూర్చోబెట్టారు. I was also there.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Top most authority has to come and answer this.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, వారి పరిస్థితే అలా ఉంటే మిగతా వారి పరిస్థితి ఏమిటి? ఇది సీరియస్ అంశం.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, ప్రొటోకాల్ నిబంధనలను వాళ్లు పాటిస్తున్నారా? లేదా? వాళ్లకు తెలిసిన వాళ్లకు, డబ్బులున్న వాళ్లకు లేకపోతే అధికారులకు ఒక రకం, మనందరికి ఒక రకమా? నిజంగా మనకు ఆ ప్రివిలేజస్ లేవా? మీరు చెప్పండి. If you say that we don’t have privileges, we don’t have that protocol, leave it.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) ః అధ్యక్షా, ఒక జడ్జి గారు వస్తే, ఆయన వెనుక వారికి సంబంధించిన వాళ్లు 100 మంది ఉంటారు. మా వెనుక 5 గురికి కన్నా ఎక్కువ ఉండరు. ఏమిటీ ఈ తేడా? దీని మీద మీరు రూలింగ్ ఇవ్వాలి. మా కార్యకర్తల ముందు మా పరువులు పోతున్నాయి. దీని మీద మీరు రూలింగ్ ఇవ్వవలసిందే.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (నామినేటెడ్)ః అధ్యక్షా, ముఖ్య కార్యదర్శుల కంటే, జాయింట్ సెక్రటరీలకు కంటే, డి.జి.పి కంటే, ఇతర అధికారులకంటే Legislators’ protocol is equal to that of the Chief Secretary.. అనే విషయాన్ని క్రింది అధికారులు గుర్తు పెట్టుకోవాలి. కనీసం ఫోనులో మాట్లాడేటప్పుడు కొంతమంది అధికారులు లెజిస్లేటర్ అని ఫోన్ చేస్తే వాళ్ల కొలిగ్‌తోనో, లేదా వాళ్ల క్రింది అధికారులతోనే మాట్లాడినట్లు కొంత మంది అధికారులు మాట్లాడితే నేను తీవ్రంగా హెచ్చరించాను. ఇక్కడ కూడా లెజిస్లేటర్‌కున్న ప్రొటోకాల్‌ను గౌరవించాల్సిన అవసరముంది. అంతకంటే మేము ఏమి దుర్వినియోగం చేసుకోవడం లేదు.

(అంతరాయం)

(దీని మీద రూలింగ్ ఇవ్వాలని సభ్యులందరూ కోరసాగారు)

మిస్టర్ ఛైర్మన్ ః దయచేసి, అందరూ కూర్చొండి. I am not allowing. I am not giving mike to anybody.

శ్రీ గుండుమల తిప్పేస్వామి (శాసనసభ నియోజకవర్గం) ః అధ్యక్షా, మేము కూడా అనుభవించాం. కేవలం ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్‌లకు ఇచ్చినంత విలువ ఎం.ఎల్.ఏ., ఎం.ఎల్.సీ.లకు ఇవ్వడం లేదు. టిటిడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను, జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను హౌస్‌కు పిలిపించాలి. అప్పుడు అందరికి తెలిసి వస్తుంది. దీనిని వదిలివేయడానికి వీలు లేదు. అందరం సమానమే.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః అధ్యక్షా, హౌస్ మొత్తం ఒకే అభిప్రాయంతో ఉంది. మీకు కూడా ఇదే రకమైన అనుభవం ఎదురైంది. సభ్యులకు అవమానం జరిగింది కాబట్టి టిటిడి అధికారులను హౌస్‌కు పిలిపించాలి. డెప్యూటీ ఛైర్మన్‌కే గౌరవం లేనప్పుడు మాకేమి గౌరవం ఉంటుంది?

మిస్టర్ ఛైర్మన్ ః ఇప్పుడు డెప్యూటీ ఛైర్మన్ గారికి జరిగిన అనుభవం చెప్పారు. మీకు తెలుసా, నేను 2009 వ సంవత్సరంలో దర్శనానికి లైన్‌లో వెళ్లాను. ఆరోజు evening సమయంలో బ్రేక్ దర్శనం ఉంది. సార్, మీరు రా. 7.30 వరకు wait చేయాలంటే.. క్యూలో ఎక్కువ మంది లేరు కాబట్టి తొందరగా దర్శనం అవుతుందని అంటే ఒకటిన్నర గంటలు క్యూలో వెళ్లి దర్శనం చేసుకువచ్చాను. తరువాత వాళ్లు వచ్చారు. చేశారు. నా గురించి చెబుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, మీరు క్యూలో పోవాలనుకుంటే మేము కూడా క్యూలో పోవాలనడం సరి కాదు.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, క్యూలో వెళ్లే విశాల హృదయం మీకుంది. ధన్యవాదాలు. మాకు ప్రొటోకాల్ ఉంది. దాని ప్రకారం ఎందుకు ఇవ్వరని అడుగుతున్నాను. కచ్చితంగా ప్రొటోకాల్ పాటించాలి.

ఉ.10.50

మిస్టర్ ఛైర్మన్ : ప్రోటోకాల్ గురించి ఎలా చేయాలో ఇంతకుముందు కూడా మనం ఇక్కడ డిస్కస్ చేశాము. అప్పుడు ఎండోమెంట్ మినిస్టర్‌గా ఉన్న రామచంద్రయ్య గారు కూడా నాతో మాట్లాడారు. ఆయన పర్స్యూ చేశారు. అయితే, సిస్టమ్ ఏ విధంగా చేయాలనేదానిపై మనం చేద్దాము. Government levelలో ఎవరిని పిలిపించాలో చూసి మాట్లాడదాము. జనార్థన్ గారూ, మీరు కూడా అలాగే మాట్లాడతారు, Government is yours. వాళ్లను పిలిచి మాట్లాడవచ్చు. ఇక్కడే మాట్లాడితే అవుతుందాండీ?

శ్రీ టి.డి.జనార్థన్ (నామినేటెడ్) : మీరు అడిగారు అధ్యక్షా, చెప్పవలసిన ధర్మం నాకుంది.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు నేను చెప్పేది పూర్తిగా విన్నాక చెప్పండి. నేను చేప్పేదేమంటే, అక్కడ ఉన్నటువంటి ఆఫీసర్ ఈ.వో గానీ, ఎవరైనా సంబంధిత అధికారిని పిలిపించి నలుగురితో కూర్చుని మాట్లాడి ఇష్యూని సార్టవుట్ చేయాలి. గతంలో రామచంద్రయ్య గారు ఎండోమెంట్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు చేశాము. కొంతవరకూ వచ్చింది. మళ్లీ కూడా చేయాలి.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (మైక్ లేదు): జడ్జిలకు, మాకూ ఉన్న తేడా ఏమిటో కూడా చెప్పాలి సార్. అలాగే, ఐఎఎస్ అధికారులకూ, మాకూ తేడా ఏమిటో చెప్పాలి.

మిస్టర్ ఛైర్మన్ : పేర్లెందుకు తీసుకుంటారు. నాకు తెలుసు. I have seen in the Press also. మనం ఇక్కడ మాట్లాడుకుంటే way out లేదు. మీరు చెప్పింది కరక్టే. దీనిపైన క్వశ్చన్ కూడా వచ్చింది. ఆ రోజున ఆన్సర్ చేసి, కమ్యూనికేట్ చేశాము. మనం వాళ్ల absence లో మాట్లాడితే,

there is no way out. ఏదైనా ఒక మార్గం ఆలోచించాలి. తిరుపతిలో ఒక window పెట్టమన్నారు. అంతకుముందు చెప్పారు, ఇప్పుడు కూడా రామచంద్రయ్య గారు కూడా ఇక్కడ మనకి ఒక విఐపి సెల్ పెట్టమని చెప్పారు. అవన్నీ ఇప్పుడు మనం డిస్కస్ చేద్దాము.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం (మైక్ లేదు): ఇవాళ వాళ్లని పిలిపించండి సార్.......

మిస్టర్ ఛైర్మన్ : సుబ్రహ్మణ్యం గారూ, మీరు చాలా మాట్లాడుతున్నారు.....

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Rule No.176 says that…

మిస్టర్ ఛైర్మన్ : రూల్సు, ప్రివిలేజెస్ గురించి మనం మాట్లాడుకోవడం లేదు. మీరు ఇచ్చినదానిపై ఏం చేయాలో నేను చేస్తాను. Please sit down.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: We are not asking any undue favour from anybody. If you feel there is a breach of privilege, they have to be summoned here to the Council…

MR. CHAIRMAN: That I will examine… I will examine and take a decision.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Under Rule 176, “If leave under Rule 175 is granted, the House may consider the question and come to a decision or refer it to a Committee of Privileges on a motion made either by the member who has raised the question of privilege or by any other member.”

MR. CHAIRMAN: There is no motion before me.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, నిన్ననే మీకు ఇచ్చాను.

MR. CHAIRMAN: That is not a motion. That is a letter. I will examine it also.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: If you cannot maintain the sanctity of this House, I don’t know who has to maintain…..

MR. CHAIRMAN: You give a motion…

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : ఇక ఇలా మాట్లాడితే మేమేమీ చేయలేము అధ్యక్షా. మీకు నేను లెటర్ నిన్ననే ఇచ్చాను అధ్యక్షా! Yesterday I have given this. I have submitted a letter to you yesterday. I am reading out my letter which I have given to you yesterday. “I intend to raise the following matter involving breach of privileges under Rule 172 of Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Council. During my visit to Tirumala on 20th December, there was a blatant violation of protocol. The TTD officials failed miserably to extend the usual courtesies to me. The TTD officials failed in the sense in the observation of protocol courtesies. In order to provide me accommodation my staff had to run from pillar to post for the past three days. I was made to wait for more than three hours to have accommodations.” నేను ఇంత క్లియర్‌గా లెటర్ ఇచ్చిన తరువాత You say, You don’t have a petition, what can I do?

MR. CHIARMAN: You have given at 5 O' clock and I will refer the matter to Privileges Committee. I am telling the House that it is a matter which goes to the Privileges Committee. What else you want? This is the procedure.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : సంబంధిత అధికారులను సమన్ చేసి, you have to maintain the prestige of this Institution అధ్యక్షా. ఈ రోజు మీరు ఆ స్థానంలో ఉండవచ్చు, రేపు నేను ఉండొచ్చు, మరో రోజు మరొకరు ఉండవచ్చు. హౌస్ అనేది శాశ్వతం. హౌస్‌లో ప్రోటోకాల్ అనేది ఎవరికీ అక్కర్లేదని తీసెయ్యండి మేమేమీ మాట్లాడము. ప్రోటోకాల్ ఉంది కాబట్టి we have to follow.

MR. CHAIRMAN: I am referring the matter to Privilege Committee. That's all. What else I can do? This is the procedure.

(సభ్యులు శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు, శ్రీ ఎం. సుధాకర బాబు, శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ తదితరులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి న్యాయం చేయాలని కోరసాగారు.)

శ్రీ ఎం. సుధాకర బాబు (శాసనసభ నియోజకవర్గం) (మైక్ లేదు) : డిప్యూటీ ఛైర్మన్‌కే అంత అవమానం జరిగితే ఎలా?

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ (మైక్ లేదు): మీరు మా గొంతులు మూయిస్తున్నారు సార్. బయట మాకు అవమానాలు జరుగుతున్నాయి.

**(3) ప్రకటనలు :**

ANNOUNCEMENT-1

MR. CHAIRMAN: I am to announce to the House that I have received the following Message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy of the following Bills as passed by the Legislative Assembly on 21st December, 2015 and signed by me:

1. The Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015 (L.A. Bill No.21 of 2015)
2. The Andhra Pradesh Electricity Duty Bill, 2015 (L.A. Bill No.22 of 2015)
3. The Andhra Pradesh Maritime Board Bill, 2015 (L.A. Bill NO.23 of 2015)
4. The Andhra Pradesh (Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015 (L.A. Bill No.24 of 2015)
5. The Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2015 (L.A. Bill NO.25 of 2015)
6. The Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Bill, 2015 (L.A. Bill No.26 of 2015)
7. The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015 (L.A. Bill No.27 of 2015)

8. The Andhra Pradesh Money Lenders Bill, 2015 (L.A. Bill No.28 of 2015)

The above Bills will be taken up today and the Amendments to the above Bills will be received upto 11.30 A.M. today.

ANNOUNCEMENT-2

I am to announce to the House that Working Lunch has been arranged at 1.00 P.M. today for the Hon'ble Members in the Dining Hall of Jubilee Hall. All the Members are requested to participate in the working Lunch.

The Press is also invited for the Lunch.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) (మైక్ లేదు): మాకు గౌరవమే లేదు. ఇవన్నీ ఎందుకండీ? డెప్యూటీ ఛైర్మన్ గారికి గౌరవమివ్వలేదని మేము గొడవ పెడుతుంటే ........

MR. CHIRMAN: I will refer to Privilege Committee. I will take a decision.

(అంతరాయం)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (మైక్ లేదు): ప్రోటోకాల్ లిస్ట్ ప్రకారం ఎవరెవరికి ఏ గౌరవం ఉందో చెప్పండి అధ్యక్షా. జడ్జిగారి వెనక వంద మంది వస్తున్నారు. వాళ్ళా, మేమా, చెప్పండి. మాకేమో....... ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తీసుకెళ్లవలసిన వాళ్లేమో నలుగురే. జడ్జి గారి వెనకేమో వంద మంది ఉంటున్నారు. ఇదెక్కడి న్యాయం? ఈ.వోలు, జె.ఈ.ఓలు ఆయన వెనకే ఉంటారు. మా కష్టం చెప్పుకుందామంటే ఎవరూ దొరకరు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు మాట్లాడతారు.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (మైక్ లేదు): ఐఎఎస్ ఆఫీసర్లు కౌంటర్ల దగ్గరకు వెళ్లక్కర్లేదు. వాళ్ల ఇంటికే పాసులు వస్తాయి. అసలు, ఐఎఎస్, ఐపిఎస్, మినిస్టర్స్, ప్రజాప్రతినిధులు ఎవరు ఏమిటో చెప్పండి అధ్యక్షా.

MR. CHAIRMAN: The House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 11.00 am)

ఉ. 11.30

(తేనీటి విరామానంతరం సభ ఉ. 11.37 ని.లకు ప్రారంభమైంది.)

(గౌరవ అధ్యక్షులు అధ్యక్షస్థానం వహించారు.)

MR.CHAIRMAN: All the remaining nine questions i.e. Q.Nos. 8540 (42), 8652 (43), 8719 (44), 8755 (45), 8637 (46), 8699(47), 8591 (48), 8742(49) and 8551 (50) are placed on the Table of the House.

**PLANTATION OF TREES ALONG STATE HIGH WAYS**

Question No. 8540 (42)
Sri R. Reddappa Reddy, M.L.C.,

Will the Minister for Transport, Roads and Buildings be pleased to state:

a) Whether there is any proposal to earmark some percentage of project cost for taking up Plantation along the State Highways and other R & B roads; and
b) if so details thereon?

HON'BLE MINISTER FOR TRANSPORT, ROADS AND BUILDINGS ( SRI SIDDA RAGHAVA RAO) :

a) Yes, Sir.
b) Details of allocation for plantation along the roads are tabulated

| Sl. No. | Name of the Road | Allocation for towards avenue plantation (Rs. in Lakhs) | Remarks |
|---|---|---|---|
| 1. | Chittoor – Puttur Road | 133.72 | These roads are taken up under A.P. Road Sector Project with the assistance of World Bank. |
| 2. | Mydukuru-Jammalamadugu (MJ-03) | 50.00 | |
| 3. | Mydukuru – Jammalamadugu (MJ-04) | 50.00 | |
| 4. | Kakinada – Rajahmundry | 125.42 | |
| 5. | Pedana – Nuzivid – Vissannapet (PNV – 08) | 25.00 | |
| 6. | Pedana – Nuzivid – Vissannapet (PNV – 09) | 150.00 | |

**PROCUREMENT OF PADDY FROM RYOTHS**

Question No. 8652 (43)
Sri Ummareddy Venkateswarlu, M.L.C.,
Sri Pilli Subhash Chandra Bose, M.L.C.,
Sri Kolagatla Veerabhadra Swamy, M.L.C.

Will the Minister for Civil Supplies be pleased to state:

a) Whether any decision has been taken to Procure 54 lakhs of Mts of Paddy in Kharif from Ryots in the State;
b) If so, the quantum of paddy procured till now ?

Hon'ble Minister for Consumer Affairs, Food and Civil Supplies (Smt. Paritala Sunithamma):

a) Estimated paddy production in the state is 61.08 LMTs. Out of this Preferred varieties would be around 22 LMTs, local consumption estimated @ 25% would be 15.00 LMTs. Balance expected arrivals in market will be 24 LMTs. Andhra Pradesh state Civil Supplies Corporation Limited has planned for purchase of 30 LMT during Khariff 2015-16. Government agencies will purchase whatever the quantity of paddy that is offered by the farmers.
b) 4,30,866 Mts (as on 04.12.2015)

## RESERVATIONS IN ALLOTTING FAIR PRICE SHOPS

Question No. 8719 (44)
Sri Angara Ramamohan, M.L.C.,

Will the Minister for Civil Supplies be pleased to state:

a) Whether reservations are being implemented in the allotment of Fair Price Shops; and
b) If so, Percentage of shops allotted to B.C.'s ?

Hon'ble Minister for Consumer Affairs, Food and Civil Supplies (Smt. Paritala Sunithamma):

a) Yes sir.
b) Sir, as per the guidelines for appointment of Fair Price Shop, 25% reservation is being allowed in respect of Backward Classes, for filling the vacancies division/ circle treated as unit.

## COLD STORAGES FOR TOMATOES

Question No. 8755 (45)
Sri Gali Muddukrishnama Naidu, M.L.C.,

Will the Minister for Agriculture be pleased to state:

a) Whether there is any proposal to construct new cold storages and Processing of Tomato juice (Sauce) in the State Keeping view of the frequent fluctuations in the market prices of Tomato; and
b) If so, the details thereof

Hon'ble Minister for Agriculature and Co-operation (Sri Prathipati Pullarao):

a) No, sir.
b) Does not arise.

## ENGLISH MEDIUM IN GOVERNMENT SCHOOLS

Question No. 8637 (46)
Sri T.D. Janardhan, M.L.C.,

Will the Minister for Human Resource Development be pleased to state:

a) What are the steps being taken by the Government for introduction of English medium in Government schools; and
b) whether there is any proposal to introduce the same from the next academic year ?

Hon'ble Minister for Human Resource Development (Ganta Srinivasarao):

a) (I) Government already introduced English Medium in Secondary Schools including Model Schools, Andhra Pradesh Residential School (APRS), Success Schools (Parallel Sections) and Kasturba Gandhi Balika Vidyalayas (KGBV).
(II) Government has constituted a Committee to examine and submit report on the scope for conversion of Success Schools as full fledged English Medium Schools.
(III) Regarding introduction of English medium in Government schools, a state level conference was conducted with all stakeholders at Guntur. The participants favoured Telugu medium only in Government schools.

Therefore, the proposal to introduce English Medium in Government schools was dropped.

b) Does not arise.

## SUB-PLAN FOR MINORITY WELFARE

Question No. 8699 (47)
Sri M.V.S. Sarma, M.L.C.,
Sri Boddu Nageswara Rao, M.L.C.,

Will the Minister for Information and Public Relations, Minorities welfare be pleased to state:

a) Whether there is any proposal to adopt a Sub-plan for Minority Welfare?
b) if so, details thereof?

Hon'ble Minister for Minority Welfare (Dr. Palle Raghunatha Reddy):

a) Yes, sir.
b) The Government has proposed to have Sub-plan for Minorities to ensure all round development of Minorities in the State. The formulation of the Minorities Sub-Plan is under process and action will be taken to implement the Minorities Sub-Plan in near future.

## FAMILY WELFARE PROGRAMMES

Question No. 8591 (48)
Sri P.J. Chandra Sekhara Rao, M.L.C.,

Will the Minister for Health and Medical Education be pleased to state:

a) Whether many family welfare programmes are not being implemented properly;
b) if so, the reasons therefore; and
c) the plans to give a fillip to family welfare programmes ?

Hon'ble Minister for Family Welfare (Sri Kamineni Srinivas):

a) No, sir.
b) Does not arise.
c) Government is strengthening the implementation of family welfare programmes through National Health Mission as follows:
   1. Safe Motherhood Campaign conducted in all the districts with good labour room protocols and improved labour rooms as an outcome.
   2. Assured Free Diagnostics, Tele radiology services, Comprehensive Biomedical Equipment Management Services to ensure upkeep of equipment, 102 services for comprehensive management of issues related to Pregnant and Postnatal women being launched shortly.
   3. 1st and 2nd Phases of Mission Indra Dhanush Programme completed resulted in achieving 97% of total immunization in children.
   4. Construction of Ten Maternal & Child Health Wings with 100 beds each in District / Teaching Hospital initiated and 6 completed and 4 in progress.
   5. District wise New Born Action plans have been prepared with an aim of reducing Neonatal Mortality Rate.
   6. State level workshop conducted for Child Death review with an aim of reducing Infant Mortality Rate.

## MEDICAL FACILITIES IN SALURU HOSPITALS

Question No. 8742 (49)

Sri G. Sandhya Rani, M.L.C.,

Will the Minister for Health and Medical Education be pleased to state:

a) whether it is a fact that the Girijans are facing hardships as there are no proper medical facilities in the hospitals at Saluru in Vizianagaram.
b) whether there is any proposal to upgrade CHC hospital into 100 bed; and
c) If so, the steps being taken by the Government in this regard ?

Hon'ble Minister for Health & Mediacl Education (Sri Kamineni Srinivas):

a) No sir,
b) Yes Sir,
c) Proposal is under examination

## VACANCIES IN ANGANWADI CENTRES

Question No. 8551 (50)
Sri B. Changal Rayudu, M.L.C.,

Will the Minister for Women Development & Child Welfare be pleased to state:

a) number of vacant posts of Teachers and Helpers (Ayas) in Anganwadi Centers in the State ;
b) whether it is a fact that the education qualifications for helpers (Ayas) have been modified; and
c) If so, the details thereof ?

Hon'ble Minister for Women Development & Child Welfare (Smt. Peethala Sujatha):

a) As on 14-12-2015, 646 Anganwadi Workers, 336 Mini Anganwadi Workers and 3346 Anganwadi Helpers posts are vacant in the State of Andhra Pradesh.
b) Yes.
c) The Government vide G.O.Ms. No. 18, dt. 15-05-2015 Department for Women, Children, Differently abled & Senior Citizens have issued orders for awarding 50 marks if 10th passed against to earlier orders for marks secured in 10th class.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో మేము కొన్ని ముఖ్యమైన అంశాలను చర్చించాలని ప్రతిపాదించాము. వాటిలో కొన్నింటిని మీరు అడ్మిట్ చేశారు, కొన్నింటిని అడ్మిట్ చేయలేదు. ముఖ్యంగా రాయలసీమలో వాటర్ రీఅలకేషన్ గురించి మేము....

మిస్టర్ ఛైర్మన్: ముందుగా స్పెషల్ మెన్షన్లను తీసుకుందాము.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. You have selected, but, what made you to remove it.

మిస్టర్ ఛైర్మన్: మీరు అజెండాలో చూస్తే, ప్రతిరోజు ధరల పెరుగుదల, వరదలు ఈ రకంగా ఒకదాని తర్వాత మరొక అంశాన్ని సభలో చర్చించడం జరుగుతోంది. స్పెషల్ మెన్షన్లు పూర్తయిన తర్వాత ఆ అంశాన్ని చర్చకు చేపట్టవచ్చని నేను చెప్పాను కదా?

శ్రీ టి.డి.జనార్ధన్: అధ్యక్షా, ఉదయం ప్రివిలేజ్ మోషన్‌ను ఇచ్చాము.

MR.CHAIRMAN: Please, sit down. I am coming to your point. ప్రొసీజర్ ప్రకారం చేయవలసి ఉంది.

శ్రీ టి.డి.జనార్ధన్: అధ్యక్షా, సభ్యుల గౌరవాన్ని మీరు కాపాడకపోతే ఎవరు కాపాడతారు?

MR. CHAIRMAN: Now, Special Mentions.

ఉ 11.40

## (4) ప్రత్యేక ప్రస్తావనలు :

శ్రీ టి.డి. జనార్ధన్: అధ్యక్షా, గ్రామ పంచాయితీ సర్పంచుల సమస్యలగురించి ప్రస్తావించాలనుకున్నాను. మనకు 13,000 గ్రామ పంచాయితీలున్నాయి. నాలుగు పంచాయితీలకు, రెండు పంచాయితీలకు ఒక కార్యదర్శి ఉండడంవల్ల ఇబ్బందిగా ఉంది. బెటర్ ఎఫిషియన్సీ, బెటర్ అడ్మినిస్ట్రేషన్ రావాలంటే ప్రతీ గ్రామ పంచాయితీలో ఉన్న పనిభారాన్నిబట్టి మనం కార్యదర్శులను ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే గ్రామసీమలు అభివృద్ధి చెందాలి. అట్టడుగువర్గాల ప్రజల సమస్యలన్నీ గ్రామల్లోనే ఉంటాయి. అందుకని దీనికత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అంశమని కోరుతున్నాను. అంతేగాకుండా అక్కడ పనులు జరగాలంటే 13వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడంలేదు. పెండింగ్‌లో ఉందని సర్పంచుల సంఘం నిన్న చెప్పారు. దానిమీద కూడా గౌరవ ఆర్థికమంత్రిగారున్నారు. వారి దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. అంతేగాకుండా ఉపాధిహామీ పథకంద్వారా చేసే నిధుల్లో గ్రామంలో పారిశుద్ధ్యాన్ని కూడా చేరిస్తే బాగుంటుంది. ఎందుకంటే నిధుల కొరత ఉంది.

అలాగే ఈ పథకాల మంజూరులో మైనర్ పంచాయితీలలో విద్యుత్ బిల్లులు బకాయిలున్నాయి. ఆ పంచాయితీలకు ఆదాయంలేదు. అందువల్ల ఆ పంచాయితీల విద్యుత్ బిల్లులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తే బాగుంటుంది. అంతేగాకుండా ఈ మరుగుదొడ్లయొక్క నిధులు కూడా రాష్ట్రమంతా ఇంకా విడుదల చేయాల్సిన అవసరముంది. రేపు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టబోతోంది. కనుక ఈలోపునే ఇవన్నీ విడుదలచేస్తే బాగుంటుంది. చిన్న చిన్న లబ్ధిదారులున్నారు. రూ.500, రూ.1000 కూడా చెల్లించాలంటే వాళ్ళకి కష్టం, భారమైనది. అందువల్ల దీనిని అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా చూడవలసిందిగా కోరుతున్నాను. కొన్నిచోట్ల గ్రామ పంచాయితీ కార్యాలయాలు లేవు. వాటిని కూడా పరిశీలించండి. రైతులు చనిపోయినప్పుడు ఏవిధంగా అయితే ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నామో, అదేవిధంగా పదవిలో ఉండగా చనిపోయిన సర్పంచ్‌లకు కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. వారికి గౌరవ వేతనాలు ఇవ్వడం ధర్మం, న్యాయం. దానిమీద నిర్ణయం తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమన విషయం. సెంటిమెంట్‌తో కూడుకున్న సమస్య ఇది. హజ్ కమిటీద్వారా ఆంధ్రప్రదేశ్‌నుంచి ప్రతి సంవత్సరం 3000 మంది హజ్‌యాత్రకు వెళ్తున్నారు. గత రెండు దఫాలుగా మన రాష్ట్రం నుండి హజ్‌యాత్రకు వెళ్ళే యాత్రికులు తెలంగాణ హజ్ కమిటీ ద్వారా వెళ్ళే పరిస్థితి వచ్చింది.

ఎందుకంటే హజ్ కమిటీ విభజన జరిగింది.  కానీ ఆంధ్రా హజ్ కమిటీ ఇంకా మనుగడలో లేదు. 2016 హజ్ యాత్రకు వెళ్ళేవారికి జనవరి 4వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తారు.  మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి హజ్ కమిటీని తొందరగా మనుగడలోకి తీసుకువచ్చి హజ్ యాత్రికుల గౌరవ ప్రతిష్టలు కాపాడాల్సిందిగా కోరుతున్నాను.

## (5)అర్జీ సమర్పణ :

శ్రీ ఎం.సుధాకర్ బాబు: అధ్యక్షా, హార్స్‌లీ హిల్స్‌లో కో–ఆపరేటివ్ సొసైటీవాళ్ళు ప్లాట్ల కోసం అర్జీ పెట్టుకున్నారు.  వారికి వెంటనే  ఆ ప్లాట్లు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. మీకు దీనిపై అర్జీ ఇవ్వడం జరిగింది.

(అర్జీని సమర్పించడమైనది.)

## (6) ANNOUNCEMENT :

MR. CHAIRMAN:  I am to announce to the House, that the answers pertaining to 10 Starred Questions and 4 Un-starred Questions, which were not included in the business, on any day till 22.12.2015, are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

I am also to announce to the House that the Ministers concerned are, hereby, directed to furnish the replies directly to the Members, as regards the remaining Starred, Un-starred, Short Notice Questions and Notice under Rule 70 which were admitted and communicated to the Departments and for which answers have not been furnished, under intimation to this Secretariat.

Now, I will take up item No.II.  All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

## (7) PAPERS LAID ON THE TABLE:

1. A copy in each Annual Accounts and Reports of the Andhra Pradesh Vaidya Vidhana Parishad for the years, 2010-2011 and 2011-2012 respectively, as required under Section 19(5) of the Andhra Pradesh Vaidya Vidhana Parishad Act, 1986.

2. A copy in each of the Annual Reports of the Andhra Pradesh Labour Welfare Board for the Years, 2012-2013, 2013-2014, 2014-2015 (01.04.2014 to 01.06.2014) and 2014-15 (02.06.2014 to 31.03.2015) respectively, as required under Section 31 read with Rule 24 of the Andhra Pradesh Labour Welfare Fund Act, 1987 and Rules 1988.

3. A copy of the Review of receipts and expenditure for the first half of the Financial Year 2015-16, as required under Section  11(1) of the Andhra Pradesh Fiscal responsibility and Budget Management Act, 2005.

4. A copy in each of the Annual Reports of the Andhra Pradesh Pollution Control Board for the Years, 2010-11, 2011-12 and 2012-13 respectively, as required under Section 619-A of the Companies Act, 1956.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మీరు కొన్ని అంశాలను చర్చించడానికి నిర్ణయించారు.  13వ తేదీకి రావాలసిన అవార్డు మార్చి, ఏప్రిల్ నెలలో వస్తుందని నీటిపారుదలశాఖ మంత్రిగారు చెప్పారు. నేనెందుకు ఆ అంశాన్ని టేకప్ చేయాలంటున్నానంటే

Government should also facilitate and give some assurance to the people of Rayalaseema. నీటి కేటాయింపులు జరిగేటప్పుడు కరువు ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని చేయాలి. కానీ బచావత్‌లో అలా చేయలేదు. వాళ్ళ కాన్సెప్ట్ ఆఫ్ ప్రొటెక్షన్ కింద నీళ్ళు ఎక్కువ ఇచ్చారు. అప్పట్లో మహానుభావుడు రామచంద్రారెడ్డి అడ్వకేట్ జనరల్‌గా ఉన్నారు. ఆయన ఏమన్నారంటే there are two mighty reservoirs, which have been constructed with the peoples money and the people have developed interest over this period. So, we need to protect that interest. దానికింద కృష్ణా నదిలో మన కంట్రిబ్యూషన్ ఎక్కువ లేకపోయినా మనకు ఎక్కువగా 811 టి.ఎం.సిల నీళ్ళు ఇచ్చారు. కానీ కర్నాటక, మహారాష్ట్ర ఎక్కువ కంట్రిబ్యూట్ చేసినా వాళ్ళకు తక్కువ నీళ్ళిచ్చారు. అయితే ఇక్కడ జరిగిన పెద్ద అన్యాయమేమంటే కరువు ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని కేటాయింపులు చేయలేదు. అందువల్ల ఇప్పుడు రాయలసీమ పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. అప్పట్లో మిగులు జలాలపైన ప్రాజెక్టులు కన్సీవ్ చేశారు. అయితే ప్లానింగ్ కమిషన్ అనుమతికానీ, కేంద్రప్రభుత్వ నిధులుకానీ ఏమీ లేకుండా రాష్ట్ర నిధులతోనే ఎన్.టి.రామారావుగారు తెలుగుగంగను మొదలుపెట్టారు. చాలావరకూ కట్టారు. హంద్రీ-నీవా, గాలేరు-నగరి ఈ రెండూ కరువు ప్రాంతాల్లో, మెట్ట ప్రాంతాల్లో ఉండే ప్రాజెక్టులు. అక్కడ ఇరిగేషన్‌కు ఉపయోగపడతాయని ఆ రెండు ప్రాజెక్టులు కూడా రామారావుగారే చేపట్టి రూ.9000కోట్ల రూపాయలవరకూ అప్పట్లో వీటికి ఖర్చుపెట్టగా, తరువాత వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6500 కోట్లు ఖర్చుపెట్టారు. కానీ నీళ్ళుండడానికి అవకాశంలేదు. ఎందుకంటే శ్రీశైలంలో 854 అడుగుల స్థాయి నీటిమట్టం ఉంటే తప్ప మనం రాయలసీమకు పోతిరెడ్డిపాడు నుంచి నీళ్ళు తీసుకోలేము. ఇప్పుడేమైందంటే పోలవరం మొదలుపెట్టారు. బచావత్ అవార్డు ప్రకారం 35 టి.ఎం.సిలకంటే ఎక్కువగా upper riparian States అయిన కర్నాటక, మహారాష్ట్ర ఈ సంవత్సరం నుంచి డ్రా చేసుకోవచ్చు. ఆ స్థాయిలో మనకు ఒక 35 టి.ఎం.సిలు తగ్గిపోతుంది.

తెలంగాణాకు ఒక నాలుగైదు సంవత్సరాలు విద్యుత్ కొరత ఉండబోతోంది. వాళ్ళు హైడ్రోచీఫ్ కాబట్టి, శ్రీశైలం ఎడమవైపు తెలంగాణ రాష్ట్రానికి చెందినది కనుక అక్కడ నీటిని తీసుకుని విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు. ఇదిగాక కర్నాటకలో ప్రభుత్వ అనుమతి లేకుండా విచ్చలవిడిగా లిఫ్ట్ ఇరిగేషన్ చేస్తున్నారు. దీని ప్రభావంతో శ్రీశైలంలో నీటిమట్టం బాగా పడిపోతుంది. అందువల్ల మా అభ్యర్థన ఏమంటే ఒక చర్చ చేసి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం రెజల్యూషన్ పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాయాల్సిన అవసరముంది. త్వరలో బ్రిజేష్ కుమార్ అవార్డు ఇవ్వబోతున్నారు. అది ఇచ్చేముందు దీనిని కూడా కన్సిడర్ చేసి దాని ప్రకారం కేటాయింపులు చేయండని, దానివల్ల రాయలసీమకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశంలోనే మేము అడిగాము. దయచేసి దీనిని తేలికగా తీసుకోకండి. విజయవాడ దగ్గర ఇండస్ట్రిలైజేషన్ కోసం అక్కడ భూమిలేకపోతే అటవీభూములను డీనోటిఫై చేస్తారని, దానికి ప్రత్యామ్నాయంగా కడప జిల్లాలో భూమి ఇస్తారని నిన్న ఒక వార్త వచ్చింది. ఏం న్యాయం సార్ అది? కడప జిల్లాలో ఇండస్ట్రియల్ వాతావరణాన్ని సృష్టించండి. అంతేకానీ అక్కడ పరిశ్రమలు పెట్టడమేమిటి?

మిస్టర్ ఛైర్మన్: మీరు ఒకదానికొకటి కలుపుతున్నారు.

శ్రీ సి.రామచంద్రయ్య: సార్, ఇది ముఖ్యమైన పాయింట్. తరువాత you will burn your fingers. ఇదే జరిగింది సార్ కె.సి.ఆర్ విషయంలో. తెలంగాణ విషయాలు బయటికి రాకుండా

suppress చేస్తే ఆయన బయటకుపోయి పార్టీపెట్టుకోవడంవల్ల ఈ రోజు రాష్ట్ర విభజనకు దారితీసింది.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి (శాసనసభ నియోజకవర్గం): మీరు పెడతారా పార్టీ?

శ్రీ సి.రామచంద్రయ్య: అమ్మా, దయచేసి ఎగతాళి చెయ్యద్దండీ.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: ఎవరు ఎగతాళి చేశారు?

శ్రీ సి.రామచంద్రయ్య: అట్లా మాట్లాడకండి. పార్టీలు పెట్టేవాళ్ళు చాలామంది ఉన్నారు. Sir, I request you not to entertain other Members in this matter, when I am talking.

ఉ.11.50

శ్రీమతి కావలి ప్రతిభా భారతి : అధ్యక్షా, ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. కె.సి.ఆర్ గారు పార్టీ పెట్టారు అంటున్నారు. దానిమీద మీరు ఎగతాళి చేయకండమ్మా అని నన్ను అంటే ఎలా సార్. నేను ఎందుకు ఎగతాళి చేస్తాను సార్. నాకు సభ అన్నా కాని, ఆంధ్రా, తెలంగాణా, రాయలసీమన్నా నాకు చాలా గౌరవం ఉంది. నేను రాయలసీమలో చదువుకున్నాను. నేను ఎగతాళి చేసే వ్యక్తిని కాదు. ఒకరిని అవమానించే వ్యక్తిని కూడా కాదు. ఆ విధంగా మాట్లాడడం భావ్యం కాదు.

మిస్టర్ ఛైర్మన్ : ఎగతాళి చేయవద్దని మీరు అన్నారు, ఆమె ఇన్‌టెన్షన్ అది కాదు, అందుకే ఆమె వివరణ ఇచ్చారు. వాటర్ గురించి బ్రిజేష్ ట్రిబ్యునల్ అవార్డు ఇవ్వబోతోంది అంటే మినిస్టర్ గారు రిప్లై ఇవ్వడానికి అంగీకరించారు. అది డిస్కషన్ రూపంలో రాదు. He has also agreed in my Chamber. దాని గురించి నేను సమాధానం చెబుతాను, దానిని వదిలివేద్దామని అన్నారు. అంతేకాని, మీరు మరలా ఆపేరు, ఈ పేరు తీసుకువచ్చి సెపరేషను, that is the matter she referred. అంతవరకు కరెక్ట్. You are a senior Member and she wanted to accommodate your views, because of its importance.

SRI C. RAMACHANDRAIAH : Sir, you are not accommodating my personal views. You are accommodating the views of people of Rayalaseema.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌లో ఏదైతే ఈరోజు ఒక మెంబరు రిటైర్ అయిన తరువాత.....

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, మీరు నన్ను మాట్లాడడానికి ఎలౌ చేయకపోతే I don’t have any alternative. ఏంటీ సార్ ఇది. చర్చకు రాకుండా చేశారు.

మిస్టర్ ఛైర్మన్ : చర్చకు ఎవరు రానివ్వలేదు ? We are going according to the Agenda.

SRI C.RAMACHANDRAIAH: Have you informed us? బిజినెస్ అడ్వైజరీ కమిటీలో డిసైడ్ చేశాము, నిన్న, మొన్న అజెండాలో ఉన్న అంశం ఈ రోజు తీసివేయడం ఏమిటి? అజెండాలో ఉన్న అంశాన్ని తీసివేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు సార్? నేను మిమ్మల్ని ప్రశ్నిస్తున్నానని బాధపడకండి. Will the Government control the House? If you want to control the House with the consent of the ……

MR. CHAIRMAN : I have to control you only.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు చర్చకు పెట్టిన అంశం, గత రెండు రోజుల అజెండాలో ఉండి, ఈ రోజు మీరు .....

MR. CHAIRMAN : According to the Agenda I have taken.

శ్రీ సి. రామచంద్రయ్య : ఈ రోజు అజెండాలో లేదు సార్.

శ్రీ బి. చెంగల్ రాయుడు : ఈ రోజు అజెండాలో లేదు సార్.

మిస్టర్ ఛైర్మన్ : మీరు చూశారా? మొదటి రోజు సర్క్యులేట్ చేశారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : ఈ రోజు అజెండాలో లేదు సార్.

MR. CHAIRMAN : What are you talking Mr. Changal Rayudu ?

SRI B. CHANGAL RAYUDU : Sir, I am talking very reasonably.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, ఈ రోజు బిజినెస్‌లో అది లేదు.

మిస్టర్ ఛైర్మన్ : మొదటిగా సప్లై చేసినదానిలో ఇది కూడా ఉంది. I have selected four items.

శ్రీ బి. చెంగల్ రాయుడు : ఈరోజు అజెండాలో రాలేదు సార్.

మిస్టర్ ఛైర్మన్ : ఈరోజు కాదు, we are taking up one by one item in the Agenda.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు కన్వీనియంట్‌గా అలా ప్రక్కకు తోసేస్తే ఎలా సార్ ? Why it has not been included in the Agenda.

MR. CHAIRMAN : It was decided by the ….

SRI C. RAMACHANDRAIAH : Why it has not come in the today's Agenda?

మిస్టర్ ఛైర్మన్ : (కాపీని చూపిస్తూ) ఇదిగో చూడండి, ఇక్కడ ఉంది. The decision taken in the BAC was circulated on the first day itself.

శ్రీ బి. చెంగల్ రాయుడు : (వెల్‌లోకి వచ్చి ఛైర్మన్ గారికి కాపీని చూపిస్తూ) ఈ రోజు ఉందేమో చూడండి సార్.

మిస్టర్ ఛైర్మన్ : అన్నీ ఒకదాని తరువాత మరొకటి చర్చిస్తూ పోతున్నాము.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు పెట్టడమే చివరిరోజు పెట్టారు.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : రామచంద్రయ్య గారు, నీరు – ప్రగతి మీద సుదీర్ఘంగా చర్చించడానికి మంత్రిగారు కూడా వచ్చారు, మీకు పని ఉండి బయటకు వెళతామంటే చెప్పలేము గాని, ఉంటే అందులో మీరు అవి కూడా అడగండి, దానికి కూడా సమాధానం ఇస్తారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అజెండాలో లేకుండా నీరు – చెట్టు గురించి డిస్కషన్ పెడతారా?

శ్రీ సి. రామచంద్రయ్య : సభ్యులు అలా మాట్లాడడం మంచిది కాదు సార్, మాకు హౌస్‌కు మించిన పనులు ఏవీ లేవు.

శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు : ఒకవేళ పనులు ఉన్నాయోమో అని అన్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్ ఇది మంచిది కాదు, అజెండాలో ఎందుకు include కాలేదు?

మిస్టర్ ఛైర్మన్ : అజెండా ప్రకారం ఒకదాని తరువాత ఒకదానికి వస్తున్నాము.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన దానికి సమాధానంగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ సుప్రీంకోర్టు పరిధిలో ఉంది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌లో ఒక మెంబర్‌ను ఇంకా నియమించాల్సి ఉంది. దానికి సంబంధించి కూడా మార్చి, ఏప్రిల్‌లో కేసు రావచ్చు. ఇది కోర్టు సమాచారం, కోర్టు పరిధిలో ఉంది. తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పినట్లు రాయలసీమ ప్రాంత రైతాంగం పట్ల రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వివాదం కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2004వ సంవత్సరంలో చర్చ జరిగింది. అది కూడా స్పెషల్ లీవ్ పిటీషన్ కోర్టు పరిధిలో ఉంది. తప్పకుండా ఆ ప్రాంత రైతాంగం ప్రయోజనాలను ప్రభుత్వం కాపాడుతుంది.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు చర్చలు చేస్తామని చెప్పారు. It is a planned contraction. రోజూ చర్చ పెట్టమని కోరుతున్నాము, సమయం లేదని అంటున్నారు.

(సర్వశ్రీ పి.జె. చంద్రశేఖర రావు, బి. చంగల్‌రాయుడు, ఎం.సుధాకర్ బాబు, సి.రామచంద్రయ్య, ఆర్. రెడ్డప్ప రెడ్డి తమ స్థానాలలో నిలబడి ఉన్నారు.)

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు : ఈ అంశాన్ని కూడా ఇన్‌క్లూడ్ చేయండి, ఒక గంట సమయం కేటాయించండి.

(అంతరాయం)

MR. CHAIRMAN : I am going by that.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, చాలా అన్యాయం జరగబోతోంది.

మిస్టర్ ఛైర్మన్ : అన్నింటికీ నువ్వు అలా అనుకుంటావు, నేను ఏం చేస్తాను. Now, the House is helpless. It is agreed in my Chambers.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన అంశం గురించి రాష్ట్ర ప్రభుత్వంకు పూర్తి concern ఉంది, వారు అడిగే ప్రశ్నలకు నీరు – ప్రగతి మీద చర్చ జరిగేటప్పుడు సమాధానం చెబుతాము.

శ్రీ బి. చెంగల్ రాయుడు : సార్ కృష్ణా వాటర్ మీద షార్ట్ డిస్కషన్‌కు ఎలౌ చేయండి.

మిస్టర్ ఛైర్మన్ : ఒకదాని తరువాత ఒకటి చర్చిస్తాము కదా.

శ్రీ బి. చెంగల్ రాయుడు : కృష్ణా వాటర్ మీద షార్ట్ డిస్కషన్‌కు అనుమతి ఇస్తానని ఒక మాట చెప్పండి సార్. డిస్కస్ చేద్దామని ఒక మాట చెప్పండి సార్.

శ్రీ సి. రామచంద్రయ్య : మీ ఇన్‌టెన్షన్ ఏమిటి సార్? బిజినెస్ నుండి ఎలిమినేట్ చేస్తే మీ ఇన్‌టెన్షన్ ఏమిటి? నేను మిమ్మల్ని తప్పుపడుతున్నాను అనుకోకండి.

MR. CHAIRMAN : I am here to run the House. ఎలిమినేట్ చేస్తే దీనిలో ఎందుకు వస్తుంది? It is there in the agenda.

SRI B. CHANGAL RAYUDU : It is eliminated in the Agenda.

మిస్టర్ ఛైర్మన్ : హౌస్‌కు రెగ్యులర్ గా వస్తుంటే తెలుస్తుంది.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : మాకన్నా రెగ్యులర్‌గా ఎవరు వస్తున్నారు సార్.

మిస్టర్ ఛైర్మన్ : నేను వస్తున్నాను కదా. దీనిలో లేదంటే ఎలా ? ఉంది కదా. దీనిని చదువుకున్నారు కదా.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు మా ఓపికను పరీక్షిస్తున్నారు సార్. మేము కూడా అవధులు దాటి మాట్లాడే పరిస్థితి వస్తుంది. ఏంటీ సార్ మీరు మాట్లాడేదీ?

మిస్టర్ ఛైర్మన్ : ఇందులో ఉంది కదా, లేదంటే ఎలా? నిన్న ధరల పెరుగుదల గురించి అన్నారు, అది కాకుండా మెన్షన్ చేస్తే కూడా కన్సిడర్ చేశాను.

SRI C. RAMACHANDRAIAH: Sir, I need pertinent answer.

మిస్టర్ ఛైర్మన్ : నిన్న అజెండాలో కూడా లేదు, ఆ విషయం నీకు తెలుసా. ఒకదాని తరువాత ఒకటి చర్చిస్తున్నాము. I have agreed to take it up, out of way only with the consent of the Minister.

శ్రీ బి. చెంగల్ రాయుడు : నిన్న కూడా ఎలా తీసేస్తారు సార్.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంత ప్రజలపట్ల చాలా concern తో ఉన్నారు. గౌరవ సభ్యులు చెప్పే ఆవేదన గురించి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ గురించి కోర్టులో ఉంది, ఆ వివరాలన్నీ తప్పకుండా హౌస్‌కు తెలియజేస్తాము.

SRI C. RAMACHANDRAIAH: Sir, they don't want any support from us? ఇంత బాధాకరంగా మాట్లాడుతుంటే మమ్మల్ని ఇలా చేస్తే ఎలా? బిజినెస్ అజెండాలో ఇన్‌క్లూడ్ చేసిన తరువాత, without any valid reason how it can be removed?

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : బిజినెస్ అడ్వైజరీ కమిటీ మీటింగులో ఏ ఏ అంశాల మీద డిస్కస్ చేయాలో ఐడెంటిఫై చేశాము, కానీ అజెండాలో రాలేదు. టైమ్ ప్రకారం జరగడం లేదు కాబట్టి అజెండాలోకి రాలేదు. అజెండాలో పెట్టి తీసేయడం ఎక్కడా లేదు.

మ.12.00

శ్రీ సి. రామచంద్రయ్య : అయ్యా మీరు అంతకు ముందు రోజు అజెండా చూడండి. అందులో ఉంది.

శ్రీ బి. చెంగల్ రాయుడు : మొదటిరోజు అజెండాలో ఉంది. ఈ పొద్దు చివరి రోజుకు ఎలా పోతుంది.

మిస్టర్ ఛైర్మన్ : పోలేదండీ, we are taking one by one.

శ్రీ సి. రామచంద్రయ్య : బిజినెస్‌లో లేకుంటే మీరు ఎలా అలౌచేస్తారు.

మిస్టర్ ఛైర్మన్ : అది రోజూ అలాగే వస్తుంది, నిన్న కూడా వచ్చింది, నిన్నకూడా లేదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : మీరు అలా ఎలా చెబుతున్నారు సార్. మీరు ఆ మాదిరిగా డిఫెండ్ చేయడం బాగాలేదు.

మిస్టర్ ఛైర్మన్ : రికార్డు చూసే చెబుతున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడు : కర్నూలు జిల్లాలలో లక్షా యాభైవేల ఎకరాలలో పంటలు ఎండిపోయాయి సార్.

శ్రీ సి. రామచంద్రయ్య : ఈ వాతావరణం ఏమిటి సార్. మేము అపోజిషన్ లీడర్‌గా ఉండి కూడా ముఖ్యమైన అంశాల గురించి మాట్లాడకూడదా?

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, బి.ఎ.సిలో డిస్కస్ చేసి వారు ఇచ్చిన మాట వాస్తవమే. ఆ రోజు చెప్పిన అంశాలలో రెండు అంశాల గురించి చర్చించినట్లు చెబుతున్నారు. ఇంకా రెండు అంశాలు రావాల్సి ఉంది. అవి నిరుద్యోగం గురించి, మరియు కృష్ణా వాటర్ డిస్ట్రిబ్యూషన్ గురించి. ఈ రెండు కూడా అజెండాలో ఇప్పటి వరకూ వేయలేదు. నీరు – ప్రగతి గురించి కూడా డిస్కస్ చేయాల్సి ఉంది. దీని గురించి అసెంబ్లీలో డిస్కషన్ జరిగింది. ఇక్కడ కూడా నీరు – ప్రగతి మీద నోటీసు ఇచ్చారు. నీరు – ప్రగతి అనేది మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినది. ఈ అంశం రాయలసీమ, మిగిలిన ప్రాంతాలకు కూడా సంబంధించినది. అందుచేత జడ్జిమెంట్ మీద చాలా క్లియర్‌గా మాట్లాడవచ్చు. మంత్రిగారు సమాధానం ఇస్తారు. I request the opposition to co-operate.

CHAIRMAN: Yes, I also agree with that. రామచంద్రయ్య గారు ఆయన మాట్లాడతారు, తరువాత డిస్కస్ చేయండి.

శ్రీ సి. రామచంద్రయ్య : వారిచేతనే మాట్లాడించండి. ఇక మేము ఎందుకు ఇక్కడ. ఈ రోజున ప్రతిపక్షం సభలో లేకుండానే చట్టాలు చేసే అలవాటు వారికి ఉంది. మీరు దానికి సహకరిస్తున్నారు. I am extremely sorry Sir. The atmosphere that is prevailing in the House…

మిస్టర్ ఛైర్మన్ : నీ కో–ఆపరేషన్‌కు ముందు వచ్చాను. Out of the way, I have taken this. I have given preference. I talked to the Minister. He has agreed for both.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు డిస్కస్ చేసిన అంశాలలో ముఖ్యమైన అంశాలు ఏమైనా ఉన్నాయా.

మిస్టర్ ఛైర్మన్ : ధరల పెరుగుదల ముఖ్యమైన అంశం కాదా.

శ్రీ బి. చంగల్ రాయుడు: నీరు చెట్టు మీ అజెండాలో ఉందా?

శ్రీ సి. రామచంద్రయ్య : ఇది చాలా బర్నింగ్ అంశం సార్. You can't go to Kurnool, you can't go to Kadapa, that will be the situation. ముఖ్యమైన అంశాలలో కూడా మమ్మల్ని bulldoze చేసే విధంగా మాట్లాడితే ఎలా సార్. No Sir. I am sorry.

శ్రీ యనమల రామకృష్ణుడు : రామచంద్రయ్య గారు, ప్రభుత్వం బుల్డోజ్ చేయడం లేదు, ఛైర్మన్ గారు కూడా బుల్డోజ్ చేయడం లేదు. వాటర్ రిసోర్స్ విషయంలో మీ అభిప్రాయాలు చాలా స్పష్టంగా చెప్పవచ్చు. నీరు – ప్రగతి మీద అసెంబ్లీలో డిస్కషన్ జరిగింది, ఇక్కడ కూడా డిస్కషన్ పెట్టాలి, మీ అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలనే పెట్టడం జరిగింది. మీరు డిస్కస్ చేయడానికి స్కోప్ ఉంది. నీరు – ప్రగతి అనేది చర్చించాలి. అసెంబ్లీలో పాస్ అయిన బిల్స్ ఉన్నాయి. ఆ బిల్స్ అయిన తరువాత నీరు – ప్రగతి గురించి డిస్కస్ చేయండి. పేరు తేడా తప్ప ఏదైనా ఒకటే అంశం.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు ఈ అంశానికి ఇవ్వవలసిన ప్రాధాన్యతను ఇవ్వడం లేదు. ఏదో callous attitude తో వెళుతున్నారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : సార్ మేము రామాయణంలో రాముడు గురించి మాట్లాడాలంటే రావణాసురుడి గురించి మాట్లాడమంటారేమిటి?

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, రామాయణం అంటేనే రాముడు, రావణాసురుడికి మధ్య జరిగిన యుద్ధం. అందుచేత రావణాసుడి గురించి మాట్లాడకుండా రాముడి గురించి చెప్పలేము.

శ్రీ బి. చెంగల్ రాయుడు : మాకు రాముడి ఆదర్శాలు కావాలి. మీకు రావణాసురుడి ఆదర్శాలు కావాలంటే మేమేం చేస్తాం.

SRI Y. RAMAKRISHNUDU: Don't expand the debate. మేము చాలా క్లియర్‌గా ఉన్నాము. నీరు – ప్రగతి మీద చర్చ జరిగేటప్పుడు మీరు మాట్లాడండి. దానికి సమాధానం మంత్రిగారు చెబుతారు. మీరు అడిగిందే చెప్పాలంటే ఇప్పుడు టైమ్ కూడా కాదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : మేమడిగింది కాదు, అజెండాలో వచ్చిన విషయం గురించి మాట్లాడుతున్నాను. You are trying to confuse us. You are in confused state. We are talking about Krishna Water. You are talking about Neeru-Chettu.

(అంతరాయం)

శ్రీ యనమల రామకృష్ణుడు : నీరు – ప్రగతి మీద డిస్కషన్ వచ్చినప్పుడు మాట్లాడండి. మేము సమాధానం చెబుతాము. అంతేకాని, కృష్ణా వాటర్ మీద డిస్కషన్ పెట్టాలంటే పెట్టే ప్రసక్తి లేదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : ఇది చాలా అవమానం సార్. అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయం ఇక్కడ రుద్దుతారా?

SRI C.RAMACHANDRAIAH: Chairman Sir, you are allowing the Government to run the House. That is not the case.

MR. CHAIRMAN: Yes, because they have to answer.

SRI C.RAMACHANDRAIAH: You are not doing justice to the Parliamentary democracy.

MR. CHAIRMAN: Government is answerable and they have to come with reply. Nobody can answer.

SRI B. CHANGAL RAYUDU: According to agenda they have to answer.

మిస్టర్ ఛైర్మన్ : మేము అజెండా ప్రకారమే పోతున్నాము.

(అంతరాయం)

శ్రీ బి. చెంగల్ రాయుడు : అజెండాలో లేని నీరు – ప్రగతి గురించి పెడుతున్నారు.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : గౌరవ సభ్యులు కన్‌ఫ్యూజ్ అవుతున్నట్లు ఉన్నారు, అజెండా వేరు, డెసిషన్ వేరు. మీరు సీనియర్ సభ్యులు. బి.ఎ.సి మీటింగులో అనేక అంశాల గురించి చర్చించాలని అనుకుంటాము. సమయాన్ని బట్టి ఒక అంశం పూర్తయిన తరువాత మరో అంశం చర్చకు తీసుకుంటాము.

(అంతరాయం)

ఈ రోజు నీరు – ప్రగతి వేరు, కృష్ణా ట్రిబ్యునల్ మీద మాట్లాడడం వేరు. నిజమే. కానీ సమయం లేదు కాబట్టి నీరు – ప్రగతి మీద మాట్లాడమని చెబుతున్నాము.

శ్రీ సి. రామచంద్రయ్య : ఇది చాలా ముఖ్యమైన అంశం. పనికిమాలిన అంశాలన్నీ మాట్లాడి ముఖ్యమైన అంశానికి సమయం లేదని అంటే ఎలా?

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : ఏది పనికిమాలిన అంశం ? పనికిమాలిన అంశాల మీద చర్చకు ఎందుకు పాల్గొంటున్నారు?

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం: సీనియర్ సభ్యులు ఆ విధంగా మాట్లాడకూడదు అధ్యక్ష. అన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడకూడదు.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : రామచంద్రయ్య గారు, ప్రాధాన్యత లేని అంశం అనేది ఉండదు. మీకు ఆసక్తి కాబట్టి మీకు అది ప్రాధాన్యత కలిగిన అంశం. ప్రాధాన్యత లేదు, పనికిమాలిన అంశం అనేది ఉండదు.

శ్రీ సి. రామచంద్రయ్య : రాయలసీమ మీద ప్రభుత్వంకు ఆసక్తి లేదని చెప్పండి. రాయలసీమ మీద మాట్లాడడం ప్రాధాన్యత లేదు అని డిక్లేర్ చేయండి.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: నీరు– ప్రగతి మీద చర్చ జరుగుతుంది కాబట్టి అందులో మీరు అడగదలచుకున్న అంశాలను లేవనెత్తండి. మంత్రిగారు సమాధానం ఇస్తారు. ఇరవైనిమిషాల సమయం వృధా చేశారు.

శ్రీ సి. రామచంద్రయ్య : నన్ను ఎలౌ చేసి ఉంటే ఈ ఇరవై నిమిషాలలో చర్చించడం అయిపోయి ఉండేది.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : మీరు కృష్ణా ట్రిబ్యునల్ అంటున్నారు. మరో ప్రక్క కడపలోని భూములు గురించి మాట్లాడుతున్నారు. ఒకదానికి ఒకటి లింక్‌పెట్టి మాట్లాడుతున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య : లింక్ కాబట్టి మాట్లాడుతున్నాను. రాయలసీమలో జరిగే అన్ని అంశాలకు లింక్ ఉంటుంది. కడుపు నిండిన వాళ్లు మాట్లాడినట్లు మాట్లాడకండి.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : దయచేసి ఆంధ్ర, రాయలసీమ అని వేరు చేసి మాట్లాడకండి. ఇప్పటికి నష్టపోయింది చాలు. వేరు చేసి మాట్లాడకుండా అన్నీ కలిపి డిస్కస్ చేయండి.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, చంగల్ రాయుడు గారు కన్‌ఫ్యూజ్ చేశారు. అజెండాలో మొదటిరోజు వచ్చింది, రెండవరోజు వచ్చింది, కానీ ఈ రోజు ఎందుకు తీసివేశారని అంటున్నారు. (కాపీలను చూపిస్తూ) 17,18,19,21వ తేదీల అజెండాలలో దేనిలో కూడా ఆ అంశం రాలేదు. వచ్చింది ఎక్కడ?

శ్రీ బి. చెంగల్‌రాయుడు : మొదటిరోజు అజెండాలో లేదా సార్.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : కావాలంటే చూడండి. మొదటిరోజు అజెండాలో లేదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : మొదటిరోజు అజెండాలో క్రృష్ణా వాటర్ డిస్ట్రిబ్యూషన్ గురించి లేకపోతే నేను రాజీనామా చేస్తాను. ఉంటే మీరు రాజీనామా చేస్తారా ?

(అంతరాయం)

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అజెండా వేరు, బి.ఎ.సి వేరు. బి.ఎ.సి. మీటింగ్‌లో అనేక అంశాల గురించి చర్చించుకుంటాము. సమయాన్ని బట్టి ఒక్కో అంశం చర్చిస్తాము.

(అంతరాయం)

మ. 12.10

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, ఈ రకంగా మీరు ఉన్నప్పుడే సభలో ఈ విధంగా ఉంటే ఎలా సార్.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, క్రొత్తగా ఎన్నికైన సభ్యులకే చెప్పగలం. ప్రస్తుత వాదన అంతా అజెండాలో వచ్చింది, మీరు ఎందుకు తీసుకురాలేదని అంటున్నారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : బి.ఏ.సిలో ఆ అంశం వచ్చింది కాబట్టి, చెబుతున్నాం సార్.

శ్రీ కె. అచ్చన్నాయుడు : మీరు ఎలా అంటే అలాగేనా? బి.ఏ.సి. వేరే. అపోజిషన్ వాళ్ళు ఒక అజెండాను, అధికార పార్టీ వారు మరొక అజెండాను ఇస్తారు. వాటన్నింటిని క్రోడీకరించి సమయాన్ని బట్టి ఒక్కొక్క ఐటమ్‌ను తీసుకొస్తారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు: మీరు తీసుకున్న నిర్ణయాలేనా అన్నీ...

శ్రీ సి. రామచంద్రయ్య : ఈ సభలో రాయలసీమకు నీటిని ఇవ్వడంలో అంత సుముఖంగా ఉన్నట్లు లేదని అనిపిస్తోంది సార్.

శ్రీ కె. అచ్చన్నాయుడు : బిఏసిలో చర్చించుకున్న అంశాలన్నీ సభలో రావండి.

శ్రీ బి. చెంగల్ రాయుడు : కృష్ణా డిస్ట్రిబ్యూషన్లో నీళ్ళు రావని చెప్పండి, మా పాటికి మేము వెళ్ళిపోతాము.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, రాయలసీమకు సంబంధించి చర్చ జరుగుతోంది కాబట్టి ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఇది ఇంత scant regard. ఇది చాలా ముఖ్యమైన విషయం. ఈ విషయం ఈ సభలో మీ ఆధ్వర్యంలో, మీ నాయకత్వంలో, మీ ఛైర్మన్‌షిప్‌లో జరుగుతోంది. I am extremely sorry. As a protest, we are staging walk-out.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ సి. రామచంద్రయ్య గారు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, నిజంగా చెపుతున్నాను, ఈ సభ రాయలసీమ సమస్యల పట్ల శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు చేస్తున్నటువంటి తనిఖీలను ఒకసారి పరిశీలించండి. ఒకరోజున అర్థరాత్రి 12.30 గంటలకు జోరువాన పడుతుంటే, గండికోట ప్రాంతంలో అక్కడ ఉన్న మంత్రులందరినీ కూర్చోపెట్టి, ఆయన అన్ని అంశాలు మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ఆ విధంగా ఆయన గురించి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే చాలా బాధగా ఉంది అధ్యక్షా. గతంలో ఒక ముఖ్యమంత్రి గానీ, ఇతర మంత్రులు కానీ, కాలువల మీదకు వెళ్ళి రెవ్యూ చేసిన సందర్భాలు ఎక్కడైనా ఉన్నాయా? కర్నూలులోని ఒక రిజర్వాయర్‌కు సంబంధించి మరియు గండికోట రిజర్వాయర్‌కు సంబంధించి జరుగుతున్న పనులపై ఈ ముఖ్యమంత్రిగారు ఒక కమిట్‌మెంటుతో ఆ పనులను పరిశీలించారు.

(అంతరాయం)

SRI B. CHANGAL RAYUDU: (Without mike) Conceived thrice delivered nothing…

శ్రీ ఎం. సుధాకర్ బాబు : అధ్యక్షా, మా రాయలసీమ ప్రజలు, వారికి సంబంధించిన సమస్యలను ఈ సభ వినడానికి కూడా సిద్ధంగా లేదు కాబట్టి, మేము బాయ్‌కాట్ చేస్తున్నాము. రాయలసీమకు సంబంధించి ఏ మంత్రినైనా వ్యతిరేకంగా మాట్లాడమనండి ఇప్పుడు, నేను ఇప్పుడే ఒక్క సెకనులో రాజీనామా చేస్తాను....

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ బి. చెంగల్‌రాయుడు, శ్రీ ఎం. సుధాకర్ బాబు సభ నుంచి వాకౌట్ చేశారు.)

MR. CHAIRMAN:  M.V.S. Sarma garu, please present your Committee Report…

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి :  అధ్యక్షా, నేను ప్రివిలేజ్ కమిటీకి ఇచ్చిన పిటీషన్ గురించి ఒకసారి మీరు ఫైనలైజ్ చేసి చెప్పండి.

MR. CHAIRMAN:  I am coming to that… I will call you later please.

శ్రీ టి.డి. జనార్ధన్ : అధ్యక్షా, మైకులు పనిచేయడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ :  మైకులు పనిచేయడం లేదని మైకు లేకుండానే మాట్లాడుతున్నావు.

SRI M.V.S. SARMA:  Sir, I beg to present the Report of the Ethics Committee for the year 2014-15.

MR. CHAIRMAN:  Can we take-up the Bills?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి :  అధ్యక్షా, ప్రివిలేజ్ ...

మిస్టర్ ఛైర్మన్ : ప్రివిలేజ్ కమిటీ విషయం ఇప్పుడే మాట్లాడాం. మినిష్టరు గారు కూడా వారి సంసిద్ధతను తెలియ పరిచారు. I also talked with the Leader of the House.  The matter is being referred to the Privilege Committee.  The entire record will come before the Chairperson of Privilege Committee.  I direct the Privilege Committee to give the Report within four weeks.

**(8 )  ప్రభుత్వ బిల్లులు :**

**L.A. Bill No.25 of 2015**:

MR. CHAIRMAN: Now, I request the Minister for Finance to move the motion for introducing the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2015 (L.A. Bill No.25 of 2015)

SRI YANAMALA RAMAKRISHNUDU:  Chairman Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2015 (L.A. Bill No.25 of 2015)."

MR. CHAIRMAN: Motion moved.  Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2015 (L.A. Bill No.25 of 2015)."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.  Now the Minister may explain salient features of the Bill.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ బిల్లు చాలా చిన్న బిల్లు. ముఖ్యంగా ఇందులో ఉన్న ప్రధాన అంశం ఏమిటంటే, చక్కెర ఫ్యాక్టరీలకు సంబంధించినంతవరకు మేము ఇప్పటికే నోటిఫికేషన్లను జారీ చేయడం జరిగింది. అవి ఇంప్లిమెంటేషన్‌లో కూడా ఉన్నాయి. షుగర్ ఫ్యాక్టరీ నిల్వలన్నీ కూడా అమ్ముకునే పరిస్థితిలో ఉంటే, సౌత్ ఇండియన్ షుగర్ మిల్స్ అసోసియేషన్ వారు మాకు రిప్రజెంట్ చేశారు. ఎందుచేతనంటే, వారికి నిల్వలు అమ్ముడు పోవడం లేదు. దానికి కారణమేమిటంటే, ప్రక్కన్న ఉన్న కొన్ని రాష్ట్రాలలో టాక్సులు ఎక్కువగా ఉండడం లేదు. మరి కొన్ని రాష్ట్రాలలో టాక్సు తక్కువగా ఉంది. అలాగే, కర్ణాటకలో కూడా టాక్సు లేదు. ఉన్నా కూడా చాలా తక్కువగా ఉంది. అలాగే, టిటిడి కానీ, పౌరసరఫరాల సంస్థ కానీ బయట రాష్ట్రాలలో సరుకులను కొంటున్నారు. అందువలన ముందుగా మన నిల్వలు కొనాలనే ఉద్దేశంతోనే ఈ బిల్లు వచ్చింది. అంతేగాకుండా, మన రాష్ట్రంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలు రైతులకు చాలా బాకీలు పడ్డారు. రైతులు కూడా వారి బకాయిలను చెల్లించమని రిప్రజెంటేషన్లు కూడా ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వారిని అనేక పర్యాయాలు ఆదుకున్నప్పటికి కూడా షుగర్ మిల్సు మాత్రం ఎక్కడా రెక్టిఫై అవుతున్నట్లు కనిపించడం లేదు. అందువలన వీటి గురించి మన చేతుల్లో ఉన్నంతవరకు దాదాపు రూ.60కోట్లు, రూ.70 కోట్ల వరకూ నష్టం వచ్చినా కూడా CST ద్వారా మనకు రావలసింది ఇంకా రెండు శాతం వరకూ రావాలి. అది కూడా తీసివేశాము. అలాగే, వాట్ కూడా దాదాపు 14.5శాతం కూడా తీసివేయడం జరిగింది. అందువలన రాష్ట్రానికి దాదాపు రూ.70కోట్ల మేర నష్టం వస్తోంది. అది ఈ బిల్లులో ఉన్న ప్రధానాంశం.

మరొక అంశం ఏమిటంటే, మన దేశంలో ఉన్న ఓడరేవుల వద్దకు విదేశీ ఓడలు వస్తూ ఉంటాయి. ఆ ఓడలు ఆయిల్ పోయించుకోవాలంటే, వేరే ఓడరేవుల దగ్గరకు వెళుతున్నారు. ఆ ఓడలలో ఉండే ఇంధనం హైస్పీడ్ డీజిల్. దానిని బంకరు ఇంధనం అంటారు. వీటికి సంబంధించి వేరే ఓడరేవులలో చాలా తక్కువగా టాక్సు ఉంది. వాటివలన మనకు వచ్చే రెవెన్యూ కూడా తగ్గిపోతోంది. అందువలన కూడా మనం వాటిని తగ్గించడం జరిగింది. అదేవిధంగా పరిశ్రమలకు సంబంధించిన కొలిమి నూనె (ఫర్నేస్ ఆయిల్)ను కూడా తగ్గించడం వలన పరిశ్రమలకు మరింతగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. IMFL ను rationalise చేశాము. గతంలో ఉన్న ధరల కంటే, కొంచెం మార్చడం జరిగింది. నూతన మార్పులకు సంబంధించి మనం ఒక టేబుల్ తయారు చేసుకుని, ప్రభుత్వానికి అమెండ్‌మెంట్ చేయడం జరిగింది. అంతేగాకుండా, వెహికల్స్ ట్రాన్స్‌పోర్టు మొదలైనవన్నీ కూడా ఇప్పటికే ఇంప్లిమెంటేషన్‌లో ఉన్నాయి. వాటన్నింటిని చక్కదిద్దాలనే ఉద్దేశంతో వీటికి సంబంధించి అమెండ్‌మెంట్లు తీసుకురావడం జరిగింది. ఆ బిల్లును ఇప్పుడు ఇక్కడికి తీసుకువచ్చాము. ఈ బిల్లు శాసనసభలో పాస్ అయ్యి, ఇక్కడకి వచ్చింది. ఈ బిల్లును కూడా ఇక్కడ పాస్ చేయాలని తమ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2015 (L.A. Bill No.25 of 2015)" be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clause 2 to 24, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

“That Clause 2 to 24, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 24, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

I now request the Minister for Finance to move the Motion for passing the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU: Chairman Sir, I beg to move:

“The Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2015 (L.A. Bill No.25 of 2015) be passed”

MR. CHAIRMAN: The question is:

“That the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2015 (L.A. Bill No.25 of 2015) be passed”

(PAUSE)

The motion was carried and the bill was passed.

**L.A. Bill No.21 of 2015**:

MR. CHAIRMAN: Now, I request the Minister for Labour & Employment on behalf of the Chief Minister to move the motion for introducing the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015 (L.A. Bill No.21 of 2015).

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, on behalf of Hon’ble Chief Minister, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015 (L.A. Bill No.21 of 2015).”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015 (L.A. Bill No.21 of 2015).”

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced. Now the Minister may explain salient features of the Bill.

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, ఈ రోజున క్రొత్తగా రాష్ట్రం ఏర్పడింది. మౌలిక సదుపాయాలు కల్పించడానికి, పరిశ్రమలను ఆహ్వానించడానికి గత 18 మాసాల నుంచి ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ కూడా మనం ఇంతవరకూ దాదాపు 33 సంవత్సరములు లీజు పీరియడ్‌లో భూములను ఇవ్వడం వలన చాలా సంస్థలు ముందుకు రావడం లేదు. దీనివల్ల ప్రాజెక్టులన్నీ పేలవంగా, చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. చాలామంది ఆలోచనలు ఏ విధంగా ఉన్నాయంటే, పరిశ్రమలు ఎందుకు రావడం లేదు, మౌలిక వసతులు కల్పించడంలో ఎందుకు జాప్యం జరుగుతోందనే అభిప్రాయంలో వారందరూ ఉన్నారు. మరికొంతమంది 33

సంవత్సరములైనా మాకు బ్యాంకులు సహకరించడం లేదని, ఏ కార్యక్రమాలు చేయాలన్నా ఇబ్బందిగా ఉంటోందని అంటున్నారు. వారి కోరిక మేరకు లీజును 33 సంవత్సరముల నుంచి, 99 సంవత్సరముల వరకు పెంచేందుకు ఈ చట్టం తీసుకు రావడం జరిగింది. అయితే, ఇదే చట్టం టూరిజం పాలసీలో కూడా ఉంది. అలాగే, దీనిని ఇండస్ట్రియల్ పాలసీలో కూడా పెట్టుకున్నాం కాబట్టి, ఇది నిన్ననే అసెంబ్లీలో కూడా పాస్ అయింది, ఈ సభలో కూడా గౌరవ సభ్యులు ఈ బిల్లును పాస్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

మ.12.20

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, 33 సంవత్సరాలు లీజు పీరియడ్ అనేటటువంటి దాన్ని 99 సంవత్సరాలకి పెంచడం వల్ల ప్రాజెక్టు ఏ దశలోనైనా సరే అది ఉద్దేశించిన ప్రయోజనాలకు గానీ, ప్రభుత్వం యొక్క అవసరాలకు గానీ విరుద్ధంగా ఉన్నప్పుడు, బ్లాక్‌లోకి వెళ్లినప్పుడు గానీ, నెగటివ్‌లోకి వెళ్లినప్పుడు గానీ ఈ లీజుని రద్దు చేసేటటువంటి అధికారం ప్రభుత్వానికి ఉండాలి. ఎందుకంటే, ఈ చట్టం ప్రకారం 99 సంవత్సరాలకు ఒకసారి మనం అగ్రిమెంట్ చేసిన తరువాత వాళ్లకు 99 సంవత్సరాలు అంటే.. జనరల్‌గా ప్రాపర్టీ అసెస్‌మెంట్, లేదా పొసెషన్ అనేది 99 సంవత్సరాలు అంటే అది పేరుకు మాత్రమే లీజు అవుతుంది. 99 సంవత్సరాలు లీజు పీరియడ్ అంటే వాళ్లకు ఆల్‌మోస్ట్ ఆల్ ఇచ్చేసినట్లే. ఆస్తిహక్కును వారికి దఖలు పరిచినట్లు అవుతుంది. 33 సంవత్సరాల నుండి 99 సంవత్సరాల వరకు లీజుదారుడు ఈ చట్టంలో పేర్కొన్న నియమ నిబంధనలకు అనుకూలంగా ఉన్న సందర్భంలో 99 సంవత్సరాల వరకు ప్రభుత్వం లీజును పొడిగించవచ్చును అనే క్లాజును ఆ రకంగా సరిచేసినట్లయితే ప్రభుత్వానికి, ప్రజలకు ఈ ఆస్తుల మీద ఉండే హక్కు ఖాయంగా ఉండేదానికి అవకాశం ఉంటుంది. అట్లా లేనటువంటి పరిస్థితుల్లో 99 సంవత్సరాలు మీరు బ్లాంక్‌గా రాసిచ్చారు.

ఇంకొకటేమంటే, అక్కడ కమర్షియల్ ప్రొడక్షన్, కమర్షియల్ యాక్టివిటీ మొదలైన తరువాత సర్వీస్ గానీ, ప్రొడక్షన్ గానీ, కమర్షియల్‌గా ప్రారంభమైన తరువాతే వాళ్లకు 33 సంవత్సరాలు కౌంట్ అవుతుందని అన్నా కూడా మనం అర్థం చేసుకోవచ్చు. వాళ్ల గ్రీవెన్స్‌ని మనం అడ్రస్ చేసినట్లు అవుతుంది. కానీ, వాడు ప్రొడక్షన్ చేస్తాడా, చేయడా? ఎప్పటి నుండి చేస్తాడు? వాళ్లకు రిటర్న్స్ ఏమిటి? సమాజానికి లాభం ఏమిటి? గవర్నమెంటుకు వచ్చే ఆదాయమేమిటి? అనేటటువంటి విషయాలను పరిగణనలోకి తీసుకోకుండా, బ్లాంక్‌గా 99 సంవత్సరాలు లీజుకివ్వడమనే చట్టసవరణ ఏదైతే ఉన్నదో దీన్ని ప్రభుత్వం తిరిగి పరిశీలించవలసిన అవసరం ప్రజాప్రయోజనాల రీత్యా ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, 33 సంవత్సరాల నుండి లీజును 99 సంవత్సరాలుగా చేసినప్పటికీ కూడా కొన్ని నిబంధనలు పెట్టాము. ఇన్ని రోజుల్లో పరిశ్రమలు కట్టాలి, ఇంతమందికి ఉద్యోగాలివ్వాలని, ఇన్ని రోజుల్లో కట్టకపోతే ప్రభుత్వం మళ్లీ తిరిగి తీసుకుంటుందనే వెసులుబాటు ఈ బిల్లులో మనం కల్పించాము. 33 నుండి 99 సంవత్సరాలు లీజు పెంచడానికి కారణమేమంటే మనం ఒక ఇండస్ట్రీకి భూమిని ఇచ్చిన తరువాత, లీజు పీరియడ్ తక్కువగా ఉండటం వల్ల బ్యాంకర్లు కూడా వారికి సహకరించడం లేదు. దీనివల్ల సమస్యలు వస్తున్నాయనే ఉద్దేశంతోనే ఇది చేశాము. అయితే, గైడ్‌లైన్స్‌లో ఎక్కడా, ఏం మార్పులు చేయలేదు. మనం ల్యాండ్ ఇచ్చేటప్పుడే వాళ్లు ఏ పరిశ్రమ పెడుతున్నారు, ఎన్ని రోజుల్లో పరిశ్రమ స్థాపించాలి, ఎంతమందికి ఉద్యోగాలివ్వాలనే

నిబంధనలన్నీ పెట్టాము. కలెక్టర్ గారికి కూడా అధికారాలిచ్చాము. ఎప్పటికప్పుడు ఈ పరిశ్రమలు జరుగుతున్నాయా, లేదా అనేది చూడటంతోబాటు, ఒకవేళ జరగకపోతే మళ్లీ ప్రభుత్వం తిరిగి భూమిని వెనక్కు తీసుకునే వెసులుబాటు ఈ బిల్లులో ఉంది కాబట్టి, ఎటువంటి ఇబ్బందీ జరగదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, గతంలో ఎస్ఇజడ్‌లకు మన రాష్ట్రంలో ఇచ్చినటువంటి భూముల విషయంలో కాగ్ వాళ్లు ఇచ్చినటువంటి రిపోర్టులు కూడా మనముందు ఉన్నాయి. భూములు తీసుకుని పది, ఇరవై సంవత్సరాలు గడిచినా గానీ పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా, రియల్ ఎస్టేట్ క్రింద కన్వర్ట్ చేసే కార్యక్రమం గానీ, లేదా వ్యవసాయాన్ని పడావ్‌గా పెట్టినటువంటి అనుభవాన్ని కూడా దృష్టిలో పెట్టుకున్నప్పుడు ప్రభుత్వం వారు కమర్షియల్ యాక్టివిటీ గానీ, ప్రొడక్షన్ యాక్టివిటీ గానీ, కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీ గాని ఆయా పరిశ్రమలు ప్రారంభించక పోయినట్లయితే, కనీసం 5 సంవత్సరాల్లోపల ప్రారంభించకపోతే ఆటోమ్యాటిక్‌గా ఆ లీజు రద్దయ్యే పద్ధతుల్లో ఈ చట్టంలో పొందుపరచాలి.

అయితే, మంత్రి గారు కొన్ని జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. కానీ, ఆ జాగ్రత్తలు ఎలా ఉన్నాయంటే, ప్రభుత్వం ప్రొ-యాక్టివ్‌గా వెళ్లి భూమిని వెనక్కు తీసుకోవాలనే పరిస్థితుల్లో వాళ్లు కోర్టుకు వెళితే అవి నిలబడనటువంటి క్లాజులుగా ఉన్నాయి. కాబట్టి, నేను మనవి చేసేదేమంటే – చట్టంలో గట్టి ప్రొవిజన్ గనుక లేకపోతే కోర్టులు కూడా మనకు సహకరించని పరిస్థితి ఉంటుంది కాబట్టి, ఆ ప్రొవిజన్స్‌ని, రిస్ట్రిక్షన్స్‌ని, ఆ కంట్రోల్స్‌ని మరింత పటిష్ఠంగా చేసి 99 సంవత్సరాలనేది బ్లాటెంట్‌గా కాకుండా, కండీషనల్‌గా ఇవ్వాల్సిన అవసరముంది. తిరిగి ఒకసారి పరిశీలించమని మాత్రమే కోరుతున్నాను తప్ప, నేను ఈ బిల్లును అపోజ్ చేయడం లేదు.

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, గతంలో జరిగినటువంటి పొరపాట్లన్నింటినీ సమీక్షించిన తరువాతే ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. గతంలో కూడా ఇండస్ట్రీలకు ల్యాండ్ కేటాయించడం, వాళ్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడం వంటివన్నీ జరిగాయి. ఈసారి అటువంటి లోపాలు తలెత్తకుండా కలెక్టర్లకు అధికారాలిచ్చాము. ప్రతినెలా రెవ్యూ చేయమని చెప్పాము. ఆయా జిల్లాల్లో ఎన్ని పరిశ్రమలకు మనం ల్యాండ్స్ ఇచ్చాము, వారు ఎప్పటిలోపు కన్‌స్ట్రక్షన్ కంప్లీట్ చేయాలి, ఒకవేళ కంప్లీట్ చేయకపోతే వెంటనే ఆ భూమిని వెనక్కు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. గతంలో ఇది లేదు. ఒకసారి భూములిచ్చిన తరువాత దాన్ని రెవ్యూ చేసిన పరిస్థితి గతంలో లేదు. కాబట్టి, ఈ రోజున ప్రతి నెలా జిల్లా కలెక్టర్లని రెవ్యూ చేయమన్నాము. ప్రోగ్రెస్ ఎలా ఉందో చూడమని చెప్పాము. మనం పెట్టిన కండీషన్స్ అన్నీ ఫుల్‌ఫిల్ చేస్తున్నారో, లేదో చూడమన్నాము. అన్నీ ఫుల్‌ఫిల్ చేయకపోతే ఎప్పుడైనా ప్రభుత్వం తిరిగి భూమిని తీసుకునే అవకాశం ఈ బిల్లులో మనం కల్పించాము కాబట్టి, దీనివల్ల ప్రభుత్వానికి ఎటువంటి నష్టం ఉండదని సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విషయమై నిన్న కూడా డిస్కస్ చేశాము. కాబట్టి, దయచేసి ఈ రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి గురించి, మౌలిక సదుపాయాలు ఎక్కువగా రావడానికి, చాలా మంది వ్యాపారవేత్తలను ఇక్కడకు ఆహ్వానించడానికి అవకాశాలుంటాయనే ఉద్దేశంతో మనం ఈ బిల్లును తయారు చేశాము కాబట్టి, కండీషన్స్ చాలా స్ట్రిక్ట్‌గా పెట్టాము. ఏమాత్రం అనుమానపడవలసిన అవసరం లేదు. దీన్ని ఆమోదించవలసిందిగా సభ్యులందర్నీ కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, the question is:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015 (L.A. Bill No.21 of 2015)" be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clause 2 to 5, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Labour & Employment to move the Motion for passing the Bill.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"The Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015 (L.A. Bill No.21 of 2015) be passed"

MR. CHAIRMAN: The question is:

"That Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015 (L.A. Bill No.21 of 2015) be passed"

(PAUSE)

The motion was carried and the bill was passed.

**L.A. BILL Nos.22 OF 2015**

MR. CHAIRMAN: Now, I request the Minister for Labour & Employment on behalf of the Chief Minister to move the motion for introducing the Andhra Pradesh Electricity Duty Bill, 2015 (L.A. Bill No.22 of 2015).

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Electricity Duty Bill, 2015 (L.A. Bill No.22 of 2015) (As passed by A.P. Legislative Assembly)."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Electricity Duty Bill, 2015 (L.A. Bill No.22 of 2015) (As passed by A.P. Legislative Assembly)."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced. Now the Minister may explain salient features of the Bill.

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, ఇంతవరకు ఈ చట్టంలో లైసెన్సుదారులకు గానీ, వినియోగదారులకు గానీ వారు చేసే అమ్మకాలపైన యూనిట్‌కి ఆరు పైసల చొప్పున సుంకం ఉండేది. దీనివల్ల చాలా మందికి ఇబ్బందులు కలుగుతున్నాయి. చాలామందికి సుంకం వేయడం వల్ల ముందుకు రావడం లేదు. అందువల్ల అన్నింటి మీద వేయడం కాకుండా దేనిమీద

అవసరముంటే దాని మీదే ఈ 6 పైసల చొప్పున సుంకం వేసే అవకాశం ప్రభుత్వానికి కల్పించడానికి ఈ సవరణ చేయడం జరిగింది. ఈ బిల్లు చాలా చిన్నది. నిన్ననే డీటెయిల్డుగా అసెంబ్లీలో కూడా డిస్కస్ చేశాము. ఇప్పటికే దీని మీద మంచి బిల్లు తీసుకువచ్చారని చాలా మంది ఫోన్లు కూడా చేసి చెప్పారు. ఇది చాలా చిన్న బిల్లు కాబట్టి సభ్యులందరూ దీనికి సహకరించి పాస్ చేయమని కోరుతున్నాను. ఇంతకుముందు అమ్మే ప్రతి వస్తువు పైన 6 పైసల సుంకం ఉండేది. ఈ రోజున అన్నింటి మీద కాకుండా, దేని మీద అవసరముంటే, దాని మీద సుంకం విధించే అధికారం ప్రభుత్వానికి కల్పించి, పాతవన్నీ తీసివేసే విధంగా ఈ బిల్లు తీసుకువచ్చాము. దీనికి సభ్యులందర్నీ సహకరించవలసిందిగా కోరుతున్నాను.

మ.12.40

**L.A. BILL NO.22 OF 2015**

MR. CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Electricity Duty Bill, 2015" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 18, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 18, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 18, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ATCHANNAIDU (on behalf of Hon'ble Minister for Labour & Employment): Chairman Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

" That the Andhra Pradesh Electricity Duty Bill, 2015" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

" That the Andhra Pradesh Electricity Duty Bill, 2015" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A No.23 of 2015**

MR. CHAIRMAN : Now, I request the Minister for Labour and Employment to move the motion:

SRI K. ATCHANNAIDU (on behalf of Hon'ble Minister for Labour & Employment): Chairman Sir, On behalf the Hon'ble Chief Minister, I beg to move:

"That the leave be grated to introduce the Andhra Pradesh Maritime Board Bill, 2015."

MR. CHAIRMAN : Motion moved. The question is

"That the leave be grated to introduce the Andhra Pradesh Maritime Board Bill, 2015."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

Now, the Minister for Labour and Employment may explain the salient features of the Bill.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, దీని ఉద్దేశమేమిటంటే ఆంధ్రప్రదేశ్ ఆస్తి సుదీర్ఘమైన తీర ప్రాంతం. మన రాష్ట్రంలో 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. ఓడరేవులు అభివృద్ధి చేయడానికి, అదే విధంగా తీర ప్రాంతాలలో పారిశ్రామికీకరణను ప్రగతిని ప్రోత్సహించడానికి ఈ బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బోర్డు ఏర్పాటు గురించి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను ఎంతో ఒత్తిడి చేస్తున్నది. గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో ఈ బోర్డును ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగి ఉంది. అందువల్ల అక్కడ పోర్టుల అభివృద్ధి ఇతోధికంగా జరుగుతోంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని, మన రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకుని ఈ మారిటైమ్ బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాము. ఇందువల్ల మన రాష్ట్రంలో ఓడరేవుల అభివృద్ధి, తీర ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధికి గాని చాలా ఉపయోగపడుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ బోర్డులో సుమారుగా ఐదు మంది సభ్యులుంటారు. వారు కాకుండా 15 మందికి మించకుండా Ex-officio Members గా ఈ బోర్డులో మెంబర్లుగా ఉంటారు. ఈ బోర్డుని నియమించే అధికారం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుంది కాబట్టి దీని వల్ల రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి, తీర ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి దోహదం ఏర్పడుతుంది. పారిశ్రామికంగా కూడా పోర్టుల ద్వారా అభివృద్ధి చెందినట్లైతే, రాష్ట్రానికి మంచి ఆదాయం లభించే అవకాశం ఉంటుంది. అన్ని రాష్ట్రాలలో ఏర్పాటు చేశారు. ఈ బిల్లుని నిన్న అసెంబ్లీలో కూడా పాస్ చేయడం జరిగింది. కౌన్సిల్‌లో కూడా దీనిని పాస్ చేయవలసిందిగా మీ ద్వారా గౌరవసభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.యస్.శర్మ: అధ్యక్షా, ఈ బిల్లు చాలా కాలం క్రితమే రావలసింది. గత ప్రభుత్వాలు దీనిని పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం దీనిని ముందుకు తీసుకువచ్చినందుకు చాలా సంతోషం. అయితే శ్రీకాకుళం జిల్లా నుండి ప్రకాశం జిల్లా, నెల్లూరు వరకు వరుసగా పోర్టులను నిర్మించే క్రమంలో తీర ప్రాంతంలో అనాదిగా బ్రతుకుతున్న మత్స్యకారులకి ఎక్కడా ఉనికిలో లేనటువంటి ఒక పరిస్థితి ఉంది. ఇప్పటికే వచ్చిన గంగవరం పోర్టు, ఇప్పుడు రాబోతున్న మచిలీపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు వీటన్నిటినీ మేము సందర్శించినప్పుడు, అన్నిచోట్లా కూడా మత్స్యకారులు displace అవుతున్నారు. వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడం లేదు. ఏ విధంగానైతే గిరిజనులు అడవులతో అవినాభావ సంబంధం కలిగి ఉంటారో, అదే విధంగా మత్స్యకారులు సముద్రంతో అలాంటి సంబంధమే కలిగి ఉంటారు. వాళ్ల రక్షణకు సంబంధించి నిర్దిష్టమైన పాలసీ లేదు. అది లేకుండా పోర్టుల నిర్మాణం వరుసగా జరిగిపోతుంటే మాత్రం వారు చాలా ఇబ్బంది పడతారు. విశాఖపట్నంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి కూడా వారిని అక్కడ నుండి

లేపేస్తామంటున్నారు. ఇప్పటికే గంగవరం దగ్గరున్న మత్స్యకారులను పంపించారు. కాబట్టి తీర ప్రాంతంలో ఉండే మత్స్యకారులకి అన్యాయం జరగకుండా, వారికి రక్షణ కల్పించే క్లాజులు ఈ చట్టంలో పొందుపరచినట్లయితే వారికి తగిన భద్రత ఏర్పడుతుంది. ఆ రకమైన ఆలోచన ప్రభుత్వం వైపు నుండి ఉంటుందా అని అడుగుతున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, రాష్ట్రంలో ఈ ప్రభుత్వం పోర్టు నిర్మించిందంటే దాని వల్ల మత్స్యకారుల అభివృధిని దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎక్కడా కూడా వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా, వారికి ఎలాంటి అన్యాయం జరుగకుండా, అన్ని చర్యలు తీసుకున్నాము. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి పోలిక చేయవలసిన అవసరం లేదు. ఎక్కడైతే పోర్టు వస్తుందో, అక్కడ ఫిషింగ్ హార్బర్ కూడా ఏర్పాటు చేస్తున్నాము. ముందు పోర్టు కట్టేసి తప్పించుకోవడం కాదు. ఓ పక్క పోర్టు కడుతూనే, మత్స్యకారుల జీవన విధానానికి అనుగుణంగా హార్బరు కూడా నిర్మించే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉంది. నిర్ణయం కూడా తీసుకున్నాము. ఈ సంవత్సరం రెండు పోర్టులను నిర్మించాలని ప్రధానంగా ప్రభుత్వం నిర్ణయించింది. ఒకటి మచిలీపట్నం పోర్టు, రెండు శ్రీకాకుళం జిల్లాలో భావనపాడు పోర్టు. వీటితో పాటు ఫిషింగ్ హార్బరు కూడా నిర్మాణం జరిగేలా నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాబట్టి మత్స్యకారులకే కాదు, అక్కడ ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తే సమస్య ఉండదు.

కొంతమంది పనిగట్టుకుని పోర్టు వస్తే, మత్స్యకారుల గ్రామాలు పోతాయని, వారికి జీవనోపాధి పోతుందని, నష్టం జరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎవరూ కూడా బాధపడవలసిన అవసరం లేదు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని ఈ ప్రభుత్వం కోరుకుంటుంది. ఒకవేళ ఏదైనా ఒక పోర్టు రావడం వల్ల అక్కడ భూములు పోయినట్లైతే, గత ప్ర భుత్వాల మాదిరిగా ఒక నోటిఫికేషను ఇవ్వడము, మీరు భూములు వదిలేసి, వెళ్లిపోండని బలవంతం చేయడం ఈ ప్రభుత్వానికి ఆ అలవాటే లేదు. వారికి మేము నచ్చచెబుతాము. మా భూమిని ఇచ్చినందుకు మేము సంతోషపడుతున్నాము, గతంలో కంటే మా జీవనవిధానం బాగుంది అని ప్రతి ఒక్కరూ సంతృప్తి పడే విధంగానే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కాబట్టి ఈ బోర్డు అనేది మనం పోర్టులను ఎక్కువగా ఏర్పాటుచేసుకోవడానికి, తీర ప్రాంతంలో పరిశ్రమలను ఎక్కువగా నెలకొల్పుకొని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మరింత ఆదాయం తీసుకురావడానికి ఉపయోగపడుతుంది. ఇది చాలా ప్రయోజనకరమైన బోర్డు. ఇప్పటికే ఇటువంటి బోర్డులు చాలా రాష్ట్రాలలో వచ్చాయి. మన రాష్ట్రంలో కూడా ఉన్నట్లైతే, ఉపాధి అవకాశాలు పెరిగి, భవిష్యత్తు బాగుంటుంది. కాబట్టి ఏ ఒక్కరికీ ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మనవి చేస్తూ, ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.యస్.శర్మ: అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్. ఇప్పటికి ఉన్న అనుభవంలో గంగవరం పోర్టు వాళ్లని ఇప్పటికీ లోపలికి అడుగుపెట్టనివ్వడం లేదు. వారిని చాలా ఇబ్బందులు పెడుతున్నారు. అలాగే అక్కడి మత్స్యకారులకు ఇప్పటివరకు ఫిషింగ్ జెట్టీ కట్టలేదు. దీనిపై ఈ సభలోనే మంత్రిగారు ఇదివరకు హామీ కూడా ఇచ్చారు. కాని అది అమలు కాలేదు. అందుకనే ప్రజలకు అపనమ్మకం వచ్చే పరిస్థితి ఉంటుంది. భావనపాడులో ఒక పాత చేపల రేవు ఉంది. దానిని అభివృద్ధి చేసే ప్రతిపాదన గురించి స్పష్టమైన హామీ ఇవ్వకపోయేసరికి ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. లాంగెస్ట్ కోస్ట్ లైన్ ఉన్న జిల్లా నుండే వారు వచ్చారు. ఎక్కువ మంది

మత్స్యకారులు అక్కడే ఉన్నారు. వారి సంక్షేమం మొదటగా చూడవలసిన జిల్లా కూడా అదే. అక్కడే ఎక్కువ నష్టం జరిగే ప్రమాదం ఉంది కాబట్టి గంగవరం దగ్గర ఫిషింగ్ జెట్టీ కట్టి, ఫలానా తేదీకి దానిని పూర్తిచేస్తామంటే కొంత నమ్మకం ఏర్పడుతుంది. లేకపోతే ఆందోళనలు, ఉద్యమాలు తప్పవు.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చినటువంటి హామీలు నెరవేరలేదని గౌరవ సభ్యులు చెప్పారు. మేము ఒక్క పోర్టు కూడా ఇంతవరకు నిర్మించలేదు. గంగవరం అనేది కాంగ్రెస్ హయాంలో నిర్మించారు. అక్కడున్నటువంటి మత్స్యకారులు తమకు కూడా ఫిషింగ్ హార్బర్ కావాలని డిమాండ్ చేస్తున్నారు. దానిని కూడా మేము పరిగణనలోకి తీసుకున్నాము. మేనేజ్‌మెంటుతో చర్చలు జరుపుతున్నాము. అవసరమైతే బయటవారిని తీసుకువచ్చి ఒక ఫిషింగ్ హార్బర్‌ను నిర్మించడానికి ఒక ప్రతిపాదన అయితే పరిశీలనలో ఉంది. అయితే ఇకనుంచి రాష్ట్రంలో కొత్తగా ఎక్కడ పోర్టు నిర్మించినా సరే, అక్కడ పోర్టుతో పాటుగా ఒక ఫిషింగ్ హార్బర్ కూడా అదే సమయంలో నిర్మించాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. కాబట్టి ఆ సమస్య ఇకమీదట ఉత్పన్నమయ్యే అవకాశం లేదు. మేము శ్రీకాకుళం జిల్లాకు చెందినవారమే. ఏ ఒక్క మత్స్యకారుడికి ఇబ్బంది కలిగించే పరిస్థితి లేదు. మత్స్యకారులంటే ప్రభుత్వానికే కాదు, మా పార్టీ మొదటినుంచి వారి పట్ల అభిమానం కలిగిఉంది. కాబట్టి ఎక్కడైనా, ఏదైనా సమస్య వచ్చినా, వారికి వివరించి, నచ్చచెప్పి, మా ప్రాంతం అభివృద్ధి కొరకు మేము భూములు ఇచ్చాము, మా పిల్లలకు ఉద్యోగాలు వచ్చాయని వాళ్లు సంతోషపడే విధంగా కార్యక్రమాలు చేస్తాము తప్ప, ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టే సమస్య లేదు. కొత్తగా రాష్ట్రం వచ్చింది. మనకు ఉన్న ఏకైక సంపద ఈ తీర ప్రాంతమే. దీనిని మనం పూర్తిగా ఉపయోగించుకుంటే ఎంతో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది. సింగపూర్ కంట్రీ మన రాష్ట్రంలో పదోవంతు ఉండదు. అక్కడ ఒక్క పోర్టు ద్వారానే సింగపూర్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచింది. కాబట్టి మనం ఆ రకంగా ఆలోచన చేసి, దీనికి సహకరించాలి. ఎప్పటికప్పుడు అన్ని పార్టీలను సంప్రదిస్తాము. ఎక్కడైనా సరే, ఏ వర్గానికైనా ఇబ్బంది కలిగితే, దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లయితే సరిచేసుకుని ముందుకు వెళతాము తప్ప, మేము తీసుకున్న నిర్ణయమే కరెక్టు, మేము అనుకున్నదే చేస్తాము అనే మొండి పట్టుదల ఈ ప్రభుత్వానికి ఎప్పుడూ ఉండదు. ప్రజల మనోభావాలు, వారి ఆశలు, ఆలోచనలకు అనుగుణంగా పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది కాబట్టి, ఎవరూ దీనిపట్ల అనుమానించవలసిన అవసరం లేదు. అధైర్యపడవలసిన అవసరం అంతకన్నా లేదని మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, కృష్ణపట్నం ఓడరేవు, దాని విషయమై అక్కడ నుండి ఖాళీ చేయించబడిన మత్స్యకారులు, వారి కోసం నిర్మించిన టౌన్ షిప్, వారికి చేపలు పట్టుకోవడానికి జెట్టీ కట్టించడానికి చేసిన వాగ్దానము, ఇచ్చిన కాల వ్యవధి విషయంలో ఘోరంగా విఫలం కావడమే కాకుండా, వారు సముద్రంలో వేటకు వెళ్లి, అక్కడ చేపలు దొరకకపోవడం వలన, వారి జీవనోపాధికి కలుగుతున్న నష్టానికి బదులుగా ప్రకటించిన పరిహారం సరిగా అమలు కాకపోవడం వలన మొత్తం తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు, వారి జీవితాల మీద, ఆదాయాల మీద ప్రభావం పడుతుంది. ఈ పోర్టుల అభివృద్ధికి సంబంధించిన విషయంలో అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదు కాని, ఈ పోర్టుల వల్ల ఎవరి జీవితాలు disturb అవుతున్నాయి, ఎవరి జీవనాధారం దెబ్బతింటున్నది అనేది ప్రభుత్వం ఆలోచించాలి. గతంలో ఉన్నటువంటి అనుభవాల

రీత్యా, మత్స్యకారులు సముద్రంలో వారికున్నటువంటి హక్కును ఏ విధంగా కోల్పోతున్నారు, వాటిని ఏ విధంగా రక్షిస్తున్నాం అనే విషయాలను ఆర్.ఆర్. ప్యాకేజీలో ఇచ్చినప్పటికి కూడా అది గంగవరంలో కావచ్చు, భావనపాడులో కావచ్చు, కృష్ణపట్టణంలో కావచ్చు, రేపు దుగ్గరాజపట్టణంలో కావచ్చు లేదా రామాయపట్టణంలో కావచ్చు. ఇక్కడ ఉండే మత్స్యకారులు ఎవరైతే ఉన్నారో వారి యొక్క వేట చేసుకునే ప్రాంతానికి , చేపల యొక్క లభ్యతకు నష్టం కలుగకుండా ఉండేదానికి వారు అక్కడ నుండి re-locate కావాల్సిన పరిస్థితులలో ఆర్.ఆర్ ప్యాకేజీని సమర్ధవంతంగా అమలుచేసేదానికి స్పష్టమైన ప్రొవిజన్స్‌లో ఈ బిల్లులో పెట్టి అప్పుడు తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే బాగుంటుంది. అలాగే, పిపిపి రూపంలో కాని, మరే రూపంలో కాని బోర్డు ఏదైతే ఏర్పడుతుందో దానిలో మత్స్యకారుల సంఘాలు, మత్స్యకారుల ప్రమేయం దానిలో ఉండేటట్లు ప్రొవిజన్స్‌ను ఏర్పాటుచేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఈ బోర్డుకు, పోర్టుల ఏర్పాటుకు ఎటువంటి సంబంధం లేదు. బయట రాష్ట్రాల నుండి, ఇతర దేశాల నుండి మన రాష్ట్రంలో పోర్టు పెట్టడానికి ఆహ్వానించడానికి ఉద్దేశించింది ఈ బిల్లు. ఒక పోర్టు వచ్చిందంటే దానికి ప్రత్యేకంగా చట్టం ఉంది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకున్నాం. గత ప్రభుత్వం కూడా ఆ ప్రాంత అభివృద్ధి, అక్కడ ప్రజల అభివృద్ధి గురించి ఆలోచన చేసినట్లయితే పొరపాట్లు జరిగేవి కావు. స్వలాభాల గురించి ఆలోచించడం వల్ల సమస్యలన్నీ వచ్చాయి. స్వలాభమనే పదం లేదని ఈరోజు నేను స్పష్టంగా చెబుతున్నాను. ఎక్కడైనా ఒక పరిశ్రమ గాని, ఒక పోర్టు గాని వచ్చిందంటే ఆ ప్రాంతం అభివృద్ధి చెందాలి. ఆ ప్రాంతం అభివృద్ధి జరగాలి, అక్కడ నిరుద్యోగ సమస్య తీరాలి. తద్వారా అక్కడ ఆదాయ మార్గాలు పెరగాలి. మేము ఆలోచిస్తున్నది ఏమిటంటే.. ఎప్పుడు పేదరికం పేదరికం లాగా ఉండకూడదు. ప్రపంచమంతా మారుతుంది. మారుతున్న పరిణామాలన్నింటిని మన దగ్గర కూడా ఉపయోగించుకోవాలి. ప్రజలను చైతన్య పరచాలి. ప్రజలందరూ ఆ గ్రామాలలో ఉంటారు, ఆ ప్రాంతాలలో ఉంటారు. వాళ్లకు అదే ముఖ్యమనుకుంటారు. ఈరోజు మత్స్యకారులు అంత తెలివితక్కువ వారేమీ కాదు. వారు కూడా ఇతర దేశాలకు వెళ్లుతున్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లుతున్నారు. పోర్టులలో పనిచేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా వాస్తవ్యులలో చాలామంది ముంబాయి పోర్టులో పనిచేస్తున్నారు. కాబట్టి ఏ ఒక్కరికి అన్యాయం జరగదు. మత్స్యకారుల యొక్క జీవన విధానానికి ఎటువంటి నష్టం జరగదని స్పష్టంగా చెబుతున్నాం. అన్ని గైడ్‌లైన్స్ పెట్టాం. గతంలో పోర్టు వస్తే హార్బర్ ఉండేది కాదు. ఈరోజు పోర్టు వచ్చిందంటే తప్పనిసరిగా హార్బర్ ఉండాలని గైడ్‌లైన్స్‌లో పెట్టాం. పోర్టు వల్ల అక్కడ మత్స్యకారుల గ్రామాలు పోతే ముందే ఆర్.ఆర్ ప్యాకేజీ ముందుగానే నిర్ణయిస్తున్నాం. ఒకవేళ భూమి లేని వారుంటే వారి జీవనోపాధికి కూడా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. కాబట్టి దీనివల్ల ఏ ఒక్కరికి కూడా ఇబ్బంది ఉండదు. ఆ ఏరియా కమిటీని ఒక దానిని వేస్తాం. వారి యొక్క ఆలోచనలను కూడా పరిగణలోకి తీసుకుంటాం. ప్రజాప్రతినిధులు కూడా బోర్డులో మెంబర్లుగా ఉంటే బాగుంటుందని నిన్న అక్కడ చాలామంది సభ్యులు ప్రతిపాదించారు. దానిని కూడా దృష్టిలో పెట్టుకొని అన్ని వర్గాల వారికి ఈ బోర్డులో భాగస్వామ్యం కల్పించి మంచి, మంచి ఆలోచనలను తీసుకొని ముందుకు వెళ్లాలనేది ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం కాబట్టి దీనిలో ఎవరూ కూడా అనుమానపడాల్సిన అవసరం లేదు. ఒకటికి, రెండుసార్లు ఎవరికి నష్టం జరగకుండా అన్ని విధాల ముందుకు వెళ్లే విధంగా చేస్తున్నాం. కాబట్టి దీనికి అందరూ సహకరించాలని మరొకసారి కోరుతున్నాను. ఇది చాలా మంచి కార్యక్రమం. అందరూ హర్షించాలి, సంతోషపడాలి. 12 సంవత్సరాలకు ముందు గత ప్రభుత్వాలు రెండు,

పర్యాయాలు శాసనసభలో ఈ పోర్టు చట్టాన్ని చేయాలని బిల్లును ప్రవేశపెట్టినా వాళ్లు పాజిటివ్‌గా వెళ్లకపోవడం వల్ల, అవగాహన కల్పించకపోవడం వల్ల రెండు పర్యాయాలు శాసనసభలో పెట్టినా ఆరోజు బిల్లు పాస్ కాలేదు. ఈరోజు మేము ఓపెన్ మైండ్‌తో ఉన్నాం. మేము చేస్తున్న కార్యక్రమాలన్నింటిని ఓపెన్‌గా చెబుతున్నాం. దీనిలో రహస్యం అనేది ఎక్కడా లేదు కాబట్టి సభ్యులు కాని, ఈ సభ ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్యకారులు కాని, ప్రజలు కాని ఎవరూ కూడా అనుమాన పడాల్సిన అవసరం లేదని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఒకవేళ ఎక్కడైనా సరే ఇబ్బందులుంటే, ఏదో మేము ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి మేము తీసుకున్న నిర్ణయమే అమలుజరగాలని, ఎవరూ చనిపోయినా పరవా లేదు, ఎవరూ నష్టపోయినా పరవాలేదు అని మొండిగా వెళ్ళే పరిస్థితి లేదు. ఒకవేళ దీనిలో ఏమైనా చిన్న, చిన్న లోపాలు, పొరపాట్లు ఉంటే వాటిని కూడా సరిచేసుకొని ప్రజల యొక్క అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాం కాబట్టి అందరూ దీనిని ఆమోదించవలసిందిగా ఈ సభ ద్వారా సభ్యులను కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Maritime Board Bill, 2015" " be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 123, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 123, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 123, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ATCHANNAIDU (on behalf of Hon'ble Minister for Labour & Employment): Chairman Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh Maritime Board Bill, 2015" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Maritime Board Bill, 2015" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A No.24 of 2015**

MR. CHAIRMAN: Now, on behalf of the Minister for Backward Classes Welfare I request the Minister for Finance to move the motion.

SRI YANAMALA RAMAKRISHNUDU: Chairman Sir, on behalf of Sri Kollu Ravindra, Minister for Backward Classes Welfare, I beg to move;

" That the leave be grated to introduce the Andhra Pradesh (Regulation of trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015".

MR. CHAIRMAN: Motion moved. The question is

" That the leave be grated to introduce the Andhra Pradesh (Regulation of trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

Now, the Minister for Finance may explain the salient features of the Bill.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ బిల్లు ఒక స్మాల్ అమెండ్‌మెంట్ గురించి. రాష్ట్ర విభజన జరగకముందు ఈ పేరు "Andhra Pradesh Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor" అని ఉండేది. దాని టైటిల్ మారుస్తున్నాం. Andhra Pradesh State అనే దానిని ఇంక్లూడ్ చేస్తున్నాం. ఎందుచేతనంటే.. ఇక్కడ కొన్ని సాంకేతిక ఇబ్బందులు వచ్చాయి. ఆ టెక్నికల్ ప్రాబ్లమ్స్‌ను ఓవర్‌కం అవడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఈ స్టేట్ దగ్గర పన్ను కట్టాలనేది ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ యొక్క డిమాండ్. ఆ ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ డిమాండ్ ప్రకారం కూడా రాష్ట్ర విభజన వల్ల మొత్తం ట్యాక్స్‌ను చెల్లించమంటే చెల్లించే పరిస్థితిలో లేము. We have managed to do something. అందుచేత, సెపరేట్ అమెండ్‌మెంట్‌ను టైటిల్‌కు తీసుకురావలసి వచ్చింది.

మ.12.50

అందుచేత దానికి మనం సెపరేట్ అమెండ్‌మెంట్ తీసుకురావలసి వచ్చింది. ఆ టైటిల్ అమెండ్‌మెంట్ తప్ప పెద్దగా మార్పు ఏమీ లేదు. అందుచేత గౌరవ సభ్యులందరూ యాక్సెప్ట్ చేయాల్సిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, మీకేదో డౌట్ వచ్చినట్లు ఉంది. Indian made foreign liquor, foreign liquor అని డౌట్ వచ్చినట్లు ఉంది. మీరు నేను ఏమీ తీసుకోము కాబట్టి ఫరవాలేదు. తీసుకునేవాళ్లకు అర్థమవుతుంది.

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్ : మీకర్థం కాదులెండి అని ఎవరో అన్నారు.

**L.A.Bill No.24 of 2015.**

MR. CHAIRMAN: Now, I request the Minister for Finance to move the motion.

SRI YANAMALA RAMAKRISHNUDU (on behalf of the Hon’ble Minister for Finance): Chairman Sir, I beg to move;

“ That the Andhra Pradesh (Regulation of trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015” be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. The question is

“ That the Andhra Pradesh (Regulation of trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015” be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses-2 to 4,  Clause 1, Enacting Formula & Long Title:**

“That Clauses-2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was carried and the Clauses-2 to 4, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU: (on behalf of the Hon'ble Minister for Finance): Chairman Sir, I beg to move:

“ That the Andhra Pradesh (Regulation of trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015” be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

“ That the Andhra Pradesh (Regulation of trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015” be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A.Bill No.26 of 2015**.

Dr. P. NARAYANA: (Hon’ble Minister for Municipal Administration & Urban Development ) : Chairman Sir, I beg to move:

“That the leave be granted to introduce the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Bill, 2015.”

MR. CHAIRMAN: Motion moved.  Now, the question is:

“That the leave be granted to introduce the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Bill, 2015.”

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

Now, the Minister for Municipal Administration & Urban Development may explain the salient features of the Bill.

శ్రీ పి. నారాయణ :  ఈ రోజు ప్రపంచం మొత్తంలో అర్బన్ పాపులేషన్ 54 శాతం ఉంది. ఇతర దేశాలలో జపాన్ యొక్క అర్బన్ పాప్యులేషన్ 93.5 శాతం, ఆస్ట్రేలియా తీసుకుంటే 89.4

శాతం, యు.కె. తీసుకుంటే 82.6 శాతం, అమెరికా 81.6 శాతం అదే మన భారతదేశం తీసుకుంటే ఈనాడు అర్బన్ పాప్యులేషన్ 32 ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 20 శాతం మాత్రమే ఉంది. ఇప్పుడు మనకున్న అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టాలను గనక తీసుకుంటే టౌన్‌ప్లానింగ్ యాక్ట్ 1920, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్, 1975 కాకుండా క్యాపిటల్ సిటీకి సంబంధించి సిఆర్‌డిఎ చట్టం, 2014 ఉన్నాయి. మన రాష్ట్రంలో కూడా అర్బన్ పాపులేషన్ పెరిగితే ఎకనామిక్ గ్రోత్ ఉంటుంది. అందువల్ల అర్బన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే, ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని, మెట్రోపాలిటన్ రీజిన్ అథారిటీ బిల్స్‌ను సభ ముందు ఉంచడం జరిగింది. వీటిలో ముఖ్యంగా అధ్యక్షా, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ బిల్లులో executive committee ఏమీ లేదు. ఈ కొత్త బిల్లులో ఎగ్జిక్యూటివ్ కమిటీని ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. అదే విధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఫైనాన్షియల్ పవర్స్ అథారిటీని పెంచుతూ చేశాము. ఎగ్జిక్యూటివ్ కమిటీకి మెట్రోపాలిటన్ రీజియన్‌లో తీసుకుంటే upto 10 crore, Urban Development Authority కి అయితే upto 5 crore వరకూ అధికారం ఇవ్వడం జరిగింది. అదే విధంగా అథారిటీకి అయితే, మెట్రోపాలిటన్ రీజియన్‌లో రూ.100కోట్లు వరకూ, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో రూ.50కోట్లు వరకూ అధికారం ఇవ్వడం జరిగింది. అదే విధంగా urban transportation అని ప్రత్యేకంగా ఏమీ లేదు. దానిని ఈ కొత్త బిల్లులో Chapter-3, Section-9 and 10 లో ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. సాధారణంగా అర్బన్ డెవలప్‌మెంట్ ఏరియా ఉండేదాంట్లో మాస్టర్ ప్లాన్ అనేది ఉంది. peripheral area అనేదేమీ లేదు. అందువల్ల peripheral area కూడా దీంట్లో అభివృద్ధి చేసి ఇవ్వడం జరిగింది. అదే విధంగా prospective plan. ప్రస్తుతం ఉన్న అథారిటీలలో మాస్టర్ ప్లాన్ మాత్రమే ఉంది. prospective plan అనే కాన్సెప్ట్‌ను తీసుకువచ్చాము. అదేమింటే రాబోయే 25, 30 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకుని ఓవరాల్ ప్లాన్ చేయడం ఒకటి, మాస్టర్‌ప్లాన్ అనేది రాబోయే 5, 10 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్లాన్‌ను ఛాప్టర్ నెం. 4లో ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. అదే విధంగా development fund, revolving fund రెండింటినీ ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. Development fund in the Metropolitan region is Rs.200 crores and in the urban development region it is Rs.100 crores ఇవ్వడం జరిగింది. Similarly, the revolving fund in the Metropolitan region is Rs.100 crores and in the urban development authority it is Rs.50 crores ఇవ్వడం జరిగింది. అదే విధంగా development schemes ప్రస్తుతం ఉన్న అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో లేవు. అందువల్ల ఈ స్కీములో టౌన్ ప్లానింగ్‌గానీ, లాండ్ పూలింగ్ గానీ, టౌన్ ప్లానింగ్ గానీ వంటి ఏవైనా ప్రత్యేకమైన ప్లాన్ కోసం ఇందులో ఛాప్టర్ 5, సెక్షన్ 26 మరియు 35లో ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఈ విధంగా ఈ యొక్క మెట్రోపాలిటన్ రీజియన్ బిల్లులో విశాఖపట్టణానికి 10 లక్షలకంటే ఎక్కువ జనాభా ఉంది కాబట్టి దానిని తీసుకున్నాము. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ బిల్లుకు సంబంధించి ఏ జిల్లాలోనైనా ఏ ఏరియాకైనా వర్తిస్తుంది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ బిల్లుకు సంబంధించి మంత్రిగారు చెబుతూ, అర్బనైజేషన్ వేగంగా జరుగుతోందని అన్నారు. ఈ అర్బనైజేషన్‌లో రెండు పార్శ్వాలు ఉన్నాయి. ఒకటి, కొంతమంది బాగా ధనవంతులు అవడం, ఈ ప్రాంతాలకు ధనవంతులు చేరడం. అలాగే, హెల్త్, సర్వీసెస్, ఎడ్యుకేషన్ వంటివన్నీ ఓవర్ సెంట్రలైజ్ అయిపోయి ప్రైవేటైజ్ అయిపోతున్న నేపథ్యంలో వాటికోసం అంటే, మెరుగైన సేవల కోసం, పిల్లల చదువుల కోసం, మెరుగైన వైద్యం కోసం పట్టణాలకు వస్తున్నారు. అంతేతప్ప రాపిడ్ ఇండస్ట్రియలైజేషన్ లేదు.

మంత్రిగారు పోల్చిన దేశాలేవైతే ఉన్నాయో, అక్కడ అర్బనైజేషన్ అనేది ఒక రాపిడ్ ఇండస్ట్రియలైజేషన్ జరిగిన నేపథ్యంలో వచ్చింది. కానీ, ఇక్కడ ఇండస్ట్రియలైజేషన్ రాపిడ్‌గా జరగడం లేదు. There is virtual stagnation. తొందరగా చేయాలని తాపత్రయపడుతున్నాము. కానీ, ఇక్కడ జరుగుతున్నదేమంటే, సర్వీసెస్‌లో వచ్చిన మార్పు వల్ల గత 20 ఏళ్లలో వచ్చిన అర్బనైజేషన్‌లో వచ్చిన రిజల్ట్ మాత్రమే. It doesn't have any indication of any sustainable development. ఇదొక భాగం. అయినా sustainable development కావాలని మనం కోరుకుంటున్నాము. రెండవ భాగమేమిటంటే, పేదలెవరైతే ఈ పట్టణాలకు వస్తున్నారో, వారు చాలా దుర్భరమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఎటువంటి infrastructure provision వాళ్లకు లేదు. రాపిడ్‌గా హౌసింగ్‌గానీ, ఎడ్యుకేషన్‌గానీ లేవు. ఇప్పటికీ urban planning ఎంత dis-oriented గా ఉందంటే, JNNURM కింద విశాఖపట్టణంలో ఇళ్లు కట్టారు. ఇంతవరకూ వాటిని అలాట్ చేయలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లల్లో కూడా ఇంతవరకూ అలాట్‌మెంట్ జరగలేదు. కట్టేసిన ఇళ్లు అలాట్ చేయడంలో కూడా urban administration defunct అవుతున్న పరిస్థితి ఉంది. రెండవది, అటువంటి ఇళ్లు వచ్చినచోట పక్కన ఒక రేషన్ డిపో లేదు, ఒక బస్ స్టాప్ లేదు, ప్రైమరీ హెల్త్ సెంటర్ లేదు. అక్కడొక స్కూల్ కూడా లేదు. What sort of planning? అంటే పేద ప్రజలు అనే భాగం ఇక్కడ మిస్ అవుతున్నది. ఈ బిల్లు మొత్తం వెతికినా ఆ భాగం మిస్ అయింది. ఇందులో కొన్ని మంచి అంశాలు ఉన్నాయి. ముందుచూపుతో అర్బన్ ప్లానింగ్ ఆలోచించడం, ట్రాన్స్‌పోర్టు వంటి మంచి అంశాలు ఉండడం వాస్తవమే కానీ, peoples orientation లేని బిల్లుగా దీనిని నేను భావిస్తున్నాను. అందువల్ల ఆ ఓరియంటేషన్ లేనప్పుడు చాలామంది రోడ్ల మీద ఫుట్‌పాత్‌ల మీద పడుకుంటూ, anti-social activities కు అవకాశం పెరుగుతున్న నేపథ్యంలో పట్టణాలు ఆధునిక మురికి కూపాలుగా తయారవుతున్న తరుణంలో దానిని పరిష్కరించే విజన్ ఈ చట్టంలో ఏ మాత్రం లేదని నేను అభిప్రాయపడుతున్నాను. అందుకని నేను రెండు సవరణలు ప్రతిపాదించాను. పేదలకు సంబంధించి మనకు పాత చట్టాలు కూడా ఉన్నాయి. అందులో పేదవాళ్లు ఎక్కడైనా నివాసం ఉంటే అటువంటి వాళ్లను తొలగించకూడదు అని ఉంది. కానీ, నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నారు.

మ.1.00

అదేవిధంగా, ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జాలు చేస్తే వారిని మాత్రం చాలా జాగ్రత్తగా కాపాడుతున్నారు, కోర్టుల ద్వారా కూడా వారిని రక్షించుకుంటున్నారు. కాబట్టి పేదవారికి ఎటువంటి రక్షణ లేనటువంటి నేపథ్యంలో ఈ చట్టం పేరుతో చాలా స్వీపింగ్ పవర్స్ ఈ అథారిటీకి ఉన్నాయి. ఏ స్థలాన్ని అయినా ల్యాండ్ పూలింగ్ పేరుతో మేము తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూములను తీసుకోవచ్చని అంటున్నారు. అసైన్‌మెంట్ చేయకుండా పేదవారు ఉంటున్న ప్రాంతాలున్నాయి. అంటే, వారికి ఇక నోటీసు కూడా ఇవ్వనక్కరలేదు. పేదవారినందరినీ ఖాళీ చేయించి ఆ ప్రాంతాలన్నీ వ్యాపారం పేరుతో సొమ్ము చేసుకునేటటువంటి ఉద్దేశ్యం ఈ బిల్లు వెనుక ఉన్నదా అని నేను భయపడుతున్నాను. ప్రజల భయం కూడా ఆ రకంగానే ఉంటుంది. కాబట్టి దీనిపై మంత్రిగారు స్పష్టతనివ్వాలని నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణ: అధ్యక్షా, ఇది పేదల యొక్క ప్రభుత్వం. సభ్యులు శ్రీ ఎం.వి.యస్. శర్మ గారు అమెండ్‌మెంట్ 97 మరియు సబ్ క్లాజు 1 మరియు 3 ఇచ్చారు. దానిలో అసైన్‌మెంట్

భూములను ఎలిమినేట్ చేయమని చెప్పారు. అయితే వాటిని లేఅవుట్ లేదా అభివృద్ధిచేసినపుడు ఎక్కడైనా ఆల్టర్నేట్‌గా భూములను వారికి ప్రభుత్వం సమకూరుస్తుంది.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: (మైకు లేకుండా) అధ్యక్షా, ఆల్టర్నేట్ అరేంజ్‌మెంట్ అని ఎక్కడ ఉంది? అది బిల్లులో పెట్టవచ్చు కదా?

శ్రీ పి. నారాయణ: అధ్యక్షా, ప్రతి పేదవానికి ఆల్టర్నేట్‌ను చూపించాలనేది ఈ ప్రభుత్వం యొక్క ఇది .....

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: (మైకు లేకుండా) అధ్యక్షా, అది వారి మనసులో ఉన్నది కానీ బిల్లులో లేదు. వారి మనసులో ఉన్న దానిని బిల్లులో కూడా పెట్టమని కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణ: అధ్యక్షా, అదేవిధంగా, ఇళ్ళు, సంక్షేమం, హాస్టళ్ళు, పబ్లిక్ సర్వీసెస్ గురించి కూడా చెప్పారు. ఇక్కడ అవసరమైతే తప్ప మిగిలింది తీసుకోరు. అందువల్ల ఆ అమెండ్‌మెంట్‌ను విత్‌డ్రా చేసుకోమని నేను సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎం.వి.యస్.శర్మ: అధ్యక్షా, ఇందులో నష్టపరిహారం విషయంలో కూడా కలెక్టర్లు వారికి నచ్చినట్టు రేటును నిర్ణయించుకుని నష్టపరిహారం చెల్లించవచ్చని ఉంది. ఇది చాలా ప్రమాదం. మనకు రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ ప్యాకేజి విషయంలో కేంద్రప్రభుత్వ చట్టాలన్నీ చాలా ఉన్నాయి. కాబట్టి ఒక ఏకపక్ష అధికారం ఈ అథారిటీకి ఇవ్వడం చాలా నష్టాన్ని కలుగజేస్తోంది. నేడు వీళ్ళు ఉండవచ్చు. భవిష్యత్తులో మరొకరు వచ్చి దానిని నిరుపయోగం చేయవచ్చు. నాకు ఈ ప్రభుత్వం తాలూకు ఉద్దేశ్యాల మీద ఎటువంటి అనుమానం లేదు. కానీ, ఉద్దేశ్యాలు ఆచరణలోకి వచ్చినపుడే తేడాలు వస్తూ ఉంటాయి. మనం గతంలో కూడా చాలాసార్లు చెప్పుకున్నాము. చాలా మంచి ఉద్దేశ్యంలో కూడా కొన్ని చేసి ప్రజలకు తీరని హానిచేసిన సందర్భాలు కూడా ఉంటాయి. అందుకని, ఉద్దేశ్యాలు మనకు లెక్క కాదు, ఆ చట్టంలో ఏమి ఉందనేది లెక్క. ఆ రకంగా చూసుకున్నప్పుడు పేదల కోసం ఉన్నామని చెప్పినపుడు ఈ రెండు అమెండ్‌మెంట్లను వారు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి.

శ్రీ పి.నారాయణ: అధ్యక్షా, సి.ఆర్.డి.ఏ. యాక్ట్ పాసైన తర్వాత రూల్స్‌ను ఫ్రేమ్ చేశాము. ఆ రూల్స్‌లో వారు ఇప్పుడు ఏదయితే చెప్పారో వాటన్నింటినీ కూడా ఖచ్చితంగా కన్సిడర్ చేస్తామని తమరిద్వారా నేను తెలియజేస్తున్నాను.

SRI M.V.S. SARMA: I am pressing for a Division… అధ్యక్షా, అది పేదవారి కోసం ఉన్నప్పుడు అది ఏదో తేలనివ్వండి. ఎవరు పేదవారి కోసం ఉన్నారో, I am pressing for division.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, వారు చాలా మంచివాళ్ళు, పేద ప్రజల పక్షాన నిలబడతారు. భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వాలు ఆ విధంగా నిలబడకపోవచ్చు కదా? మళ్ళీ పేదల ప్రభుత్వాలు రాకపోవచ్చు కదా సార్? భవిష్యత్తులో వారంత మంచి ప్రభుత్వం అధికారంలోకి రాకపోవచ్చు కదా? వారికోసం అయినా పెట్టవచ్చు కదా? భవిష్యత్తులో కొందరు దుర్వినియోగం

చేసుకునే విధంగా చట్టాలు ఎందుకు ఉండాలి? ఎవరూ ఆ విధంగా చేయకుండా చట్టాలు చేయవచ్చు కదా?

శ్రీ పి.నారాయణ: సార్, రూల్స్ ఫ్రేమ్ చేసేటపుడు ఇవన్నీ కన్సిడర్ చేస్తాము.

**L.A. BILL No.26 of 2015 (Contd..)**:

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Bill, 2015 (L.A. Bill No.26 of 2015) be taken into consideration"

(PAUSE)

The motion was carried and the bill was considered.

The amendments are deemed to have been moved.

I shall now put the clauses to vote.

**Clauses 2 to 96**:

The question is:

"That Clauses 2 to 96 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 96 do stand part of the Bill.

**Clause 97**:

MR. CHAIRMAN: The question is:

"the amendment given by Sri M.V.S. Sarma & Others to add "except such lands which are already under the occupation of poor and downtrodden." at the end of sub-clause (1) of Clause (97)."

(PAUSE)

The Motion was negatived and the amendment was lost.

MR. CHAIRMAN: The question is:

"the amendment given by Sri M.V.S. Sarma & Others to add "except such lands which have been assigned to the poor for housing, welfare hostels, and such other public services." at the end of sub-clause (3) of Clause (97)."

(PAUSE)

The Motion was negatived and the amendment was lost.

**Clause 97:**

Now, Clause (97) is before the House. The question is:

"That Clause 97 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 97 was added to the Bill.

**Clauses 98 to 142, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

“That Clauses 98 to 142, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 98 to 142, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Urban Development to move the Motion for passing the Bill.

SRI P. NARAYANA: Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Bill, 2015 be passed”

MR. CHAIRMAN: The question is:

“That the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Bill, 2015 be passed”

(PAUSE)

The motion was carried and the bill was passed.

**L.A. Bill No.27 of 2015**:

MR. CHAIRMAN: Now, I request the Minister for Information & Public Relations to move the motion on behalf of Minister for Human Resources Development for introducing the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015 (L.A. Bill No.27 of 2015).

DR. PALLE RAGHUNATHA REDDY: Chairman Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015 (L.A. Bill No.27 of 2015).”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015 (L.A. Bill No.27 of 2015).”

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced. Now the Minister may explain salient features of the Bill.

డా. పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో ఈ రాష్ట్రప్రభుత్వం ఈ నవ్యాంధ్రప్రదేశ్‌ను ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా, ఒక నాలెడ్జ్ స్టేట్‌గా మార్చాలనే ఒక ఆలోచనతో, చిత్తశుద్ధితో, అంకితభావంతో కృషిచేస్తోందని ఈ సందర్భంగా

తమరిద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉన్నతవిద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచాలి, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి, అదే సమయంలో మన విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయాలను మన రాష్ట్రంలో నెలకొల్పేందుకు ఈ రాష్ట్రప్రభుత్వం ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును ప్రవేశపెడుతోంది. దీనికి గాను ఉన్నత విద్యాశాఖకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ రామారావు గారి ఆధ్వర్యంలో ఒక హై పవర్ కమిటీని నియమించి విధివిధానాలను రూపొందించాలని వారిని కోరడం జరిగింది. ఈ హై పవర్ కమిటీ 22 రాష్ట్రాల్లోని ప్రయివేటు విశ్వవిద్యాలయాలన్నింటినీ పరిశీలించి ఒక ముసాయిదా బిల్లును స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లో పెట్టడం జరిగింది.

మ. 1.10

అంటే చరిత్రలో ఒక బిల్లును వెబ్‌సైట్‌లో పెట్టి పబ్లిక్ డొమైన్‌లోకి తీసుకువచ్చి పారదర్శకంగా అందరి సలహాలు, సూచనలు తీసుకుని ఈ బిల్లులో ఏమైనా మార్పులు, చేర్పులు చేయడానికి అవకాశమివ్వాలనే ఉద్దేశంతోనే వెబ్‌సైట్‌లో పెట్టడమనేది ఇదే మొదటిసారి. ఇలా ఒక నెలరోజులపాటు వెబ్‌సైట్‌లో ఉంచిన తరువాత వచ్చిన అనేక రకాలైన సలహాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా Honourable Minister for Human Resource Development గంటా శ్రీనివాసరావుగారు విజయవాడలో మన మేధావులైన ఎం.ఎల్.సిలు, ఉపాధ్యాయ ఎం.ఎల్.సిల సలహాలనుకూడా తీసుకుని అన్ని విషయాలు పరిశీలించిన తరువాతనే ఈ రోజు ఈ ప్రైవేటు విశ్వవిద్యాలయాల బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది.

అదేవిధంగా ఈ బిల్లు ప్రవేశపెట్టడంవల్ల ప్రస్తుతమున్న విశ్వవిద్యాలయాల పరిస్థితి ఏమిటనే ప్రశ్న చాలామందికి వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి ఈ ప్రైవేటు విశ్వవిద్యాలయాల బిల్లు ప్రవేశపెట్టేముందే రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న 26 విశ్వవిద్యాలయాలను కూడా బలోపేతం చేయాలని, విద్యా పరంగా వారికి కూడా కొన్ని ప్రమాణాలను కల్పించాలనే ఉద్దేశంతో Three member expert committee ని ఒకదానిని ఏర్పాటు చేయడం జరిగింది. వారు కూడా Strengthening of the cadre, Rationalisation of vacancies చేయడం, Capital fund requirement పెంచడం, Capacity building గురించి చెప్పడం జరిగింది. దానికనుగుణంగానే ఆంధ్రప్రదేశ్‌లో ఉండే 16 విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యాశాఖకు సంబంధించి 3255 పోస్టులుంటే 1602 ఇప్పటికే ఫిలప్ చేసి ఉన్నారు. ఖాళీగా ఉన్న 1707 పోస్టులలో మొదటిదశలో ఎంత డబ్బయినా ఫరవాలేదు టీచింగ్ కమ్యూనిటీ పెంచాలనే ఆలోచనతో 1091 పోస్టులను భర్తీ చేస్తున్నాము. దానిమీద సంవత్సరానికి రూ.120 కోట్లు అవుతుంది. అదేవిధంగా ఫేజ్-2లో 616 పోస్టులు భర్తీ చేయడం జరుగుతోంది. తద్వారా ప్రస్తుతమున్న విశ్వవిద్యాలయాల్లో కూడా టీచింగ్ ఫ్యాకల్టీని బలోపేతం చేయాలనే మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. మౌలిక వసతులకు, డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌కు మొదటిదశలో రూ.383.33 కోట్ల డెవలప్‌మెంట్ ఫండ్‌ను మంజూరు చేయడం జరిగింది.

అంతేగాకుండా యూనివర్సిటీస్ యాక్ట్ 1991లో రిఫార్మేషన్ చేసి ఉన్నతవిద్యలోని సిలబస్‌లో, శిక్షణలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి విశ్వవిద్యాలయాలను బలోపేతం

చేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నాము. అంతేగాకుండా ఈ విశ్వవిద్యాలయాలు కూడా తప్పనిసరిగా న్యాక్‌కు, ఏ.పిశ్యాక్‌కు కూడా వెళ్ళాల్సి ఉంటుంది. ఈ విశ్వవిద్యాలయాలలో నాణ్యతా ప్రమాణాలు పెంచడానికి 32 పారామీటర్స్ ఉపయోగించి నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా, నిష్పక్షపాతంగా ఈ 16 విశ్వవిద్యాలయాను అప్‌గ్రెడేషన్ చేయాలంటే విదేశీవిద్యకు పోటీచేసేవిధంగా సిలబస్‌ను మార్పుచేయడంతోపాటు, పరిశోధనను పెంచడానికి, ఇతర దేశాల విద్యార్థులతో పోటీని తట్టుకునే విధంగా చేయాలని, అదేవిధంగా న్యాక్‌కు అప్‌గ్రెడేషన్ చేయమని ఆ విశ్వవిద్యాలయాలకు ఆదేశాలిచ్చాం. అదేవిధంగా ఈ 16 విశ్వవిద్యాలయాలకు ఏ.పిశ్యాక్, న్యాక్ గుర్తింపు పొందాలని చెప్పడం జరిగింది. అలాగే ఈ పర్‌ఫార్మెన్స్, అకౌంటబులిటీ, అవుట్‌పుట్ ఈ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో ఉండాలనే ఉద్దేశంతో దేశంలో ఉండే టాప్20 విశ్వవిద్యాలయాలను, ప్రపంచలోని టాప్ 20 విశ్వవిద్యాలయాను ఆహ్వానిస్తున్నాము. మంచి కమిటీలు పెట్టి ఎవరికైతే ప్రమాణాలు, అర్హత, విద్యానుభవముందో, ఎవరు పెడితే ఈ రాష్ట్రం పురోభివృద్ధి చెందుతుందో అన్ని కోణాలూ ఆలోచించి ఆ విశ్వవిద్యాలయాలకు అనుమతులనిస్తున్నాము.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి యొక్క కృషి వల్ల అయిదు జాతీయ విశ్వవిద్యాలయాలు మన రాష్ట్రంలో నిర్వహించబడుతున్నాయి. విశాఖపట్నంలో ఐఐఎం, తిరుపతిలో ఐఐటి, ఐఐఎస్ఇఆర్, పశ్చిమగోదావరిలో నిట్, కర్నూలులో ఐఐఐటి ఉండగా, విజయనగరంలో గిరిజన విశ్వవిద్యాలయం, అనంతపురంలో కేంద్ర విశ్వవిద్యాలయాన్ని త్వరలోనే ప్రారంభమవుతాయి. జాతీయ విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను పిలుస్తున్నాము. ఇప్పుడున్నటువంటి విశ్వవిద్యాలయాలను అప్‌గ్రేడ్ చేస్తున్నాము. అన్ని విధాలుగా కూడా అభివృద్ధి చెందాలని కోరుతున్నాము.

అంతేగాకుండా రూసాలో కూడా దేశంలోనే మన రాష్ట్రం మూడవ స్థానంలో ఉంది. రూ. 407 కోట్లు ఎగ్జిస్టింగ్ ఇన్‌స్టిట్యూట్స్ డెవలప్‌మెంట్‌కు, అప్‌గ్రెడేషన్‌కు, ఎమినిటీస్‌కు వాడుతున్నాము. అంటే ఒకవైపున ఉన్న విశ్వవిద్యాలయాలను బలోపేతం చేస్తూ, జాతీయ విశ్వవిద్యాలయాలను స్థాపించడంతోపాటు, మరోవైపు ప్రపంచంలో ఉండే అన్ని అత్యాధునికమైన విశ్వవిద్యాలయాలను కూడా ఇక్కడ నెలకొల్పి విద్యను అప్‌గ్రేడ్ చేయడానికి, ఈ రాష్ట్రాన్ని విద్యాహబ్‌గా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. నేను చెప్పిన ఈ అంశాలవల్ల అన్ని ప్రశ్నలకు సమాధానం వచ్చి ఉంటుందని భావిస్తున్నాను. కాబట్టి దయచేసి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాము.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి బిల్లులో ప్రభుత్వ అధీనంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ, కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రైవేటు విశ్వవిద్యాలయాలపైన నాణ్యత ఏరకంగా ఉండాలి, ఏవిధంగా చేయాలనే విషయాలను చాలా కేటగారికల్‌గా వివరించారు. అందుకు ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని సభద్వారా అభినందిస్తున్నాను. అయితే ఈ ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో కూడా ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు రిజర్వేషన్లు కల్పించాలి. అదేవిధంగా కేంద్ర విశ్వవిద్యాలయాలలో కూడా ఎస్.సి, ఎస్.టిలకు రిజర్వేషన్స్ ఉన్నా, బి.సిలకు లేవు. వారిని కూడా చేర్చాలని తమద్వారా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను. కేంద్ర విశ్వవిద్యాలయం మన పరిధిలోకి రాదని మంత్రిగారు

చెప్పవచ్చు కానీ మనం రెకమండ్ చేసి కేంద్రప్రభుత్వానికి పంపించడంలో తప్పులేదనేది నా భావన. అందుకని ఆ విధంగా చేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజకవర్గం, తూర్పు, పశ్చిమగోదావరి): అధ్యక్షా, ఇప్పటికే ప్రైవేటు జూనియర్ కళాశాలలు పెట్టి ఆ వ్యవస్థను నాశనం చేయడం జరిగింది. ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పెట్టి ఆ విద్యార్థులు, అధ్యాపకుల జీవితాలతోటి చెలగాటమాడడం జరిగింది. ఇక ప్రైవేటు విశ్వవిద్యాలయాలు పెట్టి ప్రస్తుత విశ్వవిద్యాలయాలను నాశనం చేసే చర్యగా పి.డి.ఎఫ్ సభ్యుడిగా, ఒక రిటైర్డ్ ప్రిన్సిపాల్‌గా, ఒక సంఘసేవకుడిగా నేను అభిప్రాయపడుతున్నాను. ఎందుకంటే ఇప్పటికే విశ్వవిద్యాలయాల్లో పోస్టులు భర్తీ చేస్తాం, చేస్తామని అంటూనే కాలం గడుపుతున్నారు. ఆంధ్రా, నాగార్జున విశ్వవిద్యాలయాల పరిస్థితి, మిగిలిన విశ్వవిద్యాలయాల పరిస్థితి చూడండి. గౌరవ సభ్యురాలుగారు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉండాలని చాలా చక్కగా చెప్పారు. కానీ ఎప్పటినుంచో దళిత సంఘాలు, బి.సి సంఘాలు ప్రైవేటులో కూడా రిజర్వేషన్ ఉండాలని చెప్పినా అవి అమలు జరగడంలేదు. అవి జరుగుతాయనే నమ్మకం కూడా మాకెవ్వరికీ లేదు. నిజానికి పేదల గురించి ఈ తెలుగుదేశం ప్రభుత్వ చర్యల్ని చాలావరకు సమర్థిస్తున్నాం. కానీ విశ్వవిద్యాలయాల విషయంలో మాత్రం మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని ఈ బిల్లును వెనక్కు తీసుకోమని అభ్యర్థిస్తున్నాను. ప్రైవేటు విశ్వవిద్యాలయానే చర్య ఏమాత్రంకూడా పేద, బడుగు, బలహీనవర్గాలవారికి మంచిది కాదు. అధ్యాపకులకు ఇబ్బందిగా ఉంటుంది. ఈ విశ్వవిద్యాలయాలు నిలబడవు. కనుక దీనిని వెనక్కు తీసుకోవడం మంచిది. పేదల ప్రభుత్వంగా ఉండే మీ ప్రభుత్వం ఇటువంటి చర్య తీసుకోవడం మంచిదికాదని నేను వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మ. 1.20

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, ఏ బిల్లు కూడా ఎటువంటి చర్చ లేకుండానే, సభకు వచ్చిన తరువాత, అందరి అభిప్రాయాలను తీసుకుని, ముందుకు వెళ్ళే సాంప్రదాయం ఉండేది. కానీ, ఈ బిల్లు మాత్రం ముఖ్యమంత్రిగారి సూచనల మేరకు మన మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు వెబ్‌సైట్‌లో పెట్టి, మేధావంతుల సలహాలు, సూచనలు తీసుకోవడంతోపాటు, విజయవాడలో కూడా మా ఉపాధ్యాయ నియోజక వర్గ ఎం.ఎల్.సి.ల అభిప్రాయాలను కూడా తీసుకున్నారు. ఈ రకమైన ప్రభుత్వ చర్యలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

ఆ రోజున మేము చాలా సూచనలు చేశాము. అందులో రిజర్వేషన్లు కల్పించడం, విశ్వవిద్యాలయాలకు అనుమతులు ఇచ్చిన తరువాత, ఒక వేళ అందులో ఏమైనా అబ్‌స్ట్రాక్ట్స్ వస్తే, వాటిని ప్రభుత్వం నియంత్రించడానికి అందులో ప్రమేయం ఏమీ ఉండడం లేదు. అవన్నీ ఏర్పాటు చేయాలని మేము ఆరోజునే మా సలహాలను వారికి చెప్పడం జరిగింది. కానీ, ఈ బిల్లులలో ఆ నియంత్రణ ఎక్కడా కానరాలేదు. అంతేగాకుండా, ఈ బిల్లులను జనరలైజ్ చేయకుండా, మనదేశంలోను, ఇతర దేశాలలోను ఉన్న సెలెక్టెడ్ విశ్వవిద్యాలయాలు 20-20 గా ఉన్నాయని చెప్పారో, వారిని మన రాష్ట్రానికి ఆహ్వానించినప్పుడు వారికి వెసులుబాటు కల్పిస్తూ, ఆ స్టాండర్డ్స్‌ను వారు మెయింటైన్ చేసిన తరువాత, వాటిని ఆమోదించే విధంగా చేయాలని కూడా తాము ఆ

రోజున సూచన చేయడం జరిగింది. కానీ, ఈ రోజున జనరలైజ్‌డుగా ఈ బిల్లులో మన ముందుకు వచ్చింది. దయచేసి, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఇప్పటికే విశ్వవిద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు ఏవైతే మెస్ ఛార్జీలు ఉంటాయో, అవి ఒక రకంగానూ, ప్రైవేటుగా చదువుతున్న విద్యార్థులకు ఇచ్చే మెస్ ఛార్జీల ఫీజు వేరొక రకంగా ఉంటోంది. వాటిని కూడా మేము పిటీషన్ ద్వారా ప్రభుత్వానికి అందజేయడం జరిగింది.

ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఒక రకంగాను, ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో వేరొక రకంగాను ఉంటే, వాటి సమతౌల్యం దెబ్బతిని, మంచికన్నా, చెడు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, దయచేసి ప్రభుత్వం కూడా మంచి ఆలోచనలు, సూచనలే చేస్తోంది. కానీ, ప్రస్తుతం మేము ఇచ్చే సూచనలన్నింటిని పరిగణనలోకి తీసుకుని, ప్రజామోదంగా, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులందరికీ ఎక్కువ నష్టం లేకుండా, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో చదివినా, ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో చదివినా ఒకే భావం కలిగే విధంగా విద్యావిధానాలను తప్పనిసరిగా మార్పు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు గతంలో చాలా ఉజ్వలంగా ఉండేవి. ఎవరైనా విద్యార్థులు ఆంధ్రా విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నారంటే, వారికి చాలా గౌరవం, స్టేటస్ ఉండేది. కానీ, ఈ రోజున ఆ విలువలు తగ్గిపోయాయి. దానికి కారణం అక్కడ వేకెన్సీలను భర్తీ చేయకపోవడం, వాటికి నిధులు సక్రమంగా విడుదల చేయకపోవడం అనేక కారణాలు ఉంటున్నాయి. అలాగే, అక్కడ హాస్టళ్ళల్లో సదుపాయాలు ఎక్కువగా అభివృద్ధి చెందకపోవడం కూడా మరొక కారణం. ముఖ్యంగా విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు జరగకపోవడం చాలా ఇబ్బందికరంగా ఉంది. కాబట్టి, విశ్వవిద్యాలయాలు అనేవి కేవలం డిగ్రీ స్థాయిలోనే కేవలం తరగతులు బోధించడమే కాకుండా, ప్రత్యేకంగా రీసెర్చ్‌లు జరిగే విధంగా చూడాలి. అంతేగాకుండా, అందులో ఉండే ప్రొఫెసర్లు ఇన్ని రీసెర్చ్‌లు చేయాలని, విద్యార్థులను పిహెచ్‌డిలు, స్కాలర్స్‌గా తయారు చేసి, వారిని ప్రోత్సహించాలని, ఆ విధంగా ప్రొఫెసర్లకు కూడా నిబంధనలను విధించేలా ప్రభుత్వం తగిన ఏర్పాటు చేసి, క్వాలిటీ ఎడ్యుకేషన్ వచ్చే విధంగా, గౌరవ ముఖ్యమంత్రిగారు కోరుకునే విధంగాను, ఎడ్యుకేషన్ హబ్ తయారయ్యే విధంగా ఈ బిల్లులో మార్పులు చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మాతో సమావేశాన్ని ఏర్పాటు చేసినప్పుడు మేము వారికి ఈ బిల్లుకు సంబంధించి కొన్ని సూచనలు చేయడం జరిగింది. ఆ చిత్తు బిల్లు ఆధారంగా ఈ రాష్ట్రంలో దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలలో మేము స్వయంగా వెళ్ళి ఒక చర్చను చేయడం జరిగింది. ఆ చర్చల ఫలితంగా అనేకమంది వైస్‌ఛాన్స్‌లర్స్, రిటైర్డ్ వైస్ ఛాన్స్‌లర్స్, ప్రొఫెసర్లు, ఐఏఎస్ అధికారులు, ఇతర రంగాలకు సంబంధించిన ప్రముఖులు, ఈ విశ్వవిద్యాలయాల బిల్లుపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చి, సంతకాలు చేయడం జరిగింది. వాటిని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి అందజేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, దాదాపు 100 మంది విసిలు, ప్రొఫెసర్లు చేసిన సంతకాల ప్రతులు ఇవి.

(సంబంధిత ప్రతులను గౌరవ మంత్రిగారికి అందజేశారు.)

మేము అప్పుడు, ఇప్పుడు కోరేది ఏమిటంటే, ప్రస్తుతం ఉన్నత విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ ఏ స్థితిలో, ఏ స్థాయిలో ఉన్నదనే ఒక స్టేటస్ రిపోర్టును ఇచ్చి ఉంటే బావుండేది. ఆ స్టేటస్ రిపోర్టు ఆధారంగా మన రాష్ట్రం విద్యారంగంలో ఈ దశలో ఉంది కాబట్టి, భవిష్యత్తులో వాటిని ఏం చేయాలనే దానిపై ఒక నిర్దుష్టమైన లెక్కలు వేసి, ఏం చేయాలని ఆలోచన చేసి, అవసరమైతే ఎక్కడెక్కడికి వెళ్ళి పరిశీలించాలనేది ఆలోచించుకోవచ్చు. అటువంటి పరిశీలనలు ఉన్నత విద్యా మండలి దగ్గర లేవు. ఆ రకమైన ప్రయత్నాలు కూడా ఆ శాఖ చేయలేదు. మనం చేయకపోయినా, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆ ప్రయత్నం చేసింది. మొత్తం భారతదేశంలో విద్యారంగం ఏ విధంగా ఉంది? ఏ ఏ రాష్ట్రాలు విద్యారంగంలో ఏ విధంగా ఉన్నాయనే సమాచారాన్ని సేకరించి చెప్పింది. బహుశా ఆ నివేదికలు ఈ మధ్యకాలంలోనే మీ దగ్గరకి కూడా వచ్చాయని అనుకుంటాను.

ఉదాహరణకు భారతదేశంలో కళాశాలలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో మన ఆంధ్రప్రదేశ్ ఒకటి. మన రాష్ట్రం రెండవ స్థానంలో ఉంది. అదేవిధంగా విశ్వవిద్యాలయాలలో మనం 8వ స్థానంలో ఉన్నాము. Gross Enrolment rateలో 7వ స్థానంలో ఉన్నాము. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో మనం 4వ స్థానంలో ఉన్నాము. ఇంకా చాలా వివరాలు ఉన్నాయి కానీ, వాటి జోలికి నేను పోదలచుకోలేదు. సాధారణంగా మనం ఉన్నత విద్యారంగంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే, బెటర్ పొజిషన్‌లోనే ఉన్నాము. అంత వెనుకబడి ఏమీ లేము. అధ్యక్షా, ఎందుకని బెటర్ ప్లేస్ అని అంటున్నానంటే, ప్రాథమిక మరియు పాఠశాల విద్యారంగంలో 31వ స్థానంలో ఉన్నాము. 31వ స్థానంతో పోల్చుకుంటే 8వ స్థానం బెటర్‌గా ఉందే తప్ప, మిగతా రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక కంటే మెరుగ్గా ఉన్నామని నేను చెప్పలేదు. అయినా, 8వ స్థానంలోనైనా ఉన్నాము. ఈ విషయాలన్నింటిని మీరు కూలంకషంగా చర్చించి, ఒక నివేదిక తయారు చేసి, దాని ఆధారంగా విదేశీ విశ్వవిద్యాలయాలు గానీ, ప్రైవేటు విశ్వవిద్యాలయాలు గానీ వస్తే, మనకున్న లోటును భర్తీ చేస్తాయని మీరు చెప్పినట్లయితే ఇంకా బావుండేది. కానీ, ఆ పనులేవీ మీరు చేయలేదు.

ప్రస్తుతం మన రాష్ట్రంలో 28 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అందులో డీమ్డ్ యూనివర్శిటీలు, అటానమస్, కేంద్రానివి, రాష్ట్రానివి మొత్తం అన్నీ కలిపి 28 వరకు ఉన్నాయి. తలసరి వ్యయం సుమారు రూ.5,982లు ఉన్నత విద్య మీద ఈ రాష్ట్రంలో పెడుతున్నాము. ఇది చాలా తక్కువ. జిడిపి, జిఎస్‌డిపిలో మనం ఉన్నత విద్యారంగం పైన పెడుతున్నది కేవలం 0.85శాతం మాత్రమే. ఇది మరీ తక్కువ. ఇంత తక్కువగా ఉన్నా, అంతో ఇంతో నెట్టుకు వచ్చే పరిస్థితిలో ఉన్నాము. ఇప్పుడు మీరు ఈ ప్రైవేటు విశ్వవిద్యాలయాలను తెస్తామని చెపుతున్నారు. ఎందుకు తేవాలనే దానికి కొన్ని కారణాలు చెప్పినప్పటికీ ఈ బిల్లుకు సంబంధించి ఇంకా ఆశ్చర్యం వేస్తుంది. ఉదాహరణకు జిఈఆర్ పెంచుతామని చెప్పారు. జిఈఆర్ పెంచితే, పేదలు హయ్యర్ ఎడ్యుకేషన్‌లోకి రావాలి. విద్యార్థులు 10వ తరగతి, ఇంటర్‌మీడియట్ దాటి ఎక్కువ మంది పైకి వస్తే, జిఈఆర్ పెరుగుతుందే తప్ప, క్రొత్త క్రొత్త విశ్వవిద్యాలయాలు పెట్టుకుంటూ పోయినందు వల్ల ఉన్న పిల్లలనే సర్దుకోవలసి వస్తోందే తప్ప, జీఈఆర్ పెరిగేదేమీ ఉండదు.

మరొక అంశం ఏమిటంటే, ఈ అసమానతలను తగ్గించాలనే మాటను చెప్పారు. విద్యారంగానికి సంబంధించినంతవరకు భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ తీవ్రమైన అసమానతలు ఉన్న రాష్ట్రం. బహుశః సామాజిక అసమానతలను స్థిరీకరించే దశలో ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. ఏ విధంగా ప్రైవేటు విశ్వవిద్యాలయాలు సుమారు నాలుగు, ఐదు లక్షల రూపాయల ఫీజులు ఉంటేనే

కానీ, అందులోకి అడుగుపెట్టకుండా ఉండే విశ్వవిద్యాలయాలు సమానతలను సాధిస్తాయనేది నాకైతే అర్థం కాకపోగా, మరింత అసమానతలను పెంచడానికి మాత్రమే ఇవి ఉపయోగపడతాయని అనిపిస్తోంది. మీరు చెప్పిన లక్ష్యాలకు ఇవి అనుగుణంగా ఉన్నాయో, లేవో పరిశీలించుకోవాలి.

అదేవిధంగా, మరొక అంశం రీసెర్చికి సంబంధించింది. నాకయితే, భారతదేశంలో ఉన్న ఏ ఒక్క ప్రైవేట్ యూనివర్శిటీ కూడా రీసెర్చి కోసం నిధులు ఖర్చుపెట్టిన దాఖలాలు ఉన్నాయని నేను అనుకోవడం లేదు. ఏదో కొంత బాగా చదువులు చెప్పి ఉండవచ్చు. మరికొంతమందిని పైకి తీసుకువచ్చే ప్రయత్నతాలు చేసి ఉండవచ్చు. ఇతరదేశాలలో కూడా మన వారికి అన్ని రకాలుగా సౌకర్యాలు అందించే ఏర్పాటు చేయవచ్చు. ప్రైవేటు రంగంలో కూడా డీమ్డ్ యూనివర్శిటీలు, ఇతర ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఉండవచ్చు. కానీ, రీసెర్చ్ పరంగా చూసినట్లయితే, ఏదో పెద్ద చేసేసి, ఆంధ్రప్రదేశ్‌కి, భారతదేశానికి కావలసిన గొప్ప మేధావులందరినీ ఇక్కడ తయారు చేసేసి, ఎంతో కొంత నిధులు వీరి కొరకు పెట్టి చేస్తారనేది కేవలం భ్రమ. నాకైతే, ప్రైవేటు యూనివర్శిటీల మీద ఎటువంటి నమ్మకం లేదు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి మీరు మరికొన్ని చర్యలు తీసుకుంటే బావుంటుంది.

అదేవిధంగా గతంలో వి.సి.ల నియామకాలు చాలా ఘోరంగా జరిగేవి. మాకు ద్రవిడ యూనివర్శిటీ రమణయ్యతో పెద్ద కొట్లాటలు జరిగేవి. మైక్రో బయాలజీలో సాయంత్రానికల్లా పిహెచ్‌డి సర్టిఫికేటు ఇచ్చేస్తారు. ఈ మధ్యన మీరు కొంచెం విసిల నియామకంలో కొన్ని జాగ్రత్తలు పాటించారు, వాటిని మేము గమనించాము. అప్పుడు పరిస్థితి కొంచెం మెరుగ్గా ఉందని అనిపించింది. ఇంతకుముందు మీరు చెప్పినట్లుగా దాదాపు అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని, గ్రాంట్లు పెంచుతామని, మరొకటని చెప్పారు. నిజంగా మీరు ఇవన్నీ చేసి, వాటిని బాగా నడిపినట్లయితే, ఎటువంటి రాజకీయాలు లేకుండా చేసి, వీటిల్లో నియామకాలను పారదర్శకంగా చేయాలి. మరొక చిన్న అంశం ఏమిటంటే, మీరు పిహెచ్‌డి లేకుండా, ప్రొఫెసర్లకు "నెట్" క్వాలిఫికేషన్ పెట్టండి. ఇప్పుడున్న ప్రొఫెసర్లలో దాదాపు 90 శాతం మంది ఆ దరిదాపుల వరకు రాలేరు. ముందురోజు పిహెచ్‌డి ఇచ్చి, మరుసటి రోజున ఆయన్ని ప్రొఫెసరుగా అపాయింట్‌మెంట్ చేశారు. ముందురోజు సాయంకాలం ఒక చేత్తో అది, మరుసటి రోజు మరొక చేత్తో ఇది ఇస్తున్న పరిస్థితి ఉంది. మీరు ఇటువంటి పరిస్థితులనుంచి అంటే, వైస్ ఛాన్సలర్ల నియామకాలు, ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించి అందరినీ కూడా సెంట్రలైజ్డ్‌గా అపాయింట్ చేస్తే ఎలా ఉంటుందని ప్రభుత్వం ఆలోచిస్తోంది. మరికొన్ని ఆలోచనలు కూడా చేస్తున్నారు, చాలా సంతోషం. వాటికనుగుణంగా ప్రస్తుత విశ్వవిద్యాలయాల చట్టం సరిపోకపోయినట్లయితే, ఈ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను మరింత బలోపేతం చేయడానికి ఆ యాక్టుల్లో అమెండ్‌మెంట్‌ను కనుక తేవడానికి సిద్ధపడినట్లయితే, మేము మనసారా వాటిని బలపరచి ఉండేవాళ్ళం కానీ, మీరు ఆ పని చేయలేదు. ప్రైవేటు విశ్వవిద్యాలయాలు అనగానే అవి ఏమిటో చాలా అద్భుతమైనవని, అమోఘమైనవనే అభిప్రాయాలను కలిగిస్తున్నారు. నిన్న మొన్నటి పత్రికలలో కూడా మీరు ఆ విషయాలన్నింటిని చూశారు.

మ.1.30

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః అమెరికా యూనివర్సిటీల్లో చేరడానికి మన పిల్లలుపోతే ఎయిరిండియా విమానాల్లోకి ఎక్కనివ్వకుండా క్రిందికి దించేశారు. ఎందుకు మిమ్మల్ని

దించేశారంటే– మీరు పోదామనుకుంటున్న యూనివర్సిటీలకు గొప్ప చరిత్ర ఉంది, మీరు అక్కడికిపోతే సాయంత్రానికే వెనక్కు వస్తారు కాబట్టి విమానమే ఎక్కొద్దు, మీ డబ్బులు మీకు వెనక్కు ఇస్తామని నిన్నా మొన్నా ఎయిరిండియా వాళ్లు చెప్పారా, లేదా? దయచేసి చెప్పండి. చికాగో యూనివర్సిటీ చాలా సుప్రసిద్ధమైన యూనివర్సిటీ. 32 మంది నోబుల్ లారెట్స్‌ని అది తయారు చేసింది. అమెరికాలో ఎంత వ్యవహారముందన్నది చెబుతాను. ఆ చికాగో యూనివర్సిటీ ప్రక్కనే చికాగో స్టేట్ యూనివర్సిటీ అని ఒకటి పెట్టారు. మన దగ్గర దారినపోయే వాళ్లంతా కోమల విలాస్‌కి శ్రీకోమల విలాస్ అని, శరవణ భవన్‌కి శ్రీ శరవణ భవన్ అని పెడతారు కదా, ఆ రకంగా చికాగో యూనివర్సిటీకి చికాగో స్టేట్ యూనివర్సిటీ అని పేరు పెట్టారు. దానికి తాడు, బొంగరం ఏమీ లేదు. అటువంటి విమర్శలు ఉన్నాయి. ఆ రకంగా అమెరికాలో 4500 యూనివర్సిటీలుంటే, ఆ యూనివర్సిటీల్లో అంతో, ఇంతో నమ్మకమున్నటువంటివి 500 యూనివర్సిటీలు మాత్రమే ఉన్నాయి. ఆ విషయాన్ని నేను చెప్పడం లేదు. అమెరికన్ యూనివర్సిటీలకు సంబంధించిన వెబ్‌సైట్లోకి మనం పోయినట్లయితే అక్కడున్నవన్నీ హార్వర్డ్ యూనివర్సిటీలేం కాదు. వాస్తవానికి హార్వర్డ్ యూనివర్సిటీ అమలాపురం వస్తే మాక్కూడా సంతోషమే. యేల్ యూనివర్సిటీ ఎర్రగొండపాలెం వస్తుందంటే నాకూ ఇష్టమే. చికాగో యూనివర్సిటీ చీరాలకు వస్తుందంటే నాకూ సంతోషమే. కానీ, ఇవేమీ ఇక్కడకు రావు. వాటిని చూపించి ఏవేవో చెప్పేయకండి. అమెరికాలో అంతోఇంతో ట్రాన్స్‌పరెన్సీ ఉండి, జనం ఒత్తిడి చేసేటటువంటి చోట, ప్రజాస్వామ్యం బలంగా ఉండి మధ్యతరగతి మేధావి వర్గం ఉండేచోటనే ఉన్నటువంటి 4500 యూనివర్సిటీల్లో కేవలం 500 యూనివర్సిటీలకు మించి మిగతావి ఉపయోగపడే యూనివర్సిటీలు కావు. అవి భయంకరమైనటువంటి దోపిడీ, మోసం కూడా చేస్తున్నాయి. అలాంటి యూనివర్సిటీలు అవి. వాటితో మాక్కూడా చాలా అనుభవాలున్నాయి.

భారతదేశంలో ఉండే యూనివర్సిటీలన్నింటికీ మేం తిరిగామని చెప్పారు. వీటికి కూడా ఏం చరిత్ర లేదు. ఇక్కడ మూర్తి గారున్నారు, వారు చెబితే ఇంకా బాగుంటుంది. యుజిసి ఈ యూనివర్సిటీల గురించి ఎప్పుడెప్పుడు, ఏమేం కామెంట్లు చేసిందో చూస్తే చాలా అందమైన కామెంట్లు చేసింది. రీసెర్చ్ లేదు – అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు తప్ప ఇంక ఇంతకన్నా వీళ్లు చేస్తున్నదేమీ లేదు – పిహెచ్‌డిలు ఇవ్వడం లేదు – ప్రాజెక్టులు, రీసెర్చ్ పేర్లతో బొక్కేస్తున్నారు. లెర్నింగ్, రీసెర్చ్, ఎక్స్‌టెన్షన్ అన్న మూడు పదాలు వెదికినా కనపడవు అని వ్రాశారు. నోయిడాలో ఉండే ప్రైవేటు యూనివర్సిటీని మనం కూడా పోయి పరిశీలించి వచ్చాం. ఆ యూనివర్సిటీ గురించి యుజిసి ఏం చెప్పిందంటే – ఇందులో మీటింగులు జరగడం మేం చూడలేదు – మినిట్స్ అనేటటువంటివి కనపడవు – ల్యాండ్ అసలు ఈ యూనివర్సిటీ పేరుతో ఇప్పటిదాకా ఇవ్వలేదు – స్పాన్సరర్స్ బాడీ పేరుతోనే అదంతా ఉంది – ఈ యూనివర్సిటీ ఏమిటో మాకు అర్థం కాలేదని భారతదేశంలో ఉండే ప్రైవేటు యూనివర్సిటీలకు నోటీసులిచ్చి, ఇచ్చి యుజిసి ఇక చేతులు నొప్పులు పుడతున్నాయని ఊరుకుంది. దీని గురించి ఒక మంచి సామెత కూడా ఉంది. Failed by UGC, but passed by NAAC అని ఉంది. అంటే యుజిసి ఫెయిల్ చేస్తుంది, న్యాక్ పోయి పాస్ చేసి వస్తుందనేది ఈ ప్రైవేటు యూనివర్సిటీలకు సంబంధించిన ఒక జోక్‌లాంటిది ఉంది.

సరే, భారతదేశానికి వచ్చేటప్పటికి కొన్ని యూనివర్సిటీలు టాప్–10లో ఉండేటటువంటివి చూడొచ్చు. విట్, బిట్స్ పిలాని, మణిపాల్ యూనివర్సిటీ, మాతా అమృతానందమయి యూనివర్సిటీ వంటివి ఉన్నాయి. అవి కూడా ఎక్కువ శాతం దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్నాయి. పది గొప్ప యూనివర్సిటీలుగా పేరు గాంచినవి కూడా దక్షిణాదిలోనే ఉన్నాయి, మరీ ముఖ్యంగా తమిళనాడు

రాష్ట్రంలో ఉన్నాయి. అలాంటివి అక్కడ 4 ఉన్నాయి. ఒకట్రెండు యూనివర్సిటీలకు సంబంధించినంత వరకు వీటి చరిత్ర కూడా గొప్పదేం కాదు. కాబట్టి, మేం ఏం చెబుతున్నామంటే, దీని లోపలకు నేను పోదలుచుకోలేదు గానీ.. ప్రైవేటు యూనివర్సిటీల మీద పెద్ద నమ్మకం పెట్టుకుని అవి నాలెడ్జ్ హబ్‌గా మనల్ని మార్చేస్తాయనే నమ్మకం, భ్రమలు పెట్టుకోకండి. ఆ భ్రమల ద్వారా ఏమీ జరగదు. ఇప్పటిదాకా ఉన్న ప్రైవేటు యూనివర్సిటీలు మన రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా ఏమీ మార్చలేదు. మన యూనివర్సిటీలను నమ్మకంగా అభివృద్ధి చేయండి. బాగు చేయండి.

గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఆంధ్రా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారు. కట్టమంచి రామలింగారెడ్డి గారు ఆంధ్రా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఎకనామిక్స్ తీసుకుంటే ఒకనాడు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దానికుండేది. సెంట్రల్ యూనివర్సిటీలో సుమారు వెయ్యి మంది విదేశీ విద్యార్థులు చదువుతున్నారు. కాబట్టి, ప్రభుత్వ రంగంలో ఉండే యూనివర్సిటీలన్నీ పనికిమాలిన యూనివర్సిటీలని, అక్కడికి విదేశీ విద్యార్థులు రారని, రీసెర్చ్ ఉండదని అనుకోకూడదు. ఈ దేశంలో ఉన్నటువంటి గొప్ప శాస్త్రవేత్తలందర్నీ తయారు చేసింది ప్రభుత్వ విశ్వవిద్యాలయాలే. ఒక్క ప్రైవేటు యూనివర్సిటీ కూడా గొప్ప వ్యక్తులైన యు.వి.రావునో, లేకపోతే హోమీబాబానో తయారు చేసిన దాఖలా లేదు, లేదు, లేదు. ఏదైనా ఉన్నట్లయితే, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ లాంటివి ఉన్నాయి. అవి కూడా ఇప్పుడు ప్రభుత్వ రంగంలోకి రావడం జరిగింది.

చివరగా మేం భయపడేదేమంటే – ప్రైవేటు రంగంలోని యూనివర్సిటీలు వాటి పని అవి చేసుకుంటే ఒక రకం. అవి ఎలాగోలా అనుమతి తెచ్చుకున్నాయి, ఏదోఒకరకంగా చదువు చెప్పుకుంటున్నాయి, మోసపోయే వాడు మోసపోతాడు, డబ్బు కట్టే వాడు డబ్బు కడతాడు అనుకోవచ్చు. వాడు అక్కడితో ఊరుకోడు. వాళ్లు గవర్నమెంట్ యూనివర్సిటీలను దివాళా తీయించేందుకు సర్వప్రయత్నాలూ చేస్తాడు. ఒక చిన్న హైస్కూలు పెడితే జీఓఎంఎస్‌నెం ప్రకారంగా ఉండాల్సిన రూల్సుని అమలుచేయకపోతే వాళ్లని డిఇఓలు అడిగేందుకు కూడా వీల్లేదు. ఇష్టారాజ్యంగా స్కూళ్లు పెట్టుకుని ఎలా నడుపుతున్నారో మనకు తెలుసు. ఇంటర్మీడియట్ విద్య కార్పోరేట్ పరమైన తరువాత ఇంటర్మీడియట్ బోర్డు సైతం వాళ్ల పాదాక్రాంతమైంది. జంబ్లింగ్ వ్యవస్థలో మనం ఎన్నిసార్లో జంబ్లింగ్ చేశాం. అది ఇప్పుడు దాకా అమలు జరిగిన పాపాన పోలేదు. ఇంజనీరింగ్ ప్రైవేటు కాలేజీలు వచ్చిన తరువాత కేవలం 13 శాతం మాత్రమే ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు న్యాయమైన ఉపాధి పొందగలుగుతున్నారనేది నా రిపోర్టు కాదు. మీ రాష్ట్ర ప్రభుత్వమే చేసినటువంటి సర్వే ద్వారా తెలుస్తోంది. Only 13 per cent Engineers are getting good jobs. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రైవేటు విద్య ఉండటంతో, ప్రభుత్వ రంగాన్ని ఇది ఎంత కుదేలుపరచాలో అంత కుదేలు పరుస్తాయి. వాటి మూలిగల్ని ఎంత నలగ్గొట్టాలో అంత నలగ్గొట్టే ప్రయత్నం చేసి మిమ్మల్ని వాళ్లు ఆక్రమించుకుంటారు సార్. ఇక మీరు ఈ ప్రభుత్వ విద్యను బాగుచేయదలుచుకున్నా కూడా వాళ్లు చెయ్యనివ్వరు. సర్వాధికారాలు వాళ్ల చేతుల్లో ఉంటాయి.

ఇంక లాస్ట్ పాయింట్. మేడమ్ గారు మంచిమాట చెప్పారు. మేం చెబుదామనుకున్న మాట మేడమ్ గారు చెప్పడం వల్ల మాకు ఇంకొంచెం బలం వచ్చింది. ఈ ప్రైవేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు ఉంటాయా? అడ్మిషన్లలో కూడా ఉంటాయా? ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉంటాయా అనేది

చెప్పమని నేను అడుగుతున్నాను. మీరు రిజర్వేషన్లు ఉంటాయని చెప్పండి. అలా చెబితే ఈ బిల్లు చెల్లదు. వాళ్లు అందుకు ఒప్పుకోరు. చెప్పకపోతే ఈ బిల్లుకు అర్థం లేదు, ఉపయోగపడదు. మీరేం చేస్తారో చెప్పండి. మీరు రాయలసీమలోని అనంతపురం ప్రాంతానికి చెందిన వాళ్లు. అలాంటి వెనుకబడిన ప్రాంతాలకు ఈ యూనివర్సిటీలు వచ్చి అక్కడి అవసరాలకు తగినట్లుగా వేరుశెనగ మీదనో, మరొకదాని మీదనో పరిశోధన చేసే విధంగా అనంతపురంకో, ధర్మవరానికో ఇవి వస్తాయా? అమరావతికి వస్తాయా? ఈ సంగతి కూడా చెప్పమని అడుగుతున్నాను. అలాగే, వీటి ఫీజుల విషయంలో పేదలకు ఏమన్నా రాయితీలు ఇచ్చే అవకాశముందా? అమెరికన్ యూనివర్సిటీల్లో అద్భుతమైన అవకాశాలున్నాయి. విద్యార్థులకు బ్రహ్మాండమైన స్కాలర్‌షిప్స్ వస్తాయి. పేదవాడు కూడా పోయి చదువుకోవాలంటే వేర్వేరు మార్గాలుంటాయి. చాలా కాస్ట్‌లీ ఎఫైర్ అయినా కూడా దాని వ్యవహారం వేరు. యూనివర్సిటీ పెట్టి డబ్బులు సంపాదించాలనేది అమెరికన్ యూనివర్సిటీల్లో ఎక్కడా లేదు. మంచి కాస్ట్‌లీ చదువే కావొచ్చు గానీ, అదే సందర్భంలో నైపుణ్యంతో కూడిన చదువు చెబుతారు. దానికి పెట్టాల్సిన పెట్టుబడులు ఏ ధార్మిక సంస్థో, మరొకరో, ఇంకొకరో పెడతారు. హార్వర్డ్ యూనివర్సిటీ నుండి ఐదుగురు అమెరికన్ ప్రెసిడెంటులు వచ్చారు. ఈ ఐదుమంది ఎప్పుడూ కూడా ఆ పదవి పోయిన తరువాత కూడా అక్కడకు వచ్చి కూర్చోవడం, అనేక పద్ధతుల్లో దానికి నిధులు సమకూర్చడం వంటివి చేస్తారు. ఛారిటబుల్ సంస్థలు, పారిశ్రామిక వేత్తలు పెద్దఎత్తున నిధులు సమకూరిస్తే అందులో నుండి మేధావులు, పరిశోధకులు వస్తారు, నైపుణ్యం పెరుగుతుందని వాళ్ల ఆశ. ఆ రకమైనటువంటి పద్ధతుల్లో భారతదేశంలోని విద్యా సంస్థల మీద పెట్టుబడులు పెట్టేటటువంటి ఉదారమైన ధనవంతులు, కార్పోరేట్ సంస్థలు ఏవీ కూడా లేవు కాబట్టి ఫక్తు వ్యాపారానికి, సాయంకాలం అయితే ఎంత లాభం వచ్చిందనే దానికి, ఈ ఏడాది 5 కోట్లు ఖర్చుపెడితే, నాలుగేళ్ల తరువాత ఎంత వచ్చిందనే దానికి, ఈ రోజు 50 ఎకరాల భూమి తీసుకుంటే, నాలుగేళ్ల తరువాత ఆ భూమికి ఎంత ఆదాయముంటుందనేది చూస్తున్నారు. పిల్లలు చేరకపోయినా సారాయి గోదాములకైనా ఇవ్వడానికి సిద్ధపడేటటువంటి వాళ్లే ప్రైవేటు యూనివర్సిటీలు పెట్టుకునే ప్రమాదం ఆంధ్రదేశంలో ఉందని మేము అభిప్రాయపడుతూ మేం కొన్ని అమెండ్‌మెంట్లు ఇస్తున్నాము. మేమైతే నిర్ద్వందంగా ఈ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను ఖూనీ చేస్తోందనే భయంతో, మీరు పెట్టుకున్న లక్ష్యాలను ఒక్కటి కూడా నెరవేర్చదు అనేటటువంటి ఆందోళనతో ఈ ప్రైవేటు విశ్వవిద్యాలయాల బిల్లును వ్యతిరేకిస్తున్నాము.

మ. 1.40

డా. ఏ.ఎస్. రామకృష్ణ (ఉపాధ్యాయ నియోజకవర్గం, కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలలో ప్రైవేటు యూనివర్శిటీలు వస్తున్నాయి. మనదేశంలో కూడా ఇది కొత్త కాదనుకుంటున్నాను. చాలా కాలం క్రితమే ఈ ప్రక్రియ ప్రారంభమయింది. చైనా, వియత్నాం, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి మన చుట్టూ ఉన్న దేశాలలో కూడా ప్రైవేటు యూనివర్శిటీలు వచ్చాయి. అయితే, నాకున్నటువంటి భయమేమిటంటే, రెండు రకాలవాళ్లు ఉంటారు. నేటి మన సమాజంలో చూసినట్లయితే, ఉదాహరణకు నేను పనిచేసినటువంటి కళాశాల ఉంది. పూర్తిగా నాన్ ప్రాఫిట్ లక్ష్యంతో ఆ సొసైటీ నడుస్తున్నది. పూర్తిగా అటువంటి లక్ష్యంతో పనిచేసే వ్యక్తులు ఉన్నారు, సంస్థలు ఉన్నాయి. అటువంటి వాళ్లు యూనివర్శిటీలు ప్రారంభించి నాన్ ప్రాఫిట్ మేకింగ్ లక్ష్యంతోటి యూనివర్శిటీలు ప్రారంభించడానికి ఈ చట్టం దోహదం చేసినట్లయితే దీనివల్ల చెడుకంటే మంచే జరుగుతుందని నేను భావిస్తున్నాను.

అయితే, చట్టం ఎప్పుడూ బాగానే ఉంటుంది, ఆచరణలో మాత్రం అది జరుగుతుందా అనే సంశయం నాకు ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రభుత్వ యూనివర్శిటీలు ఉన్నాయి. 30 సంవత్సరాల క్రితం పరిస్థితి, ఇప్పటి పరిస్థితి చూస్తే చాలా ఆశ్చర్యం వేస్తుంది. కొత్తగా చాలా యూనివర్శిటీలు పెట్టారు. కృష్ణా జిల్లాలో కృష్ణా యూనివర్శిటీ పెట్టి ఇప్పటికే 5,6 సంవత్సరాలు అయింది. ఆ యూనివర్శిటీకి వెళ్లి చూస్తే యూనివర్శిటీ సంగతి దేవుడెరుగు, దానికి కనీసం కాలేజీ లక్షణాలు కూడా లేవనిపిస్తుంది. కనీసం నలుగురైదుగురు కూడా పూర్తిస్థాయి ప్రొఫెసర్లు అక్కడ లేరు. ఇంతకుముందు రాధాకృష్ణ కమీషన్ గురించి చెప్పారు. 1948లో this is the first Commission after independence. మన ఆంధ్ర యూనివర్శిటీకి వైస్ ఛాన్సలర్‌గా పనిచేసి, మనదేశానికి రాష్ట్రపతిగా పనిచేసినటువంటి డా. సర్వేపల్లి రాధాకృష్ణ గారి నేతృత్వంలో ఏర్పాటు చేసినటువంటి కమీషన్ చాలా స్పష్టంగా చెప్పిందేమంటే "The University stands for research for truth, explosion of knowledge and so on and so forth." కానీ, ఇప్పుడున్నటువంటి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే యూనివర్శిటీలే చాలా అధ్వాన్నంగా నడుస్తున్నాయి. ఉదాహరణకు నాగార్జున యూనివర్శిటీకి వెడితే చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఏం జరుగుతోందో అర్థం కానటువంటి పరిస్థితి ఉంది. నేను కూడా ఒక రీసెర్చ్ డైరెక్టర్‌గా పనిచేశాను. ఇన్ఫోసిస్ నారాయణ చెప్పినటువంటి ఒక విషయం నాకు గుర్తు వస్తుంది. గత 20 సంవత్సరాలుగా మన యూనివర్శిటీలు కనుగొన్న అంశం ఏదైనా ఉందా అంటే, ఏదీ కనబడదు. ఒకసారి ఇన్నోవేషన్స్ చూసినట్లయితే అమెరికాలోనో, ఇంగ్లాండ్‌లోనో, జర్మనీలోనో ఆ పరిశోధనల ఫలితంగా చాలా జరిగాయి. 68 సంవత్సరాల తరువాత మన యూనివర్శిటీలు ఎక్కడ ఉన్నాయంటే మన దేశంలో పిహెచ్‌డిల ప్రొడక్షనే చాలా తక్కువగా ఉంది. చైనాతోనూ, అమెరికాతోనూ పోల్చి చూసినట్లయితే మన దేశంలో రీసెర్చ్ చాలా నాసి రకంగా జరుగుతున్నది. ఇప్పుడు ఉన్న రీసెర్చ్‌లలో ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఆశయంతో ముందుకు వెళుతున్నాము.

ప్రైవేటు యూనివర్శిటీలనేవి రావలసిందే. ఎవరూ వాటిని ఆపే పరిస్థితి లేదు. కానీ, ఈ కొత్త యూనివర్శిటీలు పెట్టిన తరువాత లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగింది అనేటటువంటి అపవాదు తెచ్చుకోకుండా, చాలా పకడ్బందీగా ఎవరైతే ఈ సర్వీసు ఓరియంటేషన్‌తో ఉంటారో, దేనికోసమైతే యూనివర్శిటీ పనిచేయాలో, దానికోసం పనిచేసేటటువంటి వాళ్లను మాత్రమే వెతికి పట్టుకొని వాళ్లకు మాత్రమే అవకాశం ఇవ్వాలని లేకపోతే ఇటువంటి యూనివర్శిటీలను పెట్టడం వల్ల ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుందని తెలియచేస్తున్నాను.

అట్లాగే, ఇప్పుడున్నటువంటి యూనివర్శిటీలను చూస్తే చాలా బాధేస్తుంది. నా ఎన్నికల సందర్భంగా నాగార్జున యూనివర్శిటీకి వెళ్లినప్పుడు 15,16 సంవత్సరాల నుండి చాలా తక్కువ జీతానికి తాత్కాలిక ప్రాతిపదిక పనిచేస్తున్న లెక్చరర్స్ కొంతమందికి మనవళ్లు, మనవరాళ్లు పుట్టారు. త్వరలో రిక్రూట్‌మెంట్ జరుగుతుందని ఇందాక మా మంత్రిగారు చెప్పారు చాలా సంతోషం. ఆ రిక్రూట్‌మెంట్స్‌లో 15, 16 సంవత్సరాలుగా పనిచేస్తున్నవారికి ప్రాధాన్యతనివ్వాలి. అవసరమైతే, వారిని రెగ్యులరైజ్ చేయాలని నేను భావిస్తున్నాను. ఆ విధంగా ఉన్నటువంటి యూనివర్శిటీలలో ఒక్కొక్క ప్రొఫెసర్ సుమారు రూ.1,40,000లు డ్రా చేస్తున్నారు. ప్రతి ప్రొఫెసర్ కూడా ఏదో ఒక పోస్టు అంటే ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్‌గా, ఒకరు డీన్, మరొకరు ప్రిన్సిపాల్‌గా చేస్తున్నారు. అక్కడ రీసెర్చ్ లేదు, టీచింగ్ లేదు ఏమీ లేదు. Full-fledged గా పనిచేసేవారందరూ కూడా అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్నారు. అసలు పాఠం చెప్పేదెవరయ్యా అంటే, తాత్కాలిక ప్రాతిపదికన

నియమించబడిన వారే. దీని గురించి ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవిచేస్తున్నాను. The more salary you receive, the less you work అనేటటువంటి పద్ధతిలో యూనివర్శిటీలు నడుస్తున్నాయి. దీనినొకసారి రెవ్యూ చేయవలసిన అవసరం ఉంది. అక్కడ ఏ మాత్రం రీసెర్చ్ జరగడం లేదు. నాసి రకంగా ఉంది. నాకే అప్పుడప్పుడూ బాధ కలుగుతోంది. నా దగ్గర పనిచేస్తున్నటువంటి స్కాలర్స్‌ని చూస్తే కూడా బాధేస్తున్నది. ఆ పుస్తకంలోంచి, ఈ పుస్తకంలోంచి కాపీ కొట్టడం తప్ప ఇంకేమీ లేదు. మనదేశంలో ఉన్న చాలా యూనివర్శిటీల పరిస్థితి ఇదే.

ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా మనం తయారు చేయాలని అనుకుంటున్నాము కాబట్టి యూనివర్శిటీలలో రీసెర్చ్ మీద శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను. అపాయింట్‌మెంట్స్ విషయంలో కూడా రిటైర్డ్ ప్రొఫెసర్లను ఎక్కువగా నియమించుకుంటారు. అలా కాకుండా ఒక పద్ధతి ప్రకారం ఎవరైతే ఈ దేశంలో టీచింగ్‌లో ఎక్స్‌పర్ట్స్ ఉన్నారో, వాళ్లకు మాత్రమే రిక్రూట్‌మెంట్‌లో అవకాశం కల్పించే పటిష్టమైన పద్ధతి ప్రవేశపెట్టి ఆ విధంగా కొత్తగా ఏర్పాటయ్యే యూనివర్శిటీలు పనిచేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా కాంట్రాక్ట్ ప్రాతిపదిక పనిచేస్తున్నటువంటి వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని నేను విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రిటైర్డ్ ప్రొఫెసర్లు చాలా బెస్ట్ అండీ. చాలాచోట్ల నేను రీసెర్చ్ చేశాను. I did my research in Nagpur University and also in Andhra University. I think retired Professors are the best guides.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి (స్థానిక సంస్థలు, విశాఖపట్నం) : అధ్యక్షా, రీసెర్చ్ గురించి తమరు చెప్పింది వాస్తవం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఇదివరకు నేను కూడా ఆంధ్రాయూనివర్శిటీలో రీసెర్చ్ చేశాను. ఆ రీసెర్చ్ థీసెస్‌ను విదేశాలకు థర్డ్ పార్టీకి పంపించేవారు. ఇప్పుడది అమలు జరుగుతోందని నేను అనుకోవడం లేదు. ఉదాహరణకు కుప్పం విశ్వవిద్యాలయం ఉంది, అక్కడ రీసెర్చ్‌కు ఎన్‌రోల్ అయితే చాలు, కనిపించక్కర్లేదు, ఘోస్ట్ ఎవరో రాస్తారు తరువాత ఇస్తారు అనుకుంటున్నారు. అది ప్రభుత్వ విశ్వవిద్యాలయమే కదా, మరి గతంలో ఉన్న విధానం ఇప్పుడు ఎందుకు రెగ్యులేట్ అవడం లేదు? ఆ రీసెర్చ్‌ని విదేశాలకు థర్డ్ పార్టీకి పంపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మంత్రిగారు దానిని దృష్టిలో పెట్టుకుని all Universities must send the thesis to a third party for an evaluation to another Country.

డా.ఏ.ఎస్. రామకృష్ణ : నాగార్జున యూనివర్శిటీ వాళ్లు రీసెర్చ్‌ని విదేశాలకు పంపిస్తున్నారండీ.

డా.ఎం.వి.వి.ఎస్. మూర్తి : మీరు ఏదో ఒక యూనివర్శిటీ గురించి చెబుతున్నారు. వెళితే మంచిదే. వెళ్లాలని మనమందరం కోరుకోవాలి. నేను కొన్ని యూనివర్శిటీల గురించి చెప్పాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఒక్క ప్రభుత్వ యూనివర్శిటీ అయితేనే విద్య బాగా నేర్పుతారు, అక్కడ ఉంటే ఏ ఇబ్బందులు ఉండవు అన్నారు. అలాగే, 13 శాతం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌కు మాత్రమే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. వాళ్లకు వచ్చే డిగ్రీలు ప్రభుత్వ యూనివర్శిటీల నుండే వస్తున్నాయి కదా. మరి అలా డిగ్రీ ఇచ్చేటప్పుడే ప్రభుత్వ సంస్థలు సరిగ్గా చూసుకోవాలి తప్ప ఏదో ప్రైవేటు వాళ్ల మీద గెంటివేయడం కాదు. ఏ రాష్ట్రమైనా, దేశమైనా ప్రగతి సాధించాలంటే

ఉన్నత విద్యా ప్రమాణాలు బాగా పెరగాలి. మనదేశంలో ఉన్నతవిద్య చదువుకుని ఇతర దేశాలకు వెళ్లిన వాళ్లల్లో కూడా చాలా గొప్పవాళ్లున్నారు. గూగుల్ సిఈవో, మైక్రోసాఫ్ట్ సిఈవోలుగా పనిచేస్తున్న సుందరం పిచాయ్, సత్యనాదెళ్ల వంటివారు ఇక్కడ చదువుకుని వెళ్లినవారే. చాలా చోట్ల పనిచేస్తున్న సిఈవోలు మనదేశం నుండి చదువుకుని వెళ్లినవారున్నారు. కాకపోతే, ఉన్నత ప్రమాణాలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని మనం ఇక్కడ కొంచెం గమనించాలి. ఇంతకుముందు సభ్యులు రామకృష్ణ గారు మాట్లాడుతూ, కృష్ణా యూనివర్శిటీ ఎక్కడ ఉందో కనబడడం లేదని అన్నారు. అట్లాగే, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్ వంటి ఇతర రాష్ట్రాలలో ఒక గదిలో ఏర్పాటు చేసి ప్రైవేటు యూనివర్శిటీలకు పర్మిషన్లు ఇచ్చేశారు. తరువాత యు.జి.సి. పూనుకొని కొన్నింటిని క్యాన్సిల్ చేసింది.

మ.1.50

సరైనటువంటి ప్రమాణాలు ఇక్కడా ఉంటాయి, అక్కడా ఉంటాయి. ప్రతిచోట కూడా డార్క్ హార్సెస్ ఉంటాయి. ఆ డార్క్ హార్సెస్ మాదిరిగా ఒక్క ప్రయివేటులోనే ఉంటారు, పబ్లిక్‌లో ఉండరని అనుకుంటే, పబ్లిక్ యూనివర్సిటీల్లో పి.హెచ్.డి.లను ఇవ్వడంలో ఎన్ని కుంభకోణాలు జరిగాయి? వారు ఎలా ఇచ్చారు? అసలు అక్కడ ఉన్న గైడ్లు ఎంతమంది? ఒక గైడ్ ఉంటే వెయ్యిమందికి పి.హెచ్.డి.లు., వీటిపై నియంత్రణ మాత్రం చూసుకోకపోతే ఎక్కడున్నా ప్రమాణాలు సరిగా ఉండవు. మనం ఆలోచించవలసింది ఏమిటంటే, ఇప్పుడు రీసెర్చి జరగడం లేదని అన్నారు. రీసెర్చికి ప్రమాణం ఏమిటంటే, పేటెంటు కింద మారాలి. పేటెంట్లు అక్కడా జరుగుతాయి, ఇక్కడా జరుగుతూ ఉంటాయి. ఎంతమంది పేటెంట్లు తెచ్చారు, ఎంతమంది రీసెర్చి జర్నల్స్‌లో, ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ జర్నల్స్‌లో వీరు ఆర్టికల్స్ వ్రాయడం జరిగిందన్నదే ప్రమాణంగా తీసుకున్నప్పుడు మనకు మంచి ప్రొఫెసర్లు ఉన్నారు. కాకపోతే, వారు కొద్దిమంది అయిపోయారు. ఎక్కువమంది ఇతర దేశాలకు వెళ్లిపోతున్నారు. బాగా చదువుకున్న వారికి ఇక్కడ మనం సరైన సదుపాయాలు కలుగజేయకపోవడం వల్ల వారు ఇతర దేశాలకు వెళ్లిపోవడంతో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. అలాగని చెప్పి మనం గుడ్డిగా ఒక పబ్లిక్ సెక్టారే, can deliver all the goods for the higher education అని అనుకోవడం కరెక్టు కాదు. ఎందుకంటే, ప్రయివేటు విశ్వవిద్యాలయాలు రావాలి. అవి రెండూ కలిసి పనిచేసినపుడు ఆ రెండింటి మధ్య కాంపిటీషన్ పెరగాలి. ఆ కాంపిటిషన్‌లో ఉన్నతమైన ప్రమాణాలు పాటించాలి. అలా పాటించడానికి తగిన చర్యలు తీసుకోవాలి, నియంత్రణ పద్ధతులన్నింటినీ పెట్టుకోవాలి. లేకపోతే ఏమవుతుందంటే, విద్యార్థులు ఇక్కడ లేక ఈ రాష్ట్రంలో ఉన్నవారు ఇప్పటికే తమిళనాడు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. అంటే, అందరికీ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో సీట్లు రావు కదా? వారు ఇతరచోట్లకు వెళ్లకుండా ఉండాలనుకున్నప్పుడు మన రాష్ట్రంలో కూడా కొత్త విశ్వవిద్యాలయాలు వచ్చి తీరాలి. ఏ రాష్ట్రంలో అయినా ప్రగతి సాధించాలంటే ఉన్నతమైన విద్యకోసం ఎంతమంది ఎన్‌రోల్‌మెంట్ అని కాదు. ఎంతమంది పెరిగారు? మొత్తం భారతదేశంలో మనం ఉన్నది కేవలం 13 శాతం మాత్రమే అనుకుంటున్నాను. దానిని కనీసం 26 శాతం చేయాలంటే మనకు ఎంత సమయం పడుతుంది? ఇతర దేశాలతో పోల్చుకుంటే 35 నుంచి 40 శాతం ఉన్నప్పుడు మనం ఎప్పటికి ఆ స్థాయికి చేరుకుంటాము? మనం ఎక్కడున్నామని కూడా ఆలోచించుకున్నప్పుడు మన వాళ్లకు కూడా access to the higher education కావాలి. ఆ విధంగా కావాలనుకున్నప్పుడు, ఎక్కువమంది ఉంటే వీళ్లు ప్రమోట్ చేస్తారు. ప్రయివేటు సెక్టార్‌ను నియంత్రించమనండి. వారు సరిగ్గా లేకపోతే మొట్టికాయలు వేయమనండి. అంతేతప్ప అందరినీ ఒకే గాటికి కట్టేయాలి, అవి ఉండకూడదనేది

ఔచిత్యం కాదేమోనని నేను అనుకుంటున్నాను. అందుచేత, దానిపై కూడా మనం ఆలోచిస్తే, మన రాష్ట్రంలోనే కాదు, ప్రయివేటు విశ్వవిద్యాలయాలు మహారాష్ట్రలో ఉన్నాయి, కర్నాటకలో ఉన్నాయి, తమిళనాడులో ఉన్నాయి, ఒరిస్సాలో ఉన్నాయి. అవి మనచుట్టూ ఉన్నాయి కానీ, మన రాష్ట్రానికే లేవు. ఇది ఇప్పటికే ఆలస్యమైంది కాబట్టి గౌరవ మంత్రిగారు దీనిపై ఆలోచించాలి. ఇక ఆలస్యం చేయకూడదు. ఆలస్యం చేయడం వల్ల ఇది మంచిది కాదు. అందుచేత దీని గురించి తప్పనిసరిగా ఆలోచించి సరైన నియంత్రణ విధానాలను రూపొందించుకుని ఈ విశ్వవిద్యాలయాల బిల్లును పాస్ చేయడం కోసం సహకరించాలని తమరిద్వారా గౌరవసభ్యులందరికీ మనవిచేస్తున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: అధ్యక్షా, ఈ ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును తీసుకువచ్చేటపుడు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు ఒక చర్చను జరిపారు. ఆ చర్చ సందర్భంగా అభిప్రాయ సేకరణల కోసం వెబ్‌సైట్‌లో కూడా పెట్టారు. ఆ వెబ్‌సైట్‌లో వచ్చిన అభిప్రాయాలు ఏమిటి? విశ్వవిద్యాలయాల సందర్శనలో మా ఫ్లోర్‌లీడర్ శ్రీ బాలసుబ్రహ్మణ్యం గారితో పాటు విశ్వవిద్యాలయాలపై ఆసక్తి ఉన్న వ్యక్తిని కాబట్టి పరిశోధన చేయాలని చెప్పి చేయలేని అసంతృప్తి జీవిని కాబట్టి నేను అనేక సందర్భాలలో విశ్వవిద్యాలయాలకు కూడా తిరిగాను. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉన్న పేరు మోసిన విశ్వవిద్యాలయాలైన ఆంధ్ర విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో 52 శాతం పోస్టులను దాదాపు ఆరేడు సంవత్సరాలుగా ఖాళీలుగా పెట్టి నేడు ఈ ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును తీసుకువస్తున్నారు. విద్యాశాఖ మంత్రిగారు మాకు చెప్పిన మాట ఏమిటంటే, విశ్వవిద్యాలయాలను పూర్తిగా బలోపేతం చేసి ఈ ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీచేసి యు.జి.సి. నిధులన్నింటినీ తీసుకువచ్చి, రీసెర్చి ప్రాజెక్టులను సెటిల్ చేసి ఆ తరువాత ఈ బిల్లు జోలికి పోతామని అన్నారు. కానీ, ఈ బిల్లు సభలో నేడు ప్రవేశపెడుతున్నారు. ఒకవేళ మేము అభ్యంతరం చెప్పినా ఇది నిలిచేది కాదు కానీ, విద్యతో వ్యాపారం చేసుకునే రకంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గానీ, మన భారతదేశంలో గానీ విద్యారంగం కొనసాగుతూ ఉంది.

మేము చదువుకునే రోజుల్లో ఇంటర్మీడియట్ విద్యలో ప్రాక్టికల్స్ అనేవి ఉండేవి. నేను అడుగుతున్నాను, ఇప్పుడున్న కార్పొరేట్ కళాశాలల్లో ప్రాక్టికల్స్ అంటే అర్థం తెలుసా? బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీలో ప్రాక్టికల్స్ అంటే అర్థం తెలుసా? కానీ, ప్రాక్టికల్స్‌లో 30 మార్కులకు 30 మార్కులు వచ్చి తీరుతాయి. "పరిశోధనలు విశ్వవిద్యాలయాల్లో నామమాత్రంగా జరుగుతున్నాయని" ఒక విశ్వవిద్యాలయాన్ని నడుపుతున్న పెద్దలు శ్రీ మూర్తి గారు ఇంతకుముందు చెప్పారు. ఏదో ద్రవిడియన్ యూనివర్సిటీలో వైస్‌ఛాన్సలర్లను ఆనాడు ఇచ్చిన మాదిరిగా, డ్రాఫ్ట్ కూడా తయారుచేయలేని వైస్‌ఛాన్సలర్లను ఇచ్చిన కారణంచేత ఆ విధంగా జరిగి ఉండవచ్చేమో కానీ ఈనాటికి కూడా ప్రతిష్ఠాత్మకమైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మరియు శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం లాంటి అనేక విశ్వవిద్యాలయాలకు అర్థరాత్రి వెళ్లినా సరే ప్రొఫెసర్లు రీసెర్చి చేయడాన్ని నేను ఫిజిక్స్ డిపార్టుమెంటులో చూశాను, కెమిస్ట్రీ డిపార్టుమెంటులో చూశాను, జువాలజీ డిపార్టుమెంటులో కూడా చూశాను, బయాలజీ డిపార్టుమెంటులో కూడా రకరకాల పరిశోధనలు చేస్తున్నారు. లైబ్రెరీలు 24 గంటలపాటు ఉండే విధంగా ఏర్పాటుచేసి, మంచి సదుపాయాలతో కూడిన రీడింగ్ రూములను కల్పించడం లాంటివి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు పూర్తిగా చేయకుండా గతంలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌లో ఏర్పడిన 40 శాతం వేకెన్సీలను అట్లానే కొనసాగించడం జరుగుతోంది. నేడు ఇంటర్ విద్యను అభ్యసించాలంటే కుటుంబాలను తాకట్టుపెట్టి 40 శాతం ఆస్తులను అమ్ముకుంటే తప్ప ఇంటర్ పాసవ్వని పరిస్థితి ఈ ఆంధ్రప్రదేశ్

రాష్ట్రంలో ఇంకా కొనసాగుతూ ఉంది. ఈనాటికి కూడా ఉన్నతవిద్య రేటు 6 శాతానికి చేరుకోలేని పరిస్థితిలో భారతదేశం ఉంది. మన రాజ్యాంగం ప్రకారం ఈ ప్రయివేటు విశ్వవిద్యాలయాలను పెట్టుకోకూడదనే హక్కు ఎవరికీ లేదు. ఈ ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును ఆంధ్రప్రదేశ్‌లో తీసుకురావలసిన సమయం మాత్రం ఇది కానేకాదు. ఈ బిల్లును తీసుకువచ్చి బలవంతంగా రుద్దితే బ్రహ్మాండంగా ఉండే 13 విశ్వవిద్యాలయాలను మనమంతట మనమే కాలరాసిన వాళ్లమవుతాము. జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం ఇచ్చారు. పెద్దలు ఇంతకుముందు చాలా విషయాలు చెప్పారు. వాటి జోలికి నేను పోదలచుకోలేదు.

అధ్యక్షా, రాయలసీమ విశ్వవిద్యాలయం గురించి ఒక ఉదాహరణ నేను చెబుతాను. 18 మంది సిబ్బందిని ఇస్తే అది ఒక విశ్వవిద్యాలయం అవుతుందా? అది డిగ్రీ కళాశాల కంటే హీనమవుతుంది. ఏ ప్రభుత్వమైనా, ఏ విద్యావిధానాలైనా కానివ్వండి, రాష్ట్ర విద్యావిధానం లేదా కేంద్ర విద్యావిధానం మొదలైనవన్నీ కూడా పూర్తిగా కూడా ప్రయివేటీకరణకు, ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు దారితీయడం, కార్పోరేట్ విద్య ఇప్పటికే కొనసాగుతోంది. అది 200 శాతం లాభసాటిగా జరుగుతూ ఉంది. "A Society not for profit" అని 1860వ సంవత్సరంలో వచ్చిన చట్టానికి మనం తూట్లు పొడిచాము. అదేవిధంగా, "not for profit" అనే ఒక ట్రస్ట్ 1882 వ సంవత్సరంలో వచ్చింది. దానికి కూడా తూట్లు పొడిచాము. యథేచ్ఛగా వ్యాపారం చేసుకుంటున్నాము. విశ్వవిద్యాలయంలో ఆ రోజుల్లో ఒక పరిశోధక విద్యార్థికి వచ్చే ఫెలోషిప్ మొత్తం ఒక టీచర్ జీతం కంటే ఎక్కువగా వచ్చేది. పరిశోధక విద్యార్థులకు రావలసిన ఫెలోషిప్‌లన్నింటినీ కూడా పూర్తిగా కట్ చేసేసి, ఈరోజు ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లులను తీసుకువస్తున్నారటే, భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన బిడ్డలు, రాయలసీమ లాంటి ప్రాంతంలో కరవుతో, ఆకలితో అలమటించే బిడ్డలు ఆ విశ్వవిద్యాలయాల్లోకి అడుగుపెట్టగలుగుతారా? వారు అడుగుపెట్టడానికి ఎటువంటి అవకాశముంటుందనేటటువంటి అంశాలు దీనిలో ఎక్కడా లేవు. పూర్తిస్థాయిలో ధనికుడు మాత్రమే ఉన్నతవిద్యను అందుకోగలుగుతాడు. నేడు ఈ విద్యా వ్యాపారం ఇంటర్మీడియట్ వరకూ కూడా యథేచ్ఛగా కొనసాగుతోంది. విశ్వవిద్యాలయాలు సైతం మేము సొంతం చేసుకుంటామని చెప్పి కార్పోరేట్ పరిధిలో అయితే 30 ఎకరాల స్థలాల కోసం, మండల పరిధిలో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో అయితే 40 ఎకరాల స్థలాల కోసం వచ్చిన బిల్లుగా ఉంటుంది తప్పితే మరొకటి ఉండదు.

ఈ పరిస్థితుల్లో ఇంత ప్రతిష్ఠాత్మకమైన బిల్లును ప్రవేశపెట్టే సమయంలో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు కూడా సభలో ఉన్నట్లయితే బాగుండేది. కానీ, వారు లేరు. ఈ విశ్వవిద్యాలయాల బిల్లును ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టవలసిన సమయం, తరుణం మాత్రం ఇది కానే కాదు. దయచేసి ఈ రాష్ట్రప్రభుత్వం ఈ ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును మన రాష్ట్రంలో విత్‌డ్రా చేసుకోవాలని, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకోవాలని, అనేక ప్రయివేటు విశ్వవిద్యాలయాలు నడుస్తోన్న తీరు, అనేక ఇంజనీరింగు కళాశాలలు నడుస్తోన్న తీరును చూస్తే, ఇంతకుముందు గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఉన్నతవిద్య కోసం ఎన్‌రోల్‌మెంట్ మన దేశంలో కేవలం 13 శాతం మాత్రమే అని చెప్పారు. ఆ 13 శాతం ఇంజనీరింగు గ్రాడ్యుయేట్లు కుడా ఒక్క ప్రభుత్వ సంస్థల్లో అధికమైన సంఖ్యలో ఉన్నారనేది మనం తెలుసుకోవాలి. అదేవిధంగా, సివిల్ సర్వీసుల్లో కూడా ఎవరైనా ఎంపిక అవుతున్నారంటే, ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వారు మాత్రమే ఎక్కువ స్థాయిలో ఎంపిక అవుతున్నారు. ఈ ప్రయివేటు విశ్వవిద్యాలయాల

బిల్లును మేము సంపూర్ణంగా వ్యతిరేకిస్తూ, ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని తమరిద్వారా నేను హృదయపూర్వకంగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

మ. 2.00

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఈ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకించే దశలో దానికి సూచనలు ఏం చేస్తాము? అయితే దీనివల్ల భవిష్యత్తులో వచ్చే పరిణామాల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి కన్విన్స్ చేయగలిగే ప్రయత్నం చేయడం తప్పితే ఇంకేమీ చేయలేము. ఒకప్పుడు మన రాష్ట్రంలోని విద్యార్థులు కర్నాటక రాష్ట్రానికి వెళ్ళి ఇంజనీరింగ్ విద్యనభ్యసించేవారు. ఆ తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 700 ఇంజనీరింగ్ కళాశాలలు తెరిచారు. వాటిని తెరిచి 20 సంవత్సరాలు గడిచిన తరువాత తయారైన ఇంజనీర్ల నైపుణ్యం, వారి ఉద్యోగ పరిస్థితి గురించి మేధావులు, పారిశ్రామికవేత్తలు అంచనా చేస్తే ఉద్యోగార్హత, నైపుణ్యం కలిగినవారు 15 నుంచి 20శాతం మాత్రమే ఉన్నారు. మిగతా 80శాతంమంది ఇంజనీర్ల స్థాయి ఇంటర్మీడియట్ విద్యనభ్యసించిన స్థాయిగానే ఉంటోంది. అయితే మన పిల్లలందర్నీ బాగా చదివించి విశ్వవిద్యాలయాలకు పంపించాలనేది మంచి విషయమే అయినా, ఆ విశ్వవిద్యాలయాల నుంచి పి.జిలు చేశాక రీసెర్చ్ స్కాలర్స్, పరిశోధకులుగా చేయాలనుకున్నవారికి అవసరమైన నాణ్యతా ప్రమాణాలను పెంచాల్సిన అవసరముంది. అలా పెంచాలంటే విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ నియంత్రణలో సరిగా పెట్టుకోకుండా వీటిని ప్రైవేటీకరణ చేయడంవల్ల ఈ వ్యవస్థ మొత్తానికే భ్రష్టుపట్టిపోతుంది. దానివల్ల దేశం భ్రష్టుపట్టిపోతుంది. తరువాత సరిచేసుకునే అవకాశముండదు. దానికి మించిన విద్యావవస్థ ఆ పైన ఏమీ లేదు కాబట్టి మార్గనిర్దేశకము, పరిశోధన చేయాల్సిన అత్యున్నత విద్యను ప్రైవేటైజ్ చేయడంవల్ల అది కూడా మన ఇంజనీరింగ్ కళాశాలలమాదిరిగా తయారైపోతే, సమాజానికి జరిగే నష్టం irreparable, irrevocable. ఇకపోతే, సామాజికమైన అంశానికి వస్తే ప్రైవేటు విశ్వవిద్యాలయానికి మనం రిజర్వేషన్ పెట్టలేము. అలా పెట్టే అవకాశమూ లేదు. ఒకవేళ పెట్టినా అది కోర్టులో నిలబడదు. నిలబడినా అమలుచేయరు. అమలుచేయనందుకు వారిని మీరేమీ ప్రాసిక్యూషన్ చేయలేరు.

అంబేద్కర్‌గారి గురించి సభలో రెండు రోజులపాటు చర్చించాము. సామాజిక వెనుకబాటుతనం గురించి ఆయన చేసిన కృషికిగాను ఆయనకు నివాళులర్పించాము. ఇక ఆ మాటలు మన చెవుల్లోంచి పక్కకు జారకముందే ఉన్నత విద్యలో అంబేద్కర్‌గారిని పక్కకు పెట్టేశాము. ఎట్లా ఇది? ఈ కాంట్రడిక్షన్ ఏమిటి? ఈ పరస్పర విరుద్ధమైనటువంటి ఆచరణ ఏమిటి? ఎస్.సి, ఎస్.టి, బి.సి మైనారిటీలు, ఫార్వర్డ్ కమ్యూనిటీస్‌లో డబ్బులేనివారు ఈ ప్రైవేటు విశ్వవిద్యాలయాలవైపు చూడడానికే అవకాశం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రోజుకు 20 రూపాయలకంటే కూడా తక్కువ ఖర్చు పెట్టగలిగినవాళ్ళు 77 శాతమున్నారు. అంటే ఈ 77 శాతంమందికి ఆ విశ్వవిద్యాలయాలవైపు చూడడానికి కూడా అవకాశం కనిపించడంలేదు. అంటే మిగిలిన 23శాతం ప్రజానీకానికి సంబంధించి డబ్బు కలిగిన మధ్య తరగతివాళ్ళు, ధనవంతులు మాత్రమే ఎన్ని లక్షల ఫీజునైనా భరించి చేరుతారు. మీరు సామాజికమైన కోణాన్ని, ఆర్థికపరమైన అంశాలను దృష్టిలోపెట్టుకోకుండా సమాజంలో అంతరాలు మరింతగా పెంచే మార్గంలో ఈ ప్రైవేటు విశ్వవిద్యాలయాల బిల్లులను తీసుకురావడంలో ప్రభుత్వ ఉద్దేశమేంటి? ప్రభుత్వంలో భేదాలుండవచ్చు. మంత్రులందరూ మాకంటే బ్రహ్మాండమైన విజ్ఞానం, సామాజిక సంబంధాలు, అవగాహన ఉన్నటువంటి వాళ్ళు. దీని వెనుక ఉన్న సామాజిక, ఆర్థిక అంశాలలోకి పోకుండా మనల్ని

ఎవరు నడుపుతున్నారు? What is that force behind us that enabling us to get this sort of privatisation in the higher education. ఉన్నత విద్యా ప్రమాణాలను ప్రైవేటీకరించాల్సిన అగత్యం ప్రభుత్వానికేముంది? ఏ అదృశ్య శక్తులు మన విద్యను కబళించడానికి ప్రభుత్వంచేత ఈ బిల్లును ప్రవేశపెడ్తున్నాయనే విషయం గురించి ఆలోచించాల్సిన అవసరముంది. Ease of doing business, ఫారిన్ డైరెక్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్‌కు వెళ్ళడంవల్ల, విద్య, వైద్యంలాంటివి కూడా ప్రభుత్వ నియంత్రణలో నుంచి, ప్రభుత్వ అజమాయిషీలో నుంచి ప్రైవేటువాళ్ళకి ఓపెన్ చేయడం మంచిదికాదు.

ఇక్కడ ఒక విషయాన్ని నేను చెప్పదలచుకున్నాను. కుక్కని చంపాలంటే తెలివైనవాడు ముందుగా అది పిచ్చికుక్కండీ, అవతలివీధిలో ఇద్దర్ని కరిచింది, ఒకరు ఆసుపత్రిలో ఉన్నారు, ఇకరు ఇవ్వాలో రేపో పోయేట్లున్నారని ఒక కథ సృష్టిస్తారు. ఇది విన్నవాడికి అది పిచ్చికుక్క, మంచికుక్క అనేదేమీ తెలియదు. అతను కూడా కర్రతీసుకుని దానిని చంపడానికి వెంటబడతాడు. దానిని చంపడంలో వీడు ఒక అర్జునుడు మాదిరిగానో, ఇంకేదో మాదిరిగానో ఫీలైపోతాడు. ఆ పరిస్థితి మన ప్రభుత్వ ఆసుపత్రులకు, డిగ్రీ, జూనియర్ కళాశాలలకు, ప్రాథమిక పాఠశాలలకు వచ్చింది. అవి పనికిమాలినవని, సరిగా చదువు చెప్పరని, అక్కడ నాణ్యతా ప్రమాణాలు లేవని చెప్పి వ్యాపారానికి సంబంధించిన సూత్రాలతో, విద్యమీద, సమాజంమీద ఏమాత్రం అవగాహన లేని అన్‌స్క్రూప్‌లెస్ ఎలిమెంట్స్ అన్నీ కూడా విద్యా, వైద్య రంగాలలోకి ప్రవేశించడంవల్ల ఇవి దళితులు, గిరిజనులు, మైనారిటీస్, బీదవాళ్ళకు అందడంలేదు. అయితే ఆ సెక్షన్స్‌కు రిజర్వేషన్స్ ఇచ్చి తీరవలసిందేనని రాజ్యాంగం హక్కు కల్పించింది. అలా ఇవ్వకపోతే అది రాజ్యాంగ విరుద్ధమవడమేగాక, రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని పక్కకు నెట్టినట్లవుతుంది. మిగిలిన సామాజిక వర్గంలో ఉన్న బీదవాళ్ళకి, ఎస్.సిలు, ఎస్.టిలు, బి.సిలకు అందుబాటులో లేకుండా విద్యా, వైద్య రంగాలు ప్రైవేటు సెక్టార్లకు తరలిపోతున్న క్రమంలో, సామాజిక అంతరాలు పెంచుతున్న ఆర్థిక, సామాజిక విధానాలను ఈ ప్రభుత్వానికి ఎవరు డిక్టేట్ చేస్తున్నారు?

మిస్టర్ ఛైర్మన్: చంద్రశేఖరరావుగారూ, నేను సూచనలు చేయమంటే మీరు బిల్లును వ్యతిరేకిస్తున్నానన్నారు. వ్యతిరేకించేటప్పుడు ఇంతగా మాట్లాడరు. బిల్లుపైన క్లాజ్ టు క్లాజ్ మాట్లాడితే ఒప్పుకోవచ్చు. అందుకే సూచనలు చేయమన్నాను. మీరు వ్యతిరేకిస్తున్నారంటే ఎక్కువ మాట్లాడరేమోనని అనుకున్నాను. ఫిలాసఫీ కన్నా క్లాజువైజుగా మాట్లాడితే ఉపయోగముంటుంది.

మ.2.10

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : మీ యొక్క ఆదేశాలను వ్యతిరేకించడం కాని, లేదంటే ఆమోదించకపోవడం గాని జరిగే సమస్యే లేదు అధ్యక్ష. నేను మనవి చేయదలచుకున్నది ఏమంటే ఈ ప్రైవేటు యూనివర్శిటీల యొక్క బిల్లు తీసుకురావడం వల్ల సామాజికంగా, ఆర్థికంగా తీవ్రమైన విపరీత పరిణామాలు మన సమాజంలోకి వచ్చేదానికి సింహద్వారం తెరిచినట్లవుతుంది కాబట్టి ప్రభుత్వం దయచేసి ఈ బిల్లుని ఉపసంహరించుకుని ఉన్న ప్రభుత్వ యూనివర్శిటీలను బలోపేతం చేసి మిగతా ప్రైవేటు యూనివర్శిటీలతో ఛాలెంజ్ చేయగలిగిన స్థితికి వచ్చినప్పుడు, మనకు ఇంకా ఇతర యూనివర్శిటీలు కావాలని అభిప్రాయపడినప్పుడు ఆ బిల్లుని తీసుకువచ్చేందుకు అవకాశం ఉంది. కానీ ప్రభుత్వ యూనివర్శిటీలను పట్టించుకోకుండా, ఫ్యాకల్టీ ఇతర సౌకర్యాలు లేకుండా

ప్రభుత్వ యూనివర్శిటీలు పనికిరావనే ముద్ర వేసి ఆ స్థానంలో ప్రైవేటు యూనివర్శిటీలను తీసుకుని వచ్చి పెట్టి ప్రైవేటు యూనివర్శిటీల సహకారం అనేది అది పేదవారికి వ్యతిరేకమైనది కాబట్టి దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ కలిదిండి రవికిరణ్ వర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, తూర్పు, పశ్చిమగోదావరి): అధ్యక్షా, చాలామంది సభ్యులు సలహాలు ఇచ్చారు. ఈ బిల్లుని చాలా క్లియర్‌గా చదవడం జరిగింది. చాలాచోట్ల డొమైన్ స్పెసిఫిక్ యూనివర్శిటీలు పెట్టాలని ప్రభుత్వం భావించింది. చాలా మంచి నిర్ణయం. ఇప్పుడు ఉన్న తరుణంలో మన రాష్ట్రం డివైడ్ అయిన తరువాత మన రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా క్రియేట్ చేయాలని ముఖ్యమంత్రిగారు భావించారు. ఈ డొమైన్ స్పెసిఫిక్ యూనివర్శిటీలు పెట్టడం వలన ఇప్పటికే ఉన్న ప్రభుత్వ యూనివర్శిటీలకు ఎక్కడా ఇబ్బంది ఉండదు. ఎందుకుంటే ఉదాహరణకు తూర్పుగోదావరిలో పెట్రోలియం, సహజ వాయువులు బాగా explore అవుతూ ఉంటాయి. దానికి సంబంధించిన కోర్సులు పెట్టడం, లేదంటే ఎక్కువమంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. దానికి సంబంధించిన సోషల్ ఆబ్లిగేషన్ మీద కోర్సులు అంటే ఏదైతే సమాజానికి కావాలో దానికి సంబంధించిన కోర్సులు కనుక ఈ డొమైన్ స్పెసిఫిక్ యూనివర్శిటీలాగ పెడితే కచ్చితంగా మనకు వచ్చే తరువాత తరాలకు ఈ యూనివర్శిటీలు బాగా ఉపయోగపడతాయి. అంతేకాకుండా ఇప్పుడు ఉన్న యూనివర్శిటీలలో ఈ affiliated colleges ఏదైతే ఉన్నాయో ఆ కాలేజీల కరిక్యులమ్ మారిపోవడం అంటే ఇండస్ట్రీ రిక్వైర్‌మెంట్‌కు తగినట్లు సిలబస్ లేకపోవడం వల్ల కూడా నిరుద్యోగ సమస్య ఎక్కువైపోతోంది. దానికి ఈ ప్రైవేటు యూనివర్శిటీలలో కచ్చితంగా ఎవరైతే కొత్త యూనివర్శిటీలు పెడుతున్నారో టెక్నాలజీ incubation centers మొదటిరోజు నుండే మొదలు పెట్టాలి. అదేవిధంగా రీసెర్చ్ యాక్టివిటీస్ తప్పనిసరిగా ఉండాలి. ఇవన్నీ ఉంటే మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందజేయవచ్చు. అదేవిధంగా ఫ్యాకల్టీకి పబ్లికేషన్స్ ఉండాలి అంటే teacher is always a student. కాబట్టి కచ్చితంగా ఒకసారి అపాయింట్‌మెంట్ అయిపోయిన తరువాత ఆ ఫ్యాకల్టీ తేలికగా ప్రొఫెసర్ లెవల్‌కు ప్రమోట్ అవ్వకుండా వారికి గ్రేడింగ్ సిస్టమ్ పెట్టి క్రెడిట్ పాయింట్స్ పెట్టి మినిమం జనరల్ పబ్లికేషన్స్‌లో వాళ్లు పబ్లిసైజ్ అయ్యే విధంగా ఉండాలి. ఏదో లోకల్ పబ్లికేషన్స్ కాకుండా మినిమం ఇంపాక్ట్ లేకపోతే రెన్యువల్ లేకుండా అంటే రిఫామ్స్ డెవలప్ చేయడానికి ఇప్పుడు ఉన్న ప్రైవేటు యూనివర్శిటీలు ఇవన్నీ స్టార్ట్ చేయాలని పెడితే కచ్చితంగా సభ్యులు భావిస్తున్నవి జరుగవు. మనకు నిరుద్యోగం ఎక్కువగా ఉంది అంటే దానికి కారణం ఫ్యాక్టరీలకు సంబంధించిన సమాచారం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇండస్ట్రీల గురించి తెలుసుకునే విధంగా మొదటిరోజు నుండి ఉండాలి. అంతేకాకుండా యూరోపియన్ దేశాలలో స్టూడెంట్స్‌కు ఇన్‌టెర్న్‌షిప్ జరుగుతుంది. అది మనదగ్గర కేవలం మెడికల్‌లో ఉంది తప్ప, ఇంజనీరింగ్ వైపు లేదు. తప్పనిసరిగా ప్రాజెక్టు వర్కులు కాకుండా ఇంజనీరింగు మూడవ సంవత్సరం నుండి ఇన్‌టర్న్‌షిప్ ప్రోగ్రాంలు జరగాలి. అప్పుడు కచ్చితంగా మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ లభిస్తుంది. ఇప్పుడు ఉన్న ప్రభుత్వ యూనివర్శిటీలను బలోపేతం చేసుకుంటూనే, డొమైన్ స్పెసిఫిక్ యూనివర్శిటీలలో సంబంధిత జిల్లాలకు చెందిన కోర్సులను పెట్టుకుంటే చదువు పూర్తిచేసుకుని బయటకు వచ్చే విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. నాకు అవకాశాలు కల్పించినందుకు ధన్యవాదాలు.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు : అధ్యక్షా, ఈ ప్రైవేటు యూనివర్శిటీల బిల్లుకు సంబంధించి మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. రెండవది రాష్ట్రంలో 18ప్రభుత్వ యూనివర్శిటీలు ఉన్నాయి,

దానితోపాటు 11 జాతీయ విద్యాసంస్థలు కూడా రాబోతున్నాయి. ఇప్పుడే మంత్రిగారు విద్యామంత్రిగారి తరఫున ఒక ప్రకటన చేశారు. మమ్మల్ని ప్రైవేటు యూనివర్శిటీల బిల్లుమీద చర్చించడానికి వచ్చినప్పుడు already ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, సూచనలు చేయండి అని అన్నారు. అసలు ఈ బిల్లు పెట్టాలా అవసరం లేదా అని మమ్మల్ని అడగలేదు. దీనిలో మేము చెప్పిన అంశాలు ఏమిటంటే ఈ ప్రైవేటు యూనివర్శిటీలకు సంబంధించి 2002వ సంవత్సరంలో ఛత్తీస్‌ఘడ్‌లో ఒక చట్టం తీసుకువచ్చారు. ఆ చట్టం ప్రకారం మూడేళ్లలో 112 విశ్వవిద్యాలయాలు అక్కడ వచ్చాయి. అవి వచ్చిన తరువాత అక్కడ విద్యాప్రమాణాలు లోపించిన కారణంగా సక్రమంగా పని చేయలేదు. ప్రొఫెసర్ ఇక్బాల్ గారు సుప్రీంకోర్టులో పిల్ కూడా వేశారు. వేస్తే ఆ చట్టాన్ని రద్దు చేసే పరిస్థితి వచ్చింది. అలాగే మన మానవ వనరుల శాఖా మంత్రిగారు ఒక కమిటీని వేసి రాష్ట్రం అంతా పంపించారు. ముఖ్యంగా ఢిల్లీలో 3 ప్రైవేటు యూనివర్శిటీలను Lovely professional university, Amity university, Sivanadar university. ఈ మూడు యూనివర్శిటీలకు కూడా మన కమిటీ బృందంవెళ్లి అధ్యయనం చేసి వచ్చింది. ఈ మూడు యూనివర్శిటీలలో under graduate కోర్సులు తప్ప సమగ్రమైన నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్య అక్కడ జరపడం లేదు. అక్కడ కూడా అనేక మైన అభ్యంతరాలు ఆల్‌రెడీ సెంట్రల్ గవర్నమెంట్ పంపిన సంస్థద్వారా వచ్చాయి.

మ. 2.20

అధ్యక్షా, ఈ విశ్వవిద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా ఉండాలంటే, వాటిల్లో ఏ ఏ కోర్సులు ఉండాలనేది కూడా మనం ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. గతంలో ఈ విశ్వవిద్యాలయాలన్నీ కూడా ఇటువంటి కోర్సులతో నడిచాయి. అందులో సామాజిక శాస్త్రం, ప్రకృతి శాస్త్రం, మానవీయ శాస్త్రాలు, సాంకేతిక విద్య ఈ నాలుగు అంశాలు కూడా ఇప్పుడున్న విశ్వవిద్యాలయాలలో ఉన్నాయి. వాటిని అభివృద్ధిలోకి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. అవి కాకుండా, ఇప్పుడున్న ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో ఈ లక్షణాలు ఎక్కడా ఉండడం లేదు. పైవన్నీ ఉండేలా ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతులు ఇస్తారా అనేది కూడా ఈ బిల్లులో చెప్పలేదు.

అంతేగాకుండా, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే డీమ్డ్ యూనివర్శిటీలు ఉన్నాయి. ఈ విశ్వవిద్యాలయాలు ఎక్కువగా కుటుంబ విశ్వవిద్యాలయాలుగానే నడుస్తున్నాయి.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి (మైకు లేదు) : ఇది కరెక్టు కాదు సార్.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు: నా మాటలు కరెక్టు కాకపోతే, నేను ఆ పదాలను విత్‌డ్రా చేసుకుంటాను.

DR. M.V.V.S. MURTHY: Kindly sir, కావాలంటే, మీరు ఎంక్వైరీ చేసుకోండి. You withdraw that word.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు : ఓ.కె. రైట్ సార్. అలాగే, ఇక్కడ రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయా? లేదా అనేది కూడా పరిశీలించాలి.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి : జరుగుతున్నాయి సార్.

SRI BODDU NAGESWARA RAO: Sir, please don't interfere. Fee structure ఎక్కువగా ఉందనేది వాస్తవం కాదా? సంవత్సరానికి రెండు సెమిస్టర్లు అంటే, సుమారు రూ.1,60,000 వరకు అక్కడ ఉండే బిడ్డల మీద భారమై, ఖర్చు అయ్యే పరిస్థితి ఉన్నది. అలాగే, అక్కడ విద్యార్థుల ప్రవేశాలు ఏ విధంగా జరుగుతున్నాయి. ఆ సంస్థల ప్రకారం జరుగుతున్నాయా, ప్రభుత్వం ఏవైనా నియమాలను పెట్టిందా? కావున ఇందులో ప్రధానంగా సామాజిక అంశాలు, ఆర్థిక అంశాలను కూడా దృష్టిలో పెట్టుకుని ఈ బిల్లు వస్తుందా, లేదా అనేది మా అనుమానం. అందుకనే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ డీమ్డ్ యూనివర్శిటీలను బలోపేతం చేయాలని కోరుకుంటున్నాం. అదేవిధంగా, నాణ్యతా, ప్రమాణాలతో కూడిన విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తే, ఆ తరువాత ప్రైవేటు విశ్వవిద్యాలయాలు తెచ్చుకోవచ్చు అనేది మా అభిప్రాయం. అందువలన ఈ బిల్లును ఉపసంహరించాలని తమ ద్వారా కోరుతున్నాము.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఫీజు రూ.1,60,000 అన్నారు. ప్రస్తుతం ఐఐటిలో ఫీజు ఎంతో వారికి తెలిసి ఉండాలి. రాబోయే సంవత్సరం నుంచి ఐఐటిలో ఫీజును సుమారు రూ.2,50,000 వరకూ పెంచుతున్నారు. ఇది గౌరవ సభ్యులకు తెలిసి ఉంటుందని అనుకుంటున్నాను. This is for the kind information of the House.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇన్ని అనుమానాలు వ్యక్తం చేసిన తరువాత ఈ బిల్లుకు సంబంధించి రెండు నిముషములైనా మాట్లాడతాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, భోజన విరామ సమయాన్ని ప్రకటించండి. భోజనానంతరం మంత్రిగారిని చెప్పమనండి. ఇప్పటికే చాలా సమయం అయింది. మరింత సమయం అయితే, కళ్ళు తిరిగి పడిపోతాము.

MR. CHAIRMAN: Now, lunch break for half an hour.

(Then the House was adjourned at 2.22 pm)

మ. 3.00

(After lunch break, the House is re-assembled at 3.02 pm)

MR.CHAIRMAN: Now, reply on the debate by the Hon'ble Minister Dr. Palle Raghunatha Reddy.

డా.పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, ప్రైవేటు యూనివర్సిటీల బిల్లు మీద పది మంది సభ్యులు మాట్లాడారు. మేడమ్ శ్రీమతి కావలి ప్రతిభాభారతి గారు, శ్రీ రాము సూర్యారావు గారు, శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు గారు, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు, డా.ఏ.ఎస్.రామకృష్ణ.గారు, డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి గారు, శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి గారు, శ్రీ పి.జె.చంద్రశేఖరరావు గారు, శ్రీ కలిదిండి రవికిరణ్ వర్మ గారు, చివరిగా సభ్యులు శ్రీ బొడ్డు నాగేశ్వరరావు గారు మాట్లాడారు. అధ్యక్షా, నేను వీళ్లందర్నీ అభినందించాలి. ఇక్కడ మాట్లాడిన ప్రతి ఒక్కరూ చాలా బాగా ఆలోచించి

ఏవిధంగా చేస్తే ఈ ఆంధ్రప్రదేశ్‌లో విద్యను అభివృద్ధి చేయొచ్చో చాలా అర్థవంతంగా, సమంజసంగా చెప్పారు. చాలా విలువైన సూచనలు, సలహాలు ఇచ్చినందుకు సభ్యులందర్నీ సంపూర్తిగా ప్రభుత్వం తరఫున అభినందిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: అందుకనే లంచ్ తరువాత మిమ్మల్ని రిప్లై ఇవ్వమన్నారు. లంచ్ తరువాతైతే ప్రశాంతంగా జవాబు చెబుతారని.

డా.పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, కౌన్సిల్లో అర్థవంతమైన చర్చలు జరుగుతాయి అనేందుకు ఇది నిలువెత్తు నిదర్శనం. చాలా అద్భుతంగా మాట్లాడారు. దాంట్లో కొన్ని ప్రశ్నలకు నేను సమాధానం ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తాను. ఎవ్వరూ మధ్యలో ఇంటర్‌ఫియర్ కాకుండా లాస్ట్‌లో అడగండి. ఎందుకంటే, బేసికల్‌గా నేను టీచర్‌ని. లాస్ట్‌లో సలహాలుంటే చెప్పొచ్చు. మధ్యమధ్యలో ఇంటర్‌ఫియర్ కావద్దని కోరుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: రఘునాథరెడ్డి గారు లెక్చరర్. టీచింగ్ ప్రొఫెషన్ నుండి వచ్చారు.

శ్రీ జి.తిప్పేస్వామి: అధ్యక్షా, వారు నాకు గురువు.

డా.పల్లె రఘునాథరెడ్డి: అవును సార్. తిప్పేస్వామి గారు నా దగ్గర చదువుకున్నారు.

MR.CHAIRMAN: Once a teacher is always a teacher.

డా.పల్లె రఘునాథరెడ్డి: ఇట్లాంటి శిష్యుడు ఉన్నందుకు నేను కూడా గర్వపడుతున్నాను సార్.

శ్రీ జి.తిప్పేస్వామి: వారు చాలా మంచిగా బోధిస్తారు. సిన్సియర్, డిసిప్లిన్డ్, ఆనెస్ట్, హార్డ్‌వర్కర్.

మిస్టర్ ఛైర్మన్: కానీ, మీరు సప్లిమెంటరీలు వేస్తూనే ఉంటారు.

డా.పల్లె రఘునాథరెడ్డి: ఓకె సార్. థాంక్యూ. మేడమ్ శ్రీమతి ప్రతిభా భారతి గారు మాట్లాడుతూ చాలా అద్భుతమైన క్వశ్చన్ అడిగారు. ఈ ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ యూనివర్సిటీల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్లు అమలుపరుస్తున్నారా, లేదా? అని అడిగారు. దానికి సమాధానమేమంటే – మన దేశంలోని 22 రాష్ట్రాల్లో 220 ప్రైవేటు యూనివర్సిటీలు ఉన్నాయి. వీటిల్లో ఏ యూనివర్సిటీలోనూ రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించడం లేదు. ఒక్క సిక్కింలో 20 శాతం, కర్నాటకలో 40 శాతం రిజర్వేషన్లు పెట్టాలని ఆలోచన చేశారు. కానీ, దానిపైన కోర్టుకు పోవడం వల్ల రిజర్వేషన్లు అమలు కాలేదు. అంతేగాకుండా, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వరల్డ్ ఫేమస్ రెప్యుటెడ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇండియాలో కూడా ఉన్నాయి. మణిపాల్ యూనివర్సిటీ, ఐఎస్‌బి, నిట్–రాజస్థాన్, ఎక్స్.ఎల్.ఆర్.ఐ, జంషెడ్‌పూర్ వంటి ప్రతిష్టాత్మక యూనివర్సిటీల్లో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదు. వాస్తవానికి ప్రభుత్వానికి ఆ యూనివర్సిటీలతో సంబంధం ఉండదు. ఒక్కపైసా కూడా వాళ్లకి మనం ఇవ్వడం లేదు. వాళ్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుకోవాలి, వాళ్లే స్టాండర్డ్స్

మెయింటెయిన్ చేయాలి. మనం ఏం చెబితే ఆ రకంగా ఈ ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుకూలంగా పనిచేయాల్సిందే తప్ప, ఫైనాన్షియల్ ఎయిడ్ ఇవ్వడం లేదు కాబట్టి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించే అవకాశం లేదు. చట్టంలో కూడా నిష్కర్షగా, నిష్పక్షపాతంగా నిజం చెప్పాలి కాబట్టి రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించేందుకు వీలు లేదు. మేడమ్ గారు బ్యాక్‌వర్డ్ క్లాసులకు కూడా వర్తిస్తాయా అని అంటే పరిశీలిస్తాము, ఆలోచిస్తామని చెబుతున్నాను.

తదుపరి ప్రశ్న సభ్యులు శ్రీ రాము సూర్యారావు గారు అడిగింది. ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ ఏమన్నా ఉంటుందా అని అడిగారు. తప్పకుండా చట్టంలోనే దాన్ని పొందుపరిచాము. వీటిల్లో కూడా ఎస్సీ,ఎస్టీ, బీసీలకు మరియు ఎకనామికల్లీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ గానీ, ఫీజు అసిస్టెన్స్ గానీ, స్కాలర్‌షిప్స్ గానీ, అవార్డ్స్ గానీ, ఫెలోషిప్స్ గానీ వరల్డ్ ఫేమస్ యూనివర్సిటీల్లో ఏమేమి సౌలభ్యాలు ఉంటాయో అవన్నీ వీటిల్లో కూడా ఉంటాయి.

అంతేగాకుండా, ప్రైవేటు రంగంలో జూనియర్ కాలేజీలు పెట్టడం వల్ల గవర్నమెంట్ జూనియర్ కాలేజీలు దెబ్బతిన్నాయి, ప్రైవేటు డిగ్రీ కాలేజీలు పెడితే గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలు దెబ్బతిన్నాయి, ప్రైవేటు యూనివర్సిటీలు పెడితే గవర్నమెంట్ యూనివర్సిటీలు దెబ్బతింటాయని మాట్లాడటం జరిగింది. ఒకటేమంటే, గతంలో ప్రైవేటు జూనియర్ కళాశాలలు గానీ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు గానీ ఇష్టానుసారం ఎట్లాపడితే అట్లా ఇవ్వడం జరిగింది. కానీ, ఇప్పుడు పెట్టబోయే ప్రైవేటు యూనివర్సిటీలు మాత్రం ప్రపంచంలో ఉండే టాప్ 20 యూనివర్సిటీలు, ఇండియాలో ఉండే  టాప్ 20 యూనివర్సిటీలను మాత్రమే మనం పిలుస్తున్నాము. ఇవన్నీ గ్రీన్‌ఫీల్డ్ యూనివర్సిటీలు. అంటే ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఉండే మాకు గానీ, సభ్యులు డా.ఎం.వి.వి.ఎస్.మూర్తి గారికి గానీ, శ్రీ కలిదిండి రవికిరణ్ వర్మ వంటి వారికి గానీ ఎలిజిబిలిటీ లేదు. మా సంస్థలు గానీ, మా స్థలాలు గానీ దీనికి ఉపయోగించము. అన్ని కొత్త స్థలాలు కావాల్సిందే, కొత్త సొసైటీలు ఫార్మ్ కావాల్సిందే. విశాలమైన మైదానాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ వీటిల్లో ఉండాలి. అవన్నీ స్క్రీనింగ్ కమిటీ చూస్తుంది. ఏ కొన్నింటికో అనుమతి ఇస్తారు తప్ప, ఎట్లాపడితే అట్లా అన్నింటికీ అనుమతులు ఇవ్వరు. కాబట్టి, ఇప్పటికే ఉన్న యూనివర్సిటీలకు ఇవి ఏమాత్రం పోటీ కాదు. ఎందుకంటే, ఇక్కడున్నటువంటి విద్యార్థులు మళ్లా అమెరికా పోయి చదువుకోవడం, వేరే పక్కన చదువుకోకుండా ఇక్కడే చదువుకునే సౌలభ్యం కల్పించవచ్చుననే మంచి సంకల్పంతో, మంచి ఉద్దేశంతో ఈ ప్రైవేటు యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నాము. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, హార్వర్డ్ యూనివర్సిటీ, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ వంటి చోట్లకు మన పిల్లలు వెళ్లి చదువుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి స్థాయిలో ఉండే కొన్ని యూనివర్సిటీలకే స్క్రీనింగ్ కమిటీ అనుమతివ్వాలి.  అందువల్ల చాలా నియమ నిబంధనలు పెట్టాము. ఇవన్నీ బైపాస్ చేయాలంటే చాలా కష్టమైన పని, సాధారణమైన పని కూడా కాదు. అటువంటి యూనివర్సిటీల వాళ్లని రాష్ట్రానికి రావాలని కోరుకుంటున్నాము. ఎంతమంది ముందుకు వస్తారనేది కూడా మనకు అంత నమ్మకమైన విషయం కూడా కాదు. ఈ విశ్వవిద్యాలయాల్లో మన రాష్ట్ర విద్యార్థులుంటారు, దేశ విదేశాలకు చెందిన ప్రపంచంలోని 126 దేశాలకు చెందిన విద్యార్థులుంటారు. కాబట్టి, ఆ యూనివర్సిటీలు మనకు పోటీ కాదు. కాబట్టి, ప్రభుత్వ యూనివర్సిటీలు నాశనమయ్యే ప్రశ్నే లేదు. గౌరవ సభ్యులు గానీ, మరీ ముఖ్యంగా సూర్యారావు గారు ఆందోళన పడవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

తరువాత, మన యూనివర్సిటీల గురించి ఇంతకుముందే చెప్పడం జరిగింది. అంటే మన యూనివర్సిటీలు బాగుండాలంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగుండాలి. అదేవిధంగా అకడమిక్ స్టాఫ్ బాగుండాలి, అడ్మినిస్ట్రేషన్ బాగుండాలి, కెపాసిటీ బిల్డింగ్ బాగుండాలి. దురదృష్టవశాత్తూ గతంలో యూనివర్సిటీలు చాలా విపరీతంగా ఇచ్చారు. అట్లాఇట్లా ఇవ్వలేదు. ఊరూరికీ యూనివర్సిటీలు ఇచ్చారు. ఒక క్లబ్ తీసుకుని యూనివర్సిటీ అన్నారు. ఒక చిన్న జూనియర్ కాలేజీ కావాలన్నా 8000 ఎస్ఎఫ్‌టి బిల్డింగ్ కావాలి, 2 ఎకరాల స్థలం కావాలి, దాదాపు 3 లక్షల రూపాయల కార్పస్ ఫండ్ కట్టాలి. అట్లాకాకుండా ఒక రూముని తీసుకుని యూనివర్సిటీగా డిక్లేర్ చేసి, యూనివర్సిటీలకు కావాల్సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని గత ప్రభుత్వాలు కూడా ఇవ్వని మాట వాస్తవమే. అది పక్కన పెట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టాఫ్ ఇవ్వాలని ఆ రోజున చెప్పాము.

మ.3.10

ఇంతకు ముందు చెప్పినట్లుగా.. యూనివర్సిటీలలో 1707 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో మొదటి దశలో 1091 పోస్టులను ఎంత డబ్బు ఖర్చయినా వెంటనే భర్తీ చేస్తాం. రెండవ దశలో 616 పోస్టులు భర్తీ చేస్తాం. అంటే.. మనకున్న యూనివర్శిటీలలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని సాధ్యమైనంత వరకు భర్తీ చేస్తాము. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ.. కొంతమంది పార్ట్‌టైమ్‌లో, కొంతమంది కాంట్రాక్ట్ పద్ధతిలో, అవుట్‌సోర్సింగ్‌లో చేస్తున్న వారున్నారని చెప్పారు. తప్పకుండా వాళ్లను ఏ విధంగా ఈ ఖాళీలలో తీసుకోవచ్చనేది కమిటీ పరిశీలించి నిర్ణయిస్తుంది. ఆ కమిటీలో నేను కూడా సభ్యుడిని కాబట్టి చర్చించి తగు నిర్ణయం తీసుకుంటాము. ఎందుకంటే.. ఆల్‌రెడీ పది సంవత్సరాలు, 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న వారు, అర్హత కలిగిన వారు, బాగా పని చేస్తున్న వారు కాబట్టి వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలనే విషయాన్ని తప్పకుండా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది. అదేవిధంగా, మౌలిక సదుపాయాల కోసం ఇన్నోవేటివ్‌గా ఉండడానికి మొదటి దశలోనే రూ.383.3 కోట్లు కేటాయించడం జరిగింది.

అన్నింటికంటే ముఖ్యంగా రవివర్మ గారు చెప్పినట్లు.. ఇంజనీరింగ్‌లో విద్యార్థులకు 90 శాతం, 99 శాతం మార్కులు వచ్చినా ఉద్యోగాల కోసం కంపెనీలకు వెళ్లినప్పుడు they are not getting jobs. ఎందుకంటే.. కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడం, స్కిల్ డెవలప్‌మెంట్ లేకపోవడం, సాఫ్ట్ స్కిల్స్ లేకపోవడం, బాడీ లాంగ్వేజ్ లేకపోవడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే రాష్ట్రంలో విద్యా విధానంలో సమగ్రమైన, సమూలమైన మార్పులు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. అందుకే ప్రొఫెషనల్ కాలేజీలలో ఎం.సి.ఏ., ఎం.బి.ఏ., పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజీలలో స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్స్‌ను ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి వచ్చిన ఆలోచనకు అనుగుణంగా దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. పరిశ్రమలకు అనుకూలమైన కోర్సులను కూడా ఇక్కడ ఇంప్లిమెంట్ చేసి మూడవ, నాల్గవ సంవత్సరంలోనే వారికి వారి కోర్సులకు సంబంధించి శిక్షణ ఇప్పించి, రెడీమేడ్‌గా బయటకు వస్తుంటే వారికి ఉద్యోగాలు ఇప్పించే ప్రయత్నం చేస్తాం. అంతేకాకుండా, ఇంజనీరింగ్ కాలేజీలను ఎక్కువ పెట్టారని ఇంతకు ముందు మాట్లాడిన పెద్దలు కొంతమంది విమర్శించారు. అవును, ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టడం వల్లే ఈ రోజు విదేశాలలో ఎక్కడా చూసినా, ఉదాహరణకు మనం అమెరికాకు వెళితే, అక్కడ చికాగోకు వెళ్లినా, డల్లాస్‌కు వెళ్లినా, శాన్‌ఫ్రాన్సిస్కోకు వెళ్లినా, న్యూజెర్సీకి వెళ్లినా , న్యూయార్క్‌కు వెళ్లినా, బోస్టన్‌కు వెళ్లినా అక్కడ ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన విద్యార్థులు ఉన్నారు. నా దగ్గర చదువుకున్న వాళ్లే దాదాపు పదిహేను వేల మంది అక్కడ ఉన్నారు.

(హర్షధ్వానాలు)

మొన్న నేను అమెరికాకు వెళ్లి వచ్చాను అధ్యక్షా. ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టాం కాబట్టే, ఇక్కడ చదువుకున్నారు కాబట్టే, దేశ, విదేశాలలో తెలుగు జాతి యొక్క ప్రఖ్యాతిని, గౌరవాన్ని, ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్నందుకు మేము చాలా గర్వపడుతున్నాం. If you want money power, go to America (డబ్బు కావాలంటే అమెరికా పోండి), If you want man power, go to China (మనుష్యులు ఎక్కువ కావాలంటే చైనా వెళ్లండి), If you want mind power, go to India, so articularly Andhra Pradesh (మేధా సంపత్తి కావాలంటే ఇండియాకు పోండి, particular గా ఆంధ్రప్రదేశ్‌కు పోండి).

(హర్షధ్వానాలు)

In Silicon corridor for every four persons, there will be one person from India, for every four persons in India, there will be one person from Andhra. This is the strength of Andhra Pradesh. ఆంధ్రప్రదేశ్‌లో మేధా సంపత్తికి కొదవ లేదు. మైక్రో సాఫ్ట్‌వేర్ సిఇఒ గానీ, మిగిలిన సీఇఓలు కూడా అమెరికాలో ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన విద్యార్థులే డామినేట్ చేస్తున్నారని చెప్పారు. ఒక విధంగా చెప్పాలంటే.. ఈ ప్రైవేటు యూనివర్సిటీలను గాని పెడితే మన రాష్ట్ర ప్రఖ్యాతి ఇంకా దిశదిశలా వ్యాపిస్తుందనడంలో ఏ మాత్రం సందేహం లేదని చెప్పి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అదే సమయంలో కొంతమంది సభ్యులు కొన్ని మంచి మంచి సలహాలు ఇచ్చారు. యూనివర్సిటీలలో ఉన్న ప్రొఫెసర్లు రీసెర్చ్ చేయడం లేదు, ఇన్నోవేషన్ లేదు, డెవలప్‌మెంట్ లేదని చెప్పారు. తప్పకుండా కొన్ని విషయాలు ఒప్పుకోక తప్పదు. గతంలో యూనివర్శిటీలకు బడ్జెట్ కూడా సరిగా పెట్టలేదు. టోటల్ బడ్జెట్‌లో విద్యకు కేటాయించిన 16 శాతం బడ్జెట్‌లో ఈరోజు 10 శాతం బడ్జెట్‌ను ఉన్నత విద్యకు కేటాయించాం. ఈ రోజున రూ.16వేల కోట్లు ఆర్థిక లోటు ఉన్నప్పటికీ, రైతులకు రూ.24వేల కోట్లు ఋణమాఫీ చేసినప్పటికీ, రూ.13వేల కోట్ల డ్వాక్రా ఋణాలు మాఫీ చేసినప్పటికీ, ఉద్యోగులు బాగుంటే మనం కూడా బాగుంటామనే ఉద్దేశ్యంతో 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి, రూ.9750 కోట్ల భారం పడుతున్నప్పటికీ, ఎన్ని కష్టాలు, బాధలు, సమస్యలు ఉన్నప్పటికీ పెన్షనర్స్‌కు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చినప్పటికి, విద్యను అలక్ష్యం చేయకూడదని రూ.17వేల కోట్లు అంటే బడ్జెట్‌లో అగ్రభాగం విద్యకు మా ప్రభుత్వం ఇస్తున్నది. కనీస మౌలిక సదుపాయాలను కల్పించవలసిన అవసరాన్ని గుర్తించి ప్రాథమిక విద్యనైతేనేమి, మాధ్యమిక విద్యనైతే నేమి, ఉన్నత విద్యనైతే నేమి యూనివర్శిటీల నైతేనేమి Complete revolution రావాలి, సమగ్రమైన మార్పులు రావాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాం. ఈ విషయంలో తప్పకుండా సభ్యుల సహాయ,సహకారాలను తీసుకుంటాం. అక్కడ ఉన్న ప్రొఫెసర్స్‌కు కార్యదర్శి గారు ఇక్కడనే ఉన్నారు కాబట్టి ఈ విషయమై తప్పకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే.. ఎంతమంది పి.జీ స్టూడెంట్స్ ఉన్నారో, వాళ్ల గ్రేడింగ్ ఏమిటి, వారు చేసే పని ఏమిటి? యూనివర్శిటీ విద్య మీద మరియు అనేక విషయాల మీద ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టి ప్రొఫెసర్ల యొక్క శక్తి, సామార్థ్యాలు విద్యార్థులకు ఉపయోగపడేటట్లు, ఈ సమాజానికి ఉపయోగపడేటట్లు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది కాబట్టి తప్పకుండా చర్చించి ఏ విధంగా చేస్తే అందరితో పని చేయించవచ్చో, ఏ విధంగా ఈ సమాజంలో రీసెర్చ్‌ను అభివృద్ధి చేయవచ్చో, ఏ విధంగా అగ్రస్థానంలో రావచ్చో అని ఆలోచన చేస్తున్నాము. విద్యలో గత ప్రభుత్వాల కాలంలో మనం 31 లేక 32వ స్థానంలో ఉన్నాం. దీనిని మొదటి స్థానానికి తీసుకువెళ్లాలనే

ఆలోచనతో ముందుకు పోతున్నాం. తరువాత శ్రీనివాసులు నాయుడు గారు మాట్లాడుతూ, దీనికి రెగ్యులేటరీ అథార్టీ ఉందా? లేదా? అని అడిగారు.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారూ.. ఇంతకుముందు చైనా man power గురించి చెప్పారు. చైనాలో అభివృద్ధి బాగా ఉంది. అక్కడ పరిశ్రమలు కూడా బాగా ఉన్నాయి. ముఖ్యకార్యదర్శి గారు హై కమీషన్‌లో పని చేశారు. ఒక బుక్ కూడా వ్రాసారు. There is a suggestion. ఒక డెలిగేషన్‌ను తీసుకుపోవాలని శ్రీనివాసులు గారు చెప్పారు. ఆ విషయమై నాకు రిప్రజెంటేషన్‌ను కూడా ఇచ్చారు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ముఖ్య కార్యదర్శి గారు వ్రాసిన పుస్తకం 'China behind the Miracle'.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు : అధ్యక్షా, అగ్రికల్చర్‌కు సంబంధించి కాని, పరిశ్రమలకు సంబంధించి కాని, ఇతర విషయాలలో చైనా వారు బాగా అభివృద్ధిని సాధిస్తున్నారని, చిన్న తరహా పరిశ్రమలను బాగా అభివృద్ధి చేస్తున్నారని మనం పేపర్ల ద్వారా, ఛానల్స్ ద్వారా వింటున్నాం, చూస్తున్నాం. ఒకసారి అక్కడకు ఎం.ఎల్.సీల డెలిగేషన్‌ను తీసుకెళ్లి అధ్యయనం చేయిస్తే బాగుంటుంది. మీరు చెప్పినట్లు.. ముఖ్యకార్యదర్శి గారు కూడా అక్కడ పనిచేశారు కాబట్టి ఆ అనుభవాలున్నాయి కాబట్టి ఒకసారి ఎం.ఎల్.సీల డెలిగేషన్‌ను తీసుకెళ్లితే బాగుంటుందని సూచన చేస్తున్నాను. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని తమరిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, శ్రీనివాసులు గారి అభిప్రాయంతో మేము ఏకీభవిస్తున్నాం.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంతకుముందు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1999వ సంవత్సరంలో అప్పుడు కౌన్సిల్ లేదు కాబట్టి శాసనసభ సభ్యులను గ్రూపులుగా డివైడ్ చేసి అందరి సభ్యులను కూడా చైనా, జపాన్ , కొరియా వంటి దేశాలకు స్టడీ టూర్ కోసం పంపించడం జరిగింది. అప్పుడు సభలో ఉన్నటువంటి సభ్యులందరూ కూడా రాజకీయ పార్టీలకు అతీతంగా వెళ్లి చూచుకొని వచ్చారు. ఆ రకంగా ప్రతిపాదనలను తమరు పెడితే ప్రభుత్వం పంపించడానికి అవకాశం ఏమైనా ఉంటుందేమోనని అనుకుంటున్నాను. అప్పుడు నేను స్పీకర్‌గా ఉన్నప్పుడు ప్రతిపాదించడం జరిగింది. ఇప్పుడు ఆ అవకాశం తమరికి వచ్చింది కాబట్టి ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : అధ్యక్షా, ప్రస్తుతం మనం లోటు బడ్జెట్‌లో ఉన్నాం కాబట్టి ఎవరి టికెట్లు వాళ్లు పెట్టుకొని డెలిగేషన్లుగా వెళ్లితే బాగుంటుందనిపిస్తోంది.

మిస్టర్ ఛైర్మన్ : చైనా డెవలప్‌మెంట్ గురించి మంత్రి గారు చెప్పారు కాబట్టి ఈ ఇష్యూ వచ్చింది.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, నేను జపాన్, చైనా యు.కె., నెదర్లాండ్ వంటి దాదాపు 14, 15 దేశాలు చూసి వచ్చాను. ఎక్కడ చూసినా కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఉండే అవకాశాలు మిగతా

చోట్ల కనపడలేదు. 2021 వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ దేశంలోని మూడు రాష్ట్రాలలో అగ్రరాష్ట్రంగా మారబోతుంది. 2029 వ సంవత్సరానికి దేశంలోనే మొదటి స్థానానికి, 2050 వ సంవత్సరానికి the best state in the World గా మారబోతుంది. కాబట్టి మిగతా దేశాలు కూడా ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా తీసుకునే సమయం ఎంతో దూరంలో లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

శ్రీనివాసులు నాయుడు గారు ఒక మంచి ప్రశ్న అడిగారు. ఈ ప్రైవేటు యూనివర్శిటీలలో ఎక్కడా నియంత్రణ లేదు, ఇబ్బందికరంగా ఉంటుందేమో అనే అనుమానాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఒక రెగ్యులేటరీ అథార్టీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ రెగ్యులేటరీ అథార్టీలో ఎవరైతే ఛైర్మన్‌గా ఉంటారో ఆయన మంచి అధికారిగా ఉండాలి. ఉన్నత విద్యలో మంచి ప్రతిభ, శక్తి, సామర్ధ్యం ఉన్న వ్యక్తిని మాత్రమే ఛైర్మన్‌గా నియమించడమే కాకుండా కమిటీలోకి వచ్చే ముగ్గురు సభ్యులు కూడా విద్యతో అనుబంధం, న్యాయశాస్త్ర పరిజ్ఞానం ఉండాలి మరియు పరిపరిపాలన అనుభవమున్న వ్యక్తులనే తీసుకుంటాం. ఈ వన్ ప్లస్ త్రీ మెంబర్స్‌కు ఎవరికీ కూడా ప్రైవేటు యూనివర్శిటీలతో సంబంధం ఉండకూడదు. ఇక్కడ యూనివర్శిటీలు కాని, గవర్నమెంట్ ఇనిస్టిట్యూషన్స్‌తో కాని ఎటువంటి సంబంధం ఉండకూడదని ఆలోచన చేస్తున్నాము. వీళ్లయొక్క డ్యూటీలు ఏమిటంటే.. విద్యా ప్రమాణాలను సమర్ధవంతంగా నిర్వహించేటట్లు చూడడం, ప్రైవేటు యూనివర్శిటీలు ఫీజులు, ఇతర ఛార్జీలను ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మాత్రమే వసూలు చేసేటట్లు శ్రద్ధ వహించడం, ఏ విద్యార్థి నుండి ఫీజును అధికంగా వసూలు చేస్తే వాళ్ల మీద చర్య తీసుకునే అధికారం రెగ్యులేటరీ అథార్టీకి ఉంటుంది. అదే విధంగా, విశ్వవిద్యాలయంలో బోధన కాని, సౌలభ్యం కాని, వైజ్ఞానికి అధ్యయన కేంద్రాలు కాని, మౌలిక సదుపాయాలు సరిగా ఉన్నాయో లేవో చూచే అధికారం, అవసరమైనప్పుడు విశ్వవిద్యాలయాలను తనిఖీ చేసే అధికారం, విధి,విధానాలను టైం టు టైం మార్చే అధికారం ఈ రెగ్యులేటరీ అథార్టీకి ఉంటుంది. ఫీజులలో రాయితీలు ఇస్తారా అని చాలామంది సభ్యులు అడిగారు.

మ.3.20

అదే విధంగా చాలామంది గౌరవ సభ్యులు ఫీజులో రాయితీ ఇస్తారా అని అడిగారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులకు, ఆర్థికంగా వెనుకబడిన వారికి, సామాజికంగా వెనుకబడిన వారికి కూడా ఫీజుల్లో రాయితీలు, రిబేట్లు, స్కాలర్‌షిప్పులు, అవార్డులు ఇవ్వడం జరుగుతుంది. ఒక్క రిజర్వేషన్ తప్ప మిగతా అన్ని సౌకర్యాలు ఉంటాయి. ఇక్కడకు వచ్చే అన్ని యూనివర్శిటీలు ప్రఖ్యాతమైనవే కాబట్టి అక్కడ ఏ విధంగా ఉంటాయో ఇక్కడ కూడా అదే విధంగా ఉంటాయని మనవిచేస్తున్నాను.

సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు చాలా సుదీర్ఘంగా మాట్లాడారు. రీసెర్చ్ గురించి, వి.సి.ల అపాయింట్‌మెంట్ గురించి మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రిగారికి ఒక ఆలోచన ఉంది. ఈ.సి. మెంబర్స్, వి.సి.ల అపాయింట్‌మెంట్స్‌లో ఎటువంటి పరిస్థితులలోనూ ఎమ్ఎల్ఏలు గానీ, మంత్రులు గానీ ఇన్‌వాల్వ్ కావద్దు, ఎవరికైతే విద్యలో ప్రవేశం ఉందో, ఎవరిని నియమిస్తే ఈ సమాజానికి, విద్యకు ఉపయోగకరంగా ఉంటుందో చూసి నిష్పక్షపాతంగా అటువంటి వారినే నియమిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు కాబట్టి, ఆ విధంగానే తగిన చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను. రీసెర్చ్, పిహెచ్‌డిల విషయంలో కూడా తప్పకుండా ప్రతి

ఒక్కరికి టార్గెట్ పెట్టి పూర్తయ్యేలా చూడడం, మూర్తి గారు చెప్పినట్లు థీసెస్‌ను విదేశాలకు పంపడమనేది పరిశీలించడం జరుగుతుంది. అంతేకాకుండా అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలకు వీటిని ఎక్స్‌టెండ్ చేస్తారా అని గౌరవ సభ్యులు అడిగారు. వీటిని పట్టణాలలోనే కాకుండా ఎక్కడ స్థలం దొరికితే అక్కడ పెట్టుకుంటాము. వీటికి క్వార్టర్స్ కూడా ఉంటాయి కాబట్టి సాధ్యమైనంతవరకూ రూరల్ ఏరియాలలో ఏర్పాటు చేయడానికి అవకాశం ఎక్కువగా ఉంది. ప్రస్తుతం ఉన్న యూనివర్శిటీలను కూడా బలోపేతం చేస్తాము. మౌలిక సదుపాయాలు గానీ, అపాయింట్‌మెంట్స్ గానీ తదితర విషయాలలో యూనివర్శిటీలను బలోపేతం చేసేందుకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పెంచే ప్రయత్నం చేస్తాము.

సభ్యులు డా.ఎ.ఎస్.రామకృష్ణ గారు మాట్లాడుతూ, యూనివర్శిటీలలో తాత్కాలిక ఉద్యోగులు చాలా కాలం నుండి పనిచేస్తున్నారని, వారికి ప్రయారిటీ ఇవ్వాలని కోరారు. యూనివర్శిటీలలో ఉండే పద్ధతులను బట్టి వారు ఆవేదన చెందుతున్న మాట వాస్తవమే. అక్కడ కూడా కొన్ని శక్తులు ప్రవేశిస్తున్నాయి. కాబట్టి, వాటిని దృష్టిలో పెట్టుకుని యూనివర్శిటీలలోని విధానాలను పారదర్శకంగా చేయవలసిన అవసరం ఉంది. యూనియన్లు, కొట్లాటలు, అల్లర్లు లేకుండా చేయవలసిన అవసరం బాధ్యత ఉంది. మూర్తిగారు ఆలస్యం చేయకూడదని చెప్పారు. ఇప్పటికే మనకు తెలియకుండా 127 యూనివర్శిటీలు ఇతర రాష్ట్రాలలో వచ్చేశాయి. ఒక రకంగా ఇది మనకు కరక్ట్ టైం. ఈ సమయంలో మనం నిర్లక్ష్యం చేస్తే, మనం విద్యా విషయంలో వెనక్కుపోయే అవకాశం ఉంది కాబట్టి, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యూనివర్శిటీలను మనం ఆహ్వానిస్తున్నాము. అందుకు మనమందరం సహకరించాల్సిన అవసరం ఉంది. అందులో మనం వెనక్కిపోయే ప్రసక్తి లేదు. శ్రీనివాస్ గారు 52 శాతం ఖాళీ పోస్టుల విషయంలో ఆందోళన చెందారు. 1091 పోస్టులను భర్తీ చేస్తాము. అందులో ఆందోళన చెందవలసిన పరిస్థితి లేదు.

అదే విధంగా, శ్రీ పి.జె. చంద్రశేఖర రావు గారు వారి సిద్ధాంతాల మేరకు చాలా చక్కగా మాట్లాడారు. ఇంజనీరింగ్ కళాశాలలో స్టాండర్డ్స్ లేవన్న మాట వాస్తవం కాదు. ఇప్పుడు అందరిలోనూ అవేర్‌నెస్ బాగా వచ్చింది. చదువు చెబితే వస్తారు, చెప్పకపోతే రారు. స్టాండర్డ్స్ మెయింటైన్ చేయకపోతే సంస్థలు క్లోజ్ అయిపోతాయి. అది తెలుసుకునే ప్రతి ఒక్కరూ మౌలిక సదుపాయాలు పెంచుతున్నారు, అభివృద్ధి చేస్తున్నారు. మిగతా కాలేజీలు కూడా ఇంజనీరింగ్ కాలేజీలతో పోటీ పడి struggle for existence అనే జీవపరిణామ సిద్ధాంతానికి వచ్చారు. కాబట్టి, అన్ని విధాలుగా స్టాండర్డ్స్ పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీని వెనక అదృశ్య హస్తం ఉందని ఆయన అన్నారు గానీ, ఎవరి ప్రమేయం లేదు అధ్యక్షా. మాకు ఒక్కటే ఆలోచన. మిగతా రాష్ట్రాల కంటే మన రాష్ట్రం ఏమీ తీసిపోకూడదు. మిగతా దేశ విద్యార్థులకంటే మన దేశంలోని విద్యార్థులు తక్కువ కాకూడదు. వారికి అన్ని అవకాశాలు, సదుపాయాలు కల్పించాలనే ఒక మంచి లక్ష్యంతో ఈ ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాము తప్ప వేరే ఆలోచన లేదు. పుట్టగొడుగులుగా వచ్చే అవకాశం అంతకంటే లేదు. ఎవరంటే వారు ఈ కండిషన్స్ అన్నింటినీ ఫుల్‌ఫిల్ చేయలేరు. సాధ్యమూ కాదు. ఒకవేళ ఏమైనా కరెక్ట్ కాదనిపిస్తే ఎటువంటి పరిస్థితులలోనైనా సరే విత్‌డ్రా చేసే అవకాశం కూడా ఉందని నేను తెలియచేస్తున్నాను.

సభ్యులు శ్రీ కలిదిండి రవికిరణ్‌వర్మ మాట్లాడుతూ, ప్రొఫెసర్లకు గ్రేడింగ్ విషయమై చెప్పారు. ఇక్కడే కాదు, సాధారణంగా ఒక ఐఎఎస్ ఆఫీసర్ ట్రైనింగ్‌లో విఆర్‌వోగా, సబ్ కలెక్టర్‌గా

పనిచేయాలి. టీచర్ల విషయంలో కూడా ట్రైనింగ్ ఉంది కానీ, లెక్చరర్స్ మాత్రం నేరుగా వస్తున్నారు. కాబట్టి, వీలునుబట్టి మనం ఒకటి ఆలోచించాలి. లెక్చరర్, ప్రొఫెసర్ నేరుగా వచ్చినా కనీసం రెండు వారాలో, మూడు వారాలో, నెల లేదా సంవత్సరం బాడీ లాంగ్వేజి, పర్సనాలిటీ ఏ విధంగా ఉండాలి, ఏ విధంగా వ్యవహరించాలి, ఏ విధంగా చెప్పాలి అనే విషయాలలో కూడా ట్రైనింగ్ ఇస్తే బాగుంటుంది. కాబట్టి, రిఫ్రెషింగ్ ట్రైనింగ్లాంటిది చేయమని నేను సంబంధిత శాఖ సెక్రటరీ గారిని కోరుతున్నాను. శ్రీనివాసులు రెడ్డిగారు చత్తీస్‌ఘడ్‌లో మూడు యూనివర్శిటీలు చూశామని చెప్పారు. మూడు కాదు, అనేక యూనివర్శిటీలను అనేక కోణాలలో చూసి ఏ విధంగా ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందో ఆ విధంగానే అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఈ విధంగా చేయడం జరిగింది. కాబట్టి, ఇది చాలా మంచి బిల్లు. దీనివల్ల ప్రస్తుతం ఉన్న యూనివర్శిటీలు దెబ్బతినవు. డిగ్రీ కాలేజీలకు ఏ మాత్రం ఇబ్బంది ఉండదు. ప్రభుత్వం వైపు నుండి కూడా డబ్బు ఖర్చు పెట్టడం లేదు. ప్రపంచ దేశాలన్నింటిలోనూ ఉండే విద్యార్థులు ఇక్కడకు వస్తే మన కల్చర్ పెరుగుతుంది. మన విలువ పెరుగుతుంది కాబట్టి సభ్యులు వెలిబుచ్చిన అభ్యంతరకర అంశాలన్నింటికీ నేను స్పష్టంగా సమాధానం చెప్పగలిగానని అనుకుంటున్నాను. అందుచేత సభ్యులందరూ తమ ఆమోదాన్ని ఏకగ్రీవంగా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. సభ్యులు చెప్పినవాటిని నిష్పక్షపాతంగా మేము స్వీకరిస్తున్నాము. వారు ఇచ్చిన సలహాలను పాజిటివ్‌గా తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : కౌన్సిల్‌కు ఎడ్యుకేషన్ మినిస్టర్ పల్లె రఘునాథరెడ్డిగారే సార్. అసెంబ్లీకి వేరే ఎడ్యుకేషన్ మినిస్టర్, కౌన్సిల్‌కి వేరే ఎడ్యుకేషన్ మినిస్టర్ వచ్చేశారు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అదేమీ లేదు సార్. మామూలుగా ఇదొక ఆనవాయితీ ఒక మంత్రిగారు అందుబాటులో లేనప్పుడు ఇంకొక మంత్రిగారు సమాధానం చెబుతారు. విద్యాశాఖ కాకపోయినా, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ నాకు ఉంది కాబట్టి కొంచెం సంబంధమున్న సబ్జెక్ట్ కాబట్టి, అప్పుడప్పుడూ అవకాశం ఉన్నప్పుడు చెబుతూ ఉంటాను.

మిస్టర్ ఛైర్మన్ : ఉదయం విద్యాశాఖ మంత్రి వచ్చారు.

**L.A.Bill No. 27 of 2015**.

MR. CHAIRMAN: Motion moved. The question is

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 4 Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

మ. 3.30

**Clause 5**:

MR. CHAIRMAN: There are two non-official amendments to Clause-5. The question is:

The Amendment No.1 given notice of by Sri M.V.S. Sarma & Others to add "and shall ensure that in respect of admission of students as well as appointments, rule of reservation as applicable in government institutions is strictly adhered to." at the end of sub-clause (22) of Clause (5)."

(PAUSE)

The Motion was negatived and the amendment was lost.

MR. CHAIRMAN: The question is:

The Amendment No.2 given notice of by Sri M.V.S. Sarma & Others to add "and in such appointments, the University shall ensure that the rule of reservation as applicable to the Government institutions is strictly adhered to." at the end of sub-clause (24) of Clause (5)."

(PAUSE)

The Motion was negatived and the amendment was lost.

Now, Clause (5) is before the House. The question is:

"That Clause 5 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 5 do stand part of this Bill.

**Clauses 6 to 20:**

The question is:

"That Clauses 6 to 20 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 6 to 20 were added to the Bill.

**Clause 21**:

MR. CHAIRMAN: The question is:

"The amendment given by Sri M.V.S. Sarma & Others to add "Sponsoring body shall ensure that the Governing Body consists of persons belonging to Scheduled Castes, Scheduled Tribes and Minorities." at the end of sub-clause (1) of Clause (21)."

(PAUSE)

The Motion was negatived and the amendment was lost.

Now, Clause (21) is before the House. The question is:

“That Clause 21 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 21 do stand part of this Bill.

**Clauses 22 to 31:**

The question is:

“That Clauses 22 to 31 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 22 to 31 were added to the Bill.

**Clause 32**:

MR. CHAIRMAN: The question is:

“The amendment given by Sri M.V.S. Sarma & Others to add “and ensure that any surplus or return on investment is not diverted back to the individual investors but spent for development of the University only and for undertaking welfare schemes for the students from poorer and socially oppressed sections.” at the end of sub-clause (11)(c) of Clause (32).”

(PAUSE)

The Motion was negatived and the amendment was lost.

The question is:

“That Clause 32 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 32 was added to the Bill.

**Clauses 33 to 46, Schedule, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

“That Clauses 33 to 46, Schedule, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 33 to 46, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Information & Public Relations to move the Motion for passing the Bill.

DR. PALLE RAGHUNATHA REDDY: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015 be passed"

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015 be passed"

(PAUSE)

The motion was carried and the bill was passed.

**<u>L.A. Bill No.28 of 2015</u>**:

MR. CHAIRMAN: Now, I request the Deputy Chief Minister & Minister for Home to move the motion for introducing the Andhra Pradesh Money Lenders Bill, 2015 (L.A. Bill No.28 of 2015).

SRI N. CHINARAJAPPA: Chairman Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Money Lenders Bill, 2015 (L.A. Bill No.28 of 2015)."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Money Lenders Bill, 2015 (L.A. Bill No.28 of 2015)."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced. Now the Minister may explain salient features of the Bill.

శ్రీ ఎన్.చినరాజప్ప: అధ్యక్షా, రాష్ట్రపునర్విభజన జరిగిన తర్వాత వడ్డీ వ్యాపారులను నియంత్రించుటకు ఎలాంటి చట్టాలు చేయలేదు. అందుకు ప్రభుత్వం కొత్త చట్టం చేయాలని నిర్ణయించింది.

ప్రధానాంశాలు ఏమిటంటే, వడ్డీ వ్యాపారం చేయాలంటే విధిగా సంబంధిత అధికారి నుంచి లైసెన్సును పొందాలి. అందుకు తగిన ఫీజును చెల్లించవలెను. మోసం చేసినట్టుగానీ, ఉద్దేశపూర్వకంగా వ్యాపారం చేసినట్లయితే లైసెన్సును నిరాకరించవచ్చు. ప్రతి వడ్డీ వ్యాపారి తన దుకాణం ముందు తన పేరు మరియు వడ్డీ గురించిన సమాచారం పొందుపర్చాలి. అక్కౌంటు పుస్తకాలను నిర్వహించాలి. వాటిని ఎప్పుడైనా అధికారులు తనిఖీ చేసినపుడు వారికి సహకరించాలి. ప్రతి సంవత్సరం వారి అక్కౌంట్లను ఛార్టర్డ్ అక్కౌంటెంట్‌చే ఆడిట్ చేయించవలెను. అధిక వడ్డీని వసూలు చేసిన వారికి 3 సంవత్సరాల వరకూ జైలుశిక్ష, రూ. 1 లక్షల వరకూ జరిమానా విధించవచ్చును. వడ్డీ వ్యాపారాన్ని అవకాశంగా తీసుకుని మహిళల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే వారిని విచారించేందుకు ఒక ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటుచేయడం జరిగింది.

శ్రీ గుండుమల తిప్పేస్వామి: (మైకు లేకుండా) ఎంత వడ్డీ అయితే అధిక వడ్డీ కిందకు వస్తుంది సార్?

శ్రీ ఎం.వి.యస్.శర్మ: అధ్యక్షా, కాల్‌మనీ సందర్భంగా మొన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడినపుడు కూడా ప్రయివేటు వడ్డీ వ్యాపారం మొదలైనవాటిని నిషేధిస్తామని, వాటిని

కంట్రోలు చేస్తాము, రెగ్యులేట్ చేస్తాము, దానికోసం చట్టం కూడా తీసుకువస్తామని చెప్పారు. కానీ, చట్టంలో ఎటువంటి స్పెసిఫిక్ గైడ్‌లైన్స్లు లేవు. వడ్డీ వ్యాపారం చేయడానికి బ్యాంకులకు కొన్ని declared objectives ఉన్నాయి. వారు కూడా వడ్డీలకు అప్పులు ఇస్తున్నారు. అటువంటివి ప్రయివేటు వారికి కూడా కొన్ని గైడ్‌లైన్స్లు ఇచ్చినట్లయితే ఎవరైనా వారివద్ద అప్పు తీసుకోవడానికి అవకాశముంటుంది. వడ్డీ వ్యాపారాన్ని చేయాలని ఎవరైనా అనుకోవడానికి అవకాశముంటుంది. లేకపోతే ఈ చట్టం తెచ్చినా ఇప్పుడు ఇల్లీగల్‌గా చాలా జరుగుతున్నాయి. కొన్ని కార్యాలయాల్లో, కర్మాగారాల్లో అనధికారికంగా చిట్టీల వ్యాపారం జరుగుతూనే ఉంది. నాకు తెలిసి పోలీసు శాఖ లోపలే చిట్టీలు వేసుకునే కార్యక్రమం ప్రతి జిల్లా పోలీసు ప్రధానకార్యాలయంలో కూడా ఉంది. కావాలంటే, హోంమంత్రిగారు వెరిఫై చేయవచ్చు. ఇటువంటి చట్టాలు వాటిని నిరోధించలేవు. కానీ, చట్టంలోనే ప్రయివేటు వడ్డీ వ్యాపారులకు కొన్ని విధివిధానాలను రూపొందించాలి. గౌరవ సభ్యులు శ్రీ తిప్పేస్వామి గారు అడిగినట్లు ఎంత వడ్డీని వసూలుచేయవచ్చు, ఎటువంటి ఆధారాలను తీసుకోవాలి, తెల్ల కాగితాలపై సంతకాలు పెట్టించుకోవడం, అక్రమ రిజిస్ట్రేషన్లు చేయకుండా ఉండడం ఇటువంటి విషయాలేమీ అందులో లేవు. ఈ బిల్లు చాలా అస్పష్టంగా ఉంది. కాబట్టి దీనివల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని నేను అనుకుంటున్నాను. దానిమీద ఏమి ఆలోచిస్తున్నారో, వాటిని రూల్స్‌లో లేదా మరొకచోట పొందుపరుస్తారా అనేది మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి (స్థానిక సంస్థలు, నెల్లూరు): అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం ఒక మంచి ఆశయంతో కొన్ని విధులు, విధానాలు పెట్టి మనీల్యాండరింగ్ బిల్లును తీసుకురావడమనేది గొప్పవిషయం. కాకపోతే, నా చిన్న ఉద్దేశ్యం ఏమిటంటే, ఈరోజు దానిపై తీసుకునే వడ్డీ నియంత్రణను ఎంతవరకూ అధికవడ్డీ అని పరిగణించాలి? ఎంతవరకూ మామూలు వడ్డీ అని పరిగణించాలనేది విశదంగా గానీ ఇచ్చినట్లయితే అటు వ్యాపారం చేసుకునే వారికి గానీ, ఆ వ్యాపారులవద్ద నుంచి రుణం తీసుకునేవారికి గానీ వెసులుబాటు అనేది ఉంటుంది. చట్టప్రకారం వారిపై భవిష్యత్తులో చర్య తీసుకోవాలంటే కూడా ఒక నిర్ధారణ ఉంటుందనే విషయాన్ని తమరిద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ బిల్లును తీసుకురావడం కోసం దారితీసిన పరిస్థితులను కూడా మనం చూశాము. చట్టసభల్లో చేసిన ప్రతి చట్టాన్ని కూడా కరెక్టుగా పొందుపర్చిన రోజే మంచి ఫలితం ఉంటుంది. కాబట్టి, నేను మంత్రిగారికి తమరిద్వారా తెలియజేసేదేమంటే, రాబోయే రోజుల్లో కూడా ముఖ్యంగా నల్లధనాన్ని తీసుకువచ్చి వడ్డీలకు ఇవ్వడం, వారికి ఇబ్బందులు పెట్టి అయినా సరే గట్టిగా వారివద్ద నుంచి వసూలు చేయడం అనే పరిస్థితులు వస్తున్నాయి. కాబట్టి అసలు చట్టపరమైనటువంటి తెల్ల ధనం లేకుండా ఉండే కంపెనీలు ఏవైనా ఉన్నా సరే తెల్ల ధనం కాకుండా నల్లధనం ఇచ్చి ప్రామిసరీ నోట్లను తీసుకోవడం జరగవచ్చు. ఆస్తులను కూడా తాకట్టు పెట్టుకుని కొంతమంది వడ్డీకి డబ్బును ఇవ్వడం జరుగుతోంది. ఇది చాలా దుర్లభమైన పరిస్థితి. ఎవరైనా రూ. 1 లక్షలు ఆరోగ్యం బాగాలేకపోవడం వల్లనో, బిడ్డలకు ఫీజులు చెల్లించడం కోసం కావాలని అప్పును తీసుకునేటపుడు వ్యాపారులు ఏమిచేస్తున్నారంటే, ఏకంగా సేల్‌డీడ్‌ను వ్రాయించుకోవడం జరుగుతోంది. అంటే, సకాలంలో వారికి వడ్డీని చెల్లించలేకపోయినా, ఏదైనా ఇబ్బందులవల్ల తిరిగి ఆ మొత్తాన్ని చెల్లించలేకపోయినా సరే ఆ సేల్‌డీడ్‌లో పొందుపరిచిన విధంగా వారి ఆస్తులను ఆ వ్యాపారులు స్వాధీనం చేసుకోవడం జరుగుతోంది. అటువంటి వాటి నుంచి

మనం ప్రజలను ఏవిధంగా పరిరక్షించాలనే విషయాలను ఈ బిల్లులో కూడా పొందుపర్చినట్లయితే బాగుంటుందనే విషయాన్ని ఈ సభ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మ. 3.40

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: సాధారణంగా అప్పు ఇచ్చేటప్పుడు ప్రామిసరీ నోట్, బ్లాంక్ చెక్కు తీసుకుంటారు. ప్రామిసరీ నోట్‌లో ఐదు, పది లక్షలు రాయించుకోవడంతోపాటు, పది లక్షల రూపాయలకు చెక్కులు తీసుకుంటారు. మనం అప్పు చెల్లించలేకపోయినప్పుడు, ఆలస్యమైనపుడు ప్రామిసరీ నోటుతో కోర్టులో కేసు వేయచ్చు, చెక్కును బ్యాంకులో ప్రొడ్యూస్ చేయవచ్చు. ఇలా చిన్నవాళ్ళని బాధించడమనేది సాధారణ విషయంగా మారింది. అప్పు ఇస్తే ప్రామిసరీ నోటు, చెక్కు, ఒక్కోసారి ప్రాపర్టీ డాక్యుమెంట్స్ తీసుకుంటారు. దానిని అరికట్టే మార్గమేదైనా ఉందేమోనని ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలి.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి: ఈ బిల్లు వల్ల పాజిటివ్స్, నెగటివ్స్ రెండూ ఉన్నాయి. వడ్డీ వ్యాపారులను నియంత్రించడమనేది పాజిటివ్ అంశమైతే, మరొకపక్క ఇటీవల జరిగిన కాల్‌మనీ అంశంవల్ల సామాన్య ప్రజలకు ఏమైనా అవసరమున్నప్పుడు ఎవరికీ ఒక్క రూపాయి అప్పు బయట పుట్టడంలేదనేది నెగటివ్ అంశం. It has become an extortion. మా ప్రాంతంలోని మిత్రులతో మాట్లాడుతుంటే what they are telling is, police officers will become millionaires in a very short time. ఎక్కడైనా ఎవరైనా మనీలాండ్‌రింగ్ వాళ్ళుంటే వాళ్ళని తీసుకొచ్చి అకౌంట్ సెటిల్ చేసుకోవడం, కేసు బుక్ చేయడం వంటి ప్రమాదాలున్నాయి. ఎక్కడ చూసినా కూడా ఇదే జరుగుతోంది. ఏ ఊరిలో చూసినా ఒక పదిమందికో, ఇరవైమందికో వాళ్ళు కబురుపంపడం, మీ అందరి పేరు ఈ లిస్టులో ఉన్నాయి. మీమీద ఫలానా సెక్షన్ కింద కేసులు బుక్ చేస్తామని బెదిరించడం, వాళ్ళ దగ్గరి నుంచి డబ్బు రాబట్టుకునే సంఘటనలు చాలా జరుగుతున్నాయి. దీనినెట్లా జాగ్రత్తగా తీసుకుంటారో వాటన్నింటినీ చూసుకునే ఒకవేళ ఎక్కడైనా పోలీసులు వాళ్ళ పవర్‌ను మిస్‌యూజ్ చేస్తుంటే దానిని ఏ విధంగా అరికట్టాలనే ఆలోచనే చేస్తేనే దీనివల్ల మంచి ప్రయోజనాలు వస్తాయి. లేకపోతే దుష్పరిణామాలు ఎదురై మనకు చాలా చెడ్డపేరు వచ్చే అవకాశముంది.

శ్రీ అంగర రామమోహన్: ఈ బిల్లు అధికమొత్తాలు వసూలు చేసే వారికి శిక్షించే పద్ధతి బాగానే ఉంది. కానీ పరస్పర సహకారం కోసం ఒక రైతు పక్క రైతుకి చిన్న చిన్న మొత్తాలను అప్పు ఇస్తూ ఉంటారు. వాళ్ళకేమైనా ఇబ్బంది ఉంటే దానికి తగిన మినహాయింపును చట్టంలో పొందుపరచాలని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: గతంలో ఈ మైక్రోఫైనాన్స్ విషయంలో ప్రతిపక్షంలో ఉండి చంద్రబాబునాయుడుగారు దానిని కంట్రోల్ చేయగలిగారు. మళ్ళీ ఇప్పుడు ఈ మనీలాండరింగ్ వచ్చినప్పుడు కూడా దానిని అదేవిధంగా అన్ని రకాల మెజర్‌మెంట్స్ తీసుకుని ప్రభుత్వపరంగా బాగానే చర్య తీసుకున్నారు. అయితే దీనికి ఇంకా పబ్లిక్‌కు అవసరమైనప్పుడు ఎన్ని చట్టాలు పెట్టినా వాళ్ళ అవసరం తీరాలనే తాపత్రయంతో ఉంటారు. అప్పు ఇచ్చేవాడు ఆ అవసరాన్ని క్యాష్ చేసుకోవాలనే ఆలోచనతో ఉంటాడు కాబట్టి ప్రజలలో మార్పురావాలి. అవసరాలు తగ్గించేవిధంగా

మనం ముందుకెళ్ళాలి కాబట్టి ప్రభుత్వానికి ఈ బిల్లు ద్వారా మనం నియంత్రిస్తున్నప్పటికీ కూడా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఉదా: ఒక ఆటోనడుపుకునే వ్యక్తి తన ఆటో నడుపుకోవడం కోసం ఈ వ్యక్తి దగ్గర ఫైనాన్స్ తీసుకుంటాడు. కానీ అనుకున్న సమయానికి రోజువారీ వడ్డీ కట్టకపోతే ఆటోను ఆ ఫైనాన్స్ వాళ్ళు సీజ్ చేస్తారు. కేవలం మనం డబ్బు వ్యవహారాలనే దృష్టిలో పెట్టుకున్నాము కానీ అటువంటి వ్యవహారాలు కూడా చాలా ఉన్నాయి. కాబట్టి దయచేసి బ్యాంకింగ్ వ్యవస్థలో అప్పు ఇచ్చే విధానాన్ని సులభతరం చేస్తే మనకు ఇటువంటివన్నీ కూడా తగ్గుతాయి. కానీ బ్యాంకులో రూపాయి తీసుకోవాలంటే ఎన్నో రూల్స్, ష్యూరిటీలలాంటివి ఉండడంవల్ల అప్పుకోసం బ్యాంకులకు వెళ్ళితే ఆలస్యమవుతుందనే ఉద్దేశంతో అప్పటికప్పుడు రెడీమేడ్‌గా దొరికే వీళ్ళ దగ్గరికి వెళ్ళి అవసరం తీరుతుందనే ఉద్దేశంతో దూరం ఆలోచించకుండా సంతకాలు పెట్టి డబ్బు తీసుకుంటారు. ప్రతీ ఒక్కరూ కూడా ఆ రకంగా ఇచ్చిపుచ్చుకోవడమనేది జరుగుతుంది. కానీ అటువంటివాటిని నియంత్రించాలంటే ఈ బ్యాంకింగ్ విధానంలో వేగంగా డబ్బులు అందే పద్ధతిని డెవలప్ చేసుకోవాలి. అదేవిధంగా చిన్న చిన్న అవసరాలకు తగ్గట్లుగా ఒక పూల్‌బ్యాంక్‌ను పెట్టి ఆటోలు, రిక్షా కార్మికులు, చిన్న చిన్న వ్యాపారస్తులకు ఇటువంటి అవసరాలను తీర్చడానికి ఋణాలు అందచేసినట్లయితే ప్రయోజనముంటుంది. కొంతమంది చిన్న వ్యాపారస్తులు అప్పు తీసుకుని సరుకులు కొని ఉదయం నుంచి సాయంత్రంవరకూ అమ్మి అప్పు ఇచ్చినవాడికి తిరిగి వారి డబ్బు వారికిచ్చి మిగిలిన సొమ్మును ఇంటికి పట్టుకెళ్తారు. అలాగే చిన్న చిన్న కిళ్ళీ బడ్డీలవాళ్ళకి వెయ్యి రూపాయల అప్పుకుగాను వందరూపాయలు మినహాయించుకుని రూ.900 ఇస్తారు. కానీ ఆ పది రోజులు రూ.1000 కలెక్టు చేసుకుంటారు. అంటే పదిరోజులకు గానూ రూ.1000కి రూ.100 వడ్డీ వస్తుంది. ఇటువంటివన్నీ చాలా పథకాలు నడుస్తున్నాయి. వీటన్నింటికీ కారణం ఇమ్మిడియట్‌గా, ఇన్‌స్టెంట్‌గా అవసరం తీరడానికి డబ్బు కావాలి. ఆ రకమైన పద్ధతిని మన ప్రభుత్వం ద్వారా చేసినట్లయితే తప్పనిసరిగా మనీల్యాండరింగ్‌వంటి వాటిని నియంత్రించడానికి వీలవుతుంది. ఈ బిల్లు చాలా ఉపయోగపడుతుంది కాబట్టి పి.ఆర్.టి.యు ఫ్రంట్ తరఫున ఆమోదిస్తున్నాము.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, మన దేశంలో రూ.20,000 కంటే ఎక్కువ మనం ఇచ్చినా, తీసుకున్నా పాన్ నెంబర్స్ ద్వారా మాత్రమే లావాదేవీలు నిర్వహించాలనే రిజర్వ్‌బ్యాంకు రెగ్యులేషన్ ఉంది. ఈ నేపథ్యంలో చేబదులుగా ఇచ్చే అమౌంట్స్, లావలాదేవీలు అనే అంశం ఒకవైపుంటే, ప్రామిసరీనోట్ మీద, బ్లాంక్ చెక్కులమీద సంతకాలు పెట్టించుకుని, గ్యారెంటీస్ తీసుకుని డబ్బు ఇస్తున్నారు. అయితే అప్పు ఇచ్చినవారు, తీసుకుంటున్నవారి మధ్య ఘర్షణ వచ్చినప్పుడు ఇబ్బంది వస్తోంది. ఈరోజున కోర్టుల్లో ఉన్న అత్యధికమైన కేసులలో ఈ తరహావి ఎక్కువగా ఉంటున్నాయి. మన రాష్ట్రంలో చట్టంలేకుండా ఉండడమనేది కరెక్టు కాదు. అయితే అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రూపొందిచే చట్టాన్ని సమగ్రంగా రూపొందించే క్రమంలో ఈ జరుగుతున్నటువంటి అకృత్యాలు ఈ చట్టంద్వారా ఆగిపోతాయనే విశ్వాసాన్ని మనకు కల్పించడంలేదు. ఈ రకమైన లెక్కతేలని డబ్బు ఈ జేబులోంచి ఆ జేబులోకి, ఆ జేబులోంచి ఈ జేబులోకి వెళ్తూ వడ్డీ అనే అన్ ప్రోడక్టివిటీ ఎలిమెంట్‌ను తయారుచేస్తున్న సందర్భంగా బ్యాంకు చెక్కుద్వారా ఇచ్చి బ్యాంకు అకౌంట్ ద్వారా లోను తీసుకుని ప్రైవేటు వ్యక్తి అయినా సరే నేను పదివేల రూపాయలు అప్పు చేయాలంటే ఆయన పదివేల రూపాయలకి చెక్కు ఇచ్చేటట్లుగా, లేదా నా అకౌంట్‌లో వేస్తే, దానినుంచి నేను డ్రా చేసుకునేటట్లుగా ఉండే విధంగా చేయాలి. దీనివల్ల

అకౌంట్స్ ఆడిట్ చేయడంకానీ, రిటర్న్స్ దాఖలు చేయడంవంటి విషయాలన్నీ బ్యాంకు అకౌంట్‌లో ఉండడంవల్ల లబ్ధిదారుడికి, రుణదాతకు ఏ విధమైన నష్టం ఉండదు. అదేవిధంగా ప్రభుత్వానికి రావలసిన అకౌంట్ కూడా వస్తుంది. సమాంతర డబ్బు లేకుండా ఉంటుంది. బ్లాక్‌మనీని నిరోధించడానికి అవకాశముంటుంది. కనుక బ్యాంకులద్వారా జరిగే ఆర్థికలావాదేవీలకు మాత్రమే రక్షణ ఉంటుందని, మిగిలిన వాటికి రక్షణ ఉండదని అన్నట్లయితే తీసుకున్నవాడికి కానీ, ఇచ్చినవాడికి కానీ, బ్లాక్‌మనీ నుంచి విముక్తి కలగుతుంది. ప్రభుత్వంవారు ఈ విషయాన్ని ఆలోచించి చట్టంలో తగిన ఏర్పాట్లు చేస్తే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ సోము వీర్రాజు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈవాళ రాష్ట్రంలో విజయవాడలాంటి ప్రాంతంలో జరిగిన ఒక కార్యక్రమంవల్ల కొన్ని కేసులు రావడం మూలంగా ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాప్తంగా దర్యాప్తులు నిర్వహించడం జరిగింది. అన్ని పార్టీలవాళ్ళు అందులో ఉన్నారనే అభిప్రాయంతో ఈరోజు ఒక చట్టాన్ని తీసుకురావడంకోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. వాస్తవంగా నిన్న పెద్దలు చంద్రశేఖర్‌గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈమధ్యకాలంలో ఒక ఋణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తే, అందులో హడావిడి తప్ప ఏ విధంగాను ప్రభుత్వానికి ఉపయోగం లేదనే అంశాన్ని ప్రస్తావించారు. పెద్దలు వారిని నేనేమీ తప్పుపట్టడంలేదు. ఆ కార్యక్రమంలో రూ.1,20,000కోట్ల రూపాయల ఋణాలను మంజూరుచేశారు. ఈ దేశం ఒక అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. ఈ దేశంలో ప్రభుత్వాలు అమలుజరుపుతున్న పథకాల తీరుతెన్నులు చూస్తే, ప్రజలకు కనీసం 20 శాతం కార్యక్రమాలు కూడా మనం అందించే పరిస్థితుల్లో ప్రభుత్వాలు లేనందున వారు ప్రైవేటు వ్యాపారాస్తులమీద ఆధారపడుతున్నారు.

మ. 3.50

దీనిని ఎక్స్‌ప్లాయిట్ చేయడం కోసం.. సాధారణంగా వ్యవసాయదారుల రుణాలకు సంబంధించిన అంశంలో ప్రభుత్వం సాయం చేయలేని సందర్భంలో ఈ రోజున ప్రైవేటు వ్యాపారస్థుల మీదనే ప్రజలు ఆధారపడే పరిస్థితి ఉంది. గతంలో కూడా రాష్ట్రంలో ఒక అంశం జరిగింది. మైక్రో ఫైనాన్స్ మీద ఇదేరకమైన అభిప్రాయంతో పెద్దఎత్తున పత్రికలు ఇష్యూ చేశాయి. మనకంటే పేద దేశం, పొరుగుదేశం, చిన్న దేశం, మన దేశం నుండి, పాకిస్థాన్‌లో ఉండి విడిపోయినటువంటి బంగ్లాదేశ్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెడితే ఆ కార్యక్రమం విజయవంతమైంది. ఆ దేశంలో ఈ కార్యక్రమం విజయవంతమైతే, భారతదేశంలో మాత్రం వైఫల్యం చెందడానికి కారణం ఏమిటి? వ్యాపారపరమైన మనస్తత్వం ఉన్న పరిస్థితులు ఉన్న మూలంగా ఇలా జరుగుతోంది.

నేను 1978వ సంవత్సరంలో 200 రూపాయలు వడ్డీకి తీసుకుంటే, 175 రూపాయలు వడ్డీ వ్యాపారస్థుడు ఇచ్చాడు. 25 రూపాయలు ముందే తీసుకుని, నెలకు రూ.12.50పై నాచేత కట్టించాడు. అలాంటి పరిస్థితి నుండి మైక్రో ఫైనాన్స్ వస్తే, దానికి ఏ విధంగా విధివిధానాలు రూపొందించారు? అనేకమైన సంస్థలకు బ్యాంకులు రుణాలు ఇచ్చినట్లుగానే, మైక్రోఫైనాన్స్ వాళ్ల అనేకమందికి లోన్లిచ్చారు. ఒకే సంస్థ 10 మందికి లోన్లు ఇవ్వడం మూలంగా.. ఒక వ్యక్తికి 10 సంస్థలు 10 లోన్లు ఇచ్చాయి. మరి వాటిని ప్రభుత్వం నియంత్రించాలి కదా? ఒక సంస్థకు ఒక జిల్లాలో ఉన్నటువంటి ఒక ఆర్.డి.ఓ సెంటర్ కంటే ఎక్కువ వెళ్లడానికి వీలు లేదని, ఒకే రుణం

ఇవ్వాలని మైక్రోఫైనాన్స్ సంస్థలకు ప్రభుత్వం ఏమన్నా చెప్పగలిగిందా? దాని మీద ఫాలో అప్ చేయగలిగిందా? ఈ ప్రభుత్వమా, ఇంకో ప్రభుత్వమా అన్నది కాదు. పర్యవేక్షించే పరిస్థితులు అతి తక్కువగా ప్రభుత్వాలకు ఉన్న మూలంగా ఇలాంటి ఎక్స్ప్లాయిటేషన్ జరిగితే, అసలు ఆ సిస్టమే తప్పు అనే పరిస్థితికి వెళ్లి రుణాలు కట్టవద్దని అన్నారు. వాస్తవానికి మైక్రోఫైనాన్స్ సంస్థలు ఆంధ్రరాష్ట్రంలో చేసిన కార్యక్రమం తప్పు. అంతే తప్ప ఆ స్కీమ్ తప్పు కాదు. మొత్తం రాష్ట్రంలోనే ఆ సంస్థల్ని ఎత్తేశాము. ప్రభుత్వమే రుణాలు ఇచ్చింది. మరలా రుణాల్ని మాఫీ చేశాము. ప్రజాధనాన్ని ఇప్పుడు మాఫీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ రోజుకు కూడా ప్రభుత్వం ఆలోచించాలి. ఈ యొక్క బిల్లుని ప్రవేశపెట్టే ముందు దీనివలన ప్రజలెవ్వరూ ఇబ్బందులు పడకుండా చూడాలి. ఇలాంటి కార్యక్రమం మూలంగా చాలామంది వడ్డీ వ్యాపారస్తుల్ని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి డబ్బులు వసూలు చేసే కార్యక్రమం మొదలు పెట్టారని చాలామంది చెబుతున్నారు. ఈ బిల్లు విషయంలో అనేక మంది పెద్దలను, బ్యాంకర్లను పిలిపించి విధివిధానాలు రూపకల్పన చేయడంలో కొంత సమయం తీసుకుని, ఈ బిల్లుని సభలో ప్రవేశపెడితే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. ఏదో ఆషామాషీగా ఒక అంశం ఈ రాష్ట్రంలో ఉత్పన్నమైంది కాబట్టి, మనం ఒక బిల్లును పెట్టాలనే ఆలోచన చేసినట్లుగా కాకుండా, బిల్లుని సమగ్రంగా అధ్యయనం చేస్తూ, బ్యాంకర్లని, అనేకమంది శాసన సభ్యులను, అనుభవజ్ఞులైన వ్యక్తులను పిలిపించి వారందరితో చర్చించి ఈ బిల్లుని ప్రవేశ పెట్టాలని నేను అభిప్రాయపడుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

డా.ఎం.వి.వి.ఎస్ మూర్తి: అధ్యక్షా, ఈ బిల్లు రూపొందించిన ఆశయం మంచిదే అవ్వచ్చు. కానీ, ఇందులో రెండు విషయాలు మనం గమనించాలి. ఒకటేమంటే, ఆ అప్పుగా ఇచ్చే డబ్బుకు ఎక్కడి నుండి అకౌంట్ ఫర్ చేస్తున్నాడు అనేది చూడాలి. లెక్కలన్నీ పుస్తకాల్లో నమోదుచేసి, సంవత్సరానికి ఒకసారి ఆడిటింగ్ చేయాలని ఉంది. అలా డబ్బులు తీసుకున్నప్పుడు డిపాజిటర్లకు ఏదైనా గ్యారెంటీ ఉంటుందా, లేదా? లేదంటే అగ్రిగోల్డ్‌లాగా అయిపోతుంది. అందుచేత, what is the security to the depositors and to what extent the deposits of Central Bank or Reserve Bank Rules will apply? అదెక్కడా ఇందులో ఉన్నట్లు నాకు కనిపించలేదు. అందుచేత డిపాజిటర్లకు సేఫ్టీ ఏమిటి? డిపాజిటర్లు తీసుకోవచ్చా, తీసుకుంటే to what extent money lenders తీసుకోవచ్చు? సొంత డబ్బు తీసుకుంటే ఇబ్బంది లేదు. కానీ, సొంత డబ్బుతో ఎవ్వరూ వ్యాపారం చేయరు.

రెండవదేమంటే, What is the higher rate of interest he can charge? రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లు దీనికి అప్లై అవుతాయా, లేదా? లేదంటే మనం ఒక నియంత్రణ ఏదైనా పెట్టామా? అలా నియంత్రణ అనేది లేకపోతే ఇప్పుడు వందకు ఐదారు రూపాయలు వడ్డీ వసూలు చేయవచ్చు. మనం దీనిమీద ఎక్కడా నియంత్రణ పెట్టలేదు. కాబట్టి, ఈ రెండు అంశాల మీద క్లారిటీ ఉంటే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

శ్రీమతి పి. శమంతక మణి: అధ్యక్షా, అధిక వడ్డీల గురించి ప్రభుత్వం తీసుకున్న చర్య చాలా గొప్ప చర్య. అందుకు మన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, మన హోంశాఖా మంత్రి గారికి అభినందనలు తెలుపుతున్నాను. చట్టమైతే బాగానే ఉంది కానీ మామూలుగా మనం గ్రామీణ ప్రాంతాలలో చూసినప్పుడు, రోజువారీగా చిన్న చిన్న వ్యాపారస్థులు కూరగాయలు తెచ్చుకోవడం, చిన్న కిళ్లీ కొట్టు నడుపుకునే వారు దినానికి వడ్డీకి కొంత డబ్బు తెచ్చుకుని, ఆ వ్యాపారం చేసి, తిరిగి సాయంకాలం వడ్డీతో పాటు అసలు కొంత చెల్లించాల్సి

ఉంటుంది. ఇటువంటి వారికి ఈ చట్టంలో ఏమైనా మినహాయింపు ఉన్నదా? చాలా వరకూ గ్రామీణ ప్రాంతాలలో ఒక అనుమానం వచ్చింది. అసలు ఎవ్వరూ వడ్డీకి ఇవ్వకపోతే, రేపు రాబోయే రోజులలో మైక్రోఫైనాన్స్ లాంటి సంస్థలు మరలా చాప క్రింద నీరులాగా వస్తాయా? అప్పుడు మా గతి ఏమిటని పేదవర్గాల వారు అనుకోవడం జరుగుతోంది. దయచేసి, ఈ బిల్లులో చిన్న వ్యాపారస్థులకు ఏమైనా మినహాయింపు ఉన్నదా? అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మెట్టు గోవింద రెడ్డి (స్థానిక సంస్థలు, అనంతపురం): అధ్యక్షా, ఈ బిల్లుని స్వాగతిస్తున్నాము. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు సాధారణంగా 5 శాతం వడ్డీలకు కాకుండా, కేవలం 1 లేదా 2శాతం వడ్డీకి పెద్దరైతులు అప్పులు ఇస్తూ ఉండేవారు. ప్రామిసరీ నోట్లు కూడా రాయరు. పొద్దున్నే ఎవరైనా రైతు వెళ్లి రూ.20,000/- కావాలని అడిగితే ఒక క్యాలెండర్ మీద రాసుకుని ఇస్తూ ఉండేవారు. అంటే, సంవత్సరం తిరిగే సరికి వడ్డీ కడితే మరలా అసలు అడిగే పరిస్థితి ఉండేది కాదు. కానీ, ఈ బిల్లు తీసుకువచ్చిన తరువాత రైతులకు ఖచ్చితంగా ఇబ్బంది అవుతుంది. ఎందుకంటే, నోట్లు రాయించుకుని అప్పులు ఇచ్చే పరిస్థితి పెద్దపెద్ద పట్టణాలలోనే ఎక్కువగా ఉంటుంది తప్ప, గ్రామాల్లో జరగదు. రైతులకు అప్పు కావాలంటే బ్యాంకుల చుట్టూ తిరగలేరు కాబట్టి, చిన్న చిన్న రైతులకు పెద్దరైతులే ఎక్కువగా అప్పులు ఇస్తారు. ఈ బిల్లుని ఖచ్చితంగా అమలు చేస్తే రైతులకు రుణాలు లభించక, పంటలు ఎండిపోయి, రైతుల పరిస్థితి అధ్వాన్నంగా తయారవుతుంది కాబట్టి, ఈ విషయంలో రైతుల గురించి కూడా ఆలోచించి, వారికి అన్యాయం జరగకుండా, పెద్ద రైతులంటే చిన్న రైతులకు హ్యాండ్‌లోన్స్ ఇచ్చే వారు కాబట్టి, ఆ అంశాన్ని కూడా ఈ బిల్లులో పొందుపరచాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రాము సూర్యారావు: అధ్యక్షా, సభలో పెద్దలు, విద్యావేత్తలు, సంఘసేవకులు ఉన్నారు. వారందరికీ మీ ద్వారా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. వడ్డీకి అప్పులు ఇచ్చేవారిని పరిశీలిస్తే దురాశ ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యాపారం చేసి, ఇంకా పెద్ద వ్యాపారం చేయాలి, రూ.5 నుండి 10రూ వడ్డీ రాబట్టుకోవాలని చూస్తుంటారు. అలాగే కొందరు వడ్డీలకు తెచ్చుకున్నవారు కూడా ఉన్నారు. మరొకటి, సమాజంలో ఆడంబరాలు బాగా ఎక్కువయ్యాయనే అంశాన్ని మనందరం గమనించాలి. ఒక వ్యక్తి తన కూతురికో, కొడుక్కో పెళ్లి చేయడానికి రూ.10 లక్షలు ఖర్చు చేస్తున్నాడు. మరోవ్యక్తి రూ.10 కోట్లు ఖర్చు పెట్టి పెళ్లి చేస్తున్నాడు. ఈ పేద సమాజంలో అది అవసరమా? ఒకళ్లు చేస్తున్నారని మరొకరు పోటీకిపోయి ఆడంబరంగా చేస్తున్నారు. ఇలా ఒక ఆర్థికదుస్థితిని తెచ్చుకుంటున్నారు. అందుకని నేను కోరేదేమంటే బాధ్యత గల వ్యక్తులుగా, ఈ సమాజాన్ని బాగు చేసే వ్యక్తులుగా ఆడంబరాలను తగ్గించుకుని, ఆ ఆడంబరాలకు బదులు మంచి పనులు చేస్తే బాగుంటుంది. ఏ పేదవారినైనా నా దగ్గరకు పంపించండి, వారికి ఉద్యోగం వచ్చే వరకు నేను చదివిస్తానని చాలా వేదికల మీద ప్రకటిస్తూ ఉంటాను. కానీ, కొందరు నేను ఇంజనీరింగు చదవాలి, మెడిసిన్ చదవాలి, లేదా మరొకటి చదవాలని అత్యాశలకు పోయి వడ్డీలకు తెచ్చి అప్పుల పాలవడం జరుగుతోంది. అందువల్ల, నేను కోరేదేమంటే సమాజంలో ఆ దిశగా మన ప్రజాప్రతినిధులు కొన్ని కుటుంబాలను ప్రభావితం చేస్తే బాగుంటుంది.

మ. 4.00

అంతేగాకుండా, అధ్యక్షా, మనకు హోం మంత్రిగారు చాలా సందర్భాలలో చక్కని విషయాలు చెపుతున్నారు. గతంలో కొన్ని మైత్రీ సంఘాలు ఉండేవి. మేము కూడా ఈ సంఘాలలో సభ్యులుగా

ఉండి, చాలామందికి అంటే, పోలీసులకు, మరొకళ్ళకు లైజనింగ్‌గా పనిచేసేవాళ్ళం. అదేవిధంగా, ప్రజలు కూడా మా దగ్గరకు వచ్చేవారు. ఆ విధంగా మైత్రీ సంఘాలు తెలుగుదేశం ప్రభుత్వ హయాములోనే ఏర్పడ్డాయి. తిరిగి అటువంటి సంఘాలను ఏర్పాటు చేస్తే, కొంతవరకు ప్రజలతో సంబంధాలు, పోలీసులతో కూడా సంబంధాలు పెట్టుకుని, సమాజంలో ఉన్న దురలవాట్లను, చెడును కూడా కొంతవరకు రూపుమాపడానికి అవకాశం ఉంటుందని తమ ద్వారా గౌరవ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మీరు సమాజాన్నే ప్రశ్నిస్తున్నారు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : ప్రస్తుతం అదే జరుగుతోంది సార్. ఎందుకంటే, ఎక్కడ మనం వెనుకబడిపోతామేమో, మన గౌరవం తగ్గుతుందేమోనని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : సమాజంలో వాళ్ళు మనల్ని పిలుస్తున్నారు, మనం పోతున్నాం, వాళ్ళు చేస్తున్నారు, మనం చేస్తున్నాం. ఈ సందర్భంగా సుమతీశతకంలోని ఒక పద్యం గుర్తుకు వస్తోంది. అప్పిచ్చు వాడు వైద్యుడు అన్న చందంగా పరిస్థితులు ఉంటున్నాయి. ఇటువంటి సమాజాన్ని, దుర్మార్గాన్ని రికవరీ చేసే బిల్లులను తీసుకురమ్మని గౌరవ సభ్యులు చెపుతున్నారు. ఇది వాస్తవమే. హైదరాబాదులోని అఫ్జల్‌గంజ్, సికింద్రాబాద్‌లోని పాట్ బజార్, షరాబ్ బజార్‌లు మనీ లెండరింగ్‌కి పెట్టింది పేరు. పెళ్ళిళ్ళ సమయంలో ప్రజలు అక్కడ నగలు చేయించుకుంటారు. అంతేగాకుండా, మన నగలను కూడా తాకట్టు పెట్టుకుని, డబ్బులు ఇస్తారు. సైకిల్ స్టాండ్‌కి ఏ విధంగా టోకెన్లు ఇస్తారో, అదేవిధంగా వాటికి కూడా టోకెన్లు ఇచ్చి, మనం తిరిగి డబ్బులు కట్టగానే, మన నగలు ఇచ్చేస్తారు. ఆ బజార్లు నిజాయితీకి మారు పేరు. వాటికి ఏ బిల్లులు, కోర్టులు లేవు. కేవలం నమ్మకం, నిజాయతీ మాత్రమే ఉన్నాయి. అటువంటి సమాజం కావాలని గౌరవ సభ్యులు కోరుతున్నారు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, ఎక్కడైనా ఒక చిన్న సంఘటన జరిగినా, మనం కూడా అలాగే స్పందిస్తున్నాం. ఉదాహరణకు ఒక కేసు రిజిస్టర్ అయితే, ప్రపంచం అంతా మునిగిపోయినట్లు, నాశనమయిపోయినట్లు వక్రీకరించడం జరుగుతోంది. ఈ రోజున కాల్‌మనీకి సంబంధించి చూస్తే, చాలా బాధనిపించింది. ఇన్ని రోజుల నుంచి కేవలం ఒక్క కేసే నమోదయింది కానీ, రెండవ కేసు నమోదు అవలేదు. ఎవరూ వచ్చి, ఒక్క ఎవిడెన్సు కూడా చూపించలేదు. అటువంటిదానికి ఈ రోజున ఇంత ప్రక్షాళన చేసినా, దీనివల్ల ఎంతమందిలో ఎన్ని అలజడులు రేకెత్తి ఉంటాయో అర్థం కానటువంటి పరిస్థితి ఉంది. We are all responsible for this. సభలో మనమే ప్రభుత్వాన్ని మీరు ఏం చేస్తారు, ఏం చేయడం లేదని నిలదీస్తాము. అంతేగాకుండా, వీటివలన ఎన్ని క్రొత్త సమస్యలు వస్తాయో, వాటన్నింటికి మనం జవాబులు చెప్పవలసిన పరిస్థితి ఉంది.

శ్రీ రాము సూర్యారావు : అధ్యక్షా, కొడుకులను కన్న వాళ్ళు ఎవరో ఆడపిల్ల తండ్రిని పీడించే ధోరణిలోను, ఆ భావాలలోనే వాళ్ళు ఉంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : రైట్ సార్. Now, reply.

శ్రీ నిమ్మకాయల చిన్నరాజప్ప : అధ్యక్షా, ప్రస్తుత పరిస్థితులలో ఉన్న అంశాలన్నీ మనం చూస్తున్నాం. వాటికనుగుణంగా మనం చట్టాలను తీసుకురావడం జరుగుతోంది. గౌరవ సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మగారు 398 సెక్షన్ ప్రకారం, రూల్సును ఫ్రేమ్ చేయవచ్చని చెప్పడం జరిగింది. ఆయన చెప్పిన వాటిని తప్పకుండా పరిశీలిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. మరొక సభ్యులు వడ్డీరేట్లకు సంబంధించిన అంశాలు చెప్పారు, వాటిని కూడా ప్రభుత్వం పరిశీలించి, అమలు చేసే విధంగా తగిన నిర్ణయాలు తీసుకుంటాము. గౌరవ సభ్యులు శ్రీ చంద్రమోహన్ రెడ్డిగారు చెప్పినట్లుగా, ఖాళీ చెక్కులు, బాండ్లకు సంబంధించిన వాటిపైన కూడా సీరియస్‌గా తగిన చర్యలు తీసుకుంటాము. మరొక సభ్యులు మాట్లాడుతూ, కొన్ని కేసులలో పోలీసులకు సంబంధాలు ఉన్నాయని అంటున్నారు కానీ, కేసు పెట్టి, తనిఖీ అయిన తరువాతనే పోలీసులు ప్రవేశిస్తారు. ముందుగా పోలీసులకు ఎటువంటి అధికారం లేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఎక్కడైనా, ఒక సంఘటన జరిగినప్పుడు అక్కడ లైసెన్సు ఇచ్చిన అధికారి, తనిఖీ చేసినప్పుడు పోలీసులను పిలిపించడం జరుగుతుంది. అప్పుడే, పోలీసులు ప్రవేశించడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు శ్రీ అంగర రామ్మోహన రావు గారు కూడా చిన్న రైతులకు, వ్యాపారస్థుల ఇబ్బందుల గురించి చెప్పారు, తప్పకుండా ఆ అంశాలను కూడా పరిశీలిస్తాము. చిన్న వ్యాపారస్థులకు ఇబ్బంది లేకుండా, లక్ష రూపాయల వరకూ డిపాజిట్లు పెట్టి, వారిని ఆదుకునే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని తమ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, చిన్న వ్యాపారస్థులు, వడ్డీ వ్యాపారులకు సంబంధించి కూడా తగిన చర్యలు తీసుకోమని మరొక గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది, వారికి సంబంధించి కూడా తగిన చర్యలు తీసుకుంటాము. మరికొంతమంది ప్రజలు ఎవరిదగ్గరైనా అప్పులు తీసుకుంటే, వారిదగ్గర ప్రామిసరీ నోట్లు మొదలైనవి కూడా తీసుకుంటున్నారని తెలిసింది, అవి చాలా నేరం, అటువంటి పత్రాలు ఏవైనా దొరికినా కేసు అవుతుందని తెలియజేస్తూ, అటువంటివాటిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, గౌరవ సభ్యులు శ్రీ చంద్రశేఖర్ రెడ్డిగారు చెప్పినట్లుగా కొంతమంది వడ్డీ వ్యాపారస్థులు ఖచ్చితంగా రికార్డులను మెయింటైన్ చేయాలని సూచించారు. వారి సూచనలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుని అమలయ్యేవిధంగా చర్యలు తీసుకుంటాము. మరొక సభ్యులు శ్రీ వీర్రాజు గారు చెప్పినట్లుగా బ్యాంకులు ముందుకు వచ్చి, ఈ అప్పులను తీర్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటే బావుంటుందని సూచించారు. వాటిని కూడా పరిశీలిస్తామని తెలియజేశారు. సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణి గారు కూడా చిన్న వ్యాపారులకు సంబంధించి చెప్పారు. అదేవిధంగా ఇతర సభ్యులు కూడా తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు, వాటన్నింటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**L.A. BILL NO.28 OF 2015**

SRI N. CHINARAJAPPA ( HON'BLE DEPUTY CHIEF MINISTER (HOME): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Money Lenders Bill, 2015" be taken into consideration.

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Money Lenders Bill, 2015" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 41, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 41, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 41, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI N. CHINARAJAPPA ( HON'BLE DEPUTY CHIEF MINISTER (HOME): I beg to move:

"That the Andhra Pradesh Money Lenders Bill, 2015" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Money Lenders Bill, 2015" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

## (౯ ) నీరు-ప్రగతి కార్యక్రమంపై స్టేట్‌మెంట్ :

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, నీరు ప్రగతి కార్యక్రమం క్రింద స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని కరవు రహితంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడి గారి మనః సంకల్పంలో భాగంగా ఈ రోజున నీటి సంరక్షణలో భాగంగా, చాలా పెద్ద ఎత్తున గ్రామాలలో పలు కార్యక్రమాలను చేపడుతున్నాము. గతంలో శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు నీరు-మీరు కార్యక్రమం క్రింద గ్రామాలలో పెద్ద ఎత్తున నీటి కట్టడాలు, చెఱువులు, కాలువల పూడిక తీత, ఇంకుడు గుంతలు మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక దశాబ్దకాలం పాటు అవన్నీ నిర్లక్ష్యం చేయబడి, జలయజ్ఞం చేస్తున్నామనే ఉద్దేశంతో, మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన పనులతో గత ప్రభుత్వాలు వీటిని నిర్లక్ష్యం చేయడం జరిగింది. కానీ, వాటి ప్రభావం వలన సుమారు 25 లక్షల ఎకరాలు గల మైనర్ ఇరిగేషన్ దాదాపు 5, 10 లక్షల ఎకరాలకు తగ్గిపోయిన పరిస్థితులను మనం దశాబ్దకాలంగా చూశాము. అందుకే మనం ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారు తెలుగుదేశం ప్రభుత్వ హయాము రాగానే, రాష్ట్రాన్ని కరవు రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. దగ్గరదగ్గర గ్రామాలలో ఈ కార్యక్రమాలను తీసుకురావడం వలన దాదాపు 15కోట్ల 20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని సుమారు రూ.380కోట్లు వెచ్చించి నీరు-చెట్టు కార్యక్రమం ద్వారా చేయడం జరిగింది. అదేవిధంగా, మరికొన్ని కార్యక్రమాల ద్వారా

పెద్ద ఎత్తున చెక్‌డ్యాములు, ఇతర కట్టడాలు, నీటి కుంటలు, ఇతరత్రా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఇప్పటివరకూ వీటికి సుమారు రూ.2,000కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది.

మ. 4.10

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: మీ అందరికీ కూడా తెలుసు. ఇక్కడ నెల్లూరు జిల్లా వాస్తవ్యులు కూడా ఉన్నారు. డిసెంబరు మొదటివారంలో వీళ్లంతా కూర్చుని కరువుని ఎలా ఎదుర్కోవాలని, రైతాంగానికి ఎలా సమాధానం చెప్పాలని చాలా ఇబ్బందులుపడి మీటింగ్ కూడా పెట్టుకున్నారు. అలాంటిది రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరిగిందని చెబుతూ, కొంతమంది పెద్దఎత్తున రాజీనామాలు చేసి ప్రజల్ని రెచ్చగొట్టాలని ప్రయత్నం చేస్తే, దైవ సంకల్పం లేకపోవడం వల్ల వాళ్లకు కలసి రాలేదు. ఇటీవల కర్నూలు జిల్లాలో తప్ప తిరుమల-తిరుపతిలో, కడప, చిత్తూరు జిల్లాల్లో పెద్ద ఎత్తున వర్షాలు రావడంవల్ల వరదలను ఎలా ఎదుర్కోవాలి, చెరువులను ఎలా కాపాడుకోవాలని జాగ్రత్తలు తీసుకుని, ఎక్కడికక్కడ నీటి సంఘాల అధ్యక్షులు, కొత్తగా ఎన్నికైన వాటర్ యూజర్ అసోసియేషన్స్, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీల అధ్యక్షులు, ఇరిగేషన్ డిపార్టుమెంటు అధికారులందరూ కలసి గ్రామాల్లో ఎక్కడికక్కడ జాగ్రత్తలు తీసుకుని, అవసరమైతే చెరువులకు గండ్లు కొట్టారు, తిరిగి వాళ్లే ఆ చెరువులను కాపాడుకున్నారు. ఎక్కడికక్కడ ఆ విధంగా పని చేయడం వల్ల ఇవాళ సోమశిల ప్రాజెక్టులో 65 టిఎంసిలు, కండలేరు జలాశయంలో 35 టిఎంసిల నీళ్లున్నాయి.

ఆ రోజున కండలేరు జలాశయాన్ని ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావు గారు తవ్విస్తుంటే, ఇంజనీరు శివరామకృష్ణయ్య గారిని అందరూ ఎగతాళి చేశారు. ఎన్టీ రామారావు గారు సినిమాల నుండి వచ్చారు, రాళ్ల క్వారీలు తవ్విస్తున్నాడు, కండలేరు కాదిది రాళ్లపాలు అని ఎగతాళి చేశారు. అటువంటి ఆ క్వారీలోనే ఇవాళ 35 టిఎంసీల నీళ్లు నిలబడ్డాయి. గత సంవత్సరం కృష్ణమ్మ తల్లిని సోమశిలకు తీసుకువెళ్లి ఎనిమిదిన్నర లక్షల ఎకరాల పంటల్ని కాపాడుకున్నాము. ఈ సంవత్సరం కృష్ణమ్మకు వరద రాలేదు. ఈ గండం నుండి నెల్లూరు జిల్లా ఎట్లా బయటపడుతుందా అని అనుకుంటే, దేవుడి దయవల్ల కాలం కలిసొచ్చి పది లక్షల ఎకరాలకు సరిపడా 20 టిఎంసిల నీళ్లు నెల్లూరు జిల్లాలోని చెరువుల్లో ఉన్నాయి. 100 టిఎంసిల నీళ్లు సోమశిల, కండలేరు జలాశయాల్లో ఉన్నాయి. దానివల్ల వ్యవసాయపరంగా కృష్ణా, గోదావరి జిల్లాలకన్నా నెల్లూరు జిల్లా రాష్ట్రంలోనే నెం.1 జిల్లాగా రాబోతోంది.

అదేవిధంగా, రాయలసీమ విషయానికి వస్తే హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులను పెద్దఎత్తున పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఈ రోజు హంద్రీనీవాలో గానీ, కృష్ణా నదికి నాగార్జునసాగర్ నుండి వచ్చింది 61 టిఎంసిలే. ఈ సంవత్సరం శ్రీశైలం ప్రాజెక్టుకు నీళ్లు రాలేదు. అదేవిధంగా పైన ఉన్న ఆల్మట్టి డ్యాం నుండి ఈ సంవత్సరం కనీసం చుక్క నీరు కూడా వచ్చిన పరిస్థితి లేదు. తుంగభద్ర హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సికి చాలా తక్కువ నీళ్లు వచ్చాయి. అందుబాటులో ఉన్న 2.5 టిఎంసిల నీటితోనే ఇటు అనంతపురంలో, అటు కర్నూలులో పంటలు కాపాడుకోవాలి, త్రాగునీటిని కాపాడుకోవాలి. అటువంటి పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న 61 టిఎంసిల్లో, 4 టిఎంసిలు ఇవాళ ప్రకాశం బ్యారేజీ వద్ద మంచినీటి అవసరాలకు ఇచ్చి, ఆ మేరకు ఆ నీళ్లు పట్టిసీమ దగ్గర 5 పంపులు ఆన్‌చేసి 9.87 టిఎంసిలు తీసుకువచ్చి కృష్ణా డెల్టాలోని సుమారు

ఎనిమిది లక్షల ఏడు వేల ఎకరాల్లో ఉన్న సుమారు రూ.2400 కోట్ల విలువైన 12 లక్షల మెట్రిక్ టన్నుల పంటను కృష్ణా జిల్లాలో కాపాడుకున్నాము. ఆ పట్టిసీమ నీటిని ఇటు ప్రకాశం బ్యారేజీకి ఇవ్వడం వల్ల, శ్రీశైలం దగ్గర నుండి కర్నూలు జిల్లాలోని పత్తికొండ, డోన్ ప్రాంతంలో మంచినీళ్లు లేక ట్యాంకర్ల ద్వారా నీళ్లు తోడుకునే పరిస్థితుల్లో ఆ ప్రాంతానికి మంచినీళ్లు ఇచ్చాము. చెరువులకు కూడా నీళ్లిచ్చాము. 7.8 టిఎంసిలు ఇటు కర్నూలు హెచ్ఎన్ఎస్ఎస్–1 ద్వారా, అటు జీడిపల్లికి తీసుకువెళ్లి, అక్కడి నుండి పిఏబిఆర్‌కి తీసుకువెళ్లి, అక్కడ నుండి ధర్మవరం, రాప్తాడు, ఉరవకొండ ప్రాంతాల్లో పెద్దఎత్తున వందల వేలాది చెరువులు కాపాడాము. ఈ సంవత్సరం కూడా మళ్లీ హంద్రీనీవా ఫేజ్–1లో ఎట్లా ఎస్కేప్స్ కట్టుకోవాలి, 12 మోటార్లు ఆన్‌చేసినా పెద్దఎత్తున నీరు పారించేందుకు డిజైన్స్‌లో ఉన్న లోపాలను ఎలా సరిదిద్దాలనే ప్రయత్నాన్ని ఈ రెండు నెలల్లో చేస్తున్నాము.

అట్లాగే, పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని పట్టుపట్టిమరీ ముఖ్యమంత్రి గారు పూర్తి చేశారో, అదే క్రమంలో మార్చి 29 నాటికల్లా 24 పంపులు కూడా పూర్తి చేస్తున్నాము. అదేవిధంగా ఇవాళ రాయలసీమ పట్టిసీమలాగా ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్‌ని త్వరితగతిన పూర్తి చేయాలని ఫిబ్రవరి, మార్చి నెలల్ని మేము టార్గెట్‌గా పెట్టుకున్నాము. మార్చి ఆఖరుకల్లా ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్‌ని పూర్తి చేసి, అక్కడ పంపుల ద్వారా లిఫ్ట్ చేసి తీసుకునే నీళ్లని కె.సి.కెనాల్ ద్వారా కర్నూలు జిల్లాకు మంచినీళ్లివ్వొచ్చు. ఆ నీటిని మళ్లీ హంద్రీనీవా కాలువలో పడేస్తే ఇటు కర్నూలులో గానీ, పత్తికొండ, డోన్ ఏరియా నుండి జీడిపల్లి, అనంతపురంకు గానీ, మళ్లీ పిఏబిఆర్ ద్వారా అనంతపురం జిల్లాలో ఈ సంవత్సరం ఏప్రిల్, మే, జూన్, జూలై దాకా కృష్ణమ్మకు వరద వచ్చేంతవరకు ఆ ప్రాంతాన్ని కాపాడాలి. కాబట్టి, ముఖ్యమంత్రి గారి పట్టుదలతో, మహాసంకల్పంతో పట్టిసీమను ఎట్లా పరుగులెత్తించామో, అట్లాగే రాయలసీమ పట్టిసీమలాగా ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముని కూడా పరుగులెత్తిస్తున్నాము. అదేవిధంగా, హంద్రీనీవాలో ఏదైతే మనం లాస్ట్ ఇయర్ టార్గెట్‌లో పెట్టుకున్నామో, దాని మేరకు మదనపల్లి కెనాల్ పనులు కూడా ఈ సంవత్సరం టార్గెట్ పెట్టుకుని వేగవంతం చేస్తున్నాము. కుప్పం బ్రాంచ్ కెనాల్ క్రింద ఒక్కో నియోజకవర్గానికి, మడకశిర క్రింద హిందూపూర్‌కి నీళ్లు తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా టార్గెట్స్ పెట్టుకుని, జూన్‌కల్లా ఈ పనులన్నీ పూర్తి చేయాలని పనులు వేగవంతం చేస్తున్నాము.

అట్లాగే, గండికోట క్రింద జిఎన్ఎస్ఎస్ వద్దకు చాలాసార్లు ముఖ్యమంత్రి గారిని, నన్ను కూడా డిప్యూటీ ఛైర్మన్ శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి గారు తీసుకువెళ్లారు. గ్రావిటీ ద్వారా అవుకు జలాశయం కానివ్వండి, అవుకు టన్నెల్ పనులు కానివ్వండి, గండికోట జలాశయానికి మనం నీళ్లు తీసుకెళ్లగలిగితే, అక్కడ నుండి నీటిని తీసుకువెళ్లి మనం కడప జిల్లాని బ్రహ్మాండంగా కాపాడుకునే పరిస్థితి ఉంది. 2016లో ఈ టార్గెట్‌ని మనం పూర్తి చేసుకుని, 2017కి చిత్తూరుకి, నగరికి మనం నీళ్లివ్వడానికి ప్లాన్ చేసుకుంటున్నాము.

అదేవిధంగా, వెలుగొండ ఫేజ్–1 మొన్నటి దాకా మూడు, నాలుగు మీటర్లు కూడా ముందుకు కదల్లేని పరిస్థితి ఉండేది. రాయి ఉండటం వల్ల మూడు, నాలుగు మీటర్లు కూడా టన్నెల్ పనులు చేయలేకపోయాము. దేవుని దయవల్ల, సంకల్పబలం వల్ల ఆ రాయి కూడా తొలగిపోయి 8 నుండి 10 మీటర్లు వెలుగొండ టన్నెల్ ముందుకు వెళుతోంది. డెఫినెట్‌గా 2016, డిసెంబరు నాటికి వెలుగొండ ఫేజ్–1 ద్వారా నీళ్లివ్వాలి. ఈ వెలుగొండ ప్రాజెక్టు ద్వారా వెనుకబడిన

ప్రాంతాలైన ప్రకాశం జిల్లా, కడప జిల్లాలోని బద్వేలు ప్రాంతానికి నీళ్లివ్వాలని ఈ కార్యక్రమాలు పూర్తి చేయాలని పనులు పరిగెత్తిస్తున్నాము. అట్లాగే ఫేజ్-2 టన్నెల్ పనులు కూడా మొదలుపెట్టించి పరిగెత్తిస్తున్నాము. దాన్ని కూడా 2017 నాటికి పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాము.

అట్లాగే, ఇవాళ పట్టిసీమ ద్వారా 24 పంపులను పూర్తి చేసి 80 టిఎంసిల నీటిని ప్రకాశం బ్యారేజీకి తీసుకువస్తే, కృష్ణా నదికి వరదలు వచ్చి నీళ్లు వచ్చినప్పుడు మళ్లీ ఆ నీళ్లు సముద్రంలోకి వెళ్లకుండా ఉండాలంటే అక్కడ నుండి గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానాన్ని చేపట్టాలనే విషయమై కూడా ఇవాళ చర్చ పెట్టాము. నీరు-ప్రగతి అనే కార్యక్రమం చేపట్టాము. అధ్యక్షా, మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. మేధావుల్లారా, ఇంజనీరుల్లారా, ప్రజాప్రతినిధులారా, రిటైరైన పెద్దలారా మీరంతా కూడా సలహాలు, సూచనలు మాకివ్వండి. ఇవాళ గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేస్తుంటే కొందరు మమ్మల్ని ఎగతాళి చేసారు. మా మీద ఆరోపణలు చేశారు. ఎన్ని రాళ్లు వెయ్యాలో, ఎంత అడ్డం పడాలో, మా సంకల్పబలాన్ని ఎలా దెబ్బతియ్యాలో అన్ని ప్రయత్నాలూ చేశారు. అయినాసరే, ముఖ్యమంత్రి గారి పట్టుదల ముందు అవన్నీ కూడా కొట్టుకుపోయాయి.

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి జర్మనీ నుండి Bauer and L&T వాళ్లు పంపిన మెషనరీ ఇప్పుడు చెన్నై పోర్టుకు వచ్చి ఉంది. రాబోయే పదిరోజుల్లో వాటిని పోలవరం ప్రాజెక్టు దగ్గరకు రప్పిస్తున్నాము. డయాఫ్రం వాల్వుకు సంబంధించి 5 మీటర్లు వెడల్పు, సుమారు 400 అడుగులు మహానది గోదావరిలో భూగర్భంలోకి వెళ్లాల్సి ఉంటుంది. ఈ రెండు సీజన్లలో మేము కొత్తగా ఒక సంకల్పం తీసుకుని పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన డయాఫ్రం వాల్వు గానీ, స్పిల్ వే గానీ, స్పిల్ వే ఛానెల్ గానీ పూర్తి చేయాలనుకుంటున్నాము. అడ్వాన్సుగా పోలవరం రైట్ కెనాల్‌కు సంబంధించి రూ.2200 కోట్ల మేర పనులు పూర్తి చేసి, బిల్లుల చెల్లింపుల కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపించాము.

ఇటీవల మీరు కూడా చూసే ఉంటారు. భారత ప్రధానమంత్రి గారు కూడా ఎట్టి పరిస్థితుల్లో పోలవరం ప్రాజెక్టుని పూర్తి చేయాలనే ఒక మంచి నిర్ణయాన్ని, ప్రకటనను కూడా చేశారు. జాతీయ ప్రాజెక్టుగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉంది. ఆవేళ ఒక ముందుచూపు ఉండటం వల్ల, మన ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేయకుండానే పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపునకు గురయ్యే 7 మండలాలు మా భూభాగంలో కలిపిన తరువాతే నేను ప్రమాణస్వీకారం చేస్తే దానికి విలువ ఉంటుంది, కాబట్టి మీరు ఇమ్మీడియట్‌గా ఆర్డినెన్స్ ఇవ్వండని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీగారిని ఒప్పించి, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, శ్రీ ఎం. వెంకయ్య నాయుడు గారు, మన రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు, బిజెపి, తెలుగుదేశం పార్టీల లోక్‌సభ, రాజ్యసభ సభ్యులందరూ కూడా కలిసి ప్రధానమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి, ఆ 7 ముంపు మండలాలను మన రాష్ట్రంతో కలిపేలా చూడటం జరిగింది.

అయితే, ఇవాళ గోదావరిలో రెండవ పంట వేయడానికి నీళ్లు లేవు. మూడు, నాలుగు వేల క్యూసెక్కుల నీళ్లు తగ్గిపోయాయి. ఆ సందర్భంలో అప్పటికప్పుడు ముఖ్యమంత్రి గారు సీలేరు నుండి వాటర్ డైవర్ట్ చేసి దాదాపు 5 వేల క్యూసెక్కుల నుండి 7 వేల క్యూసెక్కుల వరకు సీలేరు నుంచి, బలిమెల నుంచి, ఆ ఏడు ముంపు మండలాల నుండి ఇచ్చి ఇవాళ చాలెంజింగ్‌గా తీసుకుని

రబీలో 9 లక్షల ఎకరాల పంటని కాపాడటానికి మా జలవనరుల శాఖ గానీ, ముఖ్యమంత్రి గారి పర్యవేక్షణలో ప్రజాప్రతినిధులందరూ కూడా కష్టపడి కాలువల్లో, డ్రెయిన్లలో ఎక్కడికక్కడ క్రాస్‌బండ్స్ వేసి, డ్రెయిన్లలో ఉన్న నీళ్లని సద్వినియోగం చేసుకోవడం ద్వారా, మెట్టప్రాంతాల్లో కరెంటిచ్చి ఆ రైతులను కాపాడటం జరిగింది.

అధ్యక్షా, గోదావరి జిల్లా రైతాంగానికి మన రాష్ట్ర ప్రజలంతా రుణపడి ఉన్నాము. ఎందుకంటే, రైతు సంఘాల పేర్లు చెప్పుకుని ఇవాళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కావొచ్చు, లేదా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు కావొచ్చు రైతులను రెచ్చగొట్టారు. "నారా చంద్రబాబు నాయుడు నీళ్లు తీసుకుపోతున్నాడు, దేవినేని ఉమా నీళ్లు తీసుకుపోతున్నాడు. మీకు నీళ్లు రావు, మీ పంట పోతుంది, మీ మొదటి పంట పోతుంది, మీరు అడ్డం పడండి, బంద్‌లు చేయండి, ధర్నాలు చేయండి" అనంటే వాళ్లతో ప్రజలు కలిసి రాలేదు, నాయకులు కలిసి రాలేదు.

సా. 4.20

జనవరి, 1 వ తేదీన 2015లో జీ.ఓ ఇచ్చాము. పెద్ద,పెద్ద పత్రికలు, ఛానల్స్ కూడా ఈ పట్టిసీమ ప్రాజెక్టు రెండు సంవత్సరాలలో పూర్తి అయితే గొప్ప అని ఎగతాళి చేశారు. దీనిని ఒక ఛాలెంజ్‌గా తీసుకొని, స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు పెట్టిన పార్టీ పుట్టిన రోజున మార్చి, 29 వ తేదీన గోదావరి గట్టున ఈ పట్టిసీమకు శంకుస్థాపన చేశాము. మార్చి 29 వ తేదీన శంకుస్థాపన చేసి ఏప్రిల్ 20 వ తేదీన పనులను ప్రారంభం చేసి సెప్టెంబర్, 16 తేదీకల్లా గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం చేసిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానిది. నారా చంద్రబాబునాయుడు గారిది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అదే స్ఫూర్తితే ఈరోజు 24 పంపుల ద్వారా 80 టి.ఎం.సీల నీటిని తీసుకువస్తే ఆ నీళ్లను సోమశిలకు ఎలా తీసుకెళ్లాలి, ఇటు కొమ్మమూరి మీదగా బకింగ్‌హాం కెనాల్ ద్వారా తీసుకెళ్లడమా లేకపోతే ప్యారలల్ కెనాల్‌ను తీసుకోవడమా? లేకపోతే లిఫ్ట్ చేసి రైట్ కెనాల్ నుండి కందుకూరు నుండి తీసుకెళ్లడమా అని రకరకాల డిజైన్లు, రకరకాల ఆలోచనలు చేస్తూ, దీని మీద రకరకాలు మేధావులు, ఇంజనీర్లు సలహాలనిస్తున్నారు. అందుకనే చర్చ పెడుతున్నాము. రీజనల్ కాన్ఫరెన్స్‌లు పెడుతున్నాం. యూనివర్శిటీల్లో, కాలేజీలలో, స్కూల్స్‌లో, గ్రామాలలో చర్చ పెడుతున్నాం. 50, 60 సంవత్సరాలకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటిసారిగా మా డిపార్ట్‌మెంట్‌లో ఒక ప్రయత్నం చేశాము. మనకున్న బేసిన్లు ఏమిటీ, మనకున్న వాగులు, వంకలు ఏమిటి? చెక్ డ్యాం ఎక్కడెక్కడ, ఎన్ని ఉన్నాయి అని సర్వే చేయడం జరిగింది. మనకున్న 40,000 చెరువులలో దాదాపు 35,000వేల చెరువులలో ఈరోజు వరకు ఎంతోకొంత మట్టి తీయకలిగాం. చెక్ డ్యాంలు కట్టగలిగాం. ఈరోజు మీ గ్రామానికి సంబంధించిన సమాచారం మీకు ఇస్తాం. వాటికి సంబంధించిన సమాచారం గురించి తెలియజెప్పేందుకు ఒక ఇంజనీర్‌నో, ఒక అధికారినో, ఒక మంత్రినో పిలవవలసిన అవసరం లేదు. ఈ పుస్తకం (నీరు–ప్రగతి) చేతిలో పట్టుకుంటే సమాచారమంతా తెలిసిపోతుంది. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల గురించి తెలియజేసే ఒక ప్రయత్నం చేశాం. అదే విధంగా నీరు–ప్రగతి క్రింద ప్రతి జిల్లా కూడా పుస్తకాలను తయారుచేసి ఆ జిల్లా మంత్రులతో, కలెక్టర్లతో ఇవ్వన్నీ అధికారుల దగ్గరకు, ప్రజాప్రతినిధుల దగ్గరకు పంపిస్తాం. దీని మీద చర్చ జరగాలి. ఈరోజు మండలం, జిల్లా, రాష్ట్రం గురించి సమాచారం ఇచ్చాం. అదే గ్రామస్థాయిలో, మండల స్థాయిలో

చర్చ జరిగితే మన గ్రామంలో చెరువులు ఏమిటి? మన గ్రామంలో నీటి కుంటలు ఏమిటి? ఆ పరిధిలో చర్చలు పెట్టుకున్నట్లయితే దానిలో పాల్గొన్న వారికి బహుమతులు ఇవ్వాలి. నీటి సంఘాలను ప్రోత్సహించాలని 24 వ తేదీన విశాఖపట్టణంలో యూనివర్శిటీ కాన్వకేషన్ సెంటర్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలైన విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన వారితో నీరు-ప్రగతి మీద చర్చ పెట్టాం. దానిలో విజేతలకు బహుమతులు ఇచ్చి, ప్రోత్సహించి ఉత్తరాంధ్రలో కూడా వంశధార, నాగావళిని తక్కువ ఖర్చుతో ఎక్కడ అనుసంధానం చేయాలనే దాని గురించి ఒక ఆలోచన చేస్తున్నాం. అలాగే, తోటపల్లి ప్రాజెక్టును చూస్తే, 10 సంవత్సరాలు, 20 సంవత్సరాలు, దశాబ్దాలపాటు తోటపల్లి, తోటపల్లి అని అనేవాళ్లు. మహానుభావుడు, ప్రతిపక్ష నాయకుడు, మంత్రిగా చేసిన సర్దార్ గౌతు లచ్చన్న గారి పేరును తోటపల్లికి పెట్టి జాతికి అంకితం చేశాము.

(హర్షధ్వానాలు)

ఈ సంవత్సరం రూ.70,000 ఎకరాలకు నీళు ఇస్తే, అక్కడ బంగారం పండుతోంది. ఆ ప్రాంతానికి చెందిన ప్రతిభా భారతి గారిని మీరు అడగండి. ఆ ప్రాంతంలో చెరువులన్నీ కూడా నీళ్లతో కళకళలాడుతున్నాయి. పిల్ల కాల్వలన్నింటిలో డిస్ట్రిబ్యూటర్లన్నింటిని చేయాలని టార్గెట్ పెట్టుకున్నాం. దాదాపు 1,50,000 ఎకరాలకు నీళ్లు ఇవ్వాలి. రేపు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు తోటపల్లి ద్వారా నీళ్లను తీసుకురావడానికి బ్రహ్మాండంగా ముందుకు వెళ్లాలని ఒక కార్యక్రమాన్ని తీసుకోమని ఆదేశాలు ఇచ్చాం. దానికి అవసరమైన నిధులను కూడా సమకూర్చాము. అదే విధంగా, తోటపల్లి ప్రాజెక్టు కడుతున్నప్పుడు ముఖ్యమంత్రి గారికి ఒక ఆలోచన వచ్చింది. ఇంజనీర్లతో సమావేశం ఏర్పాటు చేసి సలహాలను, సూచనలను తీసుకొని ఎక్స్‌పర్ట్ కమిటీ ఒక దానిని వేశారు. వంశధార నీళ్లు సముద్రంలోకి పోతున్న నీటిని అక్కడ ఒక అక్విడెక్ట్ తీసుకొని ఎక్కడా ఇంటర్ స్టేట్ సమస్య లేకుండా, ఎక్కడా ఉన్న ఆయకట్టుకు ఇబ్బంది లేకుండా కాల్వ ద్వారా గ్రావిటీ ద్వారా నీళ్లు ఇస్తే సోంపేట, ఇచ్ఛాపురంకు వెళతాయి. ఎందుకు 3 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వకూడదని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తే మా సీనియర్ ఇంజనీర్లు, చీఫ్ ఇంజనీరు కూడా ఆశ్చర్యపోయి ముఖ్యమంత్రి గారికి వచ్చిన ఆలోచన చాలా బాగుందన్నారు. సోంపేట, ఇచ్ఛాపురంకు సంబంధించి డిపిఆర్‌ను తయారు చేస్తున్నాం. అలాగే, పట్టిసీమ లాగా ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను టెక్కలి ఏరియాలో తీసుకురావడానికి మా అచ్చన్నాయుడు గారు ఒక ప్రయత్నం చేస్తున్నారు. ఆలాగే, వంశధార, నాగావళి తక్కువ ఖర్చుతో అనుసంధానం చేయడానికి దాని మీద ఒక డీటైల్డ్ ప్రాజెక్టును తయారుచేస్తున్నాం. అలాగే, నాగావళి నుంచి వచ్చే నీరు కూడా వేదవతి కానివ్వండి, స్వర్ణముఖి కానివ్వండి ఆ ఆయకట్టు క్రింద ఉన్న భూములు నీటి కోసం ఎటువంటి ఇబ్బంది పడకూడదని ఆ మూడు, నాలుగు నదులను కూడా ఎక్కడైతే బేసిన్లు, సబ్-బేసిన్లు కలపడానికి కూడా డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును తయారు చేస్తున్నాం. ఇవ్వన్నీ చేసుకున్నట్లయితే, బ్రహ్మాండంగా ఉంటుంది. ఉత్తరాంధ్ర జిల్లాల వెనకబాటుతనం వల్ల వలసపోయిన వారిలో మద్రాసులో ఏ బిల్డింగ్ పడిపోయినా మా శ్రీకాకుళం ప్రజలు ఉంటారు. బెంగుళూరులో ఏ బిల్డింగ్ పడ్డా, ఏ అపార్ట్‌మెంట్ పడ్డా మా విజయనగరం తమ్ముళ్లు ఉంటారు. పొలాలను ఉంచుకొని కూడా పంటలు పండకపోవడం వల్ల అక్కడ ఉన్న ప్రజానీకం వేరే ప్రాంతానికి కూలి పనుల కోసం వెళ్లి ఇబ్బందులు పడే పరిస్థితి నుండి ఈరోజు తోటపల్లి నీళ్లు తీసుకురావడంతో ప్రతి ఒక్కళ్లలో నమ్మకం వచ్చింది. ప్రజలలో ధైర్యం వచ్చింది. ఎక్కడికక్కడ భూగర్భజలం పైన ఉంది. మేము ఎందుకు బోర్లు వేసుకోకూడదు,మేము ఎందుకు సాగు చేసుకోకూడదు, మేము ఎందుకు నీటి కుంటలను

త్రవ్వుకోకూడదని అంటుంటే ప్రతి జిల్లాలోని మెట్ట ప్రాంతంలో లక్ష నీటి కుంటలను త్రవ్వమని ఆదేశాలు ఇచ్చాం. దానికి అనుగుణంగానే ఈరోజు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్టణం మూడు జిల్లాలలో కూడా చర్చలు జరుపుతున్నాము. అలాగే, పోలవరం రైట్ కెనాల్‌ను ఒక ఛాలెంజ్‌గా తీసుకున్నాము. రాజశేఖర రెడ్డి గారి టైంలో అది కోర్టులో పడింది. తరువాత ముఖ్యమంత్రులుగా వచ్చిన రోశయ్య గారి, కిరణ్ కుమార్ రెడ్డి గారి టైంలో కాని అవ్వలేదు. మేము పట్టిసీమను తీసుకువస్తామన్నాకూడా అందరి ధీమా ఏమిటంటే.. ఇది హైకోర్టు పరిధిలో ఉంది. దీనికి పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు పెట్టాలి కాబట్టి నీళ్లు నీళ్లు ఎలా ఇస్తారని, ఇస్తే ఒక ఆయన చేయికోసుకుంటామన్నారు. ఒక ఆయన చెవి కోసుకుంటామన్నారు. ఒకాయన మెడ కోసుకుంటానన్నాడు. ఒకాయన రాజీనామా చేస్తానన్నాడు. పట్టిసీమకు నీళ్లు వస్తే నేను అసెంబ్లీకి రానని ఒకాయన అన్నాడు. నిన్న కూడా పట్టిసీమ నీళ్లు తీసుకువచ్చి జగన్మోహన్ రెడ్డి గారికి చూపించాను. ఇది అంతా ఎందుకు చెబుతున్నానంటే.. ఒక సంకల్పం చేసి ప్రభుత్వం కాని, నాయకులు కాని ముందుకు వెళుతుంటే, ప్రతిపక్ష నాయకులు ఇంకా బాగా చేయండని మా మీద దెబ్బలాడి మాకు చెప్పాల్సింది పోయి ఇది అవ్వదు, అవ్వదు అని ప్రయత్నాలు చేశారు. అందుకని పోలవరం రైట్ కెనాల్ 72మీటర్ల కాలువను ఏ విధంగా ఛాలెంజ్‌గా తీసుకొని ప్లాన్ (ఎ) ను త్రవ్వాలంటే మాకు వచ్చే సంవత్సరం జూన్ దాకా పడుతుంది. ప్లాన్ (బి) క్రింద 20 మీటర్లో, 40 మీటర్లో అక్కడ పైపులను వేసి మేము నీళ్లు తీసుకువస్తే ఎగతాళి చేశారు. ఇంతే త్రవ్వారు. అంతే త్రవ్వారు. ఎంత త్రవ్వితే ఏమిటి? ఈ రోజు ప్రకాశం బ్యారేజీకి 8.7 టిఎంసీల కృష్ణా నీటిని త్రాగడానికి, పంటను బ్రతికించుకోవడానికి తెచ్చుకున్నాము. ఈ మేరకు పట్టిసీమ నీటిని రాయలసీమకు మళ్ళించాము.

(హర్షధ్వానాలు)

చంద్రబాబునాయుడు గారు 8 టి.ఎం.సీల నీటిని కృష్ణా డెల్టాకు ఇచ్చి ఆ నీటిని శ్రీశైలం దగ్గర నుండి ఇటు కర్నూలుకు, అటు అనంతపురానికి ఇచ్చాం. రేపు 80 టి.ఎం.సీల నీటిని తీసుకువస్తాము. 80 టిఎంసీల నీటికి తీసుకువచ్చినప్పుడు ఆ మేరకు నీటిని కర్నూలుకు గాని, అనంతపురానికి గాని, చిత్తూరుకు గాని, కడప జిల్లాకు గాని బ్రహ్మాండంగా ఈ గోదావరి నీటిని అందిస్తాము. హంద్రీ-నీవా ఒక ప్రక్క, గాలేరు-నగరి కాలువలల్లో మరొప్రక్క నీళ్లు పారుతుంటే వేలాది, లక్షలాది బోర్లు ఛార్జ్ అయ్యాయి. వందలాది చెరువులు నిండాయి. గతంలో అనంతపురం జిల్లా వాసులు ఈ క్రైసిస్‌లో చాలా ఇబ్బందులు పడేవారు. హంద్రీ-నీవా నీటి వల్ల భూగర్భ జలాలు మరియు చెరువులు నిండాయి. అ ప్రాంతంలో పంటలను, ప్రజలను కాపాడుకోగలిగాము. ఏ విధంగానైతే పోలవరం రైట్ కెనాల్ చేసి చూపించామో, అదే విధంగా మార్చి, 29 వ తేదీ నాటికి పట్టిసీమ పూర్తి చేసి జూన్ నాటికల్లా కాలువ పనులు పూర్తి చేసే విధంగా పనులు వేగవంతం చేశాము. అలాగే, పోలవరం లెఫ్ట్ కెనాల్‌ను కూడా ఛాలెంజ్‌గా తీసుకొని రేపు జూన్ నాటికల్లా పోలవరం లెఫ్ట్ కెనాల్ పూర్తి చేస్తే, అది విశాఖపట్టణానికి మంచినీటిని తీసుకెళ్లుతుంది. దారిలో ఉన్న వాగులు, వంకలు, వర్షపు నీరంతా పోలవరం లెఫ్ట్ కెనాల్‌లోకి పోయేటట్లు చేస్తే ఆ ప్రాంతంలో బ్రహ్మాండంగా భూగర్భ జలాలను పెంచి 180 కిలోమీటర్లు మేర కాలువలో నీళ్లు పారతాయి. ఒక ప్రక్కన పోలవరం హెడ్‌వర్క్స్ దగ్గర పనులను వేగవంతం చేస్తున్నాం. ఎల్&టి జర్మనీ బాయిలర్స్‌ను తీసుకువచ్చి, ఫారిన్ మెషినరీని కూడా తీసుకువచ్చి పనులన్నింటిని వేగవంతం చేస్తున్నాం. 9 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిని అక్కడ బయటకు తీయాలి. మూడు కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిని పవర్ హౌస్ క్రింద అక్కడ ఉపయోగించాలి. అలాగే, 6 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిని బయటకు తరలించాలి.

దానితోపాటు parallel గా పోలవరం లెఫ్ట్ కెనాల్‌ను పూర్తి చేయాలి. గ్యాప్ ఎక్కడెక్కడ ఉంది, ఎక్కడెక్కడ లైనింగ్ ఉంది, ఎక్కడెక్కడ పనులు మిగిలిపోయాయో వాటన్నింటిని పూర్తి చేయిస్తాము. అలాగే, 7 ముంపు మండలాలు మనకు కలిసాయి. పోలవరం హెడ్‌వర్క్స్‌కు సంబంధించి రెండు గ్రామాలలో ఇళ్లు కట్టి రెండు నెలల్లో వాళ్లను కూడా బయటకు పంపిస్తున్నాం. వాళ్లకు ఎక్కడికక్కడ నచ్చజెప్పి, ఆరోజులలో వారికి నష్టపరిహారం సరిగా ఇవ్వక, ప్రభుత్వం ఇచ్చిన డబ్బు దళారులు తినడం వాళ్లకు ఇబ్బందులు వస్తే, మరల క్యాబినెట్‌కు తీసుకెళ్లి మానవతా దృక్పథంతో రూ.60 కోట్లు ఇచ్చి, కొంతమేరకు వారి ఇబ్బందులను తొలగించి వారికి న్యాయం చేశాం. ఈ 7 ముంపు మండలాల్లో ఉన్న నిర్వాసితులకు ఉన్న చాలా సమస్యల గురించి సోము వీర్రాజు గారు కూడా నా దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా వాటన్నింటిని కన్సిడర్ చేసి ఎస్సీ, ఎస్టీ, గిరిజన కుటుంబాల వారు ఎవరైతే ఉన్నారో వాళ్లందరికి కూడా ప్రభుత్వం ఇచ్చే రూ,8,000 కోట్ల నష్టపరిహారాన్ని ట్రాన్స్పరెంట్‌గా ఖర్చు పెట్టినట్లయితే ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బందులు ఉండవు.

సా. 4.30

అందుచేతనే, అక్కడ కొత్తగా ఐ.ఏ.ఎస్.కు ఎంపికైన సబ్‌కలెక్టర్లనందరినీ కూడా ఆ మండలాల్లో నియమించాము. ప్రాజెక్టు ఆఫీసర్, ఐ.టి.డి.ఏ. మరియు సబ్‌కలెక్టర్లను కూడా పెట్టి ఆ ఏడు ముంపు మండలాల్లో పేదవారు ఎవరైతే పొలాలు కోల్పోతున్నారో, ఎవరినైతే ఆర్ & ఆర్ ద్వారా కాపాడాలో, ఎవరికైతే ల్యాండ్ అక్విజిషన్ కింద న్యాయం చేయాలో నూతన చట్టంలో ఉన్న కేంద్రప్రభుత్వ గైడ్‌లైన్ల ద్వారా ఏమేరకు సాయం చేయాలో మొదలైన జాగ్రత్తలన్నీ మేము తీసుకుంటాము.

అదేవిధంగా, పోలవరం లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్‌తో పాటు నేడు గోదావరి-కృష్ణా నుంచి పెన్నాకు నీటిని తీసుకువెళ్లడానికి కూడా సభ్యులందరి సలహాలు, సూచనలు కూడా ఇవ్వాలని మేము కోరడం జరిగింది. నెల్లూరు జిల్లాలో కూడా ఒక్క సోమశిల హైలెవల్ కెనాల్ తప్ప మిగిలినవన్నీ కూడా 2016వ సంవత్సరం కల్లా సంగం బ్యారేజిగానీ, నెల్లూరు బ్యారేజిగానీ పూర్తిచేయడానికి ప్రయత్నిస్తాము. మన ముఖ్యమంత్రిగారు స్వయంగా రెండు, మూడు రోజులపాటు ప్రతి జిల్లాలో పర్యటించి ఒక్కొక్క జిల్లాలో ప్రాధాన్యతా క్రమంలో ఈ సంవత్సరం పూర్తిచేయవలసిన పెండింగ్ ప్రాజెక్టులన్నీ టేకప్ చేయడం జరుగుతోంది. ఎందుకంటే, జలయజ్ఞం, ధనయజ్ఞం చేసినపుడు గతంలో ఏమిచేశారంటే, ఈ మొబిలైజేషన్ అడ్వాన్సులకు కక్కుర్తిపడి ఒకేసారి అన్ని ప్రాజెక్టులను మొదలుపెట్టి, మట్టిపనులు చేసుకుని, కమీషన్లు తీసుకుని ఎవరి దారిన వారు పోయారు. నేడు ఆ పనులన్నీ వచ్చి మా నెత్తిమీద పడ్డాయి. మూడు, నాలుగు సంవత్సరాలపాటు వారు జి.ఓ.నెం. 30 అని చెక్కులు తీసుకున్నారు, చెక్కులు ఇచ్చారు, ఢిల్లీ వెళ్లారు, కిందపడ్డారు, మీదపడ్డారు. నేడు జి.ఓ.నెం. 22, జి.ఓ.నెం. 63 మొదలైనవన్నీ ఇచ్చి మేము పనులను వేగంగా చేయిస్తున్నాము.

అధ్యక్షా, నేను గర్వంగా గుండెలమీద చెయ్యివేసుకుని చెబుతున్నాను, నేడు భారతదేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో మా నాయకుడు శ్రీ చంద్రబాబు నాయుడు గారు రూ. 10,200 కోట్లు ఆంధ్రప్రదేశ్‌లో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఖర్చుచేయడం జరిగింది. ఏ రాష్ట్రానికి వెళ్లి చూసినా ఇన్ని

నిధులు ఏ రాష్ట్రంలోను ఇరిగేషన్ కోసం ఖర్చుచేయలేదు. రూ. 16,500 కోట్లు అప్పులో ఉండి కొత్తగా ఏర్పడిన రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న డబ్బులన్నీ అక్కడ నుంచి ఇక్కడ నుంచి తీసుకువచ్చి రూ. 10,200 కోట్లు చేసి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నాము. మళ్లీ కేంద్రం నుంచి కూడా మన నిధులు రూ. 2 వేల కోట్లు తీసుకురావడానికి కేంద్రమంత్రి ఉమాభారతి గారి దృష్టికి తీసుకువెళుతున్నాము. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి గారు కూడా అమరావతి శంకుస్థాపనకు వచ్చినపుడు పోలవరం రైట్‌కెనాల్‌ను చూశారు. "గర్వంగా ఆంధ్రప్రదేశ్‌ను చూడండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం శ్రీ చంద్రబాబునాయుడు గారు చేసి చూపించారు" అని కేంద్రప్రభుత్వం కూడా అంటోంది. మనదేశంలో కూడా దీనిపై చర్చ జరుగుతోంది. ఎప్పుడో బ్రిటీష్‌వారు చేద్దామని అనుకున్నారు. డా.కె.ఎల్.రావు గారు కూడా చేద్దామని అనుకున్నారు. శ్రీ వాజ్‌పేయి గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కూడా చేద్దామని అనుకున్నారు. కానీ, నేడు శ్రీ చంద్రబాబునాయుడు గారు ఎక్కువ మాటలు చెప్పకుండా తక్కువగా మాట్లాడి ఎక్కువ పనులుచేసి ఆ రెండు నదులను అనుసంధానం చేసి చూపించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లినట్లయితే రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో కూడా చేయవచ్చు.

అధ్యక్షా, కొన్ని విషయాలు తమరిద్వారా నేను రాష్ట్రప్రజల దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. ఇంతకుముందు, పెద్దలు సభ నుంచి వాకౌట్ చేస్తున్నామని చెప్పారు. దేనికి వాకౌట్ చేశారని నేను అడుగుతున్నాను. బచావత్ ట్రిబ్యునల్ కాలపరిమితి 2000 వ సంవత్సరంలో అయిపోయింది. అప్పుడు ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును ఇష్టారాజ్యంగా పెంచాలనే ప్రయత్నాన్ని పైనున్న రాష్ట్రాలు చేస్తే ఆనాడు శ్రీ చంద్రబాబునాయుడు గారు, శ్రీ లాలూ ప్రసాద్ యాదవ్‌గారు, శ్రీ జ్యోతిబసు గారితో సహా ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఒక కమిటీని నియమించి 517.00 మీటర్ల నుంచి 519.00 మీటర్లకు వెళ్లకుండా దానిని కట్టడిచేసి ఆపినపుడు సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ కాలపరిమితి అయిపోయింది కాబట్టి నూతన ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసుకోమని, మూడు రాష్ట్రాలు కలిసి కేంద్రానికి పంచాయితీ చెప్పుకోండి, ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును పెంచేది, లేనిది అనేది మీ రాష్ట్రాలు వాదనలు చేసుకోండి, ఆ వాదనల ద్వారా కేంద్రప్రభుత్వమా లేదా ఆ ట్రిబ్యునలా అని ఒక నిర్ణయం తీసుకుంటుందని సుప్రీంకోర్టు డైరక్షన్ ఇచ్చిన తర్వాత కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కేంద్రప్రభుత్వం అని నిర్ణయించుకుంటే, ఆనాడు ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌ను నియమించడం జరిగింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌ను ఎప్పుడు నియమించడం జరిగిందంటే, 2004వ సంవత్సరం స్వర్గీయ శ్రీ వై.యస్.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా అవగానే వాదనలు ప్రారంభమయ్యాయి. నేను అప్పుడు శాసనసభ్యునిగా, శ్రీ చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్షనేతగా ఉన్నాము. శ్రీ రాజశేఖరరెడ్డిగారు కొత్తగా వచ్చారు, ముఖ్యమంత్రి అయ్యారు, పైనా మాదే, కిందా మాదే అంటున్నారు. పైనా, కింద కాదు, మీరు వాస్తవాలను వినండి, మమ్మల్ని కూర్చోబెట్టి ప్రతిపక్షం మాటలను కూడా వినండి, మొండివాదనలు వద్దు, ముస్లిం రిజర్వేషన్ల కేసులో ఓడిపోయిన స్థితిలో ప్రభుత్వం ఉన్న పరిస్థితిలో, సుదర్శన్‌రెడ్డిగారు అనే తీసివేసిన అడ్వకేట్ జనరల్‌ను తీసుకువచ్చి పునరావాసం కల్పించడానికి కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్‌కు పెద్దగా పెట్టారు. ఆయన ఏమిచేశారంటే, నారీమన్ లాంటి పెద్దవాళ్లు మహారాష్ట్ర, కర్నాటక నుంచి వస్తే, బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు ఆనాడు చాలా మూర్ఖంగా, తెలివితక్కువతనంగా, తెలియకుండా, కృష్ణా డెల్టా కాలువల మీద, నాగార్జునసాగర్ కాలువల మీద వీరు వెళ్లి వాదనలు చేశారు.

హంద్రీ-నీవా, గాలేరు-నగరి లాంటి ప్రాజెక్టులు మహానుభావుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావుగారి మానసపుత్రికలు. 30 నుంచి 40 సంవత్సరాలపాటు రాజకీయాల్లో ఉన్న మీకు కూడా ఆ విషయం తెలుసు. ఆనాడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు తెలుగుగంగ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడానికి ఆ కార్యక్రమాలను చేపడితే మాకు మిగులుజలాలపై కడుతున్నారు, నికరజలాలు కావాలని ఆ మహానుభావుడు సచివాలయానికి వెళుతూ ఉంటే, ఆయన కారుకు కొంతమంది అడ్డంపడ్డారు, ఆయన ఇంటివద్ద గొడవలు చేశారు. ఆ మహానుభావుడికి కోపం వచ్చి ఆనాడు కారు దిగి రోడ్డుమీద కూర్చుని ఒక ముఖ్యమంత్రిగా తన బాధను, నిరసనను ఆయన తెలియజేయడం జరిగింది. ఆ తెలుగుగంగ ప్రాజెక్టు వల్ల నేడు కర్నూలులో, కడపలో, కాళహస్తి, తిరుమల, తిరుపతి ప్రాంతాల్లో అందరికీ తెలుగుగంగ నీరు సర్వం అయింది. అంతేగాక, మద్రాసుకు కూడా మనం దానిద్వారా మంచినీరు ఇస్తున్నాము. అటువంటి తెలుగుగంగ ప్రాజెక్టుకు వారు అడ్డుపడ్డారు.

మిస్టర్ ఛైర్మన్: తెలుగు గంగ ప్రాజెక్టును నెల్లూరు వరకు మాత్రం తెలుగుగంగ అని పిలుస్తారట! నెల్లూరు దాటిన తర్వాత కృష్ణా వాటర్ అని అంటారట! ఎందుకు ఆ పేరు ఆ విధంగా మార్చారు?

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, ఆనాడు ఇంటర్-స్టేట్ ప్రాబ్లమ్స్ అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఇంజనీరు కాకపోయినా ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఎంతో తెలివిగా చేయడం జరిగింది. ఆనాడు assured water, నికరజలాలు కావాలని ప్రతిపక్షనాయకులు రాజశేఖర రెడ్డి గారు కానివ్వండి, X,Y,Z లంతా ఆయనను చాలా ఇబ్బంది పెట్టాలని ప్రయత్నం చేస్తే, ఆయన ఒకటే అన్నారు. “Water is assured” అని ఆయన అన్నారు. Assured water అని అనడానికి ట్రిబ్యునల్‌ను, కోర్టు రూల్స్‌ను మేము ఫాలో అవ్వాలి. ఇంతకుముందు ఆయన అడుగుతూ ఉన్నారు, నీలైతే చెప్పు, ఆయన కథేంటో చెప్పు అని ఆయన అడుగుతున్నారు. ఇవాళ కాదు నేను చెప్పవలసింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వాదనలు జరిగినపుడు శ్రీ రాజశేఖరరెడ్డి గారు రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చారు కాబట్టి హంద్రీనీవా ప్రాజెక్టుకు నికరజలాలు కావాలి, తెలుగుగంగ ప్రాజెక్టుకు నికరజలాలు కావాలి, గాలేరు నగరి ప్రాజెక్టుకు నికర జలాలు కావాలని ఆనాడు చెప్పాలి. కానీ, ప్రాజెక్టులు కట్టుకుంటున్నామని, జలయజ్ఞం చేస్తున్నామని తెలివితక్కువతనంగా ఆనాడు రాష్ట్రప్రభుత్వం వెలుగొండకు గానీ, హంద్రీనీవాకి గానీ, గాలేరు నగరికి గానీ, కల్వకుర్తికి గానీ, నెట్టెంపాడుకి గానీ మేము నికరజలాలు అడగమని చెప్పి, ప్రాజెక్టులు కట్టుకుంటే చాలని చెప్పి రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు డిపార్టుమెంటుతో తెలివితక్కువగా అఫిడవిట్‌ను ఫైల్ చేయించారు. ఇది బయటకు వచ్చిన తర్వాత మీకు పంపిస్తున్నాను. ఈ పేపర్‌ను చూసినట్లయితే మీరు కూడా వారికి రేపు సమాధానం చెబుతారు. ఈ విధంగా వాదనలు చేసి, ఆల్మట్టి ఎత్తును బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌లో 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచుతుంటే నీళ్లు అడ్డంపడలేదు. 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు ముఖ్యమంత్రులు మొదటి జడ్జిమెంట్, రెండవ జడ్జిమెంట్ వచ్చినపుడు అడ్డం పడాలి. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును 519 అడుగులకే ఆపండి, మాకు నికరజలాలు కావాలి, మా ప్రాంతానికి న్యాయంచేయాలని అనవలసిన ఈ పెద్దమనుషులు పదవుల్లో ఉండి, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా వెలగబెట్టి ఈనాడు రాయలసీమ ప్రాంతాన్ని

రెచ్చగొట్టాలి, అన్యాయం జరిగిందని ఈనాడు మాట్లాడుతున్న పెద్దమనుషులు ఏమి సమాధానం చెబుతారు? ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శ్రీ చంద్రబాబు నాయుడు గారు "సుప్రీంకోర్టుకు వెళ్లి స్పెషల్ లీవు పిటిషన్‌ను వేయమని" చెప్పినపుడు రైతులతోపాటు నేను వెళ్లి ఎస్.ఎల్.పి. వేసిన తర్వాత, అప్పుడు శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వం కదిలి రాష్ట్రప్రభుత్వం అఖిలపక్షాన్ని పిలిచి స్పెషల్ లీవు పిటిషన్ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ జడ్జిమెంట్ వచ్చిన తర్వాత ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు వల్ల అన్యాయం జరిగిందని కాంగ్రెస్ రాష్ట్రప్రభుత్వ హయాంలోనే ట్రిబ్యునల్ వాదనలు పూర్తయ్యాయి. వాళ్ల హయాంలోనే జడ్జిమెంట్‌లు వచ్చాయి. వాళ్ల హయాంలోనే రాయలసీమకు అన్యాయం జరిగింది. వాళ్ల హయాంలోనే హంద్రీనీవా ప్రాజెక్టుకు, గాలేరు నగరి ప్రాజెక్టుకు నికరజలాల కేటాయింపులు చేయలేదు. ఈనాడు ఆ పెద్దమనుషులు వచ్చి మేము కృష్ణాజలాల మీద చర్చను పెట్టాము, మీరు మాట్లాడలేదు అని అంటున్నారు. స్పీకర్ గారి హక్కుల గురించి, స్పీకర్ గారి విధుల గురించి, మీ గురించి కూడా బయట వారు మాట్లాడుతూ ఉన్నారు. వారు చేసిందంతా చేసి మళ్లీ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలని, రైతులను రెచ్చగొట్టాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయాలన్నీ రాష్ట్రప్రజలకు తమరిద్వారా తెలియాలనే ఇవన్నీ చెబుతున్నాను.

అధ్యక్షా, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మీద సుప్రీంకోర్టులో వాదనలు జరుగుతున్నాయి. రాష్ట్రవిభజన జరిగిన తర్వాత ఏదైతే సెక్షన్ 89 ఏవిధంగా నాలుగు రాష్ట్రాలా, రెండు రాష్ట్రాలా అని చెప్పి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌లో కూడా ఒక మెంబర్ లేకపోవడం వల్ల అది వాయిదా పడుతూ వస్తోంది.

సా. 4.40

కొత్త మెంబర్ ఒకాయన జాయిన్ అవ్వాలి. ఆయన జాయిన్ అయిన తరువాత మార్చి, ఏప్రియల్ లోపు ఆ వాదనలను వింటారు. మన ప్రభుత్వ వాదనలను కూడా వింటారు. తరువాత కేంద్రప్రభుత్వం తన వాదనలు చెబుతుంది. దానిపైన బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ చెప్పేదానిపై మనకొక అవగాహన వస్తుంది. ఈనాడు మనం చూస్తే, వచ్చిన నీళ్లు ఆలమట్టి ద్వారా వచ్చే నీటిని అక్కడి వాళ్లు వాడేసుకున్నారు. తరువాత తుంగభద్ర ద్వారా వచ్చిన నీటిని కర్ణాటక వాళ్లు వాడేసుకున్నారు. మనకు నీళ్లు రాని పరిస్థితి ఉంది. శ్రీశైలం ఆయకట్టుకు వచ్చిన 61 టిఎంసి నీళ్లే నల్గొండ, ఖమ్మం, కృష్ణా మెట్ట ప్రాంతం, ప్రకాశం, కోటిపల్లి, హైదరాబాదుకు మంచినీళ్లుగా ఉపయోగిస్తున్నాము. ఈ విధంగా ఈ 61 టిఎంసి మంచినీళ్లతోనే రెండు రాష్ట్రాలలోని కోట్లాదిమంది ప్రజలు జూన్, జులై దాకా బ్రతకాలి. ఇప్పటికే 30 టిఎంసిలు అయిపోయాయి. మిగిలిన 30 టిఎంసి నీళ్లతోనే రెండు రాష్ట్రాలు సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు కృష్ణా రివర్ వాటర్ బోర్డు ముందు కూర్చుని ఇచ్చిపుచ్చుకునే విధంగా 4 టిఎంసిలు ఇటు, 2 టిఎంసిలు అటు, 2 టిఎంసిలు హైదరాబాద్ మంచినీళ్లకు ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ ముందుకు వెడుతున్నాము. అదే విధంగా సుప్రీంకోర్టులో కూడా మన రాష్ట్రం తరఫున వాదనలు వినిపిస్తాము. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కూడా వాదనలు వినిపిస్తాము. తప్పకుండా రాయలసీమ ప్రాంత ప్రజల ప్రయోజనాలను, హక్కులను పరిరక్షిస్తాము. ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతం కాదు, బ్రహ్మాండంగా ముందుకు వెళుతుందని తెలియచేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు గ్రావిటీ ద్వారా 2018 నాటికి నీళ్లు ఇవ్వాలనేది మా సంకల్పం. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాము. గోదావరి డెల్టా, కృష్ణా డెల్టా, పెన్నా డెల్టా మోడ్రనైజేషన్ పనులు ఎప్పటినుండో పెండింగ్‌లో ఉన్నాయి. రెండవ పంట

మార్చినాటికి తీసుకుని, ఏప్రియల్, మే నాటికి ఇవన్నీ బాగు చేయాలి. ఈ కాలువలన్నీ సరిచేసుకోవాలి. గత సంవత్సరం 130 టిఎంసిలు ఉంటే వాటితో కృష్ణా డెల్టాలో 11 లక్షల ఎకరాలు పంట పండించాము. కానీ, ఈ సంవత్సరం 34 టిఎంసిలతో 8 లక్షల 7 వేల ఎకరాలు పండించాము. చరిత్రలో ఇదొక రికార్డు. 130 టిఎంసిలు ఎక్కడ, 34 టిఎంసిలు ఎక్కడ? రైతు ఏ విధంగా రియాక్ట్ అవుతాడు? ఆ రోజున నీళ్లు లేవు అని స్టేట్‌మెంట్ ఇచ్చి చేతులు దులుపుకుంటే, రైతు కూడా ముందుకు వచ్చేవాడు కాదు. కానీ, ఇది ఒక నాయకుడి మహా సంకల్పం. పట్టిసీమ ద్వారా గోదావరి నీళ్లు తీసుకురావాలి. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాను కాపాడాలి. ఆ మేరకు ఈ నీళ్ల ద్వారా రాయలసీమ రతనాల సీమ కావాలి అని, హార్టీకల్చర్ హబ్ కావాలని కోరుకుంటున్నాము. ఇందాక మా రాయలసీమ తమ్ముళ్లు కూడా చెప్పారు. హార్టీకల్చర్ మీద పంట వేసిన రైతు లక్ష కాదు, రూ. 5 లక్షలుతీసుకున్నారని చెప్పారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ పెండింగ్ పనులు చేసుకున్నట్లయితే, రాయలసీమ బ్రహ్మాండంగా హార్టీకల్చర్ హబ్ అవుతుంది. రతనాల సీమ అవుతుంది. ట్యాంకులు, చెరువులు, ఎక్కడికక్కడ చైన్ ట్యాంక్స్ కలుపుకోవాలి. అవన్నీ రాయల కాలంలో త్రవ్విన చెరువులు అధ్యక్షా. తంబళ్లపల్లి గుమ్మ సముద్రం తమరికి తెలుసు. ఫిబ్రవరి, 19 న నీరు–చెట్టు కార్యక్రమం క్రింద ముఖ్యమంత్రిగారు పలుగు వేయడానికి ఆ ఊరు వెడితే, వైయస్ఆర్ పార్టీ ఎమ్ఎల్ఏలు అడ్డం పడడానికి ప్రయత్నం చేశారు. ఒక మంచి కార్యక్రమం చేద్దామని వెడితే ఇదీ పరిస్థితి. "40 సంవత్సరాల నుండి చెరువులలోకి నీళ్లు రాలేదు, ఈయన వచ్చి త్రవ్వుతాడంట. డబ్బులు పాడు చేస్తున్నారు, మేం అడ్డం పడతాము" అంటూ ఆ ఎమ్ఎల్ఏలు మాట్లాడారు. ఇవాళ గుమ్మసముద్రం చెరువు కింద రూ.4 లక్షలు ఖర్చు పెట్టాము. ఆ చుట్టుప్రక్కల 2 వేల ఎకరాలలో పంట పండటమే కాకుండా, గ్రౌండ్ వాటర్ ఛార్జ్ అయి బోర్లుకు నీళ్లు వచ్చాయి. తంబళ్లపల్లి నియోజకవర్గంలో గుమ్మసముద్రం చెరువు స్ఫూర్తినిస్తుంది. ఈ నీరు–చెట్టు అనేది నిరంతర ప్రక్రియ. దయచేసి ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి, ప్రతి ఒక్క నీటి సంఘ అధ్యక్షుడు, జన్మభూమి గ్రామ సభ్యులందరూ కూడా భాగస్వాములు కావాలని కోరుతున్నాను.

నీరు చెట్టూ కార్యక్రమం మరియు ఉపాధి హామీ పథకం క్రింద, ఫారెస్ట్, పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అన్ని శాఖలను సమన్వయం చేసుకుని రూ.2,000 కోట్లు ఖర్చు చేశాము. ఈ సంవత్సరం కూడా ఖర్చు పెడతాము. గత సంవత్సరం ఎవరైతే చేసుకోలేదో, గత సంవత్సరం ఎవరైతే ఆపివేశారో వాళ్లందరూ మళ్లీ భాగస్వాములు అవండి. అనంతపురం జిల్లాలో పంట సంజీవని కింద లక్ష కుంటలు తవ్వుతున్నాము. ఇప్పటికే మొదలుపెట్టాము. 25,000 కుంటలు పూర్తయ్యాయి. ఒక సెంటు, రెండు సెంట్లు ఈ విధంగా రైతుకు ఏ విధంగా కలిసి వస్తే ఆ విధంగా రైతుకు మేలు చేకూర్చే తీరుగా ప్రభుత్వ ఖర్చుతో కుంటలు త్రవ్వుతున్నాము. మళ్లీ ఏదన్నా ఇబ్బంది వచ్చినప్పుడు ఒక ప్లాస్టిక్ కవర్ వేసుకుని దాంట్లో నీళ్లు పెట్టుకుని రెయిన్ గన్ కింద మొబైల్ స్ప్రింక్లర్లను కూడా ఇచ్చి పంట కాపాడాలి. ఆ ప్రాంతంలో నీళ్లు తెచ్చి, ఆ కుంటలో పోసి మొబైల్ స్ప్రింక్లర్లను పెట్టి చుట్టుపక్కల పొలాలను కాపాడాలని మేము ఒక లక్ష ఎకరాలను కాపాడేందుకు వంద కోట్లను ఈ సంవత్సరం ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం ప్రాథమిక రంగ మిషన్ కింద వ్యవసాయాన్ని, ఇరిగేషన్‌ను ఫస్ట్ ప్రయారిటీ సెక్టార్‌లో తీసుకోవడం జరిగింది.

అనంతపురం జిల్లాలో క్రిందటి సంవత్సరం అబ్దుల్ కలాం గారిని తీసుకువెళ్లి వారితో ప్రారంభం చేయించాము. ఇప్పుడు నీరు ప్రగతి కార్యక్రమం గురించి నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి గారు భారత రాష్ట్రపతిని కలవడం జరిగింది. నీరు ప్రగతి కార్యక్రమం కొరకు భారత

రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారిని వారి వీలునుబట్టి ఈ నెల 29 లేదా 30 వ తేదీన రమ్మని ముఖ్యమంత్రిగారు కోరడం జరిగింది. వారికి ఈ కార్యక్రమాలను రెయిన్ గన్‌లను చూపించాలి. పీజో మీటర్‌ను ప్రతి కంప్యూటర్‌లో, ఐపాడ్‌లో, ఆన్‌లైన్‌లో చూడవచ్చు. ప్రతి ఒక్కరు వారి గ్రామాలలో ఏ మేరకు భూగర్భ జలాలు ఉన్నాయో చూసుకోవడానికి వీలుగా ఆన్‌లైన్‌లో తీసుకువస్తున్నాము. ఈ దేశంలో ఈ విధమైన కార్యక్రమం మొట్టమొదటగా మన రాష్ట్రంలో జరిగింది. 1254 పీజోమీటర్లను పెడుతున్నాము. పది స్క్వేర్ కిలోమీటర్లలో ఒక పీజో మీటర్‌ను పెట్టినట్లయితే, ఆటోమేటిక్‌గా రికార్డయి అది ఆన్‌లైన్‌లో ఐపాడ్‌లోకి వచ్చేస్తుంది. ఎందుకంటే, అధ్యక్షా, ఒకే ప్రాంతంలో నీళ్లు లేక పంటను బ్రతికించుకోవడానికి 10, 15 బోర్లు వేసి అప్పులపాలవుతున్నారు. ఆత్మహత్యలు జరుగుతున్నాయి. సాంకేతికంగా మనకు ఎంత లోతులో భూగర్భజలాలు ఉన్నాయో తెలిసినట్లయితే, ఆ ప్రాంత ఇంజనీర్లు గానీ, వ్యవసాయ శాఖాధికారులు గానీ, రైతులకు బాబూ! మీ ప్రాంతంలో భూగర్భ జలం ఈ మట్టంలో ఉంది, టెక్నికల్‌గా ఈ విధంగా వచ్చింది ఇక్కడ నీళ్లు పడే పరిస్థితి లేదు, అక్కడ వేసుకోమని చెప్పే అవకాశం ఉంది. టెక్నికల్‌గా ఆ విధంగా చేసేందుకు దగ్గరదగ్గర రూ.27 కోట్లు ఖర్చుపెట్టి 1254 పీజోమీటర్లకు గాను 554 పీజో మీటర్లను పెట్టాము. మొన్ననే విజయవాడలోని నా కార్యాలయం దగ్గరే పీజోమీటర్‌ను పెట్టి 6 గంటల నుండి 10 గంటల వరకూ పరిశీలించి చూస్తే, రెండు అడుగుల నీటిని వాడినట్లు తెలిసింది. పీజోమీటర్ ద్వారా బీసెంట్ రోడ్డు ప్రాంతంలో 6 గంటల నుండి ఆన్ చేసి చూశాము. తరువాత ఎంత నీటిని వాడారని 10 గంటలకు లెక్కచూస్తే రెండు అడుగుల నీటిని వాడినట్లుగా చూపించింది. ఈ విధంగా సాంకేతింగా మనం ఎంత వాడుతున్నామో, ఎక్కడ ఎంతమేరకు నీళ్లు ఉన్నాయో అన్నీ తెలుస్తున్నాయి. కాబట్టి, ప్రజాప్రతినిధులు అందరూ కూడా సహకరించాలని కోరుతున్నాను.

ఎటువంటి ప్రాంతీయ విద్వేషాలు లేకుండా ఎక్కడ నీళ్లు ఉంటే అక్కడ నీటిని కాపాడాలని, వేరే ప్రాంతానికి కూడా నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళుతున్నాము. నాగావళిలో నీళ్లుంటే వేదవతిని, స్వర్ణముఖిని, వంశధారను బ్రతికించాలి. ఆ విధంగా మనం చేయగలగాలి. ఈ 50,60 సంవత్సరాలలో మనం చేసిందేమిటంటే, ఈ నీళ్లు నావి, ఈ నీళ్లు నావి, కింద నువ్వు పోయినా ఫరవాలేదు ఈ చెరువు నీళ్లు నేనే ఆపుకుంటాననే సైకాలజీతో ఉన్నాము. ఇప్పుడు అలా కాకుండా ఎక్కడ కరవుంటే, ఎక్కడ ఇబ్బంది ఉంటే అక్కడ దానిని రూపు మాపాలని ఈ రాష్ట్రాన్ని కరవు రహితంగా చేసి ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి మహాసంకల్పానికి, జలదీక్షకు మీరందరూ సహకరించాలని పేరు పేరునా కోరుకుంటున్నాను. ఈ నీరు–చెట్టు కార్యక్రమంలో అందరూ భాగస్వాములై 24వ తేదీన నాలుగు జిల్లాల రీజినల్ కాన్ఫరెన్స్‌కి విశాఖపట్టణంలోని యూనివర్శిటీ కాన్వొకేషన్ సెంటర్లో హాజరు కావాలని కోరుకుంటున్నాను. అలాగే, 26వ తేదీన గుంటూరు జిల్లా అమరావతి రాజధాని ప్రాంతంలో పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నీటి సంఘాల రీజినల్ కాన్ఫరెన్స్‌ను పెట్టబోతున్నాము. అందుకు నీటి సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు హాజరవుతారు. 29,30వ తేదీన అనంతపురం జిల్లాకు భారత రాష్ట్రపతి గారు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. అధ్యక్షా, ఈ దేశంలో జైసల్మేర్ తరువాత అతి తక్కువ వర్షపాతం గల ప్రాంతం మరియు కరవు ప్రాంతం ఏదంటే, అది అనంతపురం జిల్లా. అందుకని దానిని టార్గెట్ చేసుకుని అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు ప్రాంతాలన్నింటినీ కూడా మనం కాపాడుకోవాలి. ఉత్తరాంధ్రలో పంట నీటిని ఉపయోగించుకోవాలి. వీటన్నింటినీ అనుసంధానం చేసుకోవాలి. ఈ

నదుల అనుసంధానానికి, నీరు-చెట్టు, నీరు-ప్రగతి కార్యక్రమాలన్నింటికీ మీ అందరి సలహాలను, సూచనలను ఆహ్వానిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా. 4.50

శ్రీ సోము వీర్రాజు: అధ్యక్షా, రాష్ట్రంలోని13 జిల్లాలలోని అన్ని అంశాలలో ప్రభుత్వం ఈరోజు సక్రమంగా, సమగ్రంగా ఆలోచించడానికి ప్రధానమైన కారణం కలిసున్నంతకాలం విడిపోతే అమెరికా, కలిసుంటే అడవిలాగా ఉండేది. ఆ అమెరికాలోకి వెళ్తోంది ఈరోజు ఆంధ్రప్రదేశ్. మన ప్రాంతంలో ఉన్న వనరుల్ని ఏ విధంగా రక్షించుకుంటూ, ప్రజలకు ఉపయుక్తమైన పరిస్థితుల్ని నిర్మాణం చేసుకునే సంకల్పం ఆంధ్రరాష్ట్రంలో ఏర్పడడానికి ప్రధానమైన కారణం రాష్ట్రం విడిపోవడం. నేను ఒక మూడు సంవత్సరాల క్రితం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి కుంట వెళ్ళి సీలేరు డ్యామ్‌ను చూడడం జరిగింది. 1956 సంవత్సరం నుండి తెలంగాణ కావాలన్న పెద్ద మనిషి కె.సి.ఆర్. ప్రస్తుత తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి, ఆయన మేనల్లుడు అయిన హరీష్‌రావు అప్పట్లో తూనికాకు కాంట్రాక్టర్‌గా ఉండేవారు. అప్పుడు సీలేరులో యూనిట్ పవర్ 26 పైసలకు ఉత్పత్తి అయ్యేది. మొత్తం 460 మెగా వాట్స్ పవర్ జనరేషన్‌ను, శబరి నది నుంచి తమ ప్రాంతంలో వ్యవసాయ సమయాల్లో రెండోపంటకు నీళ్ళు తీసుకోవాలని, అలాగే సీలేరు పవర్‌ను కూడా తాము తీసుకోవాలనే ఆలోచనను వాళ్ళ మామయ్యకు చెప్పడంవల్ల, మనయొక్క తూర్పుగోదావరి జిల్లాలలో గడిచినటువంటి మండలాలు కూడా తమకే కావాలనే ఆలోచన చెయ్యడంవల్ల మన ప్రాంతం కూడా కావాలనే పరిస్థితి వాళ్ళలో మొదలైంది. అయితే మనం కలిసున్నంతకాలం ముఖ్యమంత్రులు ఎవరున్నా, నీటిపారుదలశాఖమంత్రి ఎప్పుడూ తెలంగాణా వ్యక్తే అవ్వడంమూలంగా, వారు తెలంగాణాకు అనుకూలంగా నీటి వనరులను మలచుకోవడంవల్ల మన ఆంధ్ర ప్రాంతం నీటి విషయంలో వెనుకబడే పరిస్థితులు ఏర్పడ్డాయి. వాళ్ళను సంతృప్తిపరచాలనే ఆలోచనతో మన ప్రాంతంలోని రాజకీయ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాలకు అన్యాయం జరిగినా ఆ ప్రాంతంతో కలిసుండాలనే ఆలోచనతో ఉండేవారు. అయితే ఈరోజు మనం నష్టాల నుంచి బయటపడే పరిస్థతి వచ్చింది. ఈ డాక్యుమెంటరీ విజన్ అంతా కూడా ఇవాళ మన 13 జిల్లాలయొక్క అభివృద్ధిమీద దృష్టి సారించే పరిస్థితి రావడంవల్ల ఇంత చక్కగా మన మంత్రివర్యులు మనకన్నీ విశదీకరించడం జరిగింది.

రాష్ట్ర విభజన జరిగిన తరువాత భారతీయ జనతాపార్టీ ఒక్కటే ఈ రాష్ట్రానికి పునః ప్రణాళిక తయారుచేసి అద్వానీగారి దగ్గరికెళ్ళి భద్రాచలం కూడా మన ఆంధ్రాప్రాంతంలో కావాలని, ఒకవేళ భద్రాచలం దగ్గరున్న ముంపు మండలాలు ఒకవేళ తెలంగాణాలో ఉంటే విపరీతమైన ఇబ్బంది వస్తుందని అద్వానీగారితో చెప్పడం జరిగింది. అలాగే 26వ తేదీన ప్రధానమంత్రి ప్రమాణస్వీకారం చేస్తుంటే, దానికన్నాముందే 24వ తేదీన చంద్రబాబునాయుడుగారిని భారతీయ జనతాపార్టీ బృందం కలసి ప్రధానమంత్రి ప్రమాణ స్వీకారం కంటే ముందుగానే పోలవరం ఆర్డినెన్స్ తీసుకురాకపోతే, ఈ ముంపు మండలాలు మన ప్రాంతంలో కలవదనీ, అప్పాయింట్‌డే కంటే ముందు ఆర్డినెన్స్ రాకపోతే ఈ రాష్ట్రానికి కె.సి.ఆర్‌తో చాలా ఇబ్బంది వస్తుందని మీరు ముఖ్యమంత్రి అయినా పోలవరం కట్టే అవకాశముండదని తెలియజేయడం జరిగింది. అలాగే వెంకయ్యనాయుడుగారితోపాటు, భారతీయ జనతాపార్టీ బృందం ప్రధానమంత్రిగారిని కలిలసి వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. తదనుగుణంగా 26వ తేదీన ప్రమాణస్వీకారం చేసిన

ప్రధానమంత్రి 27వ తేదీన కేబినెట్ సమావేశంలో పోలవరంపై ఆర్డినెన్స్ చేయడం మూలంగా ఇవాళ పోలవరం ముందుకెళ్ళడానికి అవకాశమొచ్చిందని మీ అందరికీ తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈరోజు నీటి విషయంలో శ్రద్ధాశక్తులతో ఆలోచిస్తున్నందుకు ప్రభుత్వానికి హృదయపూర్వకంగా అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

దీంట్లో ఒక ప్రధానమైన అంశాన్ని మంత్రివర్యులు ప్రస్తావించారు. నీరు–చెట్టు విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఉపాధిహామీ పథకంలో భాగంగా ఈ సంవత్సరం రూ.2500 కోట్లు ఖర్చుపెట్టాలని నిర్ణయించారు. గత సంవత్సరం రూ.2000కోట్లు ఖర్చుపెట్టడం జరిగిందని మంత్రివర్యులు చెప్పారు. దీనిలో ప్రధానమైన పని నీటి లభ్యతగురించి పూడిక తీయడం కోసమనే విషయాన్ని మనందరం గమనించాలి. మంత్రివర్యులు కూడా గమనించాలి. చెట్లు, పూడికలకు రూ.2000 కోట్లు ఖర్చయ్యింది. వీటికి సంబంధించి ఇవాళ మంత్రిగారు అనేకరకాలైన మార్గదర్శకాలను ఇచ్చారు. అసలు మట్టి తీయడానికి సుమారు రూ.1500 కోట్లు ఖర్చయ్యింది. ఈ మట్టిని ఎవరైనా సరే మీరు ఉచితంగా తీసుకెళ్ళి మీ భూములు నింపుకోండంటే రైతులే మట్టి తీసుకెళ్ళి బయటవేయమని చెప్పడంవల్ల, రూ.1500కోట్లను వేరేదానికి వినియోగించమని మంత్రిగారికి సవినయంగా మనవి చేసుకుంటున్నాను. ప్రభుత్వం లోడింగ్ ఛార్జీలు పెట్టాల్సిన అవసరంలేదు. వారే లోడింగ్ ఛార్జీలు పెట్టుకుని మట్టిని పట్టుకెళ్తారనేది నా అభిప్రాయం.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: రాయలసీమ, ఉత్తరాంధ్రలలో రూ.360కోట్లు ప్రొక్లెయిన్స్ పెట్టి మట్టితీశాము. ఉపాధిహామీ పథకం కింద పేదవాళ్ళకి పని కల్పించి వాళ్ళతోనే మట్టిని తీయించాము. ఉభయగోదావరి జిల్లాలలో మట్టికొరత చాలా ఉంది. కనుక ఆ మట్టిని తీసుకెళ్ళడానికి రైతులు ముందుకొస్తారు. కానీ ఉత్తరాంధ్ర, రాయలసీమ నాలుగు జిల్లాలు, ప్రకాశం జిల్లా, నెల్లూరు మెట్టప్రాంతంలో చాలా ఇబ్బందులున్నాయి. కాబట్టి ఉపాధి హామీకింద చేయాల్సి వచ్చింది. 15కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి బయటికి తీసుకెళ్ళారు. ఈ మట్టి అంతా పొలాలకి, ఇళ్ళకు, చేలకి, రహదార్లకి వెళ్ళాయి. తప్పనిసరిగా అన్ని జాగ్రత్తలూ తీసుకున్నాం.

శ్రీ సోము వీర్రాజు: జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రామసభలు జరగాల్సి ఉంది. అనేకమంది అధికారులతో దాంట్లో కమిటీ వేశారు. అయితే నేను పరిశీలించిన చోట ఎక్కడా కూడా గ్రామసభలు జరగలేదు. ఇంకా మంత్రిగారిని వ్యక్తిగతంగా కలిసి కొన్ని విషయాలు చెప్తాను. ఒక రూ.40కోట్లు ఒక జిల్లాలో ఏం జరిగిందనేది ఆర్.టి.ఐ యాక్ట్ ప్రకారం తీశారు. అది కూడా మంత్రిగారికి నేను నివేదిక ఇస్తాను. ఆ దృష్ట్యా ఈ నిధులను ఇంకా విజ్ఞతతో వినియోగిస్తే ఆంధ్ర రాష్ట్రం ముందుకు వెళుతుందనే అభిప్రాయంతో ఈ అంశాన్ని నేను ప్రస్తావిస్తున్నాను తప్ప మన విజన్‌పై అవగాహనతోనే మాట్లాడుతున్నాననే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. అలాగే ఈ చెట్టు–నీరు అంటే మట్టితీయడం, చెట్లు పెంచడం. ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమంద్వారా 10 కోట్ల చెట్లను పెంచమన్నారు. అలాగే ప్రజల్ని కూడా 40కోట్లచెట్లు పెంచమన్నారు. ఈ పదికోట్ల చెట్లు ప్రతీ జిల్లాలో ఒక కోటి చెట్లను ఒక్కొక్క ఫారెస్టు డిపార్టుమెంట్ ద్వారా పెంచుతున్నారు. నేను తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన డాక్యుమెంట్స్ తెప్పించాను. 14 నర్సరీలను తూర్పుగోదావరి జిల్లాలో సోషల్ ఫారెస్టు డిపార్టుమెంట్ పెంచడం జరిగింది. అయితే ఇందులో పెంచినటువంటి మొక్కలు నీటిమట్టాన్ని పెంచే మొక్కల్ని పెంచాలి, కానీ నర్సరీలలో 70 లక్షల కేజురైనా మొక్కల్ని పెంచారు. అంటే భూములోనుంచి నీటిని లాగేటటువంటి మొక్కల్ని పెంచారు.

సా. 5.00

గౌరవ సభ్యులకు గత కౌన్సిల్ మీటింగులో చెప్పాను, ఈ మీటింగులో కూడా చెబుతున్నాను. ఈ మొక్కలను పెంచడానికి దయచేసి సోషల్ ఫారెస్ట్రీకు ఇవ్వొద్దు. నీరు చెట్టు కార్యక్రమంలో 10కోట్ల మొక్కలను పెంచాలనుకున్న వాటిని నర్సరీలకు ఇవ్వండి. వారు పెంచి అప్పగించే విధానాన్ని అవలంబించండి. స్వతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు సోషల్ ఫారెస్ట్రీ వాళ్లు మొక్కలను పెంచుతూనే ఉన్నారు. నిజంగా ప్రభుత్వం వారు ప్రతీ సంవత్సరం వందకోట్ల రూపాయలు సోషల్ ఫారెస్ట్రీకి మొక్కలు పెంచడానికి ఇస్తున్నాము. ఆ మొక్కలు నిజంగా పెరిగినట్లయితే మన రాష్ట్రంలో కరవు ఉండేది కాదు, రాయలసీమలో కరవు ఉండేది కాదు. ఏ మొక్కా ఎక్కడా పెరగదు, కోటి మొక్కలు తీసుకెళ్లి హైస్కూల్ బిల్డింగులలో పడేస్తారు. పూర్తిగా కరప్షన్ మైండ్‌ని మార్చాలి. ఈ మొక్కలు పెంచే విధానాన్ని పూర్తిగా మార్చాలి. మొక్కలు పెంచడానికి కాకుండా, మొక్కలు పెంచిన తరువాత డబ్బులు ఇస్తామని చెప్పండి. చెట్టు నీరు కార్యక్రమంలో రూ.250కోట్లు ఖర్చయింది. తెలంగాణా వాళ్లు ఈ యొక్క నీటి విషయంలో మనల్ని ఇబ్బంది పెట్టాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన ప్రాంతంలో ఉండే అనేకమంది ఇంజనీర్లను పిలిపించి ప్రాజెక్టుల గురించి ప్లాన్ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో రెండవ ఫేజ్‌ను ముఖ్యమంత్రి గారు ఇప్పుడే ప్రారంభించాలి. లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి కె.సి.ఆర్ గారు అనేక కార్యక్రమాలు ప్రారంభించారు. మనం ఆలస్యం చేస్తే ఉత్తరాంధ్ర జిల్లాలలో సెకండ్ ఫేజ్ పోలవరం ద్వారా వచ్చే నీళ్లు లిఫ్ట్ ఇరిగేషన్‌ని వెంటనే ప్రారంభించి ట్రిబ్యునల్స్‌కు సమాచారం ఇచ్చి ఉత్తరాంధ్ర జిల్లాలను రక్షించాలని, మీ డాక్యుమెంట్‌లో ఆ అంశాన్ని కూడా చేర్చాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.జె చంద్రశేఖర రావు : అధ్యక్షా, నీరు – ప్రగతి అనే అంశం మీద మంత్రిగారు చాలా అద్భుతమైన పిక్చర్‌ని రంగు రంగులతో చాలా ఆకర్షణీయంగా చూపించారు. మొన్న ఈ డిప్రెషన్ వలన రాయలసీమ, నెల్లూరు ప్రాంతాలలో గత 20 సంవత్సరాలలో లేనటువంటి పద్ధతులలో వర్షాలు పడడం వలన మాన్‌సూన్ వలన పడితే మనం అర్థం చేసుకోవచ్చు. అవి పడినందువలన నీరు ప్రగతి గురించి మనం ఇంత నిమ్మళంగా శాంతంగా మాట్లాడుకుంటున్నాము. నేను కర్నూలు అనంతపురం జిల్లాలను మా పార్టీ తరఫున హంద్రీనీవా కు పిల్లకాలువలు తీసేందుకు వారం రోజులు నేను కూడా తిరిగాను. కర్నూలు అనంతపురంలో అనేక సదస్సులకు హాజరయ్యాను. నేను మీకు మనవి చేసేదేమంటే ఇక్కడ మనం మాట్లాడుతున్న అంశాలు ఈ పుస్తకంలో రాసిన అంశాల కంటే రెండింతలుగా రాయలసీమ ప్రాంతంలో 4,5 పుస్తకాలు ప్రింట్ చేయబడ్డాయి. వివిధ స్వచ్ఛంద సంస్థలు, నీటిపారుదల నిపుణులు కలిసి తయారు చేసిన పుస్తకాలు ఉన్నాయి. మాలాంటి వాళ్లం నీటి పారుదల నిపుణులం కాదు కాబట్టి ఈ పుస్తకం చదివినప్పుడు బాగానే ఉంది అనిపిస్తుంది. వారి పుస్తకం చదివినప్పుడు అన్యాయం జరుగుతోందని అనిపిస్తుంది. ఎందుకంటే ఆ విషయాలకు సంబంధించిన అనుభవం ఆ నిపుణులకు మాత్రమే అర్థం అయ్యే అంశము. నేను మనవి చేసేది ఏమంటే రాయలసీమ అయినా, ఉత్తరాంధ్ర అయినా మొత్తం 13జిల్లాలు మనవే అయినప్పుడు ప్రధానమైన శ్రీశైలం బ్యారేజీలో 854అడుగులకు సంబంధించిన నీటి స్థాయిని ఈ ప్రభుత్వం ఎలా ఖాయం చేయబోతోంది. పోలవరం వచ్చిన తరువాత కూడా మీరు 80టిఎంసీలు తీసుకుంటే

వారికి 35టిఎంసీలు ఇచ్చి ఆ తరువాత మీరు దానిని తీసుకుపోయి కృష్ణాలో వేసి, ఆ కృష్ణాలో ఉండే ఆయకట్టుకు బదులుగా పోతిరెడ్డిపాడు లోకి మీరు తీసుకుంటే ఆ పోతిరెడ్డిపాడు నుండి హంద్రీనీవాకు, గాలేరు నగరీకి పెట్టేందుకు కావాల్సిన కాలువలు, పిల్లకాలువలు, చెరువులు నింపడం అనే అంశం మీద చిన్న చిన్న విషయాల మీదకు వెళ్లి మాట్లాడే సమయం లేదు. అంత ఓపిక, నాలెడ్జ్ నాకు లేవు. మీ దగ్గర సమాచారం ఉంటుంది, మీరు ఏదైనా ప్రశ్నిస్తే సమాధానం చెప్పేంత నాలెడ్జ్ నాకు లేదు. కానీ ముఖ్యమంత్రి గారు, మంత్రులు కాలువల మీద తిరిగారు. రాయలసీమ ప్రజల మనసులను హృదయాలను అర్థం చేసుకునే మనసు ఉంది. కాదని అనడం లేదు. కానీ ఈ రోజుకు కూడా అంటే వర్షం వచ్చినప్పటికీ కూడా రాయలసీమ ప్రాంతాలకు తీవ్రమైన వివక్ష జరుగుతున్నదనే భావన సామన్య రైతులలో, ప్రజలలో ఉన్నది. ఆ విషయాన్ని గమనించాలి. ఆ విషయాన్ని గమనించినప్పుడు మీకు assured water ఎలా వస్తుంది? పోలవరం ద్వారా వచ్చే assured water గాని, పట్టిసీమ ద్వారా పంప్ చేస్తున్న వాటర్ గాని, శ్రీశైలంలో 854టిఎంసీలు పైగా నీరుండి, దానిలో నుండి మీకు ఒక పంటకో, రెండు పంటలకో, త్రాగునీటికో, చెరువులు నింపడానికో ఈ విధంగా మేము గ్యారెంటీ ఇస్తున్నాము అనే దానిని సాంకేతికంగా, ఆచరణరీత్యా రుజువు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం తక్షణమే ఉన్నది. వాళ్ల మూర్ఖులు, వీళ్ల తెలివైనవాళ్లు అనే మాటలు పనికిరానివి. మనం అందరం ప్రజలమే. ప్రజలలో మూర్ఖులు, తెలివైనవాళ్లు ఉన్నారు. అతి తెలివైనవాళ్లు ఉన్నారు. కాబట్టి ప్రజలందరికి నచ్చచెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. ఆ కార్యక్రమం నిర్వహించడంలో ప్రభుత్వం ఇంతవరకూ సక్సెస్ కాలేదనే విషయాన్ని నేను వారి దృష్టికి తెస్తున్నాను. 854టిఎంసీలను శ్రీశైలం బ్యారేజీలో మెయిన్‌టెయిన్ చేస్తూ, పోతిరెడ్డిపాడు నుండి హంద్రీ-నీవా, గాలేరు-నగరికి, రాయలసీమకు కచ్చితంగా, నికరంగా ఎలా తీసుకుపోతారనేది అత్యంత కీలకమైన సమస్య. దానికి సంబంధించి నీళ్లు వస్తాయని అంచనా ఉండదు. గోదావరికి సంబంధించిన ప్రాజెక్టుల మీద ఈరోజో, రేపో మహారాష్ట్ర వారితో వారు చర్చించబోతున్నారు. అయితే మనకు ఏమీ ఇబ్బంది లేదు. కానీ శ్రీశైలంలో ఉండే కుడి-ఎడమ కాలువలకు సంబంధించి వారి విద్యుత్ అవసరాలకు ఇక్కడ మనకు కృష్ణాలో అదను తప్పిన సందర్భాలలో లేదా గోదావరిలో, కృష్ణాలో ఒకేసారి వరదలు 10,15రోజుల తేడాతో వచ్చినప్పుడు ఈ నీళ్లు దానిలోకి తీసుకోవడానికి అవకాశం లేనప్పుడు ఈ రకరకాలైన permutations and combinations వాటర్‌కు సంబంధించి ఉంటాయి కాబట్టి వీటినన్నింటిని దృష్టిలో పెట్టుకుని, పాజిటివ్ అంశం ఏమిటి, నెగిటివ్ అంశం ఏమిటి అనే వాటిని అంచనా వేసి, గత 20-30 సంవత్సరాలలో ఉన్న వ్యవహారం ఏమిటి, ఒకవేళ ఏదైనా exigency వస్తే దానిని మీట్ అవ్వడానికి ఏవిధంగా ఎప్లాన్, బి ప్లాన్ పెట్టుకుంటామో అటువంటివి ఏమిటనే నచ్చచెప్పాల్సిన అవసరం ఉంది. అలాగే ఇప్పుడు పూల సుబ్బయ్య ప్రాజెక్టుకు సంబంధించి దానిలో మొదలు పెట్టి ఎన్నాళ్లయ్యింది? జలయజ్ఞం మొదలు పెట్టినప్పుడు మేము మా పార్టీ తరఫున డా. వైఎస్.రాజశేఖరరెడ్డి గారి దగ్గరకు వెళ్లి ఇవన్నీ పెట్టొద్దండి, ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు మొదలు పెట్టి ఒకటి పూర్తయ్యాక మరొకటి చేయండి, అన్నీ మొదలు పెట్టి ఎక్కడివి అక్కడ పూర్తికాకుండా ఆగిపోతాయని చెప్పినప్పటికీ ఆయన పెడచెవిన పెట్టడం జరిగింది.

సా. 5.10

అయినప్పటికీ, ఆ మొబలైజేషన్ నిధులు, మరొక దానికోసమైనా పనులు మొదలయ్యాయి. ఈరోజున మీరు పట్టిసీమకు సంబంధించిన నీటిని తీసుకుని అక్కడ పోస్తున్నారంటే, ఆ రోజున

త్రవ్విన కాలువలే ఉపయోగపడ్డాయి కదా. ఆ కాలువలు లేకుండా, మొత్తం శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారు, లేక తెలుగుదేశం ప్రభుత్వమో పట్టిసీమ నుంచి నీరు సరాసరి అక్కడి వరకూ వెళ్ళలేదు. కాబట్టి, అన్యాయాలు, మోసాలు, అక్రమాలు ఎన్ని జరిగినా, కొంత పని జరిగిన నేపథ్యంలో ఆ పనులను ఫూలప్ చేసి, పట్టిసీమ ద్వారా కొంత కార్యక్రమాన్ని నెరవేర్చినా, మీరు చేశారు కాబట్టి, దాని గురించి చెప్పుకోండి, మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఎందుకంటే, కొన్ని కార్యక్రమాలు మీరు కూడా చేశారు. నేను తమ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, this is not sufficient. ప్రస్తుతం జరుగుతున్నదానికంటే, మీరు ఎక్కువగా ప్రచారం చేసుకుంటున్నారు, అది బూమరాంగ్ అవుతుంది.

(అంతరాయం)

అధ్యక్షా, మాకు ఎవరి మీద కోపం లేదు. మరొకరి మీద ప్రేమ లేదు. గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు వారి మీద కూడా మేము ఇలాగే విమర్శించాము. వాళ్ళు వినలేదు. ఇవన్నీ మీరు వింటారో, లేదో మీ ఇష్టం. అధ్యక్షా, నా పాయింట్ ఏమిటంటే, వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నెల్లూరు జిల్లా మెట్ట ప్రాంతం ఉదయపూర్, సాలూరు, కనిగిరి మొదలైన ప్రాంతాలకు వరదాయిని. ఆ ప్రాజెక్టు పూర్తికాకపోతే, అక్కడి పనులు ఏమీ కావు. మీరు ఎన్ని రకాలుగా ఏం చేసినా పనులు కావు. కడప జిల్లాకు సంబంధించిన రాయచోటి ప్రాంతానికి కూడా ఈ ప్రాజెక్టు ఆధారం. కావున వాటికి ఎక్కువ డబ్బులు కేటాయించి, యుద్ధ ప్రాతిపదికపైన ఆ పనులను పూర్తిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్యక్షా, గత సంవత్సరం ప్రభుత్వం కరవు మండలాలను ప్రకటించింది. ఈ సంవత్సరం కూడా కరవు మండలాలను ప్రకటించారు. ఇప్పటివరకు ఇన్ని సంవత్సరాలుగా ప్రకటించిన అంశాలలో ప్రకాశం జిల్లా రెండవ స్థానంలో ఉంది. ఎక్కువగా కరవు పీడిత మండలాలుగా ఉన్నటువంటివి గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రకటించిన నివేదికలలో మొట్టమొదటిది అనంతపురం జిల్లా, రెండవది ప్రకాశం జిల్లా ఉన్నది. కానీ, ప్రకాశం జిల్లా మాత్రం ఈ వెనుకబడిన జిల్లాల లిస్టులో నాలుగు జిల్లాలు రాయలసీమవి, మూడు జిల్లాలు ఉత్తరాంధ్రవి ఉన్నాయి కానీ, ఎందులో కాకుండా ప్రకాశం జిల్లాను మాత్రం వెనుకబడిన జిల్లాల లిస్టులోకి తీసుకురావలసిన అవసరం ఉన్నది. వెనుకబడిన జిల్లాల ప్రత్యేక అభివృద్ధి నిధులను ప్రకాశం జిల్లాకు కూడా కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్యక్షా, నీరు అనేది where there is a water, there is a civilization. అది యుగయుగాల నుంచి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వార్త. ఎక్కడైతే నీరు లేదో, అక్కడ ఆందోళనలు, ఉద్యమాలు, రక్తపాతాలు జరిగాయి. అందుకోసం నేను తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేది ఏమిటంటే, నియోజక వర్గాలకు నిధులను ఏర్పాటు చేసి, ప్రతి ఎం.ఎల్.ఎ., ఎం.ఎల్.సి.లు వారి నియోజక వర్గాలలో ఉన్న చెఱువులు, కుంటలకు సంబంధించి, ఒక సంవత్సరంలో మీరు కేటాయించిన ఒకటో, రెండో కోట్ల రూపాయలను నీరు, చెట్ల అభివృద్ధికి మాత్రమే ఖర్చు పెట్టాలని, ఆ నిధులను జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో చేసినట్లయితే, భూగర్భ జలాల నీటిమట్టం పెంచేందుకు ఉపయోగపడుతుంది. అధ్యక్షా, తమ ద్వారా మేము ఇచ్చే సలహాలను గౌరవ మంత్రిగారు తీసుకుని అమలు చేస్తే సంతోషం.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు దూరదృష్టితో నీరు–ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి, 7 బిట్స్ క్రింద, 5 క్యాంపెయిన్ మోడ్స్ క్రింద అన్ని అంశాలను నీరు, విద్యుత్తు, మొదలైన అన్ని అంశాలను చేపడుతూ, వీటికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుతం నీటిపారుదల శాఖా మంత్రిగారు చాలా చక్కగా మనమే ప్రాజెక్టుల దగ్గరకు వెళ్ళి చూసినంతగా, వారు చేసిన కృషిని వివరించినందుకు ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. డెప్యూటీ ఛైర్మన్ గారు కూడా అదే నమ్మకంతో, వారు కూడా ఒక సంకల్పాన్ని తీసుకున్నారు, వారి సంకల్పం కూడా త్వరలో నెరవేరాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

పట్టిసీమ కార్యక్రమాన్ని చూసిన తరువాత పోలవరం ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత పట్టిసీమకు రావలసిన నీరు ఏదైతే ఉందో, ఆ 3, 4 సంవత్సరాల సమయం కూడా వృథా కాకూడదనే ఆలోచనతో ఈ రకంగా పంపులను పెట్టి, కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని అందించడం కోసం పట్టిసీమ ద్వారా నీటిని తీసుకువచ్చారు. దీనివలన ఎంతో నీరు ఆదా అవడంతోపాటు, మనకు వరదలు వచ్చినప్పుడు ఎక్కువ నష్టం తగ్గడానికి కూడా అవకాశం ఉంటుంది. ఈ మధ్య చెన్నై నగరాన్ని చూసినట్లయితే, అక్కడ ఇటువంటి మెకానిజం లేకపోవడం వల్ల ఆ నగరం అంతా అతలాకుతలమైపోయింది. గతంలో విజయవాడ నగరం కూడా ముంపుకు గురయ్యింది. కానీ, ప్రస్తుత ప్రణాళికల ద్వారా నీరు ఎక్కువ వచ్చినప్పుడు ఆ నీటిని సముద్రంలోకి వెళ్ళకుండా కాపాడడంతోపాటు, ముంపు ప్రాంతాలను తగ్గించుకుని, నష్టాలను తగ్గించుకోవడానికి, నదుల అనుసంధాన విధానం, ఈ పట్టిసీమ కార్యక్రమాలు చాలా చక్కగా ఉపయోగపడతాయి. అంత దూరదృష్టిలో ప్రభుత్వం ఈ రకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక సస్యశ్యామలమైన రాష్ట్రంగా తయారు చేసి, మనం పండించిన పదార్థాలను ఇతర రాష్ట్రాలు, దేశాలకు పంపించే స్థాయికి తీసుకువచ్చి, కరవును దూరం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోంది.

అయితే, ప్రధానంగా, మా విజయనగరం జిల్లాకు సంబంధించి ఎన్నో ఏళ్ళుగా, ఉన్న ప్రాజెక్టులను చూస్తే, మన ముఖ్యమంత్రిగారు గతంలో తోటపల్లి రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేస్తే, ఈ రోజు వరకూ ఆ పనులు పూర్తి కాలేదు. కానీ, ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రిగారు ప్రమామణ స్వీకారం చేసిన తరువాత, మంత్రిగారు మా ప్రాంతానికి వచ్చి విజిట్ చేశారు. మరల ముఖ్యమంత్రిగారు వచ్చి, ఒక రాత్రి సమయం అక్కడ ఉండి, ఆ పనులను పర్యవేక్షించి అక్కడి ప్రజలతో మమేకమై సంబంధిత కలెక్టరు గారికి ఆదేశాలను జారీ చేసి, ఏవైతే పెండింగ్ అంశాలు ఉన్నాయో, అంటే, ముంపు ప్రాంతాలను ఖాళీ చేయించి, వారికి పునరావాసం కల్పించడం, ఇతర టెక్నాలజీలను కూడా త్వరితగతిన పూర్తి చేసి, తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అంతేగాకుండా, ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఆ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ, అక్కడ ఉన్న అధికారులను కూడా పరుగులు పెట్టించి, ఆ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేకర రావుగారు చెప్పినట్లుగా, గత ప్రభుత్వాలు ప్రాజెక్టు కాలువలను త్రవ్వితే, ప్రస్తుతం చేపట్టబోయే పనులకు సులువైందని అన్నారు. అది కావచ్చు. ఎందుకంటే, ఏ కార్యక్రమమైనా, ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలనే లక్ష్యం పెట్టుకుని, వాటిని పూర్తి చేస్తే, ఎవరైతే పూర్తి చేశారో, ఆ క్రెడిట్ అంతా వారికే దక్కుతుంది. కానీ, ఆ విధంగా

చేయకుండా, నిధులను వృథా కానివ్వకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతున్నారు.

గతంలో జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించినప్పుడు, ప్రతిచోట ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయించడం ద్వారా భూగర్భంలో నీటి స్థాయిని నిల్వ ఉంచేట్లుగా శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఈ రోజున పంట సంజీవని అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు తీసుకురావడం వలన పొలాలలో నీరు నిల్వ ఉండేట్లుగా ఒక చక్కని కార్యక్రమాన్ని తీసుకుని, వాటి ద్వారా ప్రజలలో చైతన్యం, స్ఫూర్తిని తీసుకురావడం జరుగుతోంది. అలాగే, రాయలసీమ ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులు పడకుండా, వేసిన పంటలు నష్టపోకుండా, రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకుని, అన్ని వర్గాల వారిని సంతృప్తి పరచాలనే దృఢ సంకల్పంతో మరియు రాష్ట్రం విడిపోయిన ఈ సందర్భంగా మరింత శ్రద్ధ తీసుకుని ఆయన ఈ కార్యక్రమాలను చేస్తున్నందుకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే, బ్రిటీష్ కాలం నుంచి ఉన్న చెఱువులు అన్యాక్రాంతమైపోవడం వలన మరల రాష్ట్రంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి, ప్రభుత్వ చెఱువులను పరిరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. అంతేగాకుండా, ఏజెన్సీ ప్రాంతాలైన విజయనగరం, శ్రీకాకుళం, పాడేరు ప్రాంతాలలో ఎక్కువగా కొండల పైన ఎస్టీలు ఉంటున్నారు. వారికి నీరు అందుబాటులో లేకపోవడం వల్ల, అందుబాటులో ఉన్న నీరు కలుషిత మవడం వలన, ఆ నీరు త్రాగి అక్కడి ప్రజలు ఎక్కువగా ప్రమాదాల బారినపడి మరణించడం జరుగుతోంది. కాబట్టి, ప్రస్తుతం ఎగువ ప్రాంతాలకు నీరును ఏ విధంగా అందజేసి ప్రజలను ఏ విధంగా కాపాడుతున్నారో, అదేవిధంగా ఈ ప్రజలకు కూడా మంచినీరు అందించి, వారిని కాపాడేందుకు తగిన ప్రణాళికలు చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

తాడిపత్రి ప్రాంతానికి కూడా నీరును అందించారు కానీ, ఆ నీరు పైకి వెళ్ళకుండా, క్రిందకే ఎక్కువ వెడుతోంది తప్ప, అక్కడి ప్రాంతాలలోని రైతులు చాలా ఆందోళనలు చేస్తున్నారు. కుడి, ఎడమ కాలువలకు సంబంధించి నీరు ఇచ్చే ముందుగానే, ఎగువ ప్రాంతాలకు నీరును అందించేందుకు ఒక కార్యక్రమాన్ని అందించాలని కోరుతున్నాను. అదేవిధంగా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో నదుల అనుసంధానం చేసిన తరువాత వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని, వలస కూలీలను తగ్గించి, జీవనోపాధిని పెంచడం కోసం అనుసంధాన కార్యక్రమాలను తీసుకున్నారో, ఆ కార్యక్రమాలన్నీ కూడా వేగవంతం చేయాలని తమ ద్వారా కోరుకుంటూ, నీటిపారుదల శాఖ మంత్రిగారు అన్ని అంశాల పైన చక్కగా క్లారిఫికేషన్స్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అలాగే, ఈ చెట్లు నాటే కార్యక్రమానికి సంబంధించి చూసినట్లయితే, మా ప్రాంతంలోని పాఠశాలల్లో ఎక్కువగా చెట్లు నాటుతున్నారు. కానీ, ఆ మొక్కలు బ్రతకడం లేదు. అందుకు కారణం, ఆ పాఠశాలలకు ప్రహరీ గోడలు లేకపోవడమే. వాటిమీద కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

సా. 5.20

శ్రీ రాము సూర్యారావుః అధ్యక్షా, నేను పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించిన వ్యక్తిని కాబట్టి చెబుతున్నాను. నేను పట్టిసీమ ద్వారా నీళ్లిచ్చే కార్యక్రమాన్ని స్వయంగా చూశాను. అందుకు మంత్రి గారిని అభినందిస్తున్నాను. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి జాతీయ ప్రాజెక్టు అన్నారు. కానీ, ఒరిస్సా ప్రభుత్వం, అక్కడి ప్రజాప్రతినిధులు ఈ ప్రాజెక్టుని బాగా వ్యతిరేకిస్తున్నారు. దయచేసి, గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు వాళ్లను ఒప్పించే కార్యక్రమాన్ని త్వరగా చేపడితే మంచిదని నా అభిప్రాయం, నా కోరిక, నా విజ్ఞప్తి. అలాగే, పోలవరం ప్రాజెక్టు పునరావాసానికి సంబంధించిన భూములను కొందరు అమ్ముతున్నారు. ఆ విషయాన్ని మంత్రి గారి దృష్టిలో కూడా పెట్టాము. వారు కలెక్టర్ గారికి ఫోన్ చేసి చర్యలు తీసుకున్నారు. అక్కడ దళారీ వ్యవస్థ ఉంది. ఆ వ్యవస్థను రూపుమాపేందుకు మంత్రి గారు మరింత శ్రద్ధ తీసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పునరావాసం కార్యక్రమంలో కొన్ని గ్రామాల ప్రజలు ఇంకా కన్విన్స్ అవ్వడం లేదు. జిల్లా యంత్రాంగం మరింత శ్రద్ధ తీసుకుని, వాళ్లందర్నీ ఒప్పించి పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః అధ్యక్షా, మంత్రి గారిచ్చిన వివరణలో ఒకట్రెండు అంశాలను నేను అడగదల్చుకున్నాను. ఒకటేమంటే – వంశధార నది మీద కరకట్టల నిర్మాణానికి చాలాకాలం క్రితమే ఇరిగేషన్ డిపార్టుమెంటు ఆమోదం తెలిపినా, దానికి నిధులు కేటాయించినా ఒక్క అడుగు కూడా ముందుకు పడటం లేదు. నదుల అనుసంధానం అనే ప్రాజెక్టులో కరకట్టల నిర్మాణం కూడా ముడిపడి ఉంది. ఎందుకంటే, వరదల సమయంలో నీళ్లు జనావాసాలను ముంచెత్తుత్తాయి. ఎందుకంటే, నది దారి మళ్లుతుంది. అందువల్ల, కరకట్టల నిర్మాణాన్ని దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

రెండవదేమంటే – ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కార్యక్రమం క్రింద పోలవరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చినా, దాని ద్వారా విశాఖపట్నం గ్రామీణ ప్రాంతానికి, విజయనగరం ఇవతల ఉన్న గజపతినగరం ప్రాంతం మొత్తానికి నీళ్లు రావు. ఎందుకంటే, పోలవరం నీళ్లు పరిశ్రమలకు, విశాఖపట్నం త్రాగునీటి అవసరాలకే సరిపోతాయి. ఎందుకంటే, ఆ ప్రాజెక్టును డిజైన్ చేసిందే అలా చేశారు. పైగా ఇవి మెట్టప్రాంతాలు. ఇదివరకే బాబూ జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అని స్కీమును డిజైన్ చేసారు. ఇప్పుడు గోదావరిలో నీళ్లున్నాయి. అవి లిఫ్ట్ చేసి, అక్కడ నుండి పెద్ద చెరువులకు నింపడం వల్ల దాదాపు ఏడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందుతున్నాయి. బహుశా పోలవరం కన్నా ఎక్కువ నీళ్లు వ్యవసాయానికి ఇవ్వగలిగిన సామర్థ్యం ఒక్క ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి మాత్రమే ఉంది. అయితే, దానికి సంబంధించి మాత్రం ఎటువంటి ప్రస్తావన లేదు. ఈ రెండు అంశాలపై వివరించాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

MR.CHAIRMAN: There are eight names. First name is Gownivari Srinivasulu. క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ గౌనివారి శ్రీనివాసులుః ఇది క్లారిఫికేషనే సార్. చిన్న విషయమే. ఎప్పుడో రాజుల కాలంలో, జమీందార్ల కాలంలో నిర్మించిన చెరువుల విషయాన్ని నీరు–చెట్టు విషయంగా మనం మాట్లాడుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. చిత్తూరు జిల్లా చాలా మెట్టప్రాంతం. మాకు ఎప్పుడో రాజుల

కాలంలో, జమీందార్ల కాలంలో కట్టిన చెరువులున్నాయి. వాటిల్లో మట్టి తియ్యకుండా, కట్టలకు రిపేర్లు చెయ్యకుండా ఉండే పరిస్థితుల్లో వర్షాలకు వచ్చిన నీళ్లు అక్కడ నిలువ ఉండే పరిస్థితి లేకుండా పోయింది. ఈ మధ్యన వర్షాలు కురిశాయి. చిత్తూరు జిల్లాలో నీరు–చెట్టు కార్యక్రమంలో భాగంగా సుమారు 3074 పనులు రూ.136 కోట్లతో టేకప్ చేస్తే, 2670 పనులు రూ.85 కోట్లతో మేం పూర్తి చేసుకున్నాం. దానివల్ల ఇప్పుడు, .76 టిఎంసిల నీళ్లు ఎక్కువగా చెరువుల్లో నిండే పరిస్థితి వచ్చింది. దాంతో 7500 ఎకరాలు గ్యాప్ ఆయకట్టు పూర్తయ్యి 6 వేల మంది రైతులకు మేలు జరిగే పరిస్థితి వచ్చింది. సుమారు 2 కోట్ల క్యూబిక్ మీటర్లు డిసిల్ట్ చేసినందువల్ల వచ్చిన సారవంతమైన మట్టిని, లక్ష ఎకరాలకు తీసుకెళ్లినందువల్ల కూడా రైతులకు చాలా మంచి జరుగుతోంది. అదేవిధంగా భూగర్భ జలాలు పెరిగే పరిస్థితి వచ్చింది.

అదేవిధంగా, డ్వామా ద్వారా ఎన్ఆర్‌జిఎస్‌లో 18000 వర్క్స్ చిత్తూరు జిల్లాలో టేకప్ చేసినందువల్ల 7.9 టిఎంసిల వాటర్ స్టోరేజీ ఉండే పరిస్థితి వచ్చింది. పర్కులేషన్ ట్యాంక్స్ గానీ, చెరువులో పూడికలు తీసే విషయంలో గానీ, చెరువు కట్టలు రిపేర్లు చేసే విషయంలో గానీ ఇవన్నీ చేయడం వల్ల బ్రహ్మాండమైన బెనిఫిట్ జరిగి 1 లక్షా 65 వేల ఎకరాలకు బెనిఫిట్ వచ్చే విధంగా, సుమారు 2 లక్షల మంది రైతులకు బెనిఫిట్ వచ్చే విధంగా ఈ కార్యక్రమం వల్ల బెనిఫిట్ జరిగింది. ఇది చాలా మంచి కార్యక్రమం. అలాగే, 2550 గ్రామాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. ఇప్పుడు ఈ నీరు–చెట్టు పథకం చేపట్టాక వాటర్ వచ్చిన తరువాత ఈ రోజు చిత్తూరు జిల్లాలో ఏ గ్రామానికి కూడా వాటర్ ట్రాన్స్‌పోర్ట్ చేయాల్సిన పరిస్థితి లేదు. దీన్నిబట్టి నిజంగానే మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరో శ్రీకృష్ణ దేవరాయల్లాగా, అపర భగీరధుడిలాగా మనకు కనిపిస్తున్నారు.

అదేవిధంగా మన మంత్రివర్యులు కూడా ఇరిగేషన్ శాఖామంత్రిగా చాలా చక్కగా ఈ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నీరు–చెట్టు పథకం అనేది రాయలసీమ ప్రాంతానికి ముఖ్యంగా చిత్తూరు జిల్లాకు ఒక వరప్రసాదినిగా చాలా బాగా అమలు జరుగుతోంది. అదేవిధంగా హంద్రీనీవా పథకం తీసుకుంటే చాలా మంది సభ్యులు మాట్లాడుతున్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా కాలువలు తవ్వే విషయంలో చూశాం తప్ప, మెత్తగా ఉండే భూమిని తవ్వి డబ్బులు తీసుకున్నారే తప్ప, గట్టిగా ఉండే చోటంతా వదిలేశారు. టన్నెల్స్ అన్నీ వదిలేశారు. అలా పనులన్నీ వదిలేస్తే సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారు, మంత్రివర్యులు వచ్చి గట్ల మీద పడుకుని, ఈ రోజు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా చిత్తూరు జిల్లాకు నీళ్లు తీసుకురావాలనే విషయంలో చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి, జల వనరుల శాఖ మంత్రివర్యులకు నా అభినందనలు తెలియజేస్తూ, నాకీ అవకాశం కల్పించిన సభాధ్యక్షులకు నమస్కరిస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఒక్కొక్కరూ రెండు నిమిషాలు తీసుకుంటే అందరూ మాట్లాడొచ్చు.

శ్రీ జి. తిప్పేస్వామి: మీరు ఎట్లా చెబితే అట్లా అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్: బాగుంది. నేను చెప్పేదేముంది. టైం ప్రకారం పోతే బాగుంటుంది. ఇంకా మాట్లాడాల్సిన వాళ్లు చాలా మంది ఉన్నారు. ఉదయం వచ్చారందరూ.

శ్రీ జి. తిప్పేస్వామిః అధ్యక్షా, నా చిన్నతనం నుండి మాట్లాడుతూనే ఉన్నారు. గంగా-కావేరి నదులను అనుసంధానం చేయాలని అంటూనే ఉన్నారు. ఇందిరాగాంధీ కాలం వచ్చి, వాజ్‌పేయి గారి కాలం కూడా అయిపోయింది. వాజ్‌పేయి గారి తరువాత సుప్రీంకోర్టు నదుల అనుసంధానానికి సంబంధించి ఒక టాస్క్‌ఫోర్స్ కూడా వేసింది గానీ, నదుల అనుసంధానం మాత్రం పూర్తి కాలేదు. అలాంటిది ఈ రోజున మన ప్రియతమ నాయకులు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో..

మిస్టర్ ఛైర్మన్ః అదంతా అయిపోయింది. ఇప్పుడు ఉమామహేశ్వర రావు గారి టైము.

శ్రీ జి. తిప్పేస్వామిః అధ్యక్షా, ఉమా మహేశ్వర రావు గారి నేతృత్వంలో ఈ రోజున గోదావరి నది నీటిని కృష్ణా డెల్టాకు అనుసంధానం చేయడం జరిగింది. మొన్ననే మన లెజిస్లేచర్ బిసి వెల్ఫేర్ కమిటీ పశ్చిమ గోదావరి జిల్లాకు వెళ్లడం జరిగింది. అందులో భాగంగా పట్టిసీమ, పోలవరం ప్రాంతాల్లో కూడా పర్యటించాము. నిజంగా అక్కడి లిఫ్ట్ ఇరిగేషన్ కార్యక్రమాలు చూస్తే నాకు అద్భుతంగా అనిపించింది. Within no time... 5 నెలల 15 రోజుల వ్యవధిలోనే దాదాపు మూడు పంపులు ఆన్‌చేశారు. ఒక్కొక్క మోటారు 6500 హెచ్.పి. సామర్థ్యం గలవి ఉపయోగిస్తున్నారు. ఆ మోటార్లు చూస్తే పెద్ద వర్షం వచ్చినప్పుడు నదులు, వాగులు ప్రవహించినట్లు నీళ్లు వస్తున్నాయి. అటువంటి అద్భుతమైన కార్యక్రమాన్ని మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు సాధ్యం చేశారు. ఇది రాయలసీమ వాసుల అదృష్టం. ఎందుకు చెబుతున్నానంటే రాయలసీమకు సంబంధించి పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టులు చాలా అవసరం. పోలవరం ప్రాజెక్టు పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. బ్రహ్మాండంగా యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి, ఇంకా వేగవంతం చేయాల్సిన అవసరముంది. ఇది చాలా పెద్ద ప్రాజెక్టు. 3000 టిఎంసిల గోదావరి జలాలు ఏవైతే సముద్రంలో కలుస్తున్నాయో, అందులో కేవలం 100 టిఎంసిలు మాత్రమే కృష్ణా డెల్టాకు మళ్లించే ప్రయత్నం అది. మరి ఆ 100 టిఎంసిల నీటిని కృష్ణా డెల్టాకు, శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్స్ నుండి హంద్రీనీవా ద్వారా, గాలేరు-నగరి ప్రాజెక్టుల ద్వారా రాయలసీమకు తరలించే ఒక ప్రయత్నం అది. అందులో భాగంగా ఈ హంద్రీనీవా ప్రాజెక్టు కర్నూలు జిల్లాలో మీ ఊరి పక్క నుండే వస్తోంది అధ్యక్షా. మొన్ననే మేం కూడా చూశాము. కర్నూలు, అనంతపురం, చిత్తూరు వరకు నీరు పోతుంది.

అధ్యక్షా, శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు గారు మంత్రి అయిన తరువాత గత సంవత్సరం నుండి అనంతపురం జిల్లాలోని ఉత్తర ప్రాంతాల్లో ఉన్న కొన్ని వందల చెరువులకు నీళ్లిచ్చారు. తద్వారా కొన్ని వేల బోర్లు రీచార్జ్ అయ్యాయి. ఈ రోజున మన సభ్యురాలు శ్రీమతి పి. శమంతకమణి గారి చెరువుకు కూడా నీళ్లిచ్చి బ్రహ్మాండంగా నీరాజనాలు అందుకుంటున్నారు. అంటే, ఇదంతా మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారి చలువే. కొన్ని వేల బోర్లు రీచార్జ్ అయ్యాయి. ఈ సందర్భంగా నేను కోరేదేమంటే - 100 టిఎంసిల గోదావరి నీటిని ఏవిధంగానైతే కృష్ణా డెల్టాకు తీసుకువస్తున్నారో, ఆ నీటిని హంద్రీనీవాకు నికర జలాలుగా దయచేసి కేటాయించండి. హంద్రీనీవా క్రింద ఇప్పటివరకు ఏవైతే కాలువలు నిర్మించినారో, ఆ కాలువలు తక్కువ సామర్థ్యం గలవిగా ఉన్నాయి. ప్రస్తుతం హంద్రీనీవా పథకం క్రింద 8 పంపులు ఉన్నాయి. ఆ 8 పంపులు ఆన్‌చేస్తే, నీళ్లు ఎక్కువగా పారేందుకు కాలువలు సరిపోవు. కాబట్టి, ఇప్పుడున్న

కాలువల్ని డబుల్ చేయాలి. రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే ఇప్పుడున్న కాలువలు ఎంతైతే ఉన్నాయో, దానికి రెట్టింపు వైడెనింగ్ చేయాలి. నాకు తెలిసినంతవరకు 4000 క్యూసెక్కులు ఇప్పుడు పారుతోందనుకుంటాను. అది సరిపోదు. 100 టిఎంసిల నీళ్లు హంద్రీనీవాకు తీసుకురావాలంటే, 10,000 క్యూసెక్కుల నీళ్లు ప్రవహించేందుకు వీలుగా కాలువల్ని వైడెనింగ్ చేయాల్సిన అవసరముంది.

అలాగే జీడిపల్లి రిజర్వాయరుంది. దాని ద్వారా చెరువులకు నీళ్లిచ్చాము. రెండవది, గొల్లపల్లి రిజర్వాయరు. అనంతపురం దక్షిణ తాలూకాల్లోని పెనుగొండ, హిందూపూర్, మడకశిర ప్రాంతాలకు గొల్లపల్లి రిజర్వాయరు గుండెకాయలాంటిది. 2007లో పనులు చేపట్టేందుకు టెండర్లు పూర్తయితే, ఒక తట్టెడు మన్ను కూడా తీయలేదు. 2014లో ఎన్నికలు అయ్యేంతవరకు అలాగే ఉంది. 2014లో ఎన్నికలు పూర్తయిన వెంటనే, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనకు, మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారికి మధ్యన జోడీ బాగా కుదిరింది. వారి నేతృత్వంలో రెండు మూడు సార్లు మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు మా జిల్లాకు రావడం జరిగింది. గొల్లపల్లి రిజర్వాయరు మొన్ననే ప్రారంభించాము. రెండు, మూడు నెలల్లో బహుశా జూన్ నెల నాటికి దానికి నీళ్లు నింపే కార్యక్రమం కూడా జరుగుతుంది.

సా. 5.30

అధ్యక్షా, దానిలో ఇంకొకటి నేను అడిగేది ఏమిటంటే.. మా జిల్లాలో ఇంకా పది చెరువులు మిగిలిపోయాయి. వాటిల్లో కూడా నీరు పోయే విధంగా బడ్జెట్ పెట్టాలి. దయచేసి అధికారులకు వెంటనే ఆదేశాలిచ్చి, DPR తయారు చేయించాలి. అదే విధంగా, మడకశిర ప్రాంతంలో రిజర్వాయర్ ఏదీ లేదు. కనీసం రెండు,మూడు టి.ఎం.సిల నీళ్లు నిలిచే విధంగా, మడకశిర ప్రాంతంలో హరే సముద్రంలో గాని, మోర్‌బాగల్‌లో గాని, నీళ్లు రావడానికి అవకాశముంది కాబట్టి అక్కడ ఒక రిజర్వాయర్‌ను మంజూరు చేయాలి. అనంతపురం జిల్లాలో మిగిలిపోయిన చెరువులు ఏవైతే ఉన్నాయో వాటన్నింటికీ నీళ్లు ఇచ్చే విధంగా చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతూ, ఈ సందర్భంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, దాదాపు రూ.10,200కోట్లు సాగునీటి రంగానికి కేటాయించినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. వారి నాయకత్వంలో రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందుతోంది. మరీ ముఖ్యంగా, సాగునీటి రంగానికి గతంలో ఏ ముఖ్యమంత్రికూడా ఇంత పెద్ద మొత్తాలను ఈ విధంగా కేటాయించలేదు. దాదాపు 30, 40 సంవత్సరాల నుండి చూస్తున్నాను. ఏ ముఖ్యమంత్రి కూడా కాలువలపైననే పడుకొని, కాలువలపైననే ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించిన ఏకైక ఘనత శ్రీ చంద్రబాబునాయుడు గారిదేనని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఎందుకు చెబుతున్నానంటే.. వర్షం వస్తున్న సమయంలో ఆరోజు కడప జిల్లానుంచి రోడ్డు మార్గం ద్వారా, ముఖ్యమంత్రిగారు వర్షంలోనే రావడం జరిగింది. గండికోట నుంచి కర్నూలు చూసుకుని కడప వెళ్లారు. ఆరోజు అనంతపురం ప్రోగ్రాం క్యాన్సిల్ చేద్దామని, సెక్యూరిటీ సమస్య ఉందని చెప్పినా, ముఖ్యమంత్రిగారు వినకుండా, వర్షంలో వచ్చారు. అందరూ గొడుగులు వేసుకుంటే, ముఖ్యమంత్రిగారు గొడుగు లేకుండానే కాలువల వెంబడి నడిచారు. ఎందుకు చెబుతున్నానంటే.. రాయలసీమ అభివృద్ధి పైన, మరీ ముఖ్యంగా వెనుకబడినటువంటి అనంతపురం జిల్లాపై

వారికున్న చొరవ అటువంటిది. అలాగే మంత్రి ఉమామహేశ్వర రావుగారు చూపిన చొరవ కూడా చెప్పడానికి మాటలు చాలవు. ఇదే చొరవను వారు భవిష్యత్తులో కూడా చూపిస్తారనే ఆశ, నమ్మకం మాకు ఉంది. ఉమామహేశ్వర రావుగారు బ్రహ్మాండంగా పనిచేస్తున్నారని చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణ అవసరం లేదు. ఇదే సభలో గతంలో నేను మాట్లాడినప్పుడు పట్టిసీమ పూర్తయితే మేము Houseకే రామన్నారు. దురదృష్టవశాత్తు, వాళ్లంతా ఇప్పుడు సభలో లేరు. ఇదే చొరవను పెద్ద ఎత్తున చూపించి, హంద్రీ-నీవా కాలువను యుద్ధప్రాతిపదికన వెంటనే వెడల్పు చేసే కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. మడకశిర ఎగువప్రాంతం. ఈ రాష్ట్రంలోనే అది చాలా ఎత్తైన ప్రాంతం. దయచేసి రెండు,మూడు టిఎంసిల నీళ్లు పట్టేలా ఒకటి, రెండు రిజర్వాయర్‌ను నిర్మించి, ఈ ప్రాంతాన్ని కాపాడాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారిని, జలవనరుల శాఖ మంత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ House కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, ఒకటి,రెండు సలహాలు తెలియజేస్తాను. After a long time, నీరు-చెట్టు కార్యక్రమం విజయవంతమైంది. దాంట్లో ఎలాంటి డౌట్ లేదు. తరువాత రెండవది ఏమిటంటే.. పట్టిసీమ విషయంలో నాకు తెలిసి world record. చైనాలో కంటే అన్ని పంపులు తయారుచేసి, వాటిని తెప్పించి, ఐదు పంపులు పంపింగ్ జరిపే పరిస్థితి రావడం. చాలావరకు ప్రపంచస్థాయి రికార్డు సాధించిన విషయం ఏమిటంటే.. కేవలం ఐదు నెలల వ్యవధిలో ఒక shape కి తీసుకువచ్చి గోదావరి నది నుంచి కృష్ణా నదికి అనుసంధానం జరగడం అనేది చాలా గొప్ప విషయం. ముఖ్యమంత్రిగారితో పాటు మా అబ్బాయి ఉమామహేశ్వరరావుగారిని అభినందిస్తున్నాను. మొదట 1983 లో నందమూరి తారకరామారావుగారు కృష్ణా-పెన్నా నదులను అనుసంధానం చేశారు. తెలుగు గంగ క్రింద దాదాపు 5,70,000 ఎకరాలకు రాయలసీమకు నీరు అందించారు. మా జిల్లాలో కూడా దాదాపు 2,50,000 ఎకరాలు ఆయకట్టు ఉంటే, కండలేరు రిజర్వాయరు నుంచి ఇప్పటికీ 1,25,000 ఎకరాలకే నీళ్లు ఇవ్వగలిగాము. మన ప్రభుత్వం వచ్చిన తరువాత, ఉమామహేశ్వర రావుగారు మంత్రి అయిన తరువాత 313 హెక్టార్ల ఫారెస్ట్ భూమి విషయమై ఫైనల్ క్లియరెన్స్‌ను కేంద్ర అటవీ శాఖ నుండి అనుమతి తెప్పించి ఈరోజు మిస్సింగ్ లింక్స్‌ను త్రవ్వి వేస్తున్నాం. ఆ ప్రాజెక్టు పూర్తయిన తరువాత అదనంగా 1.35 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం కల్పించారు. మళ్లీ ఇప్పుడు రామారావుగారి తరువాత చంద్రబాబునాయుడు గారొచ్చి గోదావరి-కృష్ణా నదులతో పాటు, గోదావరి, కృష్ణా, పెన్నానదులను అనుసంధానం చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నారు. పారుర్ ద్వారా కావేరి నదిని కూడా లింక్ చేయాలని కేంద్రం ఆలోచన. గోదావరి నది నుంచి రెండు వేలు, మూడువేల టిఎంసిల నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నది. పట్టిసీమలో ఎనభై నుండి వంద టిఎంసిలు పంప్ చేస్తే, ఒక టిఎంసితో పన్నెండు నుండి పదిహేను వేల ఎకరాల భూమిలో పంట పండించడానికి అవకాశముంటుంది. రాయలసీమ ప్రాంతంలో, అతి తక్కువ వర్షపాతం ఉండే అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలలో త్రాగునీరు కావాలంటే, ఒక మనిషికి రోజుకి యాభై లీటర్లు ఇచ్చినట్లయితే, ఒక నెలకు, ఒక కోటి తొంభై లక్షల మంది ప్రజలకు త్రాగునీరుకాని, వాడకానికి గాని, ఒక టిఎంసితో నీళ్లు అందించే అవకాశం ఉంది. అందుకని ప్రతి నీటి చుక్కకి చాలా ప్రాముఖ్యత ఉంది. ఈ రోజు ఆఫ్టాల్ రూ.1300 కోట్ల గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. గత పది సంవత్సరాలలో వందల, వేల కోట్ల రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం జరిగింది. ఈ రోజు ఒక మంచి కార్యక్రమం, సముద్రంలో వృథాగా వెళ్లే నీటిని సద్వినియోగం చేసుకుంటుంటే అటు

తెలంగాణకుగాని, కర్నాటకుగాని, అటు మహారాష్ట్రకుగాని నష్టం లేదు. ఏ పెద్దమనిషికీ కూడా నష్టం లేదు. అక్కడ ధవళేశ్వరం బ్యారేజీ నుంచి నీరు వృథాగా ప్రతి ఏటా సముద్రంలోకి పోతుంటే, దానిని డైవర్ట్ చేయడానికి ఏమేమో చెప్పారు. ఇంతమంచి పనికి కూడా అడ్డు తగులుతున్నారు. పై రాష్ట్రాలవాళ్లు ఆ విధంగా మాట్లాడాలి కాని ఇక్కడ వాళ్ల మాట్లాడకూడదు. మన రాష్ట్రంలో ఉండే పెద్దమనుష్యులు, ప్రజలను మేము ఉద్ధరిస్తామని, వారికోసమే మేము జీవిస్తున్నామని చెప్పేవారు, వాటి గురించి గవర్నరుకి, రాష్ట్రపతికి పిటిషన్లు ఇచ్చే పరిస్థితికి రావడం దురదృష్టకరం.

మిగులు జలాలను సద్వినియోగం చేసుకునే అవకాశం మనకు వచ్చింది. వర్షాల ద్వారావచ్చిన నీరు కాని, రివర్ లింకింగ్ ద్వారా వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఉదాహరణకు ప్రకాశం బ్యారేజీకి కృష్ణానది నీళ్లు రాలేదు. గతంలో 70,80 TMCలు వాడేవాళ్లం. నీళ్లు తక్కువగా ఉన్నప్పుడు 30 TMCలతో మొత్తం ఆయకట్టు పండించుకోగలిగాము. నీటి పొదుపు అవసరం అంటున్నాను. నీరు ఉన్నప్పుడు, లేనప్పుడు, ఒక TMCల నీటిని దాదాపు 10,000 హెక్టార్లకు ఉపయోగించుకున్నాము. అదే TMC 16000, 17000 ఎకరాలు ఆరుతళ్లు మీద పండించుకున్న సందర్భాలూ ఉన్నాయి. నాకున్న అనుభవం ఏమిటంటే.. 1999- 2003 నెల్లూరు జిల్లాలో సోమశిలలో నీళ్లు తక్కువగా ఉన్నాయి. ఒక పంటకి 45, 50 TMCల నీరు వాడేవాళ్లం 17 TMCలతో ఆరుతళ్లు ద్వారా పండించుకున్న సందర్భాలూ ఉన్నాయి. అందుకని నా రిక్వెస్ట్ ఏమిటంటే.. నీటిని పొదుపుచేసే చైతన్యం రాష్ట్రవ్యాప్తంగా తీసుకురావలసిన అవసరం ఉందని మంత్రిగారికి మీ ద్వారా తెలియచేస్తున్నాను.

రెండవది, మొన్న వరదలు వచ్చిన సమయంలో నెల్లూరు జిల్లాలో సర్వేపల్లి రిజర్వాయర్ క్రింద 22,000 ఎకరాల ఆయకట్టు ఉంది. ఎనభై, తొంభై కోట్ల రూపాయలతో ఆనాడు బ్రిటిషర్స్ చేసిన పనిని, నీట్‌గా ఉన్న పనిని కాంట్రాక్టు ఇవ్వడం కోసం టెండర్లు పిలిచారు. వాళ్లు ఏమి చేసారంటే.. బ్రిటిషర్స్ పెట్టిన రివెట్‌మెంట్‌ను పగలగొట్టి, మూడు ముక్కలు చేసి అతికించారు. మందు వేస్తే ఉన్నది పోయినట్లు. 1.6 కిలోమీటర్లు రివెట్‌మెంటు చేయకుండా వదిలేశారు. మొన్న పన్నెండు అడుగుల FRL ఉంటే, అది నేడు 14.5 కి వెళ్లి పోయింది. అది తెగిపోయి ఉంటే కొన్ని వేలమంది చనిపోయి ఉండేవారు. మేము రాత్రింబవళ్లు అక్కడే ఉండి, బస్తాలు, టార్పాలిన్లు వేసి, పై ప్రాంతంలో కట్టను తెగగొట్టాం. ఇంత చేస్తేనే దానిని కాపాడుకోగలిగాము. నేను ఏమంటున్నానంటే.. ఆ పని పేరు చెప్పి పది సంవత్సరాల పాటు సెకండ్ క్రాప్ లేదు. ఎందుకంటే.. కాంట్రాక్టరు పనిచేస్తున్నాడు అని చెప్పేవారు. రిజర్వాయర్ మీద comprehensive water scheme ఉంది. ఎండాకాలంలో రెండు మండలాలలోని అరవై ఐదు గ్రామాలకు మంచినీళ్లు ఇవ్వాలి. అదీ లేదు. ఇప్పటికైనా, ఒక ఆరు నెలలలోపు, వేసవికల్లా, యుద్ధప్రాతిపదికపైన దానిని పూర్తి చేయకపోయినట్లైతే ఎంతో నష్టం జరుగుతుంది. మంత్రిగారు దాన్ని సీరియస్ అంశంగా తీసుకోవాలి. On the whole, గవర్నమెంటు టేకప్ చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ముఖ్యమంత్రిగారు, జల వనరుల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు చాలా పట్టుదలతో ఉన్నారు. ఇందుకు వారికి నేను అభినందనలు తెలియచేస్తున్నాను.

సా. 5.40

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, నీరు-ప్రగతి గురించి తన సుదీర్ఘ ఉపన్యాసంలో నీటిపారుదల శాఖామంత్రిగారు ఇక్కడున్న సభ్యులందరికీ చాలా చక్కగా వివరించారు. ఇక దానిపై

ప్రత్యేకంగా చెప్పవలసిన అంశాలేమీ మా దగ్గర లేవు కానీ, రతనాల సీమగా వెలుగొందిన మా రాయలసీమ కొంతకాలంగా రాళ్లసీమగా ఉండిపోయింది. అటువంటి రాళ్లసీమను తిరిగి రతనాల సీమగా మార్చేందుకు ధృఢ సంకల్పంతో, సముద్రంలో వ్యర్థంగా కలిసిపోయే నీటిని తిరిగి వెనక్కి తీసుకువచ్చి, నదుల అనుసంధానం ద్వారా పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా మా రాయలసీమకు నీళ్లిప్పిస్తున్నందుకు మొట్టమొదటగా మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, నీటి పారుదల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు గారికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను. నిజంగా ఆలోచిస్తే, గత ప్రభుత్వంలో డప్పులతో, తప్పెట్లతో అపర భగీరథుడని చెప్పుకొని వచ్చినవారు చాలామంది ఉన్నారు. కార్యక్రమం అయితే జరిగింది గానీ, చుక్క నీరు రాలేదు. కానీ, ఈ రోజు చెప్పిన మాటకు నిలబడి ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాకు మూడుసార్లు రావడం జరిగింది. ఇక, దేవినేని ఉమా గారు మాకు ప్రతివారం కనబడుతూనే ఉన్నారు. ఇంట్లో సభ్యునిగా, అనంతపురం జిల్లా వాసులకు తలలో నాలుకలాగా ఉండిపోయారు. ఈ రోజున మేము కాలర్ ఎత్తుకుని తిరుగుతున్నామంటే, ప్రజల మధ్య మేము జేజేలు కొట్టించుకుంటున్నామంటే, దానికి కారణం ఆయనే.

అధ్యక్షా, ఈ రోజున నీరు–ప్రగతి కార్యక్రమం అనంతపురం జిల్లాకు వరప్రసాది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే, నీరు చెట్టు కార్యక్రమం కింద అనేక చెరువుల పూడికలు తీశారు. రంగరాయల చెరువు ఆనాటి రాయల కాలం నాటి చెరువు. 10 సంవత్సరాలు ఎండిపోయి ఉన్న ఆ చెరువుకు నీరు చెట్టు కార్యక్రమం కింద మేము పూడిక తీసినందుకు చాలామంచి ఫలితం కనిపించింది. శింగనమలై నియోజకవర్గంలో దాదాపు 20 చెరువులు నీరు నిండి కళకళలాడుతున్నది. ఇదంతా అమాత్యుల పుణ్యమే. ధృఢ సంకల్పంతో అటువంటి కార్యక్రమాన్ని లోటుపాట్లు లేకుండా విజయవంతంగా చేస్తున్నారు.

అనంతపురం జిల్లా కరవు జిల్లా అయినప్పటికీ, బజార్లో చూస్తున్న పండ్లన్నీ కూడా అనంతపురంలోనే పండుతాయి. హైదరాబాదులో నేడు మనం చూస్తున్న పండ్లన్నీ కూడా అనంతపురంలో పండుతాయి. అటువంటి పండ్లతోటలు ఈనాడు చిగురించి ఫలాలనిస్తున్నాయంటే ఈ ప్రభుత్వం యొక్క చలవే. అది శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి దృ ఢ సంకల్పమే. కాలువలన్నింటినీ రిపేర్లు చేస్తున్నారు. మారుమూలనున్న ప్రతి గ్రామానికీ నీరందుతోంది. గత వారంలో మా జిల్లాకు లక్ష ఫారం పాండ్స్ మంజూరైతే, ఒకే రోజున 25 వేల ఫారం పాండ్స్‌ను మేము తవ్వుకున్నాము. మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారు డా. కామినేని శ్రీనివాస్ గారు రావడం, రాప్తాడు మండలంలో మొదలుపెట్టిన ఆ కార్యక్రమం వల్ల ఫారం పాండ్స్ త్రవ్వడం వల్ల నీరు లభ్యమై, పండ్ల చెట్లు బాగా పండడానికి వీలవుతుంది. రాబోయే రోజులలో హార్టీ కల్చర్ హబ్‌గా తయారు చేస్తామన్నదానికి ఇది నాందీ ప్రస్తావన అని నేననుకుంటున్నాను. గత ప్రభుత్వాలను చాలా చూశాను గానీ, ఎక్కడా కూడా ఇరిగేషన్ మంత్రి ఈ రకంగా దుమ్ముకొట్టుకుని కాలువల వెంబడి పరిగెత్తడం మేము చూడలేదు. ఈ రోజు మేము గమనిస్తే, ఎస్.ఈ., ఎవరు, ఈ కాలువకు సంబంధించిన డి.ఈ., ఎవరు, ఏ.ఈ. ఎవరనేది కూడా మారుమూల గ్రామాలలోని ప్రజలు తెలుసుకుని, వాళ్ల దగ్గర నీళ్లు రావడం లేదని వారికి ఫోన్ చేయాలని అనుకుంటున్నారు. ఆ రకమైన కార్యక్రమం మా జిల్లాలో ఏర్పాటు చేశారు.

నాదొక చిన్న సలహా ఏమిటంటే, నదుల అనుసంధానం ఏ విధంగా చేశారో, అదే విధంగా అనంతపురం జిల్లాలో ఉన్న 5 రిజర్వాయర్లను అనుసంధానం చేస్తే బాగుంటుంది. మా దగ్గర

PABR, మిడ్ పెన్నార్, సుబ్బరాయసాగర్ ప్రాజెక్టు, చిత్రావతి రిజర్వాయర్లు ఉన్నాయి. HLC canal చాలా పెద్దది. అనంతపురం జిల్లాలో 28వ డిస్ట్రిబ్యూటరీ వరకూ సింగనమలై నియోజకవర్గంలోనే ఉంటుంది. ఆ తరువాత పులివెందులకు నీళ్లు ఆ కాలువ ద్వారానే వెళ్లాలి. చిత్రావతి రిజర్వాయర్‌కు కూడా ఆ కాలువ ద్వారానే నీళ్లు పోవాలి. నేనదేమంటే, పురాతనమైన కాలువ చాలాచోట్ల breach కావడం జరుగుతోంది. చాలాచోట్ల శిథిలావస్థలో ఉన్నది. అటువంటి కాలువకు రిపేర్లు చేయించి, చక్కగా నీళ్లు ప్రవహించడానికి ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా పిఎబిఆర్ కు నీళ్లు వస్తాయి. అక్కడ నుండి HLC కి నీరు మాకు రావాలి. తుంగభద్ర నుండి నీరు రావడం లేదు. గతంలో వచ్చేవి కానీ, ఇప్పుడు రావడం లేదు. చివరి గ్రామం వరకూ కూడా అన్యాక్రాంతంగా నీటిని వాడుతున్నారు కాబట్టి, హెచ్ఎల్‌సికి చాలా తక్కువ శాతంగా నీరు వస్తున్నాయి. నేనేమంటున్నానంటే, పిఎబిర్ తరువాత హెచ్ఎల్‌సికి తరువాత అక్కడ నుండి సుబ్బరాయ సాగర్‌కు, చిత్రావతికి నీరు అందితే, అక్కడ నుండి చాగల్లు రిజర్వాయర్లు నిండితే ఆ ప్రాంతం అంతా సస్యశ్యామలంగా ఉంటుంది. ప్రతి గ్రామానికి నీళ్లు వెడతాయి. నీరు సంపూర్ణంగా లభ్యమవుతుంది. నీటి కొరత అనేది ఉండదు. చాగల్లుకు రెండవ దశ గండికోట నీళ్లు వస్తున్నాయి. కాలువలకు, చెరువులకు ఏ విధంగా అనుసంధానం చేస్తున్నారో అదే విధంగా రిజర్వాయర్లకు కూడా అనుసంధానం చేయాలని కోరుతున్నాను. అలా జరిగితే, గోదావరికి కాటన్ దొర పేరు ఏ విధంగా నిలచిపోయిందో, నీటి పారుదల శాఖా మంత్రి పేరు కూడా ఆ విధంగా నిలచిపోతుందని, తరతరాలకు మాకు అపర భగీరథుడులాగా ఉంటారని తెలియచేస్తున్నాము. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి: అధ్యక్షా, నీరు ప్రగతి విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి కార్యక్రమాలను మంత్రివర్యులు చాలా చక్కగా చెప్పారు. అందుకు మంత్రివర్యులకు, ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. నీరు – చెట్టు కార్యక్రమం గురించి Sky is the limit అని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఆ విధంగానే ఈ రోజు కార్యక్రమాలు చేసుకుంటూ వెళుతున్నారు. గత 10 సంవత్సరాలలో మేము ఇరిగేషన్ మంత్రిగారిని చూసి ఉండలేదు. అటువంటిది ఈ 16 నెలల్లో దాదాపు 10 సార్లు మా విజయనగరం వచ్చి ప్రాజెక్టులన్నింటినీ పరిశీలించిన సంగతి ఈ సందర్భంగా నేను తప్పకుండా చెప్పాలి. ఎందుకంటే, తోటపల్లి పూర్తవడానికి మంత్రిగారు నాలుగైదుసార్లు వచ్చి అక్కడ అధికారులందరినీ కూర్చుండబెట్టి ఒక రాత్రి కూడా అక్కడ ఉండి పర్యవేక్షించిన సంగతి మేము మరచిపోలేము. ఎందుకంటే, ఆ ప్రాజెక్టు ఎప్పటినుండో అలా ఉంది. అయితే, మా విజయనగరం జిల్లాలో 6 ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిల్లో మూడు ప్రాజెక్టులు నా నియోజకవర్గంలో ఉన్నాయి.

సా. 5.50 PM

సాలూరు నియోజకవర్గంలో పాచిపెంట మండలం - పెద్దగడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టు, మక్కువ మండలం - వెంగళరాయసాగర్ ప్రాజెక్టు, మెంటాడ మండలం - ఆంధ్ర రిజర్వాయర్ ప్రాజెక్టులని 3 ప్రాజెక్టులున్నాయి. అయితే వెంగళరాయసాగర్ ప్రాజెక్టుకు 1976వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గారు పునాది వేయడం జరిగింది. అప్పుడు మా నాన్నగారు శాసనసభ్యునిగా ఉండేవారు. ఆ తర్వాత స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ ప్రాజెక్టును 1985 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. అప్పటి నుంచి మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చేవరకూ ఆ ప్రాజెక్టు పూర్తిగా నిరాదరణకు

గుర్రైంది. కనీస నిర్వహణ కూడా చేయకుండా వదిలేశారు. మళ్లీ ఈ 16 నెలల్లో మంత్రివర్యులు దాదాపు రూ. 3 కోట్ల నుంచి రూ. 4 కోట్ల వరకూ ఆ ప్రాజెక్టుకు మంజూరు చేసి కాలువల పనులన్నీ పూర్తిచేసి మళ్లీ పంటపొలాలకు నీరిచ్చినందుకు మా నియోజకవర్గం తరపున ముందుగా మంత్రిగారికి తమరిద్వారా నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. అదే విధంగా, విజయనగరం జిల్లాలో ఉన్న 6 ప్రాజెక్టులు కూడా అనుసంధానం చేస్తే, విజయనగరం జిల్లా సస్యశ్యామలంగా ఉంటుంది. ఎందుకంటే, కరవు వచ్చినపుడు అనంతపురం జిల్లాలో 63 మండలాలు కరవు మండలాలుగా చూపించారు. మా జిల్లాలో అతి తక్కువగా కేవలం 3 మండలాలను మాత్రమే కరవు మండలాలుగా చూపించారు.

అధ్యక్షా, వాస్తవానికి వర్షపాతం నమోదుచేసే మీటర్లు ఎక్కువగా పట్టణాల్లోనే ఉంటాయి. అవి అక్కడ ఉండడం వల్ల గ్రామాల్లో వర్షం పడుతుందో, లేదో తెలియని పరిస్థితి ఉంది. ఎందుకంటే, మాకు గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. సిటీలు మరియు పట్టణాల్లో నమోదయ్యే వర్షపాతం చూసి వర్షాలు బాగానే పడుతున్నాయని డిక్లేర్ చేయడం వల్ల ఈ సంవత్సరం అయితే మా జిల్లాకు కొంచెం అన్యాయం జరిగిందనే చెప్పాలి. మా జిల్లాలో కరవు మండలాలుగా ప్రకటించిన 3 మండలాల్లో ఒక మండలం అయిన పాచిపెంట మండలం నా నియోజకవర్గంలో ఉంది. వాస్తవానికి, వర్షాలు సరిగా లేక మా నియోజకవర్గంలో ఉన్నవారు చాలా ఇబ్బందులు పడ్డారు. 3 ప్రాజెక్టులు మా నియోజకవర్గంలో ఉన్నా, ఎందుకు ఇబ్బందులు పడ్డారంటే, ఆ 3 ప్రాజెక్టులను గత ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టేసి వదిలివేయడం జరిగింది. మళ్లీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవ మంత్రిగారు చొరవ తీసుకున్న తర్వాతే ఆ ప్రాజెక్టులకు కదలిక వచ్చింది. దయచేసి విజయనగరం జిల్లాలో ఉన్న 6 ప్రాజెక్టులను అనుసంధానం చేసినట్లయితే, వెనుకబడిన జిల్లాగా ఉన్న విజయనగరం జిల్లా సస్యశ్యామలం అవుతుందని తమరిద్వారా నేను మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

అధ్యక్షా, మా ప్రాంతంలో పార్వతీపురం, సీతంపేట, పాడేరు 3 ఐ.టి.డి.ఏ.లు ఉన్నాయి. చాలా చోట్ల గ్రావిటీ పథకం ద్వారా ప్రజలకు త్రాగునీరును అందిస్తున్నామని మంత్రిగారు చెప్పిన తర్వాత, నా చిన్న విన్నపం ఏమిటంటే, అరకు, పాడేరు ప్రాంతంలో నేను ఎన్నికల్లో పోటీచేసినపుడు అన్ని గ్రామాల్లో పర్యటించడం జరిగింది. అక్కడున్న మహిళలు త్రాగునీటి కోసం ఒక కుండను పట్టుకుని 3 నుంచి 4 కిలోమీటర్ల దూరం నడిచి వెళుతున్నారు. అంత దారుణమైన మంచినీటి సమస్య అక్కడ ఉంది. దయచేసి ఆ ప్రాంతాల్లో గ్రావిటీ స్కీము ద్వారా ప్రతి గ్రామానికి ఒక మంచినీటి ట్యాంకును ఏర్పాటుచేసినట్లయితే వాళ్లందరికీ ఉపయోగకరంగా ఉంటుందని నేను ప్రభుత్వ దృష్టికి తమరిద్వారా తీసుకువస్తున్నాను. ఎందుకంటే, వారిలో చాలా మందికి తెలుగు భాష మాట్లాడడం కూడా రాదు. మీకు నీళ్లు వస్తున్నాయా అని అడిగితే కూడా చెప్పలేని పరిస్థితిలో వారున్నారు.

పార్వతీపురం ఐ.టి.డి.ఏ.లో కూడా 8 ఎస్టీ మండలాలు ఉన్నాయి. అక్కడ కూడా చాలా మందికి తెలుగు భాష కూడా రాదు. ఆ ప్రాంతంలో రాయి ఎక్కువగా ఉండడం వల్ల బోర్లు కూడా పడడం లేదు. సీతంపేట, పాడేరు, పార్వతీపురం ఈ 3 ఐ.టి.డి.ఏ.ల పరిధిలో ఎస్టీలు మాత్రమే కాక ఎస్సీలు, బి.సి.లు చాలా ఎక్కువ మంది ఉంటారు కాబట్టి దయచేసి మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధను తీసుకుని వారికి ముందుగా త్రాగడానికి మంచినీటిని ఏర్పాటుచేసినట్లయితే, ఆ తర్వాత పొలాల

కోసం వారు ఆలోచించవచ్చు. ఎందుకంటే, ఆ కొండ ప్రాంతంలో పోడు వ్యవసాయం వల్ల వరిపంట చాలా తక్కువగా పండుతుంది. కాబట్టి దయచేసి అక్కడున్న ప్రజలకు త్రాగడానికి మంచినీరును ఏర్పాటుచేయాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, రూ. 10,200 కోట్లు ఇరిగేషన్ కోసం ఇంతవరకూ ఈ ప్రభుత్వం ఖర్చుచేయడం జరిగిందని మంత్రిగారు చెప్పారు కాబట్టి అది నిజంగా చాలా అభినందించవలసిన, హర్షించవలసిన విషయం. నేను చెప్పిన ప్రాంతాలకు త్రాగునీరు అందించడం కోసం చాలా తక్కువ నిధులు అవసరమవుతాయి కాబట్టి దయచేసి ఆ నిధులను వెంటనే కేటాయించి మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు తమరికి నా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి: అధ్యక్షా, ఈరోజు నీరు-ప్రగతి అంశంపై మన మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు చాలా చక్కగా సభలో మాట్లాడడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి తర్వాత ఎక్కువసేపు సభలో మాట్లాడగలిగే వ్యక్తిగా ఆయన వాస్తవాలను సభలో అందరికీ తెలియజేశారు. దానికి ఈ సభ ద్వారా ఆయనకు నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేడు సాగునీటి రంగం గురించి మనం ఒకసారి ఆలోచిస్తే, అనేకమైనటువంటి పెనుమార్పులను తీసుకురావడానికి శ్రీ చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనే విషయాన్ని మనమంతా ఒప్పుకుని తీరాల్సిందే. ఎందుకంటే, చాలామంది పెద్దలు కూడా చెప్పారు. నదుల అనుసంధానం అని గతంలో చాలామంది చెప్పినప్పటికీ, అది ఎక్కడా కార్యరూపం దాల్చలేదు. గౌరవనీయులైన శ్రీ చంద్రబాబు నాయుడు గారు పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి కృష్ణా నదికి జలాలను తరలిస్తామని, తద్వారా రాయలసీమ ప్రాంతానికి కూడా నీరందిస్తామని చెబితే, ఇక్కడ కూర్చున్న ప్రతిపక్షనాయకులందరూ కూడా ఎద్దేవా చేశారు. వారందరికీ నేడు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారి ద్వారా ప్రభుత్వం చాలా ధీటైన సమాధానం ఇవ్వడం జరిగింది. ఇదంతా కేవలం కాంట్రాక్టర్ల కోసం చేస్తున్నారని, ఇది కార్యరూపం దాల్చదని ఆనాడు కొంతమంది చెప్పారు. కానీ, నేడు ఆ పనిచేసి, నీరందించి, ఎవరినీ నోరు ఎత్తనివ్వకుండా చేసిన ఘనత శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారి ద్వారా నేడు శ్రీ చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికి దక్కిందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మొన్నటి వరకూ నెల్లూరు జిల్లా, చిత్తూరు జిల్లా, కడప జిల్లాలో వర్షాలు రాలేదు, కరవు మండలాలుగా ఆ జిల్లాల్లో ఉన్న కొన్ని మండలాలను ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. అలాంటి సమయంలో భారీవర్షాలు రావడం వల్ల నెల్లూరు జిల్లాలో, చిత్తూరు జిల్లా మరియు కడప జిల్లాలోని కొంతభాగం పూర్తిగా నష్టపోవడం కూడా జరిగింది. ఆ నష్టాన్ని అంచనా వేయడం కోసం కేంద్ర బృందం కూడా మన రాష్ట్రంలో పర్యటించడం జరిగింది. విచిత్రం ఏమిటంటే, కేంద్రబృందం మన రాష్ట్రానికి వచ్చే ముందు రోజు "మీరు ఎక్కడున్నారు, కేంద్రబృందం మన రాష్ట్రానికి వస్తోంది కాబట్టి గూడూరు డివిజన్‌గానీ, సూళ్లూరుపేట డివిజన్‌గానీ కేంద్రబృందం పర్యటించినపుడు మీరు ఆ బృందంతోపాటు ఉండాలని" ముఖ్యమంత్రి గారి కార్యాలయం నుంచి నాకు ఆదేశాలు పంపినపుడు ఉదయాన్నే విమానంలో మన ప్రాంతానికి వెళదామని ప్రయత్నం చేసినపుడు ఆ

విమానంలో కూర్చుంటే నాకు వెనుకవైపు కరవును అంచనా వేసే బృందం, ముందువైపు వరదను అంచనా వేసే బృందం ఉన్నాయి. ఎక్కడా లేని విధంగా ఒక రాష్ట్రంలోనే ఒకపక్క కరవు, మరొకపక్క వరద, ఈ రెండింటినీ పరిశీలించడానికి కేంద్రం నుంచి వచ్చే రెండు బృందాలు ఒకేసారి మన రాష్ట్రానికి పయనమైనాయి. ఒక కలెక్టరు ఒక బృందాన్ని, మరొక కలెక్టరు మరొక బృందాన్ని రిసీవ్ చేసుకోవడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్: నారాయణరెడ్డి గారూ, క్లారిఫికేషన్ కోసం కరవు - వరదలు, నీరు - ప్రగతి రెండూ కలిపి అడగండి. మీరు ఆ రెండింటి గురించి గుర్తుచేశారు, బాగానే ఉంది. ఆ రెండు క్లారిఫికేషన్లు కలిపి ఇప్పుడే అడగండి.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి: అధ్యక్షా, నేడు ఉపముఖ్యమంత్రి శ్రీ చినరాజప్ప గారు మరియు ఇరిగేషన్ మంత్రిగారు కూడా సభలో ఉన్నారు. ఆనాడు కేంద్రబృందాన్ని మేము నెల్లూరు జిల్లాకు తీసుకెళ్లడం జరిగింది. మా ప్రాంతంలో జరిగిన నష్టాలను చూసినట్లయితే దాదాపు నెల్లూరు జిల్లాలో ప్రాథమిక అంచనా ప్రకారం రూ. 2,250 కోట్లు నష్టం జరిగింది. దాంట్లో భాగంగా, ఇళ్లు పూర్తిగా పోగొట్టుకున్నవారు, ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నవారు ఉన్నారు. పొలాల్లో పూర్తిగా ఇసుక మేటలు వేయడం వల్ల తిరిగి మళ్లీ రైతులు పంటలను పండించుకోవాలన్నా 8 అంగుళాల నుంచి దాదాపు 6 అడుగుల వరకూ పొలాల్లో ఇసుకమేటలు వేసిన పరిస్థితి ఉంది.

సా. 6.00

అధ్యక్షా, మన ప్రాంతంలో ఎక్కువగా వరి పంట పండుతుంది. అక్కడ వరి పంటకు నారు పోసి, నష్టపోయిన వారు ఎక్కువ మంది ఉన్నారు. అంతేగాకుండా, ఆ పంటలకు ఎఱువులు వేసి నష్టపోయిన వారు మరి కొంతమంది ఉన్నారు. ఉద్యానపంటలైన నిమ్మజాతి, అరటి వంటి పంటలు వేసిన రైతులు కూడా భారీగా నష్టపోయారు. అలాగే విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టే రొయ్యల సాగు రైతులు కూడా పూర్తిగా నష్టపోయారు. మా ప్రాంతంలో అయితే ఆ రైతులందరూ వీధుల్లో పడిపోయే పరిస్థితి వచ్చింది. కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వచ్చి వీటన్నింటినీ పరిశీలించి దాదాపు రూ.2,200కోట్లు నష్టం వచ్చిందని అంచనా వేసి నివేదిక సమర్పించినా ఇంతవరకూ ఒక్క రూపాయి సొమ్ము కూడా వారికి అందలేదు. కేంద్రం నుంచి రావలసిన నిధులు, ఈ కరవు నిధులతోపాటు, మా జిల్లాలైన నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలలోని రైతులను ఆదుకోవడానికి, త్వరితగతిన ఆ నిధులను పంపించే ఏర్పాటు చేసే విధంగా సభ ద్వారా ఒక తీర్మానాన్ని చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ఏది ఏమైనప్పటికీ మన రాష్ట్రంలో చాలా ఇబ్బందులు ఉన్నాయి. అంతేగాకుండా, ముఖ్యమంత్రిగారు మా ప్రాంతాలను పరిశీలించడానికి వచ్చారు. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు గతంలో కొందరు ముఖ్యమంత్రులు హెలికాప్టర్లలో తిరుగుతూ ఏరియల్ సర్వే చేసేవారు. అంతేగాకుండా, ఏ.సి. గదుల్లో కూర్చుని నష్టం గురించిన వివరాలను చెప్పేవారు. మా ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు భద్రతా సిబ్బంది ప్రమాదమని చెప్పినా సరే ముఖ్యమంత్రిగారు ఆయా ప్రాంతాలలో పర్యటించి, వరదలను పర్యవేక్షించి, సాయంత్రం వరకు ఉండి, అక్కడి పరిస్థితులను గమనించారు. ఆ సమయంలో జాతీయ రహదారికి గండిపడి రాకపోకలు దెబ్బతిని, రైళ్ళు కూడా నడవని పరిస్థితుల్లో ఈ జిల్లాలోని ప్రజలను వదిలిపెట్టి పోవడం మంచిది కాదనే అభిప్రాయంతో

చిన్న సచివాలయంలాగా తయారుచేసుకుని, జిల్లా యంత్రాంగాన్ని పిలిపించి, దాదాపు మూడు అక్కడే రోజులు బస చేసిన ముఖ్యమంత్రిగారు ఒక్క నారా చంద్రబాబునాయుడుగారేనని గర్వంగా చెప్పుకోవచ్చు. మేము ఆ ప్రభుత్వంలో ఉన్నాము కాబట్టి, ఆ విధంగా పనిచేసి చూపించాము కాబట్టి ఇదంతా కేవలం చంద్రబాబు నాయుడి గారి ప్రతిభేనని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, అక్కడి ప్రజలు ఎన్ని రోజుల వరకు బయటకు వెళ్ళలేరో తెలుసుకుని, ప్రతి రేషన్‌కార్డుదారునికి ఒక కిలో పంచదార, 25 కిలోల బియ్యం, ఒక కిలో కందిపప్పు, ఒక కిలో వంటనూనె అందించడం ద్వారా ఆ కుటుంబాలన్నింటిని ఆదుకున్న ఘనత కేవలం ఈ ప్రభుత్వానిదేనని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఇది చాలా అరుదైన విషయం.

అధ్యక్షా, ఒక ప్రక్క కరవు ప్రాంతం, మరొక ప్రక్క వరదల ప్రాంతం. ఈ విధంగా రెండూ కలసి రావడమనేది చాలా అరుదు. రెండు జిల్లాలలో ఒకేసారి ఇలాంటి ప్రమాదం వచ్చింది. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఏ విధంగా పనిచేసిందో ఒకసారి అందరూ ఆలోచించాలని తమ ద్వారా కోరుతున్నాను. అంతేగాకుండా, ఎక్కడా లేని విధంగా మా ప్రాంతంలోని రిజర్వాయర్ల కోసం సుమారు 120 టిఎం.సి.ల నీటిని విడుదల చేయడం వలన ఈనాడు మా ప్రాంతాలలోని చెరువులకు జలకళ వచ్చింది. ఈ రోజున నీళ్ళ కోటీశ్వరులు ఎవరైనా ఉన్నారంటే, అది కేవలం మా నెల్లూరు జిల్లావాళ్ళేనని చెప్పవచ్చు. ఈ రాష్ట్రం తలెత్తుకునేవిధంగా, దాదాపు 8 లక్షల ఎకరాల నుంచి 12 లక్షల ఎకరాల మేర పంటలు పండించుకునే విధంగా, దాదాపు రూ.3,000కోట్ల రూపాయల సంపదను తీసుకువచ్చే ఘనత కేవలం మా నెల్లూరు జిల్లా వాళ్ళకే ఉంది. ఆ ఘనత కేవలం మా మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు గారిది, మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గారిదేనని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అంతేగాకుండా, మా ప్రాంతంలో నీటిపారుదలశాఖ అధికారులు కూడా చాలా తక్కువ మందే ఉన్నారు. కరవు సమయంలో మా ప్రాంతంలో ఉన్న ఏ.ఈ.లను, ఎస్.ఇ.లను అప్రమత్తం చేసి, మా ప్రాంతంలో 30 శాతం నీళ్ళు ఉంచి, 20 శాతం విడుదల చేయమని, తదుపరి నీళ్ళను రక్షించుకుందామని ముఖ్యమంత్రిగారు అధికారులను అప్రమత్తం చేశారు.

ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాలలోని నీటిని నిలవ చేసుకోవడానికి సూచనలు చేస్తూ, పలు కమిటీల ద్వారా అంగన్‌వాడీ టీచర్లకు ఫోన్ చేయించి, వరదముంపుకు గురైన చుట్టుప్రక్కల గ్రామాలలోని ప్రజలకు అన్నం వండిపెట్టమని, తదుపరి వాళ్ళకు మరల బియ్యం పంపిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. దీనివల్ల ఎక్కడా ఆకలి అన్న పదం లేకుండా, అందరికీ అన్నదాన కార్యక్రమం చేశారని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, మా ప్రాంతంలోని నాయుడుపేటకు ముఖ్యమంత్రిగారు పర్యటించిన సమయంలో వర్షంలోనే ఆయన మాట్లాడుతున్నప్పుడు దాదాపు 10,000 మంది కృతజ్ఞతలు తెలియజేస్తూ, కేరింతలు కొడుతూ, జేజేలు పలికారన్న విషయాన్ని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు కృష్ణా, గోదావరి జలాలను కూడా అనుసంధానం చేశారు. అదేవిధంగా కృష్ణా నది నుంచి పెన్నాకి, పెన్నా నుంచి స్వర్ణముఖికి, స్వర్ణముఖి నుంచి కాళింగి నదికి అనుసంధానం చేయడం ద్వారా ఎన్ని ఎండలు వచ్చినా మా జిల్లా కరవు రహిత జిల్లాగా ఉండడమే కాకుండా విస్తారంగా పంటలు పండించడానికి కూడా అవకాశం ఉంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, ఈ ప్రభుత్వం పనిచేసే తీరు చాలా బాగుంది.

పేదవాళ్ళ ప్రతి ఫలాలను వారికే అందేవిధంగా ఈ ప్రభుత్వం, అధికారులు పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రిగారికి, ఇతర మంత్రులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, మీ దారా సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, మంత్రిగారు నీరు–ప్రగతి కార్యక్రమం పై మేము ఏమీ అడగడానికి అవకాశం లేకుండానే అన్నీ చక్కగా వివరించి చెప్పారు. అయినా మా మిత్రులందరూ మంత్రిగారిని పొగిడేసి ఎక్కడికో తీసికెళ్ళిపోయారు. అధ్యక్షా, మంత్రిగారు మా కృష్ణాజిల్లావాసి అయినందుకు మేమంతా చాలా గర్వపడుతున్నాం. అలాగే ప్రకాశం, నెల్లూరు, చిత్తూరుజిల్లాలకు నీటిని అందించినందుకు మా ముఖ్యమంత్రిగారిని, ఉమామహేశ్వరరావుగారిని అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఆయన ప్రతి ఇంటికీ పెద్ద బిడ్డలాగా ఉంటానని చెప్పిన వాగ్దానానికి కట్టుబడి ఈ రోజున రాయలసీమ నుంచి, ఉత్తరాంధ్ర వరకు నీరు ఇచ్చిన ఘనత వారిదేనని ప్రతివారూ చాలా గొప్పగా చెప్పుకోవడం జరుగుతోంది.

గతంలో నీటికొరకు దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయల వరకూ ఖర్చు పెట్టినా, కనీసం ఒక ఎకరాకు కూడా నీళ్ళు ఇవ్వని పరిస్థితి ఉండేది. కానీ, ఈ రోజున కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, లక్షల ఎకరాలకు నీళ్ళు ఇస్తున్న మాట వాస్తవం. నిన్ననే తెలంగాణ రాష్ట్రంలో కే.సిఆర్‌గారు ఇరిగేషన్ మీద రెవ్యూ పెట్టారని పత్రికలలో కూడా వార్తలు వచ్చాయి. ఇక కృష్ణానదిలో నీళ్ళు రావని, పైన ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచేశారని, వచ్చే కొంచెం నీళ్ళల్లోనే, ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాలు సర్దుకోవాలనే వార్తలు వచ్చాయి. కాబట్టి, నీరు వచ్చే ప్రత్యామ్నాయాల గురించి ఆలోచించమని చెప్పారు. రాబోయే రోజులలో పరిస్థితి అంత తీవ్రంగా ఉంటుంది, ఉండబోతోందన్న ముందు చూపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన నదుల అనుసంధానం, పట్టిసీమ ప్రాజెక్టు వలన కలిగే ప్రయోజనాలను మన మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుగారు చాలా చక్కగా వివరించారు. మా మిత్రులు కూడా వారు చేస్తున్న పనుల వివరాలను ఇంకా బాగా చెప్పారు.

సా. 6.10

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎక్కడెక్కడ ఉన్న ప్రతీ నీటిబొట్టుని ఒడిసిపట్టి అపర భగీరధుడిలాగ తీసుకుని వస్తుంటే దానికి కాటన్ దొర లాగ దేవినేని ఉమామహేశ్వరరావు గారు ఆ ప్రాజెక్టులను కట్టి చాలా బాగ చేయడం అనేది మనస్ఫూర్తిగా నేను అభినందిస్తున్నాను. ఇటువంటి ఒక transparency, accountability ఉండి 20గంటలు కష్టపడి పనిచేసేటటువంటి ముఖ్యమంత్రివద్ద ఇటువంటి నీటిపారుదల శాఖా మంత్రి ఉండడం, గతంలో తుమ్మల నాగేశ్వరరావు గారికి నోటిమీదనే లెక్కలు ఉండేవి. ఇరిగేషను ప్రాజెక్టులు, వాటి టిఎంసీలు, క్యూసెక్కుల గురించి టకటకా చెప్పేవారు. ఆ సమర్థులలోకెల్లా ఇంకా సమర్థుడిగా పనిచేయడమే కాకుండా ముఖ్యమంత్రిగారితో సహా వెళ్లి ప్రాజెక్టుల దగ్గర పడుకుంటున్నారు. ఇది మామూలు విషయం కాదు. ముఖ్యమంత్రిగారు పాదయాత్ర చేసిన 2800కి.మీటర్లలో ఆయన చూసిన ప్రతీ ప్రాంతంను, బీడుబారిపోయిన ప్రతీ పొలాన్ని తిరిగి కళకళలాడే విధంగా చేయాలనే పట్టుదలతో శ్రమించడం జరుగుతోంది. అందుకు ముఖ్యమంత్రిగారు అపర భగీరధుడిలాగ కృషి చేస్తుంటే నీటిపారుదల శాఖ మంత్రిగారు కాటన్ దొర లాగ కృషిచేస్తున్నారు. అందుకనే ముఖ్యమంత్రి గారు, నీటిపారుదల శాఖా మంత్రిగారు ప్రాజెక్టుల దగ్గరే పడుకోవడం జరుగుతోంది. అలాగే

ఉమామహేశ్వరరావు గారు కూడా పండుగ పూట కూడా పని చేస్తారు. మా ఉమా గారు పండుగ రోజులలో ఎక్కడికైనా రమ్మని అడిగితే మేము వెళ్లము. ఎక్కడి నుండి ఎక్కడకు తీసుకువెళతారో కూడా తెలియదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పండుగ రోజులలో అసలు వెళ్లేవాళ్లం కాదు. సంక్రాంతి, దసరా, వినాయకచవితి లాంటి పండుగ రోజులలో తీసుకెళ్లి ఏ కలెక్టరేట్ ముందో, ఏ పోలీస్ స్టేషన్ ముందో వారంరోజుల పాటు కూర్చోబెట్టేవారు. ఇళ్లకు వెళ్లే అవకాశం ఉండేది కాదు. అధికారంలోకి వచ్చి, మంత్రి అయిన తరువాత కూడా పట్టిసీమకు నదుల అనుసంధానం చేసి, జాతికి అంకితం ఇచ్చిన తరువాత కూడా కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నంలో పైపులైను పగిలిపోయి ఇబ్బంది అవుతోందని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళితే నీటిపారుదల శాఖా మంత్రిగారు దసరారోజున కుటుంబానికి దూరంగా వెళ్లి వారం రోజుల పాటు అక్కడే ఉండి వర్షంలో పనిపూర్తిచేయించి వచ్చారు. అటువంటి సమర్థవంతమైన మంత్రి ఉన్నందుకు, అటువంటి ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నందుకు మన జీవితం రంగుల మయంగా ఉంటుంది. దానిలో ఎటువంటి అనుమానం లేదు. గతంలో అధికారంలో ఉన్న వాళ్లు చూపెట్టిన రంగులు వేరు, బ్లాక్ అండ్ వైట్‌ని చూపించడం జరిగింది. మనకు పంటలు పండించి సిరులు పండించి రంగుల మయం చేస్తున్నారు. దానికి మనం ఆనందంగా ఉండాలి. రంగురంగుల పుస్తకాలు చూసి కంగారు పడిపోతున్నామని పెద్దలు అంటున్నారు. పోనీ పుస్తకాలు చదవడం మానేద్దాము. పట్టిసీమ నుండి నీళ్లు వచ్చాయా లేదా? అక్కడకు వెళ్లి చూద్దాము. హంద్రీనీవాకు నీళ్లు వచ్చాయా లేదా? అక్కడకు వెళ్లి చూద్దాము. అవికూడా అంగీకరించకపోతే ఎలా చంద్రశేఖరరావు గారు.

శ్రీ పి.జె చంద్రశేఖర రావు : అధ్యక్షా.........

శ్రీ వై.వి.బి రాజేంద్రప్రసాద్ : నేను సరదాగా అన్నాను సార్, వాస్తవం ఏమంటే గత పదిసంవత్సరాలు మాటలు చెప్పారు. వేల లక్షల కోట్లు అవినీతి చేశారు. దోపిడీ చేశారు. కానీ చుక్క నీళ్లు కూడా రాలేదు. ఎకరం భూమి కూడా తడవలేదు. కానీ ఈ సంవత్సరంన్నర కాలంలో కృష్ణానది ఎండిపోయినా, నదులు అనుసంధానం చేసి తోటపల్లి నుండి హంద్రీనీవా వరకు రాష్ట్రం ఆ చివరి నుండి ఈ చివరి వరకు పూర్తిచేసిన సమర్థుడైన మా మంత్రిగారు నీళ్లు అందిస్తుంటే మనం మనస్ఫూరిగా అభినందించాలి, ప్రోత్సహించాలి. సంవత్సరంన్నర అయినా సరే ప్రతీ ఒక్కరు, ప్రతీ జిల్లా, ప్రతీ కుటుంబం అభినందిస్తున్నారు కాని, చిన్న allegation కాని, చిన్న ఫిర్యాదు గాని లేకుండా నడిపిస్తున్నారు. మా జిల్లా మంత్రి కాబట్టి నేను అంటున్నానని అనుకుంటారేమో, మిగతా జిల్లాల వారు కూడా చెబుతున్నారు. కాకపోతే మంత్రిగారు మా జిల్లా మంత్రి కాబట్టి రాయలసీమ అటు ప్రాంతాలకు కృష్ణా డెల్టా ఉందని కృష్ణా డెల్టా ఆధునికీకరణకు గతంలో కొన్ని నిధులు ప్రపంచ బ్యాంకు నుండి తెచ్చామని అన్నారు, మరి ఆ నిధులు ఏమైయ్యాయో తెలియదు, ఆధునికీకరణ ఏమైందో తెలియదు. కొన్ని కొన్ని కాలువలకు వందమీటర్లు, రెండువందల మీటర్ల రిటైనింగ్ వాల్స్ కట్టి తుతుమంత్రంగా చేసి వదిలివేయడం జరిగింది. వెంటనే మంత్రిగారు దృష్టిపెట్టి కచ్చితంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నీళ్లు వచ్చే విధంగా చేయండి, పుణ్యం వస్తుంది, అలాగే మన కృష్ణా జిల్లాకు పేరు వస్తుంది. మీకు పేరువస్తే మాకు కూడా పేరు వచ్చినట్లే కాబట్టి మిమ్మల్ని చూసి గర్వపడుతున్నాము. అలాగే నెలలో రెండు మూడు సార్లయినా కృష్ణా డెల్టామీద దృష్టి పెట్టండి. ఎందుకుంటే కృష్ణానది ఎండిపోయి పుల్లేరు,ఏలూరు కాలువ, బందరు కాలువలకు నీరు తగ్గిపోతోంది. కాబట్టి ఉన్నటువంటి నీటిని ఇందాక మంత్రిగారు చెప్పారు, ఎప్పుడూ కూడా 130–140టిఎంసీలను వాడుకునేవారం, కరవు వలన కేవలం పట్టిసీమ ద్వారా వచ్చిన 30

టిఎంసీలనే వాడుకోవడం జరిగింది. అయినా 8.5లక్షల ఎకరాలలో పంటలు పండించాము. భవిష్యత్తులో కరవు పెరిగే అవకాశం ఉంది కాబట్టి వెంటనే కృష్ణాడెల్టా ఆధునికీకరణ పనులు చేసి రిటైనింగ్‌వాల్స్ లాంటి పనులు వెంటనే పూర్తి చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతూ, మంత్రిగారిని అభినందించినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారి సారధ్యంలో మరిన్ని విజయాలు సాధిస్తూ, చరిత్రలో ఇటువంటి ఇటువంటి మంత్రి, ముఖ్యమంత్రి గతంలో లేరు, భవిష్యత్తులో ఉండబోరు అనే విధంగా కృషి చేస్తారని ఆశిస్తూ, వారికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, నీరు-ప్రగతి గురించి మన మంత్రివర్యులు ఇచ్చిన స్టేట్‌మెంట్ చాలా చక్కగా ఉంది. బహుశా ఆంధ్రరాష్ట్ర చరిత్రలో ఏ ఇరిగేషన్ మంత్రి కూడా ఇవ్వలేని విధంగా ఒక్క పేపర్ కూడా పట్టుకోకుండా ఒక్క సంఖ్యను కూడా ఎటు నుండి చూడకుండా అనర్గళంగా యాభై నిమిషాలపాటు ప్రతీ ఒక్క డీటైల్‌ను చెప్పే ఏకైక మంత్రిగా ఉమామహేశ్వర రావు గారని చెబుతున్నాను. ఈ ప్రభుత్వం ఏరకంగా పనిచేస్తుంది, ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు ఏ విధంగా పనిచేస్తున్నారు, ఆయన మంత్రివర్గంలో ఉన్న ఇరిగేషన్ మంత్రిగారు ఏ విధంగా పనిచేస్తున్నారనే దానికి ఇది అద్దం పడుతుంది. ఇంత సబ్జెక్టు, ఏ నదిలో ఎన్ని నీళ్లు ఉన్నాయి, ఏ పని ఎంతవరకు వచ్చింది, ఏ ప్రాజెక్టులో ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టి తీసి ప్రక్కకు వేయాలి, ఎన్ని క్యూబిక్ మీటర్లు తీసుకుని కట్టకు వాడుకోవాలనే చిన్న అంశాల దగ్గర నుండి ఆయన మాట్లాడారంటే ఆ సబ్జెక్టు మీద బ్రహ్మాండమైన పట్టు ఉంటేనే అది సాధ్యపడుతుంది. ఒకవైపు ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ మంత్రిగారు ఈ రకంగా కష్టపడుతూ ఉంటే నేను కడప జిల్లా నుండి వచ్చాను, అసెంబ్లీలో ఉన్న ప్రతిపక్ష నేత కూడా మా జిల్లావాసి. ఇక్కడ శాసన మండలిలో ఉన్న ప్రతిపక్ష నేతలు కూడా మా కడప జిల్లాకు సంబంధించిన వ్యక్తులు. వాళ్ల ప్రవర్తన చూస్తే ఎంత బాధ కలుగుతోందంటే ఇంత ముఖ్యమైన సబ్జెక్టు, ఈ రోజు నీళ్ల గురించి ఎక్కడ చూసినా గతంలో గుక్కెడు మంచినీళ్ల కోసం ఎంతో ఇబ్బంది పడిన పరిస్థితి మనం చూశాము. ఈ సబ్జెక్టు ఈ రోజు ఇక్కడ చర్చ జరుగుతోంటే అసెంబ్లీలో ప్రతిపక్షనేత సభలో లేడు, ఇక్కడ ఉదయం అనవసరంగా ఈ సబ్జెక్టు గురించి ఒక అజెండా అయిపోయాక మరో అజెండాకు వస్తారని ప్రతి ఒక్కరూ చెబుతున్నా కూడా పెడచెవిన పెట్టి ఏదో ఇష్యూ చేయాలని ఈ సభలో ఉండే అవకాశాన్ని వినియోగించుకోకుండా బయటకు పోయి బయటఉన్న ప్రెస్‌వాళ్ల దగ్గర ఏదో మాట్లాడడం మొదలు పెట్టారు. ఈ ప్రక్రియ అంతా చూస్తుంటే మా ప్రాంతంలో ఉండే ఒక సామెత గుర్తుకు వస్తోంది. "ఈడ్చే ఎద్దు కంటే పిడుదు ఎక్కువగా కష్టపెడుతుందట" ఈ ప్రభుత్వం ఇంత కష్టపడి పనిచేస్తుంటే వాళ్లు ఏ శ్రమ అనుకోవడం లేదు. ఏ సమాచారం అడిగినా చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

సా. 6.20

అధ్యక్షా, ఒకవైపు ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఏమేమి కార్యక్రమాలు చేయాలో, వాటిని చేస్తున్నారు. వారు చర్చించడానికి వెనుకడుగు వేయకుండా ఉంటే, మా జిల్లా నాయకులు ఇక్కడ కూర్చుని, అన్ని అంశాలపైన చర్చించకుండా, ఆ సమయాన్ని వినియోగించుకోకుండా ఎక్కడో బయటకు వెళ్ళి అక్కడ కూర్చుని మాట్లాడుతుంటే చాలా బాధగా ఉంది సార్. దానికోసం నేను ఇప్పుడు మాట్లాడవలసి వస్తోంది.

అధ్యక్షా, దాదాపు ఒక నెల, నెలన్నర క్రితం ముఖ్యమంత్రిగారు గండికోట ప్రాంతానికి వచ్చారు. అది మూడవసారి ఆయన అక్కడకు రావడం. అప్పుడు విపరీతంగా వర్షం పడుతోంది. కర్నూలు జిల్లాలో ఒక కార్యక్రమాన్ని చూసుకుని, గండికోట ప్రాంతానికి అర్ధరాత్రి సమయంలో హెలికాప్టర్‌లో రావలసి వచ్చింది. ఇరిగేషన్ ప్రాజెక్టుల రెవ్యూ చాలా ముఖ్యమైనదనే ఉద్దేశంతో రోడ్డు మార్గాన సుమారు 250 కి.మీ.ల దూరం ప్రయాణం చేసి, ముద్దనూరులో సమావేశానికి హాజరయి, అక్కడ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను, ఇతర అధికారులను కూర్చోపెట్టి, ఎట్టి పరిస్థితుల్లోను ఈ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రిగారు వారికి చెప్పారు. ఆ రకంగా రెవ్యూ చేసిన ఘనమైన చరిత్ర ఆయనది. ఆ రకంగా ముఖ్యమంత్రిగారు, నీటిపారుదల శాఖ మంత్రి ఇద్దరూ కష్టపడుతుంటే, రాయలసీమకు అన్యాయం జరుగుతోందని, అక్కడకి వచ్చే నీటిని వేరే ప్రాంతానికి తరలిస్తున్నారని, సుమారు 854 అడుగుల వరకు నీటిని నిల్వ ఉంచాలని, రకరకాల పోకడలు, వింతవింత మాటలను మాట్లాడుతూ, ప్రజలను మభ్యపెట్టే పరిస్థితిని ఈ ప్రతిపక్షాలు తీసుకున్నప్పుడు ఖచ్చితంగా ఈ అంశాలపైన మాట్లాడాలనే నేను మాట్లాడుతున్నాను...

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : మీరు ఈ 854 అడుగులు వద్దంటున్నారా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : నేను చెపుతాను. అధ్యక్షా, ప్రస్తుతం మా కడప జిల్లాలో 9 మంది ప్రతిపక్ష సభ్యులు గెలిచారు. కడప జిల్లా అంటే, తెలుగుదేశం పార్టీకి తక్కువ సీట్లు వచ్చాయి కాబట్టి, ఈ ప్రాంతాన్ని పట్టించుకోరనే ఒక దుష్ప్రచారం చేయడమే కాకుండా, కడప జిల్లాను వదిలి పెట్టారని, ఆ జిల్లాకు ఒక చుక్క నీరు రావని, రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తిగా నిర్వీర్యమైపోయాయి కాబట్టి, వాటి మీద ఎవరూ పనిచేయడం లేదని అంటూ, ఈ విధమైన ప్రచారాలు వారు చేశారు.

అధ్యక్షా, నేను నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుగారి పనితనం చూశాను. శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారి దగ్గరకి వెళ్ళినప్పుడు ఆయన ప్రతి నిముషము రాయలసీమ ప్రాంతానికి నీరు తీసుకువచ్చేందుకు ఆయనకున్న నాలెడ్జ్‌ని, శ్రమను నేను అర్థం చేసుకున్న తరువాత, వీరికి సరైన జవాబు చెప్పాలని అనుకున్నాను. ఎందుకంటే, కడప జిల్లాకు నీళ్ళు రావని, ఎన్ని సంవత్సరాలైనా, ఎడారిలాగా ఈ ప్రాంతం ఉంటుందని వారందరూ ఒక రకమైన విష ప్రచారం చేశారు. ఇంతకుముందు ఈ సభ నుంచి గౌరవ సభ్యులు శ్రీ సి.రామచంద్రయ్య గారు కడప జిల్లాకు అన్యాయం జరిగిపోతోంది కాబట్టి, అక్కడి ప్రజలు ఉద్యమాలు చేసే ప్రమాదం ఉందని అన్నారు. ఇటువంటి నాయకులందరికీ సరైన సమాధానం చెప్పాలనే ఇప్పుడు మాట్లాడుతున్నాను. నాకు ముఖ్యమంత్రిగారు మరియు నీటిపారుదల శాఖ మంత్రి పట్టుదలలు తెలుసు కాబట్టే, రాయలసీమ, కడప ప్రాంతానికి మరియు పులివెందులలోని ప్రతి పొలానికి నీళ్ళు ఇచ్చేంతవరకు నేను గడ్డం తీయనని చెప్పి శపథం చేయడం కూడా అక్కడి ప్రజలలో ధైర్యం కలిగించడానికేనని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఎటువంటి పరిస్థితులలో ఈ సంవత్సరం ఆఖరుకు గండికోట జిఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పూర్తయిపోతుంది. వారు అన్ని డబ్బులు ఖర్చు పెట్టి, ప్రాజెక్టు పనులు చేస్తున్నారు. ఈరోజు ఇక్కడ, అసెంబ్లీలో ఉన్న ప్రతిపక్ష సభ్యులను అడిగేదేమిటంటే, సుమారు రూ.10,500కోట్లు ఇప్పటివరకూ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఖర్చు పెట్టారు. ఇంకా మూడున్నర నెలల సమయం ఉంది. అప్పటిలోగా దాదాపు మూడున్నర కోట్ల రూపాయలు ఖర్చు కావచ్చు. అంటే, సుమారు రూ.13,000కోట్ల రూపాయలు. ఇప్పటివరకూ ఏ

ప్రభుత్వమైనా ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇంత సొమ్మును కేటాయించిందా అని అడుగుతున్నాను. ఒకవైపు మీకు పనులు చేయడం వీలు కాక, కష్టపడడం సాధ్యం కాలేదు. ఒక్క రోజు కూడా ప్రాజెక్టులు, కాలువలు ఎలా ఉన్నాయో పరిశీలించలేదు. అటువంటప్పుడు ఉద్యమాల గురించి ఏ విధంగా మాట్లాడతారు?

ఒకవైపు రాయలసీమకు 24 గంటల పాటు నీరు ఏ విధంగా అందించాలి, అక్కడి పేద ప్రజలను ఏ విధంగా కాపాడుకోవాలి, ఏ రకంగా వారి జీవితాలలో వెలుగు తీసుకురావాలనే ప్రయత్నాలు చేస్తుంటే, మీరు ఏ ప్రయత్నం చేయకుండా, రాజకీయ లాభం పొందాలంటే ఎలా సార్? ఏమీ చేయకుండానే అసత్య ప్రచారాలు చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతుంటే భరించలేకుండా ఉన్నాను. అసలు ఈ రోజున ఏమైనా కారణం ఉందా అధ్యక్షా? అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ ఎందుకు చేశారు? నేను ఈ రోజున పత్రికలను, ఆ క్లిప్పింగులను తెప్పించుకుని చూశాను. అనాగరికంగా ఒక శాసనసభ్యురాలు ప్రవర్తిస్తే, వారిని సస్పెండ్ చేస్తే, ఆ అంశంపైన వాకౌట్ చేస్తారా? ప్రస్తుతం రాష్ట్రంలో ఇన్ని ప్రధానమైన సమస్యలు ఉంటే, వాటన్నింటిని వదిలిపెట్టి, వాకౌట్ చేశారు. ఇది నాకు అర్థం కాలేదు. రాయలసీమ జిల్లాలో, అత్యధిక స్థానాలను ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టారు. కానీ, ఆ ప్రజల గురించి మాట్లాడే పరిస్థితి వారికి లేదు. ఎందుకంటే, ఈ రోజున ఏవైనా సమస్యలు వస్తే, వాటిని ఎదుర్కొనే ధైర్యం కూడా వారికి లేదు.

పులివెందుల తాలూకాలో బత్తాయి తోటలు నీరు లేక ఎండిపోతుంటే, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెడితే, ఆయన తక్షణమే వాటిని ఆదుకునేందుకు, ఆ చెట్లు చనిపోతే, తిరిగి ఆ మొక్కలు వచ్చి, ఫలసాయం రావాలంటే, దాదాపు 7, 8 సంవత్సరాల కాలం పడుతుందనే ఉద్దేశంతో, ఆయన అందరితో మాట్లాడి, మరల నన్ను పిలిపించి, జీడిపల్లి రిజర్వాయర్లో కొన్ని నీళ్ళు ఉన్నాయి కానీ, అవి బురదగా ఉన్నాయి, మీకు పనికి వస్తాయా అని అడిగారు. సార్, అవి త్రాగునీటికి కాదు, పంటలు ఎండిపోకుండా కాపాడమని అడిగాము, పంటలకు ఫరవాలేదని ఎలాగైనా నీరు కావాలంటే, పులివెందులలోని చీనీ తోటలకు నీరు అందించారు.

పులివెందుల తాలూకాలో ఆ నీరు వచ్చిన తరువాత, కొన్ని వేల ఎకరాల చీనీ తోటలను ఈ రోజున కాపాడుకోగలిగాం. ఈరోజున ఒక టన్ను బత్తాయిలు సుమారు రూ.90,000ల ధర పలుకుతోంది. ఒక ఎకరా రైతు సాగుచేసుకుంటే, సుమారు 10 టన్నుల సరుకును పండించుకునే శక్తి వారికి ఉంది. అంటే, ఒక ఎకరా పొలం ఉన్న రైతుకు సుమారు రూ. 9 లక్షల రూపాయలు మిగిలిందంటే అది ముఖ్యమంత్రిగారు, నీటిపారుదల శాఖ మంత్రి చేసిన కార్యక్రమాలే అని సభా ముఖంగా తెలియజేస్తున్నాను. మాదగ్గర దాదాపు 4, 5 ఎకరాల కంటే ఎక్కువగానే పొలాలు ఉన్నాయి. వారందరూ ఈ రోజున కోటీశ్వరులయ్యారు. ఈ ప్రభుత్వం చేసిన భగీరథ ప్రయత్నానికి ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ నీరాజనాలు పలుకుతున్నారు. కేవలం 2 టిఎంసిల నీటిని పులివెందుల తాలూకాలోని చీనీ తోటలకు సరఫరా చేస్తే, ఇక అక్కడ మిగిలిన పొలాలకు నీళ్ళు ఇస్తే, ఏ రకంగా ఉంటుందో మీరు ఊహించుకోండి. దానిని డైజెస్ట్ చేసుకోలేక ఎక్కడ పులివెందుల ప్రాంతం బాగుపడుతుందనే ఉద్దేశంతో అడుగడుగునా అన్ని పనులకు అడ్డుతగులుతున్నారు. ఒకవైపు పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీరు తీసుకువెళ్ళి, అక్కడ ఆదా అయిన నీటిని శ్రీశైలం ద్వారా రాయలసీమ జిల్లాలకు ఇవ్వాలని ఈ రోజున ముఖ్యమంత్రిగారు సంకల్పించారు. కానీ, మా జిల్లా

నాయకులకు మాత్రం ఇక్కడ రైతులందరూ నాశనమయినా ఫరవాలేదు, రాజకీయంగా తాము ఎదగాలనే ఉద్దేశం, ఆకాంక్షలు వారిలో కనపడుతున్నాయి.  ఇది ఎంత దారుణమైన పరిస్థితో చూడండి.

2004–05 సంవత్సరంలో డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత, జలయజ్ఞం చేస్తానని అని, అన్ని ప్రాజెక్టులను మొదలుపెట్టి, దాదాపు 2, 3 సంవత్సరాలలో నీళ్ళు ఇస్తామని అన్నారు. 2005–2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కానీ, ఇప్పటివరకూ నీళ్ళు ఇవ్వలేదు.  దాదాపు 10సంవత్సరాలు ఎదురు చూసినా, కనీసం ఒక్క ఎకరాకు కూడా నీళ్ళు ఇవ్వలేదు.  అది ఆ సంకల్పంలో ఉన్న తేడా.  ఈ సంవత్సరం మార్చి 29న మన ముఖ్యమంత్రిగారు ఒక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే, ఆగష్టు 15 అంటే, దాదాపు నాలుగున్నర నెలల వ్యవధిలోనే రెండు ప్రధానమైన నదులను అనుసంధానం చేసినటువంటి ఘన చరిత్ర మన ముఖ్యమంత్రిగారిది.  అందులో ఎటువంటి సందేహం లేదు కావున, మీరు నిస్సంకోచంగా, ధైర్యంగా ఉండండి.  ఎంతోమంది చీప్ డ్రామాలు, చీప్ పాలిటిక్స్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

సా. 6.30

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: మంత్రి గారూ, మీరు నిస్సంకోచంగా, ధైర్యంగా ఉండండి. ఎంతోమంది చీప్ డ్రామాలు, చీప్ పాలిటిక్స్ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, వాస్తవానికి ఈ రోజు ఇంతమంచి సబ్జెక్టు చర్చకు వస్తుంది కాబట్టి దానిపైన మీరు ఎంతసేపైనా మాట్లాడండని ప్రాధేయపడ్డారు. మీరు చాలా సేపు చెప్పారు. మీరు ఉండండి, దీనిమీద స్టేట్‌మెంట్ వస్తుంది. ఎంతసేపు కృష్ణా వాటర్ మీద మాట్లాడాలనిపిస్తే అంత సేపు మాట్లాడండి, సమయమిస్తానని కూడా చెప్పారు. మీరు చెప్పిన మాట ప్రకారం ఇక్కడ అడిగిన ప్రతి ఒక్క సభ్యుడికి అవకాశం ఇచ్చారు. వాళ్లు ఎంత సేపు మాట్లాడినా కూడా ఇంటరప్షన్ కూడా లేకుండా సమయమిచ్చారు. ఇటువంటి సువర్ణావకాశాన్ని వదులుకుని, చెట్టు క్రిందకు పోయి మీడియా దగ్గర మాట్లాడే దౌర్భాగ్యాన్ని గురించి ఏమని చెప్పాలి అధ్యక్షా? కాబట్టి, ఇటువంటి పేపర్ పులులు గానీ, ఇటువంటి స్వార్థ రాజకీయ నాయకుల్ని గురించి గానీ మీరు పట్టించుకోవద్దు. రాయలసీమలోని ప్రజలు చాలా చాలా చాలా హానెస్ట్ మనుషులు. ఎవరి దగ్గరైనా సహాయాన్ని తీసుకుంటే, తిరిగి వాళ్ల సహాయాన్ని పెట్టుకునే మనస్తత్వం ఉండే వాళ్లు కారు. మీరు ధైర్యంగా ముందుకుపోయి ప్రజలకు ఎంత వీలైతే అంత మేలు చేసేదానికి మీ శాయశక్తులా కృషి చేయాలని కోరుకుంటున్నాను.

మా జిల్లాలో అన్నింటికంటే ఎగువ ప్రాంతం రాయచోటి ప్రాంతం. ఆ ప్రాంతంలో వెలిగల్లు అని ఒక రిజర్వాయరును 4.5 టిఎంసిల కెపాసిటీతో కట్టారు. ఇక ఎప్పుడూ కూడా దానికి నీళ్లు రావేమో, అసలే బాగా కరువుంది, నీళ్లు ఎక్కడ నుండి వస్తాయి, అయినా అంత ఆల్టిట్యూడ్‌లో నీళ్లు రావని అనుకుంటున్నాను. కానీ, ఈ సంవత్సరం ఎందుకనో బాగా వర్షాలు పడిన తరువాత 3 టిఎంసీల నీళ్లు ఆ వెలిగల్లు రిజర్వాయరుకు రావడం జరిగింది. మీకు తెలుసా అధ్యక్షా, మా కడప జిల్లాలోని ఏ ప్రాజెక్టులో కూడా 3 టిఎంసీల నీళ్లు లేవు. కానీ, ఎత్తైన ప్రాంతమయిన రాయచోటి ప్రాంతంలో మాత్రం ఉన్నాయి. కానీ, ఆ నీటిని వాడుకోవాలంటే సాధ్యం కావడం లేదు. ఇక్కడున్న

కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కడ చేసిన ధనయజ్ఞాన్ని మీరందరూ పోయి స్టడీ చేయాలి. It is an experiment that you have to study. 2009లోనో, 2010లోనో పనులన్నీ అయిపోయినట్లు బిల్లులన్నీ తీసుకున్నారు. మొత్తం డిస్ట్రిబ్యూటరీ సిస్టమంతా మైనర్స్ అన్నీ తీసుకుని బిల్లులు తీసుకున్నారు. ఎందుకంటే వాళ్ల ఆలోచనేమంటే – ఈ ప్రాంతానికి ఎప్పుడూ నీళ్లు రావు. నీళ్లు రాకపోయినా, మనం బిల్లులు తీసుకున్నా అడిగే పరిస్థితి లేదని చెప్పి ఫైనల్ బిల్లులు కూడా అయిపోయాయి. అలాంటిది ఈ రోజున నీళ్లు వచ్చాయి. అయితే, ఆ నీళ్లు ఎక్కడికి పోతాయి? ఎక్కడికీ పోయేందుకు వీలులేక అట్లాగే ఆ వెలిగల్లు రిజర్వాయరులోనే ఉన్నాయి. కాబట్టి, అక్కడ పనిచేసిన ఆ కాంట్రాక్టరు మీద , ఆ రకమైన దోపిడీలో కాంట్రాక్టర్లకు సహకరించిన ఇంజనీర్ల మీద తక్షణం మీరు యాక్షన్ తీసుకుని, ఆ 3 టిఎంసీల నీటిని వదలడానికి ఆ మైనర్స్ని గానీ, డిస్ట్రిబ్యూటరీస్ని గానీ పూర్తి చేసేందుకు వెంటనే శ్రద్ధపెట్టాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: రైట్ సార్..

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: మూడు నిమిషాలు అధ్యక్షా.

MR.CHAIRMAN: It is already 06.30 pm.

SRI.VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Sir, you are so patient all this time. I don't know when I am talking three/four minutes…

మిస్టర్ ఛైర్మన్: ఇంకా రిప్లై కాలేదు. ఇంకో ఐటెం కూడా ఉంది.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: ఇవన్నీ పూర్తి చేసి, ఆ రైతులందరికీ న్యాయం చేయడం ఒకటి. నిజంగా జలయజ్ఞం అనేది ధనయజ్ఞంగా మారిందో లేదోననేది స్టడీ చేయడానికి వీళ్లు అక్కడికిపోయి ఇంజనీర్లందర్నీ పిలిపించుకుని, ఇది వాస్తవం అవునో, కాదో ఈ ప్రపంచానికి, రాష్ట్రమంతటికీ చెప్పాల్సిన అవసరముంది. తెలుగుగంగ ప్రధాన కాలువ వెలుగోడు దగ్గర నుండి మొదలవుతుంది. అక్కడ మొదలైతే 5,000 క్యూసెక్కుల సామర్థ్యంతో కెనాల్ మొత్తం బ్రహ్మంగారి సాగర్కువచ్చి, అక్కడ నుండి కడప జిల్లాకు, అక్కడ నుండి చెన్నైకు పోతుంది. కానీ, ప్రధానంగా మొదటి 18 కిలోమీటర్లు అక్కడున్నటువంటి కెనాల్స్ గానీ, బండ్స్ గానీ సరైనటువంటి పరిస్థితుల్లో లేని కారణంగా 5 వేలకు బదులు, ఈరోజు 2500 నుండి గరిష్టంగా 3000 క్యూసెక్కుల కంటే ఎక్కువగా నీళ్లు పోయే పరిస్థితి లేదు కాబట్టి, ఈ రోజు మనకు పెద్దగా వర్షం వచ్చినా, ఫ్లడ్ వచ్చినా సరిగ్గా నీరు తీసుకుపోయే పరిస్థితి లేదు కాబట్టి ఆ 0 నుండి 8 కి.మీ. అంటే వెలిగోడు నుండి అన్నీ రిపేర్లు చేయించి, 5000 క్యూసెక్కుల సామర్థ్యంతో నీళ్లు పోయే పరిస్థితి ఉంటే దాదాపు 50 శాతం నీటిని ఆదా చేసుకునేందుకు అవకాశముంటుంది.

రెండవదేమంటే– జిఎన్ఎస్ఎస్కు గానీ, తెలుగు గంగకు గానీ రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటికీ గేట్వే అంటే పోతిరెడ్డిపాడు. ఈ రోజు పోతిరెడ్డిపాడు దగ్గర 854 లెవల్ వరకు నీళ్లు తీసుకునే అవకాశమే లేదని అందరూ అనుకుంటున్నారు. అది వాస్తవం కాదు. వాస్తవానికి పోతిరెడ్డిపాడు దగ్గరున్న గేట్ల లెవల్ 841 అడుగులు. 841 లెవల్ ఉన్నా కూడా 854 లెవల్ వచ్చేంతవరకు నీళ్లు ఎందుకు వాడలేకపోతున్నామంటే అక్కడున్నటువంటి అప్రోచ్ కెనాల్స్లో

అక్కడక్కడా బ్లాకేడ్స్ ఉండి, 854 లెవల్ వరకు నీటి మట్టం పెరిగేంత వరకు నీళ్లు తీసుకునే అవకాశం లేదు. దాన్ని మీరు 841 లెవల్‌కు వచ్చేంతవరకు ఆ అప్రోచెస్‌ని తీసేస్తే, తీవ్రమైనటువంటి కరువు సమయాల్లో ఈ 14 అడుగుల నీటిని కూడా రాయలసీమ ప్రాంతానికి వాడుకునేందుకు అవకాశముంటుంది కాబట్టి, ఆ తండులన్నీ తీయించాలని కోరుకుంటున్నాను. అది సాధ్యం కావాలంటే ఈ సంవత్సరమే కావాలి. ఎందుకంటే, పోతిరెడ్డిపాడు బాగా డ్రైగా ఉంది. కృష్ణా రివర్‌లో గానీ, శ్రీశైలం ప్రాజెక్టులో కూడా నీళ్లు బాగా తక్కువగా ఉన్నాయి కాబట్టి, ఈ మూడు, నాలుగు నెలల్లో ఆ అప్రోచ్‌ని తీసి 841 లెవల్ నుండి కూడా ఆ నీళ్లని రాయలసీమ ప్రాజెక్టులన్నింటికీ తీసుకుపోయేందుకు అవకాశం కల్పించాల్సిందిగా కోరుకుంటున్నాను.

అదేవిధంగా రాయలసీమకు మరొక ప్రధానమైన నీటి వనరు తుంగభద్ర హైలెవల్ కెనాల్. ఈ తుంగభద్ర నుండి మన రాష్ట్రానికి ఈ హైలెవల్ కెనాల్ నుండి రావాల్సిన కోటా 33 టిఎంసిలు. కానీ, ప్రతి సంవత్సరం కూడా 20, 21, 22 టిఎంసిలు మాత్రమే వస్తాయి. ఈ సంవత్సరమైతే మరీ అధ్వాన్నంగా 16 టిఎంసిల నీళ్లు మాత్రమే వచ్చాయి. మనం కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడినప్పుడు వాళ్లేమన్నారంటే అక్కడ టి.బి.డ్యామ్ సిల్టప్ అయిపోయింది కాబట్టి, నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయింది కాబట్టి అన్ని నీళ్లు ఏపీకి ఇవ్వలేకపోతున్నాము, మీకు ప్రోరేటాలో తగ్గిస్తున్నామనే వాదన చేస్తున్నారు. అది కరెక్టు కాదు. మనకున్న కెనాల్ సిస్టంని ఇప్పుడున్న దానికంటే వైడెన్ చేస్తే, తక్కువ సమయంలో ఎక్కువ నీళ్లు తీసుకోగలిగినట్లయితే వాళ్లకు ఎటువంటి లాస్ ఉండదు. మనకు రావాల్సిన నీళ్లన్నీ వచ్చేందుకు అవకాశముంది. కానీ, మీరు ఏ రకంగా కర్నాటక చెబుతున్న మాటల మీద ప్రివైల్ అవుతారు? అక్కడ నీటి లభ్యత ఉందనే విషయం ప్రతి ఒక్కరికీ తెలుసు. అందువల్ల, ఇప్పుడున్న కెనాల్ సిస్టంని మనం వైడెన్ చేయాలి. ఆ వైడెన్ చేసుకునేదానికి మీరు అనుమతులిస్తే, ప్రతి సంవత్సరం మనం నష్టపోతున్న 16 టిఎంసిల నీటిని ఆదాచేసుకుని, గ్రావిటీ ద్వారా నీటిని తీసుకురాగలిగితే బాగుంటుంది.

ఈ రోజు మీరు చూశారు. హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా అనంతపురంకు నీళ్లు తీసుకునిపోవాలి అనంతపురంకు, చిత్తూరుకు, కర్నూలుకు అనంటే ఎన్ని వేల కోట్లు, వందల కోట్లు ఎలక్ట్రిసిటీ బిల్లు అవుతుందో మీకు అర్థమౌతుంది. 16 టిఎంసిల నీళ్లు తీసుకునిరావడానికి సుమారు రూ.300 కోట్లు ఎలక్ట్రిసిటీ బిల్లుల క్రింద కడుతున్నాము. కాబట్టి, ఈ కెనాల్‌ని వైడెన్ చేసినట్లయితే ఆ డబ్బంతా పూర్తిగా ఆదా చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అదేరకంగా నీరు-చెట్టు క్రింద మా పులివెందుల కాన్‌స్టిట్యుయెన్సీలోనే సింహాద్రిపురం, లింగాల మండలాల్లో అక్కడక్కడ వర్క్స్ చేశాము. అనుకున్నంత స్పీడప్ చేయలేకపోయాము గానీ, ఎక్కడెక్కడైతే పనులు చేశామో అక్కడంతా సమృద్ధిగా నీళ్లు నిలబడ్డాయి. కానీ, మా జిల్లాలో ఎందుకో ఈ నీరు-చెట్టు కార్యక్రమం స్పీడప్ కావడం లేదు అధ్యక్షా. మీరు దానిమీద మంత్రి గారికి చెప్పి వెంటనే స్పందించి, లోకల్‌గా ఉండేటటువంటి చెరువుల్లో గానీ, వాగుల్లో గానీ, వంకల్లో గానీ పూడికతీయించి ఈ ప్రయోజనాలు మా జిల్లా అంతా వ్యాపించే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుకుంటున్నాను.

మరొక చిన్న విషయమేమంటే అధ్యక్షా, నీళ్లు ఒక్కొక్కచోటకు పోతే, ఒక్కొక్కచోట ఉంటే దాని ప్రాధాన్యం, దాని విలువ చాలా రెట్లు పెరిగిపోతుంది. మొన్న ఒకసారి ఎక్కడో ఒక మీటింగ్‌కు వెళితే ఒక పెద్దాయన చెబుతున్నాడు. వర్షం సముద్రంలో పడితే అది ఉప్పు నీటితో కలిస్తే దేనికీ ఉపయోగం లేకుండా పోతుందన్నాడు. అదే వర్షం చేనులో పడితే అక్కడున్నటువంటి రైతుకు

ఆసరాగా ఉండి పంట పండించుకోవడానికి అవకాశముంటుందని చెప్పాడు. అదే వర్షం ఒక ఆల్చిప్పలో పడితే అది ఒక ముత్యమౌతుంది. ఆ రకంగా ఈ నీళ్లు రాయలసీమకు వస్తే అది బంగారమౌతుంది. ఇక అందరూ అనుకుంటుంటారు. కోస్తా ప్రాంతమంటే అక్కడుండేటటువంటి రైతులకు బ్రహ్మాండమైన ఆదాయం వస్తుంది, పంటలు బాగా పండుతాయని అనుకుంటారు. వాస్తవానికి నాకు తెలిసి, వరి సాగు చేసే వాళ్లని చూస్తే ఎక్కడా కూడా ఎకరానికి 40 బస్తాలు పండవు.

సా. 6.40

40 బస్తాలకు ఇప్పుడున్న ధరల ప్రకారం దాదాపు రూ.60వేలు రైతుకు ఆదాయం రావచ్చు. ఆ రూ.60 వేల రూపాయలలో ఖర్చులు పోను ఎకరానికి రూ.30 వేల రూపాయల ఆదాయం వస్తుంది. అదే మామూలు, బెంగాల్ శెనగ వంటి క్రాప్ వేస్తే 10 బస్తాలు పండడానికి అవకాశం ఉంటుంది. 10 బస్తాలు బెంగాల్ శెనగలు పండితే బస్తా రూ.2500లు లేక రూ.3000లు ఈరోజు ఉన్న ధర ప్రకారం దాదాపు రూ.30,000లు వస్తుంది. దానిలో రూ.10,000ల ఖర్చుల క్రింద తీసివేస్తే, వారికి ఎకరానికి రూ.20,000లు మిగులుతాయి. వేరుశెనగ వేసినా కూడా అంతే. 10 బస్తాలు కాని, 12 బస్తాలు కాని పండుతాయి. వేరుశెనగ బస్తా ఈరోజు రూ.2,000లు ఉంటే ఖర్చులు పోను ఆ రైతుకు వచ్చేది ఏడెనిమిది రూపాయల కన్నా ఎక్కువ ఉండదు. కాని, అనంతపురం, కడప జిల్లాలలో ఉన్న భూములు బ్రహ్మాండంగా హార్టికల్చర్‌కు ఉపయోగపడతాయి. అక్కడకు నీటిని తీసుకుపోగలిగితే ఈ రోజు ఉన్న ధర ప్రకారం ఎకరాకు రూ.10 లక్షల ఆదాయం వస్తుంది. రూ.10 లక్షల ఆదాయం వస్తుందంటే ఎవరైనా నమ్మగలరా? మేము అరటి పంటను పండిస్తాం. అరటి పంటను పండిస్తే కనీసం 30 టన్నుల పంట వస్తుంది. ఎకరాకు 1000 చెట్లు పడతాయి. ఒక్కొక్క చెట్టు అంటే ఒక గెల కనీసం 30 కేజీల పంట కాస్తుంది. 30 X 1000 అంటే 30 టన్నులు పండుతుంది. అది మినిమమ్. టన్ను కనీసం రూ.10,000లు వేసుకున్నా కూడా ఎకరానికి రూ.3 లక్షల ఆదాయాన్ని తీసుకోగల సత్తా మా అనంతపురం, కడప జిల్లాల రైతులకు ఉంది. ఇంతకు ముందు శమంతకమణి గారు చెప్పినట్లు... ఇక్కడ ఉన్నటువంటి అన్ని హార్టీకల్చర్ క్రాపులన్నీ either it is papaya, either it is sweet orange, either it is lemon ఇవ్వన్నీ కూడా మా జిల్లాలనుండే వస్తాయి. ఎంతకష్టమైన ఈ జిల్లాలకు నీటిని తీసుకురాగలిగితే జిడిపి కూడా విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. కాబట్టి రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం చూపిస్తున్న చిత్తశుద్ధికి నీరజనాలు పలుకుతూ, ఇరిగేషన్ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

(హర్షధ్వానాలు)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు : అధ్యక్షా, అందరికి ధన్యవాదాలు. సభ్యులు చేసిన పలు సూచనలన్నింటిని వ్రాసుకున్నాను. జిల్లా పర్యటనలో వాటిని తప్పకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నీరు-ప్రగతి కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

(హర్షధ్వానాలు)

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, రాయలసీమకు నికర జలాల గురించి ఏ విధంగా వర్కవుట్ చేస్తారో చెబితే చాలా సంతోషిస్తాము. .

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః చంద్రశేఖర్ గారూ.. టెక్నికల్‌గా ఇరికించి నీళ్లను రాకుండా చేయవద్దు. మాకు నీళ్లు రావాలని చేస్తున్నారా లేక నీళ్లు రాకూడదని చేస్తున్నారా ఒకసారి ఆలోచించండి. నీళ్లు ఎట్లా వస్తాయనేది వేరే విషయం. దయచేసి ఈ సమస్యను జటిలం చేసి, ఇటువంటి ప్రశ్నలు వేసి రాయలసీమకు అన్యాయం చేయకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, రాయలసీమకు నికర జలాలు ఉంటే మిగతా జిల్లాల వారికి అన్యాయం జరుగుతుందనే అభిప్రాయం మాకు లేదు. మేము ప్రజాప్రతినిధులం, మాకు అడిగే హక్కు లేదా? సమాధానం చెప్పలేమని చెప్పమనండి. కూర్చుంటాను.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు ః చంద్రశేఖర్ గారు ఓ.కె.

అధ్యక్షా, మూడు దశాబ్దాల నుండి ఇదే ప్రశ్న వస్తోంది. మహానుభావుడు రామారావు గారిని కూడా మిగులు జలాలు, అస్యూర్డ్ వాటర్ కావాలని, ఉద్యమాలు జరిపి, కార్లకు అడ్డం పడి ప్రదర్శనలు చేసిన పరిస్థితులున్నాయి. కాబట్టి ఈ కేసును బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు, సుప్రీంకోర్టులో యస్ఎల్‌పిలు పెండింగ్‌లో ఉన్నాయి. రాయలసీమ ప్రయోజనాలను కాపాడడానికి మీరు ఏదైతే అడుగుతున్నారో, మిగులు జలాల విషయంలో ముఖ్యమంత్రి గారు చాలా చిత్తశుద్ధితో సమస్యను పరిష్కారం చేయడానికి అన్ని విధాల కూడా ప్రయత్నం చేస్తున్నారు. అటు న్యాయ పోరాటం మరియు పరిష్కారం కూడా చూపించి ముందుకు వెళతామని తెలియజేస్తున్నాను.

(హర్షధ్వానాలు)

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప ః అధ్యక్షా, నీరు-ప్రగతి మీద బాగా చర్చ జరిగింది. సభ్యులందరూ అనేక విషయాలను చెప్పారు. కరవుకు, నీరు-ప్రగతికి సంబంధం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రాన్ని కరవు రహితంగా చేయాలనే ఉద్దేశ్యంతో నీరు-చెట్టు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి చెరువులను త్రవ్వించడం వంటి కార్యక్రమాన్ని గత సంవత్సరం బాగా చేశాము. ఈ సంవత్సరం కూడా చాలా పెద్దఎత్తున చేయడానికి సిద్ధంగా ఉన్నాం. అలాగే, ఈరోజు ప్రాజెక్టులను అనుసంధానం చేయాలని చెప్పి పట్టిసీమ ప్రాజెక్టును చేయడం జరిగింది. అలాగే, ఉత్తరాంధ్ర, కోస్తా , రాయలసీమ ప్రాంతాలలోని ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఉత్తరాంధ్ర ప్రాంతంలో తోటపల్లి ప్రాజెక్టును పూర్తి చేశాము. పోలవరాన్ని పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. దానిని పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆలాగే, రాయలసీమ ప్రాంతంలోని ప్రాజెక్టులను కూడా పూర్తి చేయడం జరుగుతుంది.

అలాగే, ఈరోజు కరవుకు సంబంధించి రాష్ట్ర రైతాంగానికి ముఖ్యాధారంగా ఉన్న వ్యవసాయం గాని, హార్టికల్చర్ పంటలను గాని నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున ట్యాంకులను

త్రవ్వాలి, అవసరమైతే రైన్ కెనాల్‌ను కూడా వాడుకోవాలనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తీసుకోవడం జరిగింది. దాని ద్వారా ఇటు అగ్రికల్చర్ గాని, హార్టికల్చర్‌కు సంబంధించిన పంటలను నిలబెట్టే పెద్ద కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. అలాగే, ఎన్ఆర్ఇజియస్ ద్వారా పనులను కల్పించాలనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని తీసుకోవడమే కాకుండా కరవు ప్రాంతంలో ఉన్న వారికి పనిదినాలను 100 రోజుల నుండి 150 రోజులకు పెంచడం జరిగింది. అలాగే, మనకు రూ.951కోట్లు ప్లాన్ చేసి ఆ మొత్తాన్ని కేటాయించి ఎన్ఆర్ఇజిఎస్ పనులకు ఉపయోగించాలనే కార్యక్రమాన్ని కూడా తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సమస్య వచ్చింది. వారికి మంచినీటిని అందించేందుకు ఇప్పటికే రూ.153కోట్లు కేటాయించాం. అలాగే, పట్టణాలలో కూడా మంచినీటి సమస్య ఉంది. కొన్ని మున్సిపాలిటీలలో ప్రతి రోజు మంచినీటిని సరఫరా చేస్తున్నాం. కొన్ని మున్సిపాలిటీలలో రెండు, మూడు రోజులకు ఒకసారి ఇస్తున్నాం. మున్సిపాలిటీలకు కూడా రూ.40కోట్లు కేటాయించి పట్టణాలలో కూడా మంచినీటిని అందించే కార్యక్రమాన్ని తీసుకున్నాం. రూ.2000కోట్లు కరవు అంచనా వేసి కేంద్రానికి నివేదికను అందించడం జరిగింది. కేంద్రం కూడా పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో కరవు పరిస్థితిని గురించి కేంద్ర మంత్రి గారికి వివరించారు. అలాగే, నేను కూడా కేంద్ర మంత్రి గారిని, హోం మంత్రి గారిని కలిసి మమ్ములను ఆదుకోవాలని కోరడం జరిగింది.

అలాగే, మొన్న వచ్చిన వరదలు, వర్షాలు, తుఫానుల గురించి కొన్ని విషయాలను చెప్పాలనుకుంటున్నాను. 15 రోజుల గ్యాప్‌తో రెండు విడతలుగా వర్షాలు మనకు కురిసాయి. వర్షాలు కురిసినప్పుడు ఆ ప్రాంతాలకు ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను, మంత్రులందరిని వెళ్లండని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగింది. రికార్డు స్థాయిలో వర్షం కురుస్తుందని, చాలా ప్రమాదం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించడంతో ముఖ్యమంత్రి గారు ఆ విధంగా ఆదేశించడం జరిగింది. మేమందరమూ వెళ్లడమే కాకుండా, ముఖ్యమంత్రి గారు కూడా అక్కడ మూడు రోజులు ఉండి అందరిని పర్యవేక్షించడం జరిగింది. అలాగే, చెరువులు పూర్తిగా నిండిపోయి, కట్టలు తెగిపోయి ప్రమాదాలు జరుగుతాయనే ఉద్దేశ్యంతో ఆయన ఆదేశాల ప్రకారం ఎన్‌డిఆర్ఎఫ్ టీంలు ఎనిమిదింటిని అక్కడకు పంపించాం. అలాగే, హెలికాప్టర్లను ఉపయోగించుకున్నాం. పడవలను పంపించాం. ఫైర్ సిబ్బందిని కూడా అక్కడ పెట్టి పూర్తిగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో అన్ని చర్యలను తీసుకోవడమే కాకుండా, ఈరోజు ఎవరైతే బాధితులున్నారో, ఇళ్లు మునిగిపోయిన వారి కోసం 300 శిబిరాలను పెట్టి 1.25 లక్షల మందిని బయటకు తీసుకువచ్చి వాళ్లకు ఆహారం అందించడం జరిగింది. అలాగే, జాతీయ రహదారి మీద 150 మీటర్ల మేర రోడ్డు కట్ అయినప్పుడు ట్రాఫిక్ అంతా నిలిచిపోవడంతో వాహనాల డ్రైవర్లకు, ప్రయాణీకులకు ఆహార పొట్లాలను అందించి ఆదుకోవడం జరిగింది. అలాగే, రైళ్లు కూడా రెండు రోజులు ఆగిపోయాయి. రైల్వే ప్రయాణీకులకు కూడా సహాయం చేయాలని కోరితే వారికి కూడా ఆహార పొట్లాలను అందించడం జరిగింది. వీటన్నింటిని చేయడమే కాకుండా, గౌరవ ముఖ్యమంత్రి గారు మూడు రోజుల పాటు అక్కడ ఉండి ఈ పరిస్థితిని అంతటిని అవగాహన చేసుకొని ఎప్పటికప్పుడు డైరెక్షన్స్ ఇచ్చి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే, రాయలసీమ ప్రాంతంలో, కోస్తా ప్రాంతంలోని రైతులు కూడా పంట చేతికి వచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాల వల్ల పంటను నష్టపోయారు. దాని కోసం తడిసిన ధాన్యాన్ని కొనాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వానికి కూడా రికమండ్ చేయడం జరిగింది. ఈ విషయమై కేంద్ర

వ్యవసాయ శాఖ మంత్రి గారిని నేను కూడా కలవడం జరిగింది. కేంద్ర మంత్రి గారు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం ఆయన కూడా పాడైపోయిన ధాన్యాన్ని కొనాలని ఒక రిలీఫ్ ఇవ్వడంతో అప్పుడు పాడైపోయిన ధాన్యాన్ని కూడా కొనడం జరిగింది. వ్యవసాయం, హార్టీకల్చర్ పంటలు ఏవైతే పాడైపోయాయో అంచనా వేయడానికి ఇటు అగ్రికల్చర్ టీంలు కాని, అటు రెవెన్యూ సిబ్బందితో టీంలను ఏర్పాటు చేసి అందరికి ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వాలని కేంద్రానికి కోరడం జరిగింది. దాని కోసం మొదట విడత జరిగిన నష్టం రూ.3759కోట్లుగా అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం. మరల రెండవ విడత వర్షాలు కురిసినప్పుడు జరిగిన నష్టాన్ని రూ.4960కోట్లుగా అంచనా వేసి, కేంద్రప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది. నేను ఆ రిప్రజెంటేషన్‌ను తీసుకొని కేంద్రమంత్రి గారి దగ్గరకు వెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కేంద్ర మంత్రిని కలిసి సహాయం అందించమని కోరడం జరిగింది. రిలీఫ్ కోసం రూ.1000కోట్లు వెంటనే సహాయం చేయండని ముఖ్యమంత్రి గారు కేంద్రాన్ని కోరడం జరిగింది. ఏది ఏమైనా, ఎక్కడా కూడా ప్రజలు ఇబ్బందులు పడకూడదు, రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర నిధులతో సహాయచర్యలు చేపట్టారు. ఇంకా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వవలసి ఉంది. ఇన్‌పుట్ సబ్సిడీని కేంద్రం నుండి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాం. తప్పనిసరిగా తుఫాను బాధితులందరిని ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

సా. 6.50

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : గౌరవ ఉపముఖ్యమంత్రిగారూ, కరవు నివారణకు సంబంధించిన విషయాలలో వరుసగా గత మూడు సంవత్సరాలుగా అనంతపురం జిల్లా తరువాత స్థానంలో ఉన్నటువంటి ప్రకాశం జిల్లా గురించి అందులో 80 శాతం మండలాలు కరవుకు గురవుతున్నటువంటి విషయాలపై వరుసగా రిప్రజెంటేషన్లు ఇస్తున్నాము. పరిశీలిస్తామని చెబుతున్నారు. మన రాష్ట్రంలో 7 జిల్లాలను కేంద్రప్రభుత్వం వెనుకబడిన జిల్లాలుగా గుర్తించి వాటికి ప్రత్యేక కేటాయింపులు ఇవ్వడం జరిగింది. ప్రకాశం జిల్లాను కూడా ఆ 7 జిల్లాలతోపాటు కేంద్రప్రభుత్వం యొక్క విధివిధానాల ప్రకారం ఎలిజిబులిటీ, ఎన్‌టైటిల్‌మెంట్ ఉన్నటువంటి నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం వైపు నుండి ఈ 7 జిల్లాలతోబాటు 8 వ జిల్లాగా ప్రకాశం జిల్లాను కరవు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాల లిస్టులో కలిపి అందుకు కేటాయించబడిన ప్రత్యేక నిధులను అందించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా అని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో 56 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించడం జరిగింది. అది కరవు ప్రాంతం కూడా. తప్పనిసరిగా కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, అన్ని కేటాయింపు చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : అనంతపురం జిల్లాలో weather based insurance ఉన్నది. అది ఫెయిల్ అయిపోయింది. ఇప్పుడేమైనా కొత్త విధమైన ఇన్సూరెన్స్ పాలసీని తీసుకురావలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : ఇన్సూరెన్స్ విషయమై ఇప్పటికే ఒక పాలసీ ఉంది. దానిని కూడా డిస్కస్ చేస్తాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి విషయాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా డిస్కస్ చేస్తున్నారు. అలాగే, ఈ పాలసీని గురించి కూడా చర్చిస్తాము.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, కడప జిల్లాలో వేరు శనగ పంటను నష్టపోయిన రైతులకు 2012 వ సంవత్సరం నుండి ఇప్పటివరకూ బకాయిలుగా ఉన్న ఇన్సూరెన్సును ఈ ప్రభుత్వం కట్టింది. మొత్తం 54 వేల మంది రైతులు ప్రీమియంను కడితే, ఇప్పుడున్నటువంటి లిస్టు ప్రకారం 29వేల మంది రైతులకు మాత్రమే ఇన్సూరెన్స్ వర్తిస్తున్నట్లు తెలుస్తున్నది. మిగిలినటువంటి 24వేల మంది రైతులు ఎటువంటి తప్పు చేయలేదు. కానీ, అప్లికేషన్ భర్తీ చేయడంలో ఏదో సంతకం కరక్ట్‌గా లేదనో, ఏవో అక్షరాలు పొరపాటుగా పడ్డాయనో, ఏదో ఒక నెపంతో ఆ 24,000 అప్లికేషన్లను పక్కన పెట్టారు. వారందరికీ కూడా ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను చెల్లించాలని కోరుకుంటున్నాను.

రెండవ విషయమేమంటే, ఈ సంవత్సరం జరిగిన పంట నష్టం మీద ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తారని ప్రభుత్వం మీద ఆశతో రైతులందరూ ఎదురు చూస్తున్నారు. దయచేసి ఆ ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : గత సంవత్సరం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి రూ.560 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం కూడా ఇవ్వడం జరుగుతుంది. రూ.132 కోట్ల ఇన్‌సూరెన్స్ అంశం పరిశీలనలో ఉంది. తప్పనిసరిగా పరిశీలన చేస్తాము.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : పరిశీలన కాదు అధ్యక్షా, 54 వేల మంది రైతులు ఈ ప్రీమియంను కట్టడం జరిగింది. అందులో 29 వేలమంది రైతులకు ఫస్ట్ లిస్ట్‌లో అప్రూవ్ చేశారు. మిగతా 24వేల మంది ప్రతి నిముషం ఆందోళనలో ఉన్నారు. మేము ఊరికి వెడితే కనీసం వంద ఫోన్ కాల్స్ వస్తున్నాయి. వేలమంది రైతులు మా దగ్గరకు వచ్చి మేము ఏం తప్పు చేశాము, మాకెందుకు రావడం లేదని అడుగుతున్నారు. ఒకవేళ వాళ్లు చేసినవి చిన్న చిన్న తప్పులైతే, అంటే అప్లికేషన్‌లో ఏదో సంతకం పెట్టలేదనో, లేదా ప్రింటింగ్ తప్పు ఉందనో దానిని పక్కకు పెట్టడం భావ్యం కాదు. వాటన్నింటినీ సీరియస్‌గా తీసుకుని త్వరగా వారికి ఇన్‌సూరెన్స్ మొత్తం వచ్చేలాగా చేయాలని కోరుతున్నాను. 29,000 మందికి వచ్చి 24,000 మందికి petty reasons తో రాకపోవడం బాగుండదు.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : అధ్యక్షా, రూ.132 కోట్లు చెల్లించడం జరిగింది. అలాగే, మిగతా కేసులు కూడా పరిశీలించి వాటి పరిష్కారం ఎలా చేయాలనేది కూడా మేము పర్స్యూ చేసి వారికి కూడా వచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : మేము అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రావడం లేదు సార్. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు, మంత్రులు సమాధానాలు చెప్పనటువంటి ప్రశ్నలకు మాకు రిప్లై రావడం లేదు.

MR. CHAIRMAN: Morning I read out a direction given by the House that answers for all the pending Questions should be directly sent to the Members to their House address.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : ఇప్పటివే కాదు సార్, గతంలోవి కూడా మాకు సమాధానాలు అందలేదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : ఒకసారి క్వశ్చన్స్ సెక్షన్‌లో అడ్మిట్ అయిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు పంపారో లేదో వెరిఫై చేయించండి సార్.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : సమాధానాలు ఎన్నింటికి పంపారు, ఎన్నింటికి పంపలేదు అనేది వెరిఫై చేయించండి.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : ప్రశ్నలు మా దగ్గరకు వస్తున్నాయి, మేము సమాధానాలు పంపిస్తున్నాము. అన్నింటికి సమాధానాలు అందేలా చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ ఛైర్మన్ : ఈ అంశం మీ ఒక్కరిదే కాదు. అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించినది. We had a meeting with the Chief Secretary also. Again, after this Session, I will call the Chief Secretary and give a direction to instruct all the Departments to give answers to the pending questions, which are not answered and not received also. That I will give. I will take the action next week. సభ తరఫున సభ్యులందరికీ, క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు. మీడియా మిత్రులకు కూడా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. అధికారులు, శాసనమండలి యంత్రాంగానికి శుభాకాంక్షలు. ఎప్పటిలాగే, ఈ సారి కూడా చక్కగా సహకరించారు. ముఖ్యంగా విభజన ప్రక్రియ తరువాత చాలా కష్టమైనప్పటికీ, they are extending full cooperation to the Ministers, higher officers. Particularly higher officers are taking more interest. This type of cooperation and hospitality must be there every time. I wish we will have a more effective good time for us.

Now, the proceedings are over. I express my thanks to all the Members for their cooperation. Now, I read the statistics for the Session.

**STATISTICS FOR THE TWENTY FIFTH SESSION**
**FROM 17.12.2015 TO 22.12.2015**

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Council sat. | ::: | 5 |
| 2. | No. of Hours for which the Council worked. | ::: | 20 Hrs. 36 Mts. |
| 3. | No. of Starred Questions answered orally | ::: | 49 |
| 4. | No. of answers to Starred Questions placed On the Table of the House on 22.12.2015 | ::: | 10 |
| 5. | No. of answers to Un-Starred Questions placed on the Table of the House on 22.12.2015. | ::: | 4 |
| 6. | No. of Supplementaries | ::: | 66 |
| 7. | No. of Speeches made by the Members. | ::: | 78 |
| 8. | No. of Bills Passed | ::: | 8 |
| 9. | No. of Short Discussions answered | ::: | 2 |
| 10. | No. of Statements made by the Ministers. | ::: | 3 |
| 11. | No. of Reports presented by the Committee | ::: | 1 |

**PARTY POSITION IN THE COUNCIL AS ON 22.12.2015**

| | | | |
|---|---|---|---|
| 1. | Telugu Desam Party | ::: | 23 |

| | | | |
|---|---|---|---|
| 2. | Indian National Congress | ::: | 07 |
| 3. | Yuvajana Sramika Rythu Congress Party | ::: | 05 |
| 4. | Communist Party of India | ::: | 01 |
| 5. | Bharatiya Janata Party | ::: | 01 |
| 6. | Progressive Democratic Front | ::: | 06 |
| 7. | Progressive Recognised Teachers Union | ::: | 02 |
| 8. | Independents | ::: | 04 |
| 9. | Nominated | ::: | 08 |
| 10. | Vacant | ::: | 01 |

Now, with the consent of the House, I adjourn the house **SINE DIE.**
(The House then adjourned sine die at 7.00 P.M. followed by National Anthem)